24-12Pg1exHNMWJQEC.qxd:24-12Pg1exHNMWJQEC.qxd 1/1/02 6:44 AM Page 1

మొజాయిక్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

శ్రీకాకుళం


సంబరాల జీవితం సౌభాగ్యాల సౌరభం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital

Published from Srikakulam, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

24-12-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 323 పేజీలు: 16 వెల: 6.50

# 'క్వాంటం'లో ఏపి కీలకం



## అమెరికాకు సిలికాన్ తరహాలో భారత్‌కు క్వాంటం వ్యాలీ

## రెండేళ్లలో అమరావతి నుంచే క్వాంటం పరికరాల ఉత్పత్తి

## పరిశోధనలో నోబెల్ సాధిస్తే 100కోట్లు ఇస్తా

### 'టాక్ బై సిబిఎన్'లో సిఎం చంద్రబాబు

**విజయవాడ డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** భారత్ దేశంలో క్వాంటం టెక్నాలజీ విప్లవానికి ఆంధ్రప్రదేశ్ నాయకత్వం వహిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. క్వాంటం సహా దాని అనుబంధ రంగాల్లో నిపుణులను తయారు చేసేలా తాము కార్యాచరణ సిద్ధం చేశామని తెలిపారు. ఏపీ ప్రభుత్వం, వైసర్, క్యూబిట్ సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న క్వాంటం ప్రోగ్రామ్‌లో భాగంగా వేల మంది టెక్ విద్యార్థులతో ముఖ్యమంత్రి క్వాంటం టాక్ బై సీబీఎన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్వాంటం టెక్నాలజీకి సంబంధించి నిర్వహిస్తున్న అతిపెద్ద శిక్షణా కార్యక్రమంలో డిజిటల్ మాధ్యమం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు టెక్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. క్వాంటం టెక్నాలజీకి సంబంధించి ఏపీ ప్రభుత్వం ఇచ్చిన విజన్‌ను అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ క్వాంటం టాక్ బై సీబీఎన్ కార్యక్రమానికి క్వాంటం ప్రోగ్రామ్‌కు రిజిస్ట్రేషన్ చేసుకున్న వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే అమెరికా నుంచి వైసర్ సంస్థ ప్రతినిధులు, క్యూబిట్, ఐబీఎం సంస్థల ప్రతినిధులతో పాటు ఆంధ్రాయూనివర్సిటీ సహా వేర్వేరు ఇంజనీరింగ్ టెక్నాలజీ కళాశాలల విద్యార్థులు, ప్రొఫెసర్లు పెద్ద ఎత్తున హాజరయ్యారు. క్వాంటం మెకానిక్స్, అల్గారిథమ్స్ లాంటి అంశాల్లో 10 లక్షల మంది నిపుణుల్ని, క్వాంటం సాఫ్ట్వేర్, హార్డ్ వేర్ రంగాల్లో 3లక్షల మందిని, అడ్వాన్స్‌డ్ రీసెర్చిలో 1 లక్ష మంది నిపుణుల్ని తయారు చేస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వెల్లడించారు. క్వాంటం టాక్ బై సీబీఎన్ కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ'ఐటీ విప్లవం అందిపుచ్చుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఐటీ నిపుణుల్ని తయారు చేసి ప్రపంచానికి అందించాం. సైబరాబాద్ నిర్మాణం ద్వారా హైదరాబాద్ ఐటీ గ్లోబల్ హాబ్ గా ఎదిగింది. సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల, అరవింద్ కృష్ణ లాంటి భారతీయులే గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి దిగ్గజ కంపెనీలకు నాయకత్వం వహిస్తున్నారు. విశాఖలోనూ ఇప్పుడు గూగుల్ అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేయబోతోంది. గతంలో ఐటీఈఎస్ లాంటి సేవల్ని వివిధ దేశాలకు ఇక్కడి నుంచే అందించాం. విశాఖ ఇప్పుడు డేటా సెంటర్లకు గ్లోబల్ హాబ్ గా మారుతోంది. ఇక్కడి నుంచే సబ్ సీ కేబుల్ లాంటి వ్యవస్థ కూడా ఏర్పాటు అవుతోంది. అమరావతి నాలెడ్జి ఎకానమీ, క్వాంటం వ్యాలీగా ఉంటుంది. తిరుపతి స్పేస్ సిటీగా నిర్మితం అవుతుంది. అనంతపురం, కడప లాంటి ప్రాంతాలు ఎలక్ట్రానిక్స్ ఏరో స్పేస్ కేంద్రాలుగా ఉంటాయి. విశాఖ చెన్నై, చెన్నైబెంగుళూరు, బెంగుళూరు హైదరాబాద్ >>2

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో

# భారీగా ఎసిబి సోదాలు

### 4 చోట్ల క్రిమినల్ కేసులు

### పలు కీలకపత్రాలు, దస్తావేజులు స్వాధీనం

### ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఎసిబి అధికారులు విచారణ

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది. ఆకస్మిక తనిఖీల్లో 4 చోట్ల క్రిమినల్ కేసులు ఏసీబీ అధికారులు నమోదు చేశారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందికి చెందిన 14 ఇళ్లలో సోదాలు చేపట్టారు. నవంబరు 5,6 తేదీల్లోనూ పలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహించారు. గత నెలలో సిబ్బంది నుంచి అధికారులు పెద్దమొత్తంలో నగదు స్వాధీనం చేసుకున్నారు. విశాఖ జగదాంబ సెంటర్‌లోని రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందిపై కేసు నమోదు చేశారు. జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ మోహనరావు, ఇద్దరు సిబ్బంది ఇళ్లలో సోదాలు చేశారు. విజయనగరం జిల్లా భోగాపురం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందిపై కేసు నమోదు చేశారు. సబ్‌రిజిస్ట్రార్ పందిళ్లపల్లి రామకృష్ణ, ఐదుగురు సిబ్బంది ఇళ్లలో సోదాలు నిర్వహించగా అనంతపురం జిల్లా చిలమత్తూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందిపై కేసు నమోదు చేశారు. జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ ఇన్‌ఛార్జ్ ప్రసాద్‌బాబు, ఇతరులపై ఇళ్లలో సోదాలు చేపట్టారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ పంజా విసిరింది. తెల్లవారుజాము నుంచే ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. కార్యాలయంతో పాటు విజయవాడ భవానీపురంలో నివాసం ఉంటున్న ఇంఛార్జ్ సబ్ రిజిస్టర్ మహమ్మద్ ఇంట్లో తనిఖీలు చేశారు. కొండపల్లిలో జూనియర్ అసిస్టెంట్ దివ్య నివాసంలోనూ ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది. విజయనగరం జిల్లాలోని భోగాపురం, ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నం, ప్రకాశం జిల్లాలోని ఒంగోలు, సత్యసాయి జిల్లాలోని చిలమత్తూరు, నెల్లూరు జిల్లాలోని స్టోన్‌హౌస్‌పేట, విశాఖపట్నం జిల్లాలోని మధురవాడ, పల్నాడు జిల్లా నరసరావుపేట తదితర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అనిశా అధికారులు తనిఖీలు >>2

# వ్యర్థాల నుంచి ఇంధనం



## వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లకు పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లు

## కాకినాడ, నెల్లూరు, కడప, కర్నూలులో ప్లాంట్ల ఏర్పాటు

### మంత్రి నారాయణ సమక్షంలో కుదిరిన ఒప్పందాలు

**విజయవాడ, డిసెంబరు 23, ప్రభాతవార్త** ప్రతినిధి రాష్ట్రంలోని ప్రముఖ మున్సిపాలిటీ ప్రాంతాల్లో ఘన వ్యర్థాల నిర్వహణను ఇందనంగా మారుస్తూ శుభ్రమైన ఆంధ్రప్రదేశ్ సాధన దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు ముందుకు వేసింది. కాకినాడ, నెల్లూరు, కడప, కర్నూలు మున్సిపల్ ప్రాంతాల్లో స్థాపించబడనున్న వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లకు పవర్ పర్చేజ్ అగ్రిమెంట్స్ రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సమక్షంలో మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఘన వ్యర్థాల నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నట్లు తెలిపారు. వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించి, వాటిని ఇంధనంగా మార్చే దిశగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. తద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు పట్టణాల శుభ్రత, పునరుత్పత్తి శక్తి వనరుల అభివృద్ధి సాధనకు వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టులు కీలక పాత్ర పోషించనున్నాయి అని అన్నారు. ఈ ఒప్పందాల ప్రకారం నెల్లూరు, కడప, కర్నూలు ప్లాంట్లకు ఏపీఎస్పీడీసీఎల్, కాకినాడ ప్లాంట్‌కు ఏపీ ఈఎస్పీడీసీఎల్ విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు కుదిరాయన్నారు. డిస్కంల తరఫున ఆంధ్రప్రదేశ్ పవర్ పర్చేజ్ కోఆర్డినేషన్ కమిటీ ప్రభుత్వం తరఫున స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఈ సమన్వయం చేపట్టాయన్నారు. ఈ ప్లాంట్లు జిందాల్ మరియు ఆంటోని లారా కంపెనీల ఆధ్వర్యంలో నిర్మాణం మరియు నిర్వహణ జరుగనున్నాయన్నారు. కాకినాడ (రామేశ్వరం)లోని 21 మున్సిపాల్టీలు కవర్ అయ్యే విధంగా 957 టన్నుల వ్యర్థ ప్రాసెసింగ్ సామర్థంతో 15 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి అయ్యేప్రాజెక్టును మరియు నెల్లూరు (దొంతాలి)లో 9 మున్సిపాల్టీలు కవర్ అయ్యే విధంగా 604 టన్నులు వ్యర్థ ప్రాసెసింగ్ సామర్థంతో 12 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి అయ్యే ప్రాజెక్టును జిందాల్ కంపెనీ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా కడప (కొలుములపల్లి) లో 18 మున్సిపాల్టీలు కవర్ అయ్యే విదంగా 781 టన్నుల వ్యర్థ ప్రాసెసింగ్ సామర్థంతో 15 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యే ప్రాజెక్టును మరియు కర్నూలు (గార్వేయపురం) లో 13 మున్సిపాల్టీలు కవర్ అయ్యే విధంగా 751 టన్నుల వ్యర్థ ప్రాసెసింగ్ సామర్థంతో 15 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యే ప్రాజెక్టును ఆంటోని లారా కంపెనీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నాలుగు ప్లాంట్లు ప్రతి రోజూ సుమారు 3,093 మెట్రిక్ టన్నుల ఘన వ్యర్థాలనుప్రాసెస్ చేయనున్నాయన్నారు. టెండర్ల దశలో విజయవాడ, తిరుపతి ప్లాంట్లు 1600 టన్నుల చెత్తను ప్రాసెస్ చేయనున్నాయన్నారు. ఇప్పటికే గుంటూరు, విశాఖపట్నం లలో ఆపరేషన్‌లో ఉన్న ప్లాంట్ల ద్వారా 2800 టన్నుల చెత్తను ప్రాసెస్ చేయడం జరుగుచున్నదని, తద్వారా 35 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతున్నట్లు ఆయన తెలిపారు. మొత్తం ఈ ఎనిమిది ప్లాంట్లు కలిపి 7,493 టన్నుల చెత్తను శక్తిగా మారుస్తూ 119 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. >>2



## వైకుంఠ దర్శనాలకు

# భారీ ఏర్పాట్లు


### టోకెన్, టిక్కెట్‌లేని భక్తులకు సర్వదర్శనం, ప్రత్యేక దర్శనాలు రద్దు: టిటిడి ఇఒ సింఘాల్

**తిరుమల,డిసెంబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా తిరుమల ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు పకడ్బందీ ఏర్పాట్లుచేసినట్లు టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు. డిసెంబర్ 30నుండి 2026 జనవరి 8వతేదీ వరకు తెరచి వుంచే వైకుంఠద్వార దర్శనాలకు సామాన్యభక్తులకు ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. రెండునెలలుగా అధికార యంత్రాంగం తనిఖీలు నిర్వహించి ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, భద్రత ఏర్పాట్లు, అన్నప్రసాదాలు, వసతి, క్యూలైన్ల నిర్వహణ,పార్కింగ్ సౌకర్యాలపై ప్రణాళికలు సిద్ధం చేశారని చెప్పారు. మంగళవారం తిరుమల ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమం అనంతరం ఆలయం వెలుపల ఇఒ సింఘాల్ మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు దిశానిర్దేశం మేరకు వైకుంఠ ఏకాదశిపై ప్రత్యేక బోర్డు సమావేశం నిర్వహించి ,సామాన్య భక్తులకు పెద్దపీటవేస్తూ కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. డిసెంబర్ 30వతేదీ వైకుంఠఏకాదశి, 31 వైకుంఠద్వాదశి పర్వదినాలతోబాటు జనవరి 1వతేదీ సామాన్యభక్తులకు ఇడిప్ విధానం ద్వారా దర్శన టోకెన్లు జారీచేయడం జరిగిందన్నారు. భక్తులందరికీ అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతోనే ఐదురోజులపాటు ఇడిప్ రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించామన్నారు. మొదటి మూడురోజులకు 1.89లక్షలమంది భక్తులను ఇడిప్‌ద్వారా ఎంపికచేసి స్లాట్‌ల వారీగా టోకెన్లుకేటాయించామన్నారు.

**నిర్దేశిత సమయానికే దర్శనానికి రావాలి:** వైకుంఠద్వార దర్శనాల్లో తొలిమూడురోజులకు టోకన్లు పొందిన భక్తులు నిర్దేశించిన తేదీ, సమయానికి తిరుమలలో క్యూలైన్లకు చేరుకోవాలన్నారు. సమయం ప్రకారమూ భక్తులు దర్శనానికి వస్తే రెండు గంటల్లోనే దర్శనభాగ్యం కలుగుతుందని చెప్పారు.

**టోకెన్,టిక్కెట్ లేనిభక్తులకు సర్వదర్శనంలో:** జనవరి 2వతేదీ నుండి 8వరకు ఎలాంటి దర్శన టిక్కెట్, టోకెన్ లేని భక్తులకు వైకుంఠమ్ 2 నుండి సాధారణసర్వదర్శనంలో అనుమతించి స్వామి వారిని దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేశామని ఇఒ సింఘాల్ తెలిపారు. చివరి వారంరోజులు భక్తులు నేరుగా తిరుమలకు వచ్చి సర్వదర్శనం క్యూలైన్ల ద్వారా వైకుంఠద్వార దర్శనాలు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. అలాగే 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శనాలకు, శ్రీవాణి టిక్కెట్‌లు ఆన్‌లైన్‌లో జారీచేయడం జరిగిందన్నారు.

స్థానికులకు జనవరి 6,7,8తేదీల్లో వైకుంఠద్వార దర్శనాలు కల్పించామని, ఇందుకు ఆన్‌లైన్‌లో రోజుకు ఐదువేల టోకెన్లు 30వతేదీ జారీచేయనున్నట్లు చెప్పారు. అన్నప్రసాదాలు విరివిగా అందించేలా ఏర్పాట్లుచేశామన్నారు. భద్రతపరంగా తిరుమలలో 3,500మంది పోలీసులు, 1,150మంది టిటిడి విజిలెన్స్ అదికారులు, సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లుచేశామన్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ద్వారా ఎప్పటికప్పుడు క్యూలైన్లను, తిరుమలలో పరిస్థితిని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకుని భక్తులు వేచి ఉండే సమయాన్ని తగ్గించేందుకు ప్రణాళికలు రూపొందించామని ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు.



## మార్చి 16 నుంచి

# టెన్త్ పరీక్షలు

### హాజరు కానున్న 6.23లక్షల విద్యార్థులు

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీలో మార్చి 16 నుంచి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగునున్నాయి, 2025-26విద్యాసంవత్సరంలో 6.23 లక్షల మంది విద్యార్థులు పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు కానున్నారు. నామినల్ రోల్, పరీక్ష ఫీజు చెల్లింపు దాదాపుగా పూర్తి కావడంతో ప్రభుత్వ పరీక్షల విభాగం తుది జాబితాను రూపొందించింది. ఈ సంవత్సరం అత్యధికంగా కర్నూలు జిల్లా నుంచి 33,930 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఆ తర్వాత 31,979 మంది అనంతపురం జిల్లా నుంచి పరీక్షలు రాయనున్నారు. 2026 మార్చి 16 నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల టైమ్‌టేబుల్‌ను ఎస్ఎస్‌సీ బోర్డు విడుదల చేసింది. >>2

## 'పల్లె వెలుగు'కు

# ఎసి బస్సులు!

### వచ్చే యేడాది కొత్తగా 1450ఎలక్ట్రిక్ బస్సులు

### పుష్కరాల కోసం గోదావరి జిల్లాల్లో ముందుగా ఛార్జింగ్ స్టేషన్లు

**సచివాలయం,డిసెంబరు 23,ప్రభాతవార్త:** ఏపిఎస్ ఆర్టీసీలో ఇకపై కొత్తగా ప్రవేశపెట్టే ఎలక్ట్రిక్ బస్సులు 'పల్లెవెలుగు'కు చెందనివైనా తప్పనిసరిగా ఏసివే ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రవేశపెట్టదలచిన 1450బస్సులు కూడా ఈవినే కొనుగోలుచేయాలని స్పష్టం చేశారు. రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకొని గోదావరి జిల్లాల్లో ఈవి చార్జింగ్ స్టేషన్లు ముందుగా ఏర్పాటు చేయాలని వీటికి సంబంధించి త్వరలోనే టెండర్లు పిలవాలని సూచించారు. ఏపిఎస్ ఆర్టీసీలో ప్రవేశపెట్టే ఈ బస్సుల రోడ్డు మ్యాప్‌పై సచి వాలయంలో మంగళవారం అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. వచ్చే ఐదేళ్ళలో 8819డిజీల్ బస్సులస్థానంలో ఈవి బస్సులను ప్రవేశపెట్టేందుకు ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారు. ఇంకా 8ఏళ్ళ కన్నా ఎక్కువ కాల పరిమితి ఉన్న బస్సులను ఈవీలుగా మార్పిడి చేయాలని నిర్దేశించారు. ప్రయాణీలకు అవసరాలు తీర్చేలా, సౌకర్యాలు మెరుగయ్యేలా ప్రణాళికలు ఉండాలని సూచించారు. స్త్రీశక్తి -మహిళలకు ఉచిత బస్సుప్రయాణ పథకంతో తలెత్తిన రద్దీకి తగినట్లుగా నూతన బస్సులు ప్రవేశపెట్టాల్సి ఉందన్నారు.

**పర్యావరణ రహితంగా ప్రజా రవాణా:** రాష్ట్రంలో పర్యావరణహితమైన ప్రజా రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈవి బస్సులకు ప్రాధాన్యత ఇస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. 2030నాటికి దశలవారీగా డీజిల్ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్, సీఎన్జీ బస్సులను మాత్రమే నిర్వహించాలన్నారు. దీంతో కాలుష్యం >>2



## నింగిలోకి నేడే 'బ్లూ బర్డ్'

### ఉదయం గం.8.54కు రాకెట్ ప్రయోగం

**సూళ్లూరుపేట, డిసెంబరు23 ప్రభాతవార్త:** ఇస్రో మరో మైలురాయిని అధిగమించేందుకు సిద్ధమవుతోంది. ఇస్రో బాహుబలిగా పేరొందిన ఎల్‌విఎం3-ఎం6 రాకెట్ ద్వారా అమెరికాకు చెందిన వాణిజ్య ఉపగ్రహం బ్లూబర్డ్ బ్లాక్-2 ఈ నెల 24న శ్రీహరికోటలోని రెండవ ప్రయోగ వేదిక నుంచి ఉదయం 8గంటల 54 నిమిషాలకు నింగిలోకి ప్రవేశపెట్టనున్నారు. ఇందుకు సంబంధించి తుదిపరీక్షలు నిర్వహించి ఇస్రో శాస్త్రవేత్తలకు ప్రయోగానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మంగళవారం ఉదయం 8 గంటల 54 నిమిషాలకు ప్రారంభమైన కౌంట్‌డౌన్ సజావుగా కొనసాగుతోంది. 24గంటల అనంతరం బుధవారం ఉదయం 8 గంటల 54 నిమిషాలకు ప్రయోగం జరగనుంది.

## నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం

# 'కరెంటోళ్ల జనబాట'

### వినియోగదార్ల సమస్యలకు సత్వర పరిష్కారం



**తిరుపతి, డిసెంబరు 23 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి సర్కిల్ కార్యాలయం పరిధిలోని తొమ్మిదిజిల్లాల్లోని వినియోగదారులకు 24/7 నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడం, లోవోల్టేజ్ సమస్యను అధిగమించడం, విద్యుత్ సిబ్బంది వినియోగదారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా చూడడం ప్రధానంగా కరెంటోళ్ళ జనబాటకు ఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి శ్రీకారం చుట్టారు. వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసమే ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతోంది. వినియోగదారులతో విద్యుత్‌శాఖ మమేకమై తొలి రోజు 28,672 సమస్యల గుర్తించారు. ఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి వినూత్నంగా ప్రవేశపెట్టిన కరెంటోళ్ళ జనబాట కార్యక్రమం సంస్థ పరిధిలోని తొమ్మిది జిల్లాల్లోని 464 గ్రామాల్లో మంగళవారం ప్రారంభమైంది. సంస్థ రూపొందించిన వినూత్న కార్యక్రమం కరెంటోళ్ళ జనబాటను రాష్ట్ర ఇంధన శాఖామంత్రి మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఇటీవల లాంఛనంగా ప్రారంభించిన విషయం అందరికీ తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, అన్నమయ్య, కడప, అనంతపురం, శ్రీ సత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో సర్కిల్, డివిజన్, సబ్ డివిజన్, సెక్షన్ స్థాయిలో ప్రతి మంగళ, శుక్రవారాల్లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తమ సిబ్బందితో నిర్దేశిత గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమై, ఆయా గ్రామాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతోంది. అదేవిధంగా సంబంధిత సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఆయా గ్రామాల్లో కరెంటోళ్ళ జనబాటను పర్యవేక్షించడం జరుగుతుంది. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది నిర్దేశిత గ్రామాల్లో 11 కెవి, ఎల్‌టి, వ్యవసాయ విద్యుత్ లైన్లను పరిశీలించడం, విద్యుత్తు లైనుకు దగ్గరగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం, వాలిపోయిన స్తంభాలను సరిచేయడం, కిందకి వేలాడే విద్యుత్తు లైనులను సరి చేయడం, ట్రాన్స్ఫార్మర్ దిమ్మెల ఎత్తును పెంచడం లేదా కంచెను ఏర్పాటు చేయడం తదితర సమస్యలు అధికారుల దృష్టికి వచ్చాయి. ఆయా సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పీఎం సూర్యఘర్ పథకం పై అవగాహన కల్పిస్తున్నట్లు శివశంకర్ లోతేటి తెలిపారు.



## డార్జిలింగ్ ప్రమాదంలో లాన్స్ నాయక్ రాజశేఖర్ మృతి

శోకసముద్రంలో ఆలమూరు

2లో



## 'సుప్రీం' ఎసిజిగా కనకమేడల రవీంద్రకుమార్

## భారత్, పాక్ యుద్ధం ఆపింది నేనే

మళ్లీ చెప్పిన ట్రంప్

5లో



మంగళవారం న్యూఢిల్లీలో రాష్ట్రీయ విజ్ఞాన్ పురస్కారాలు ప్రదానం చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

# 'క్వాంటం'లో ఎపి కీలకం

>> కారిడార్లు అతిపెద్ద పారిశ్రామిక కారిడార్లుగా మారుతున్నాయి. ఏపీని క్వాంటంతో పాటు గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మారుస్తున్నాం. వచ్చే 20 ఏళ్లలో చేపట్టాల్సిన రాష్ట్రాభివృద్ధికి ఇప్పుడే కార్యరూపం ఇస్తున్నాం. అమరావతిలో క్వాంటం వ్యాలీ ద్వారా ఓ ఎకో సిస్టమ్ ను తయారు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. భారత్ లో నైపుణ్యాలు ఉన్నప్పటికీ, క్వాంటం రంగంలో మరింత పెట్టుబడులు రావాల్సి ఉంది. నేషనల్ క్వాంటం మిషన్ ద్వారా పెద్ద ఎత్తున ఈ రంగంలో పెట్టుబడులు, నైపుణ్య కల్పన కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది. ఐటీ విప్లవం లాగా ప్రపంచవ్యాప్తంగా క్వాంటం విప్లవాన్ని కూడా భారతీయులు అందిపుచ్చుకోవాల్సి ఉంది. వైద్యం, విద్యుత్, సుస్థిర వ్యవసాయం, ఫైనాన్షియల్ మోడలింగ్, మెటీరియల్స్ డిస్కవరీ, వెదర్ ఫోర్ కాస్టింగ్ లాంటి అంశాల్లో క్వాంటం కంప్యూటింగ్ పరిశోధనలు మానవాళికి ఉపకరిస్తాయి. ఏఐ, క్వాంటం, శాటిలైట్, డ్రోన్ లాంటి టెక్నాలజీలతో వివిధ రంగాల్లో సుస్థిరత సాధించే అవకాశం ఉంటుంది. అతి తక్కువ వ్యయంతోనే ప్రజలకు సేవలు అందించవచ్చు. క్వాంటం టెక్నాలజీ ద్వారా పరిశోధనలకు ఆకాశమే హద్దు." అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

**మన పరిశోధనలు నోబెల్ స్థాయికి చేరేలా క్వాంటం టెక్నాలజీ** ఏపీ నుంచి ఎవరైనా నోబుల్ ప్రైజ్ సాధిస్తే వంద కోట్లు ఇస్తామని గతంలో ప్రకటించాం. క్వాంటం టెక్నాలజీ ద్వారా దీనిని ఎవరైనా అందిపుచ్చుకుంటే వారికి వంద కోట్లు ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నాం. మన పరిశోధనలు ఆ స్థాయిలో ఉండేలా అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఉపకరిస్తుంది. అందుకే అమరావతిలో క్వాంటం ఎకోసిస్టం వచ్చేలా ప్రణాళిక చేశాం.

**మూడు దశాబ్దాల క్రితమే ఐటీ విజన్ తో విప్లవాత్మక మార్పు:** 25 ఏళ్ల క్రితం ఐటీ విజన్ రూపొందించి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. అమెరికాకు సిలికాన్ వ్యాలీ లాగే భారత్ క్వాంటం వ్యాలీగా అమరావతిని తీర్చిదిద్దుతున్నాం. విజ్ఞానం భారతీయుల డీఎన్ఏలోనే ఉంది. క్రీస్తు పూర్వం 2500లోనే భారతీయులు అర్బన్ ప్లానింగ్ చేశారు. ఆయుర్వేద, తక్షశిల, నలంద యూనివర్సిటీలు, సిల్క్ రూట్ లాంటి అంశాలే దీనికి నిదర్శనం. గణితంలో జీరోను, అడ్వాన్స్డ్ ఆస్ట్రానామీ లాంటి రంగాల్లో ఎప్పుడో నైపుణ్యాన్ని భారతీయులు సాధించారు. 2 వేల ఏళ్ల క్రితమే ప్రపంచ జీడీపీలో 40 శాతం భారత్ నుంచే వచ్చేది. ఇప్పుడు 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఉంది. ఈ కార్యక్రమానికి ఐఐటీ మద్రాస్, ఐఐటీ తిరుపతి డైరెక్టర్లు ప్రొఫెసర్ సత్యనారాయణ, ప్రొఫెసర్ కామకోటి, కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం కార్యదర్శి అభయ్ కరాండికర్ సహా వివిధ సంస్థల నిపుణులు హాజరయ్యారు. క్వాంటం టెక్నాలజీ ప్రోగ్రామ్‌ను సమర్థంగా నిర్వహిస్తున్న ఐటీశాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, సీఎంఓ కార్యదర్శి ప్రద్యుమ్నలను ముఖ్యమంత్రి అభినందించారు.



# లక్నో వారణాసి హైవేపై యాక్సిడెంట్

## దట్టమైన పొగమంచుతో ఢీకొంటున్న వాహనాలు

**లక్నో, డిసెంబరు23:** ఉత్తరాది రాష్ట్రాల్లో చలితీవ్రత పెరిగింది. దేశ రాజధాని ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్, ఉత్తరాఖండ్ సహా పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. దట్టంగా పొగమంచు కురుస్తోంది. ఈ పొగ మంచు కారణంగా వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. తాజాగా పొగమంచు తీవ్రతకు విజిబిలిటీ పడిపోవడంతో లక్నోవారణాసి హైవేపై ప్రమాదం చోటు చేసుకుంది. పలు వాహనాలు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా పలువురు గాయపడ్డారు. ఉత్తర ప్రదేశ్ లోని అమేథీ జిల్లాలో గల జాతీయ రహదారిపై దట్టమైన పొగమంచు కురుస్తోంది. ఈ పొగమంచుకు రోడ్డుపై వెళ్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి. ఈ క్రమంలో అమేథీసుల్తాన్‌పూర్ మలుపు సమీపంలో ఓ ట్రక్కు రోడ్డు పక్కన ఉన్న రెయిలింగ్‌ను ఢీ కొట్టింది. ఆ తర్వాత మరో మూడు ట్రక్కులు, ఒక కారు, బస్సు ఒకదానికొకటి ఢీ కొన్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ వివేక్ సింగ్ తెలిపారు. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోగా16 మంది గాయపడ్డట్లు చెప్పారు.సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అనంతరం ఢీకొన్నవాహనాలను యంత్రాల సాయంతో పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. ఈ నేపథ్యంలో వాహనదారులకు పోలీసులు కీలక విజ్ఞప్తి చేశారు. పొగమంచు పరిస్థితుల కారణంగా విజిబిలిటీ సరిగా లేదని, వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# టెక్సాస్‌లో కుప్పకూలిన మెక్సికో నేవీ చిన్నవిమానం



**టెక్సాస్, డిసెంబరు 25:** అమెరికాలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. టెక్సాస్‌లోని గాల్వెస్టన్ సమీపంలో మెక్సికన్ నేవీకి చెందిన చిన్న విమానం కూలింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతిచెందినట్లు తెలుస్తోంది. మృతుల్లో రెండేళ్ల చిన్నారి కూడా ఉండటం గమనార్హం. యాక్సిడెంట్‌లో గాయపడిన వారిని వైద్యం కోసం తరలిస్తున్న సమయంలో విమానం కూలిపోయిందని అధికారులు తెలిపారు. ప్రమాద సమయంలో విమానంలో మొత్తం 8 మంది ఉన్నట్లు సమాచారం. వారిలో నలుగురు మెక్సికన్ నేవీకి చెందిన సిబ్బంది కాగా, మిగిలిన నలుగురు సాధారణ పౌరులు. ప్రమాదంలో గాయపడిన చిన్నారిని చికిత్స కోసం తరలిస్తుండగా విమానం కూలిపోయిందని అధికారులు వెల్లడించారు. విమానం కూలిపోయిన వెంటనే అమెరికా కోస్ట్ గార్డ్, స్థానిక పోలీసు విభాగాలు, అత్యవసర సేవా బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. గాల్వెస్టన్ బే ప్రాంతంలో విజిబులిటీ తక్కువగా ఉండటం వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. అయితే అసలు కారణంపై ఇంకా స్పష్టత రాలేదని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్, నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డు సంయుక్తంగా దర్యాప్తు ప్రారంభించాయి. కాగా, మృతుల కుటుంబాలకు మెక్సికన్ ప్రభుత్వం సంతాపం ప్రకటించింది.

# బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై పెచ్చుమీరుతున్న దాడులు

## ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గ్యుటర్రెస్

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** బంగ్లాదేశ్‌లో చోటుచేసుకుంటున్న హింస పట్ల యూఎన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ ఆందోళన వ్యక్తం చేశారు. హిందూ వ్యక్తిని కొట్టి చంపిన ఘటన పట్ల ఆయన రియాక్ట్ అయ్యారు. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న హింసాత్మక ఘటనలు ఆందోళన కలిగిస్తున్న విషయం వాస్తవమే అని యూఎన్ సెక్రటరీ జనరల్ ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ తెలిపారు. బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయన్న అంశంపై స్పందన కోరగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్ అయినా మరే ఇతర దేశమైనా, మెజార్టీకి చెందని ప్రజలు సురక్షితంగా ఉండాలని, బంగ్లాదేశీయులందరూ సేఫ్‌గా ఉండాలని, దేశంలోని ప్రతి పౌరుడు సురక్షితంగా ఉండేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని విశ్వాసంతో ఉన్నట్లు దుజారిక్ తెలిపారు. బంగ్లాదేశ్‌లోని అనేక మీడియా సంస్థలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మీడియా సంస్థలను టార్గెట్ చేయడంలో తమ జీవన హక్కు ప్రమాదంలో పడినట్లు బంగ్లా జర్నలిస్టులు ఆరోపించారు. బంగ్లా మీడియా ప్రస్తుతం దీన అవస్థలో ఉన్నదని, భావస్వేచ్ఛను హరించారని జర్నలిస్టులు పేర్కొన్నారు. ఢాకాలో ఉన్న ప్రోతమ్ ఆలో, ద డెయిలీ స్టార్ వార్తాపత్రికల ఆఫీసులకు నిప్పు పెట్టిన ఘటన నేపథ్యంలో పలువురు ఎడిటర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఆఫీసులకు నిప్పుపెట్టిన సమయంలో చాలా మంది జర్నలిస్టులు లోపలే చిక్కుకుపోయారని, పోలీసులు ఫైర్ సర్వీసులను రాకుండా అడ్డుకున్నారని ఎడిటర్లు ఆరోపించారు.

# మార్చి 16 నుంచి టెన్త్ పరీక్షలు

>> 2026 మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల సమయం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు. మార్చి 16న ఫస్ట్ లాంగ్వేజ్, 18న సెకెండ్ లాంగ్వేజ్, 20న ఇంగ్లీష్, 23న గణితం, 25న భౌతికశాస్త్రం, 28న జీవశాస్త్రం, 30న సాంఘికశాస్త్రం, 31న ఫస్ట్ లాంగ్వేజ్ (పేపర్2), ఏప్రిల్ 1న ఓఎస్ఎస్‌సీ సెకెండ్ లాంగ్వేజ్ పేపర్2 పరీక్షలు నిర్వహించనున్నా మొత్తం విద్యార్థుల్లో 94 మంది ఆంగ్ల మాధ్యమంలో పరీక్షలు రాయనున్నారు. అయితే పరీక్షలకు ఇన్విజిలేటర్ల కేటాయింపులో ప్రభుత్వ పరీక్షల విభాగం ఈ ఏడాది కొత్త మార్పులు చేపట్టింది. పరీక్షల నిర్వహణకు ఆన్‌లైన్ విధానం ద్వారా ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులకు పరీక్షల విధులను కేటాయించనున్నారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు డిజిటల్ రూపంలో లీప్ యాప్ ద్వారా సిబ్బందికి అందజేస్తారు. మూల్యాంకనంలో మార్కుల లెక్కింపులో తప్పులు లేకుండా ఉండేందుకు ఈ సారి ట్యాబ్‌ల ద్వారా మార్కులు నమోదు చేయడానికి సర్వం సిద్ధం చేశారు. సహాయ ఎగ్జామినర్ నమోదు చేసిన మార్కులను చీఫ్ ఎగ్జామినర్ మరోసారి పరిశీలిస్తారు. గత పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో మార్కుల నమోదులో తప్పులు, కూడికలు వెలుగు చూడడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. పరీక్షలకు ఇన్విజిలేటర్ల కేటాయింపులో ప్రభుత్వ పరీక్షల విభాగం ఈ ఏడాది కొత్త మార్పులు చేపట్టింది. పరీక్షల నిర్వహణకు ఆన్‌లైన్ విధానం ద్వారా ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులకు పరీక్షల విధులను కేటాయించనున్నారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు డిజిటల్ రూపంలో లీప్ యాప్ ద్వారా సిబ్బందికి అందజేస్తారు. మూల్యాంకనంలో మార్కుల లెక్కింపులో తప్పులు లేకుండా ఉండేందుకు ఈ సారి ట్యాబ్‌ల ద్వారా మార్కులు నమోదు చేయడానికి సర్వం సిద్ధం చేశారు. సహాయ ఎగ్జామినర్ నమోదు చేసిన మార్కులను చీఫ్ ఎగ్జామినర్ మరోసారి పరిశీలిస్తారు. గత పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో మార్కుల నమోదులో తప్పులు, కూడికలు వెలుగు చూడడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది పదో తరగతి ప్రశ్నాపత్రంలో కొన్ని మార్పులు చేశారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం సమీక్ష, జ్ఞానం అంచనా, విశ్లేషణ (పరాఖ్) విధానంలో ఈ ఏడాది పదో తరగతి ప్రశ్నపత్రాల్లో స్వల్ప మార్పులు చేశారు. ఈ నేపథ్యంలో బ్లూప్రింట్లను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచడంతో పాటు ఇప్పటికే పాఠశాలలకు పంపించారు.

# 'పల్లె వెలుగు'కు ఎసి బస్సులు!

>> తగ్గడమే కాకుండా సంస్థపై ఆర్థిక భారం తగ్గుతుందని చెప్పారు.ఈ బస్సుల మెయింటేనెన్స్ ప్రైవేట్ ఆపరేటర్లకు అప్పగించాలన్నారు.స్వయం సమృద్ధి సాధించేలా రైల్వే శాఖ తరహాలో ఏపిఎస్ఆర్టీసీ కార్గో రవాణాపై మరింత దృష్టి పెట్టాలన్నారు.పీఎం-ఈ బస్ సేవా పథకం కింద 750ఈ-బస్సులు రాష్ట్రానికి అందిస్తుందని అలాగే తిరుమల-తిరుపతికి మరో 300ఈ-బస్సులు ఇచ్చేందుకు కూడా కేంద్రం సూత్రప్రాయంగా అంగీకరించిందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. థింక్ గ్యాస్ సంస్థ భాగస్వామ్యంతో చిత్తూరు-వెల్లూరు మార్గంలో నడిపే డీజిల్ బస్సులను సిఎన్జీగా మార్చే పైలట్ ప్రాజెక్టు ట్రయల్ రన్ విజయవంతమైందని అధికారులు చెప్పారు.

# పన్నుల కోసం జనాభాను పెంచొద్దు: హైకోర్టు

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** అధికారిక జనాభా లెక్కలకు ప్రభుత్వాలు వేర్వేరు నిర్వచనాలు చెప్పడానికి వీల్లేదని హైకోర్టు పేర్కొంది. చట్టంలో నిర్దేశించిన జనాభా నిర్వచనాన్ని మార్పులు చేర్పులు చేయడానికి వీల్లేదని స్పష్టం చేసింది. అధికారిక జనాభా లెక్కల ఆధారంగానే బార్లకు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్‌ను వసూలు చేయాలంది. శాస్త్రీయ ప్రామాణికతను పాటించి తీరాలని తేల్చి చెప్పింది. 2011 తర్వాత జనాభా గణన జరగలేదని చెప్పి ఆ సంఖ్యను ఎట్టిపరిస్థితుల్లోనూ పెంచడానికి వీల్లేదంది. చట్ట ప్రకారం అందుబాటులో ఉన్న 2011 జనగణననే ప్రామాణికంగా తీసుకునే రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ ఖరారు చేయాలంది. 50 వేల కన్నా తక్కువ జనాభా ఉన్న మున్సిపాలిటీలో రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ రూ.35 లక్షలను వసూలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జస్టిస్ తర్లాడ రాజశేఖరరావు తీర్పు వెలువరించారు. మైదుకూరు మున్సిపాల్టీ జనాభా 50 వేలు కంటే తక్కువగా ఉన్నందున సదరు ట్యాక్స్‌ను రూ.55 లక్షల నుంచి రూ.35 లక్షలకు సవరించాలంటూ లక్ష్మీ ॥ వెంకటేశ్వర రెస్టారెంట్ అండ్ బార్ యజమాని సిజి వెంకట సుబ్బయ్య చేసిన అభ్యర్థనకు కడప జిల్లా ఎక్సైజ్ అధికారి జారీ చేసిన ప్రొసీడింగ్స్ చెల్లవని తేల్చింది. వాటిని రద్దు చేసింది. ఎక్సైజ్ ట్యాక్స్‌ను రూ.35 లక్షలకు సవరించాలని పిటిషనరు సుబ్బయ్య వినతిని మరోసారి పున్ణపరిశీలన చేసి 6 వారాల్లో చట్ట ప్రకారం నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు తీర్పులో పేర్కొంది. మైదుకూరు మున్సిపాల్టీ జనాభా 2011 లెక్కల ప్రకారం 45,790 మంది. జనాభా 50 వేలకు పైబడి ఉందంటూ రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ రూ.55 లక్షలుగా ఎక్సైజ్‌శాఖ అధికారులు ఖరారు చేయడాన్ని సుబ్బయ్య హైకోర్టులో సవాల్ చేసిన కేసులో తీర్పు వెలువడింది. మున్సిపల్ కమిషనరు జనాభా పెరుగుదలను 1.9 శాతంగా లెక్కించి మొత్తం జనాభాను 56,310గా నిర్ధారించడాన్ని తప్పుపట్టింది. ఈ లెక్కలకు ఏ విధమైన శాస్త్రీయ ప్రామాణికత లేదని తేల్చింది. అధికారిక జనాభా లెక్కలకు కొత్త నిర్వచనం ఎలా చెబుతారని ప్రశ్నించింది. తమ ఉత్తర్వులను పరిగణనలోకి తీసుకుని పిటిషనరు వినతిని 6 వారాల్లోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించింది.



మంగళవారం పులివెందుల నియోజకవర్గంలో పర్యటిస్తున్న మాజీ సిఎం జగన్

# ప్రతి ఒక్కరూ పోరాటపటిమతో ముందుకు వెళ్లాలి

## దారుణంగా వ్యవహరిస్తోన్న కూటమి ప్రభుత్వం: ప్రజా దర్బార్‌లో మాజీ సిఎం జగన్

**పులివెందుల, డిసెంబరు 23 ప్రభాత వార్త :** ప్రతి ఒక్కరూ పోరాట పంథాను ఎంచుకొని ముందుకు సాగాలి అని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తోందని మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పులివెందుల మూడు రోజులు పర్యటనలో భాగంగా మంగళవారం 4 గంటలకు జగన్ బెంగుళూరు నుంచి పులివెందులకు చేరుకున్నారు. పులివెందులలోని భాకరాపురంలో ఉన్న క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ లో జగన్ ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డితో కలిసి కార్యకర్తలు, ప్రజలు, నేతలు, అభిమానులతో మమేకమై వారి బాధలు, కష్టాలు, సమస్యలు వినీ నేనున్నాను అంటూ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చాలా దారుణంగా వ్యవహరిస్తోందని, అరాచక పాలన సాగిస్తోందని, ఎవరూ అధైర్యపడొద్దని సూచించారు. టీడీపీ అరాచకాలను పార్టీ శ్రేణులు ధైర్యంగా ఎదుర్కోవాలని జగన్ సూచించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ ఎమ్మెల్యే సుధా, రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, బద్వేల్ వైకాపా ఇంచార్జ్ గోవింద్ రెడ్డి ,మున్సిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప ,జిల్లా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**నేడు ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జగన్:** ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం పాల్గొనన్నారు. ఇడుపులపాయలోని ప్రార్థన మందిరంలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ముఖ్య నేతలు పాల్గొని వచ్చే స్థానిక ఎన్నికల గురించి, జిల్లాలో జరుగుతున్న రాజకీయాలపై చర్చించనున్నారు.

# ఏకకాలంలో సబ్‌రిజిస్ట్రార్, మరో వ్యక్తి ఇళ్లల్లో ఎసిబి సోదాలు

## తెల్లవారుజామునే సబ్‌రిజిస్ట్రార్ ప్రసాద్, మరో వ్యక్తి అదుపులోకి

**చిలమత్తూరు, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా గత నెల రోజుల క్రితం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి ఎక్కువైందని ముఖ్యమంత్రి పేషీకి ఫిర్యాదులు వెళ్లడంతో ఏకకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ఏసిబి అధికారులు పలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సోదాలు నిర్వహించిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ సోదాల్లో అప్పుడు కార్యాలయంలో పట్టుబడిన అధికారులతో పాటు సబ్‌రిజిస్ట్రార్లకు సంబంధీకులైన వ్యక్తులు జరిపిన ఫోన్‌పే లావాదేవీలపై అనధికార చెల్లింపులు అంటూ ఏసిబి అధికారులు గుర్తించి విచారిస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే అప్పటి సత్యసాయి జిల్లా చిలమత్తూరు సబ్‌రిజిస్ట్రార్‌గా వున్న ప్రసాద్‌బాబును అనంతపురంలోని తన ఇంటిలో మంగళవారం తెల్లవారు జామున అదుపులోకి తీసుకోగా అతని మద్దతుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న చిలమత్తూరుకు చెందిన ఓ వ్యక్తిని తన ఇంటిలోనే అదుపులోకి తీసుకుని విచారించారు. దాదాపు ఏడు ఎనిమిది గంటల పాటు సుదీర్ఘంగా అటు సబ్‌రిజిస్ట్రార్ ప్రసాద్‌బాబు ఇంటిలో ఇటు ప్రైవేటు వ్యక్తి ఇంటిలో వేర్వేరుగా ఏసిబి అధికారులు క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. సబ్‌రిజిస్ట్రార్‌కు మద్దతుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఇంటిలో సోదాలు నిర్వహించిన ఏసిబి అధికారులు ఆ వ్యక్తి కుటుంబసభ్యులకు చెందిన బ్యాంకు పాసుపుస్తకాలను, బాధితుని ఫోన్‌ను మరింత విచారణకై ఏసిబి అధికారులు వెంట తీసుకెళ్లారు. ప్రైవేటు వ్యక్తి ఇంటిలో ఏసిబి అధికారులు నిర్వహించిన సోదాల్లో ఆదాయానికి మించిన ఆస్తులు ఏవైనా వుంటే బహిరంగంగా ఏసిబి అధికారులు తెలిపేవారు. కాగా అలాంటి ఆధారాలు లభ్యం కాకపోవడంతోనే పాసుపుస్తకాలు, ఫోన్‌ను వెంట తీసుకెళ్లారని ఇక్కడ అర్థమవుతోంది. రాష్ట్ర చరిత్రలో అవినీతికి పాల్పడిన ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారుల ఇళ్లల్లో సోదాలు నిర్వహించే ఏసిబి అధికారులు తాజాగా మద్దతుగా వున్న వ్యక్తి ఇంటిపై సోదాలు నిర్వహించడం సంచలనంగా మారింది. ఈ సోదాల్లో ఏసిబి ఇన్‌స్పెక్టర్ జయమ్మ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఈ విషయంలో కేసు నమోదైందా లేదా అన్నది ఏసిబి అధికారుల నుండే తెలియాల్సి ఉంది.



చిలమత్తూరు సబ్‌రిజిస్ట్రార్‌గా వున్న ప్రసాద్‌బాబు ఇంటిలో సోదాలు నిర్వహిస్తున్న ఏసిబి అధికారులు

# భారీగా ఎసిబి సోదాలు

>> చేపట్టారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ ఆకస్మిక దాడులు చేసింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై అవినీతి ఆరోపణలు రావడంతో అధికారులు మెరుపు దాడులు చేశారు. బయట వ్యక్తులను అనుమతించకుండా కార్యాలయం గేట్లు కూడా మూసేశారు. సాధారణ తనిఖీల్లో భాగంగానే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి విచ్చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. తమ పరిధిలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను కూడా తనిఖీ చేస్తున్నామని ఏసీబీ అధికారులు వివరించారు. ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణలతో విజయనగరం జిల్లా భోగాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది ఇళ్లలో ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. సబ్ రిజిస్ట్రార్ పందిళ్లపల్లి రామకృష్ణ సహా ఆరుగురు సిబ్బంది ఇళ్లలో తనిఖీలు చేసి పలు కీలక ఆధారాలు స్వాధీనం చేసుకున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అనధికార విధులు నిర్వహించే కనకరాజు ఇంటి నుంచి రూ.15 లక్షలు క్యాష్, 12 బ్యాంక్ పాసు పుస్తకాలతో పాటు ఆస్తుల పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. 20 రోజుల కిందట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చేసిన తనిఖీల్లో అనిశా అధికారులకు, సబ్‌రిజిస్ట్రార్‌కు చెందిన ఆదాయానికి మించిన ఆస్తులకు సంబంధించిన కీలక ఆధారాలు లభ్యమయ్యాయి. వాటి ఆధారంగా సబ్ రిజిస్ట్రార్ రామకృష్ణ సహా మిగిలిన సిబ్బంది ఇళ్లల్లో ఏకకాలంలో విస్తృత తనిఖీలు చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా చిలమత్తూరు సబ్ రిజిస్ట్రార్ ప్రసాద్ బాబు ఇంట్లోనూ ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. చిలమత్తూరు సబ్ రిజిస్ట్రార్ ప్రసాద్‌బాబు అనంతపురంలో నివాసం ఉంటున్నారు. చిలమత్తూరులో ఉంటున్న సోమశేఖర్ అనే వ్యక్తి ద్వారా సబ్ రిజిస్ట్రార్‌కు నగదు లావాదేవీలు ఉన్నాయనే విషయమై గతంలో కేసు నమోదైంది. కోర్టు ఆదేశాలతో ఇవాళ మళ్లీ ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. అనంతపురంలోని ప్రసాద్ బాబు ఇంట్లో, చిలమత్తూరు ఉంటున్న సోమశేఖర్ నివాసంలో ఏకకాలంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. నగదు బ్యాంకు లావాదేవీలు, ఇతర రికార్డులను పరిశీలించారు. డీఎస్పీ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో అనంతపురంలోని రాజహంస గోల్డ్ హోమ్స్‌లో ఉన్న చిలమత్తూరు సబ్ రిజిస్ట్రార్ ప్రసాద్ బాబు ఇంట్లో కూడా ఏసీబీ తనిఖీలు చేపట్టారు. బ్యాంకు లావాదేవీలు,ఇతర రికార్డులను పరిశీలించారు. ప్రస్తుతం ఆయా రికార్డుల ఆధారంగా వివరాలు సేకరిస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. వీటి ఆధారంగా వివరాలు సేకరిస్తున్నామని ఏసీబీ అధికారులు వెల్లడించారు.

# వ్యర్థాల నుంచి ఇంధనం

>> రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో పేరుకుపోయిన 85 లక్షల టన్నుల చెత్త ఈ ఏడాది అక్టోబరు 2కల్లా పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రతి రోజూ సేకరించబడే చెత్తను ఎప్పటి కప్పుడు ప్రాసెస్ చేసి ఇంధనంగా మార్చే ప్రక్రియకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తున్నదని, ఈ నేపథ్యంలో ఈ ఒప్పందాలు కురుర్చుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎన్ఆర్ఈడిపి ఎండి కమలాకర్ బాబు, ఏపీపీసీసీ చీఫ్ జనరల్ మేనేజర్ డి. రాజేంద్ర ప్రసాద్, ఏపీఎస్పీడీసీఎల్ ఫ్ జనరల్ మేనేజర్ బి. ఉమాపతి, ఈపీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎల్. మహేంద్రనాథ్, పిపిసిసి జనరల్ మేనేజర్ పి.ప్రభాకర్, జిందాల్ వెస్ట్ టు ఎనర్జీ ప్లాంట్స్ అధ్యక్షుడు ఎం.వి.చారి,ఆంటోని లారా కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ఎన్.నారాయణరావు పాల్గొన్నారు.

# డార్జిలింగ్ ప్రమాదంలో లాన్స్ నాయక్ రాజశేఖర్ మృతి

## శోకసముద్రంలో ఆలమూరు

**పెనుమంట్ర, ప్రభాతవార్త:** మండలంలోని పొలమూరు చెందిన లాన్స్ నాయక్ రాజశేఖర్ పశ్చిమబెంగాల్ డార్జిలింగ్ సమీపంలోని టీస్టా నదిలో ప్రమాదవశాత్తు మృతి చెందారు. గుండె నిండా దేశభక్తి త్యాగం నిండిన రక్తం ఈ జెండా అంటే అంకిత భావం కలబోసిన రూపమే నాయక్. సోమవారం శీతాకాలపు శిక్షణ నిర్వహిస్తుండగా ఇండియన్ ఆర్మీలో విధులు నిర్వహిస్తున్న జవాన్ రాజ శేఖర్ మృతదేహాన్ని సుదీర్ఘ రెస్క్యూ ఆపరేషన్ తరువాత కనుగొన్నట్లు ఆర్మీ అధికారులు వెల్లడించారు. దీంతో శేఖర్ సొంత గ్రామం ఆలమూరులో విషాద ఛాయలు అలుముకున్నాయి. బుధవారం ఆయన మృతదేహం స్వగ్రామానికి తరలించనున్నారు. ప్రమాదానికి సంబంధించి ఆర్మీ అధికారులు విచారణ చేపట్టనున్నారు. విజయవాడ నుండి మృతదేహాన్ని బుధవారం తీసుకువస్తారు. ఆయనకు సెల్యూట్ చేస్తూ ఆయన దేశ సేవలు చిర స్మరణీయమని చాటుతూ భారీ ర్యాలీని కూడా ఏర్పాటు చేశారు.

# 'సుప్రీం' ఎసిజిగా కనకమేడల రవీంద్రకుమార్

**విజయవాడ,డిసెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్‌కు కేంద్ర ప్రభుత్వం కీలక బాధ్యతలుఅప్పగించింది. సుప్రీంకోర్టులో భారత ప్రభుత్వాన్ని ప్రాతినిధ్యం వహించే అదనపు సొలిసిటర్ జనరల్ గా ఆయనను మోదీ సర్కార్ నియమించింది. ఈ పదవిలో ఆయన మూడేళ్ల పాటు కొనసాగనున్నట్లు కేంద్ర ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ పదవికి దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన న్యాయపదవుల్లో ఒక్కటిగా గుర్తింపు ఉంది. కనకమేడల రవీంద్ర కుమార్ నియామకం న్యాయరంగంలో ఆయనకు ఉన్న అనుభవానికి, సామర్థ్యానికి గుర్తింపుగా రాజకీయ, న్యాయవర్గాలు భావిస్తున్నాయి.రాజకీయ జీవితంతో పాటు న్యాయరంగంలోనూ చురుకైన పాత్ర పోషించిన ఆయనకు ఇప్పుడు దేశస్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించడం ప్రత్యేకంగా నిలుస్తోంది. కేంద్ర ప్రభుత్వ విధానాలకు సంబంధించిన న్యాయ అంశాలపై కనకమేడల రవీంద్ర కుమార్ కీలక పాత్ర పోషించనున్నారు. రాజ్యాంగపరమైన కీలక వివాదాల్లో ప్రభుత్వ వాదనను ఆయన బలంగా వినిపిస్తారని కేంద్రం భావిస్తోంది. తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్‌ని కీలక పదవి వరించింది. సుప్రీంకోర్టులో అదనపు సొలిసిటర్ జనరల్‌గా తెలుగు రాష్ట్రాలకు చెందిన ఆయన నియమితులవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## వారం - వర్జ్యం

24-12-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం
హేమంత ఋతువు, శుక్లపక్షం
చవితి మ.1.08, మూల కార్తె
శ్రవణ ఉ.7.07, వర్జ్యం : ఉ.11.19-12.59
దు.ఉ.11.45 - 12.30
శుభసమయం : ఉ.9.30-10.15
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** ఇంటియందు శుభకార్యాలు దిగ్విజయంగా పూర్తి చేస్తారు. పుస్తక పఠనం యందు ఆసక్తిగా వుంటారు. వస్త్రలాభం.

**వృషభం:** పాలసీ రెన్యువల్ పట్ల అప్రమత్తత వహించండి. చేపట్టిన కార్యక్రమాలు నిదానంగా పూర్తి చేస్తారు.సభలలో పాల్గుంటారు.

**మిథునం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. నూతన విద్యావకాశాలు లభిస్తాయి.కాంట్రాక్టులు దక్కుతాయి.

**కర్కాటకం:** ఇంటా బయటా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆప్తుల నుండి సహాయ సహకారాలు అందు కుంటారు.

**సింహం:** సంబంధ బాంధవ్యాలు మెరుగ్గా ఉంటాయి. మిత్రులతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. వాహనయోగం కలదు.

**కన్య :** అనుకోని అవకాశాలు దగ్గరకు వస్తాయి. దూరపు ప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకుంటారు. సోదరుల కలయిక.

**తుల :** కాలానుగుణంగా పరిస్థితులను మార్చుకోగలుగుతారు. వృత్తి, ఉద్యోగాలు, వ్యాపారాలు సానుకూలంగా ఉంటాయి. వస్త్రలాభం.

**వృశ్చికం:** కుటుంబ పురోభివృద్ధి. సంఘంలో గౌరవ మర్యాదలు పెంపొందుతాయి. స్పెక్యులేషన్ లాభించదు.

**ధనుస్సు:** కార్యాలయంలో సెలవు కోసం మీరు చేసే యత్నాలు ఫలవంతం కాకపోవచ్చు. ప్రయాణాలు.శుభకార్యాలలో పాల్గొంటారు.

**మకరం:** మధ్యవర్తిత్వాలు చేయడం, మానుకోవడం చెప్పదగిన సూచన. శుభ ఆహ్వానాలు అందుకుంటారు.వాహనయోగం.

**కుంభం:** ప్రయాణాలలో వస్తుభద్రత పట్ల జాగ్రత్తలు పాటించండి. నూతన పదవీ ప్రాప్తి కలుగుతుంది.ఇంటా బయటా ప్రోత్సాహం.

**మీనం:** పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడుతాయి. ఆ పరిచయాలు మీకు అనుకూలంగా మారుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

24-12Pg3exHMNWJQECBT.qxd:24-12Pg3exHMNWJQECBT.qxd 1/1/02 7:02 AM Page 1



## ప్రభుత్వ రంగంలోని నిర్మాణ పనులకు సిమెంటు ధరలు తగ్గింపు

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతి నిధి:** ప్రభుత్వ రంగంలో కొనసాగుతోన్న నిర్మాణ పనులకు వినియోగించే సిమెంటు ధరలను తగ్గిస్తూ ఏపీ గవర్నమెంట్ ఉత్తర్వులు జారీ చేసింది. జీఎస్టి 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ ద్వారా నిర్వహించే పనులకు ఈ తగ్గింపు వర్తిస్తుంది. పిపిసి, ఒపిసి, పిఎస్సి తరహా సిమెంటుపై తాజా ధరలను ప్రకటించారు. పిపిసి సిమెంట్ ధర గతంలో బస్తా రూ.260 ఉండగా, దానిని ఇప్పుడు రూ.240గా ఖరారు చేశారు. అలాగే ఒపిసి సిమెంటు ధర రూ.270 ఉండగా, దానిని రూ.249, పిఎస్ సి సిమెంటు ధర రూ.250 ఉండగా, దానిని రూ.231కు తగ్గించారు. అయితే ఉత్తరాంధ్ర జిల్లాలుగా ఉన్న శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో మాత్రం తగ్గింపు తక్కువగా ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ జిల్లాల్లో పిపిసి సిమెంటు రూ.250, ఒపిసి సిమెంటు రూ.259, పిఎస్సి సిమెంటు రూ.241గా ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది.

# తొలి మూడురోజులు టోకెన్లున్న భక్తులకే వైకుంఠ దర్శనం !



తిరుమలకొండకు వచ్చినా మిగిలిన భక్తులకు దర్శనాలు ఇవ్వం

అసౌకర్యం కలగకుండా పూర్తి ఏర్పాట్లు : చైర్మన్ నాయుడు

**తిరుమల,డిసెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలకు తొలిమూడురోజులు డిసెంబర్ 30,31,జనవరి 1న దర్శన టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే అనుమతినిస్తామని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు స్పష్టమైన ప్రకటన చేశారు. ఆ మూడురోజులు ఎలాంటి టోకెన్లు లేని భక్తులు తిరుమలకొండకు వచ్చినా దర్శనాలు కల్పించలేమని, ఆలయంలోపలకు అనుమతించడం కుదరని వెల్లడించారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ,దర్శనాలు టోకెన్లున్న వారికి మాత్రమేనని ఛైర్మన్ నాయుడు తేల్చిచెప్పారు. తిరుమలకు సాధారణంగానే భక్తులు వచ్చినా పైన ఏర్పాట్లు, విద్యుత్ అలంకరణలు, అదనపు ముస్తాబు చూసుకోవచ్చున్నారు. భక్తులను ఎవరినీ తిరుమలకు రావద్దని చెప్పడం లేదని, అయితే టోకెన్లు ఉన్న వారికి మాత్రమే దర్శనాలు ఉంటాయని భక్తులకు స్పష్టమైన విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 30,31తేదీల్లో వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాల్లో భక్తులను అనుమతించే విషయం, ఏర్పాట్లు, వదంతులుపై మంగళవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఛైర్మన్ బిఆర్నాయుడు మీడియాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తీసుకున్న చర్యలు, పటిష్టమైన విధానం అమలు,ఏర్పాట్లుపై వివరించారు. కొంతమంది సామాజిక మాధ్యమాల్లో వైకుంఠ ఏకాదశి,ద్వాదశిన తిరుమలకు భక్తులు రావద్దని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, అయితే టోకెన్లు లేని భక్తులకు దర్శనాలు చేయించలేమనే చెబుతున్నామన్నారు. గత ఏడాది చోటుచేసుకున్న సంఘటనలతో ఈ ఏడాది పూర్తిగా ఆన్లైన్లో దర్శన టోకెన్లు జారీచేయడం జరిగిందన్నారు. తొలి మూడు రోజులకు 1.89లక్షల మంది సామాన్యభక్తులకు ఇ డిప్ ద్వారా టోకెన్లు కేటాయించామన్నారు. టోకెన్లలో ఉన్న వివరాల మేరకు భక్తులు ఆయారోజుల్లో నిర్ధేశిత సమయానికి రావాలని సూచించారు. గత మూడునెలల నుండి వైకుంఠ దర్శనాలకు సంబంధించి పూర్తిస్థాయి ప్రణాళికలతో ఉన్నామన్నారు. ఇప్పటినుండే భక్తులకు విస్తృతస్థాయిలో అవగాహన ,చైతన్యం కల్పించేలా ప్రచారం చేయడం జరుగుతుం దన్నారు. తిరుమలకు నేరుగా భక్తులు వచ్చినా టోకెన్లు లేకుంటే దర్శనాలు ఉండవనేది తెలుసుకోవాలన్నారు. తిరుమలకు వచ్చి చిన్నపాటి ఇబ్బందులుకు గురికావద్దని ఆయన విజ్ఞప్తిచేశారు. భక్తులకు సేవచేయడానికి పద్దతి ప్రకారం విధానాలను అమలుచేస్తున్నామన్నారు. తిరుమలకు వచ్చి ప్రశాంతంగా, సాఫీగా ఉంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఎవరైనా అనవసరంగా రెచ్చగొట్టేలా ప్రయత్నిస్తే పోలీసులు, టిటిడి విజిలెన్స్ విభాగాలు ముందుచూపుతో వ్యవహరిస్తాయని ఛైర్మన్ తెలిపారు. ఉన్నంతవరకు అవకాశాన్ని బట్టి టోకెన్లు ఉన్న వారికే దర్శనాలు కల్పిస్తామని దీనిపై తెలుగురాష్ట్రాలు, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లో మరింతగా విస్తృతంగా ప్రచారం చేస్తామని, ఫ్లెక్సీలు, కరపత్రాలు, గోడపత్రికలతో జనంలోకి తీసుకెళతామని ఛైర్మన్ బిఆర్నాయుడు తెలిపారు.

మీడియా ప్రతినిధులు కూడా వైకుంఠద్వార దర్శనాలపై ప్రజలకు మరింతగా అవగాహన కల్పించాలని ఆయన కోరారు.ఈ మీడియా సమావేశంలో టిటిడి సిపిఆర్ఒ డాక్టర్తలారి రవి, పిఆర్ఒ నీలిమ పాల్గొన్నారు.

# జీవవైవిధ్య కేలండర్ ఆవిష్కరించిన సిఎం



జీవవైవిధ్యం కీలకంశంగా శాసనసభా వ్యవస్థ ప్రచురించిన క్యాలెండరును ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ శాసన సభా వ్యవస్థ ప్రచురించిన 2026 సంవత్సర కేలెండర్ను సీం చంద్రబాబు ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి మజిలీ కార్యాలయంలో మంగళవారం స్పీకర్ అయ్యన్న పాత్రుడుతో కలిసి ముఖ్యమంత్రి వాల్ కేలెండర్, టేబుల్ కేలెండర్, డైరీలను ఆవిష్కరించారు. జీవ వైవిధ్యం ఆంధ్రప్రదేశ్ సజీవ వారసత్వం థీమ్తో కేలండర్.. జీవవైవిధ్యం - ఆంధ్రప్రదేశ్ సజీవ వారసత్వం అనే థీమ్తో ఈ కేలెండర్ రూపొందించారు. తూర్పు కనుమలు, విశాలమైన గడ్డి మైదానాలు, కోరింగా మడ అడవులు, సుదీర్ఘ బంగాళాఖాత తీర ప్రాంతం... ఇలా ఆంధ్రప్రదేశ్లోని విభిన్న ఆవరణ వ్యవస్థలకు చెందిన పన్నెండు వన్యప్రాణుల చిత్రాలతో కేలెండర్ తయారు చేశారు. ప్రకృతి వారసత్వం, కళా సంప్రదాయం, ఆధునికతలను మేళవింపు చేశారు. సాంప్రదాయ కలంకారీ శైలిలో అత్యంత సుందరంగా చిత్రాలను తీర్చిదిద్దారు. ఈ చిత్రాలు రూపొందించేందుకు ఏఐని వినియోగించామని అసెంబ్లీ స్పీకరు అయ్యన్న పాత్రుడు,సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర సీఎం చంద్రబాబుకు వివరించారు.ఇందుకు స్పందించిన ప్రకృతిని కాపాడుకోవాలనే మన సమిష్టి బాధ్యతను ఈ కేలెండర్ గుర్తుచేస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన వన్యప్రాణి, పర్యావరణ పరిరక్షణ కమిటీ ఉండటం సంతోషించాల్సిన విషయమని తెలిపారు. స్పీకర్ మాట్లాడుతూ...పర్యావరణం, వన్యప్రాణుల సంరక్షణ పట్ల శాసనసభకు ఉన్న నిబద్ధత, వన్యప్రాణులు, ప్రకృతిని కాపాడాల్సిన ఆవశ్యకతపై సమాజాన్ని చైతన్యపరిచేందుకు ప్రజాప్రతినిధుల సభ చేస్తున్న ప్రయత్నంగా 2026 కేలెండర్ను రూపొందించినట్లు స్పీకర్ తెలిపారవివరించారు. 2026 సంవత్సర క్యాలెండర్ను చక్కగా డిజైన్ చేశారని సీఎం అన్నారు. ప్రకృతిని కాపాడుకోవాలనే మంచి సందేశంతో క్యాలెండర్ ఉందని ప్రశంసించారు. పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ గురించి ఈ క్యాలెండర్ గొప్ప సందేశాన్ని ఇస్తోందని, అలాగే వాతావరణ మార్పుతో కలిగే పరిణామాలనూ వివరిస్తోందని అన్నారు. ప్రకృతిని కాపాడుకోవాలనే మన సమిష్టి బాధ్యతను ఈ కేలెండర్ గుర్తుచేస్తుందని అన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన వన్యప్రాణి, పర్యావరణ పరిరక్షణ కమిటీ ఉండటం సంతోషించాల్సిన విషయమని తెలిపారు. స్పీకర్ మాట్లాడుతూ...పర్యావరణం, వన్యప్రాణుల సంరక్షణ పట్ల శాసనసభకు ఉన్న నిబద్ధత, వన్యప్రాణులు,

ప్రకృతిని కాపాడాల్సిన ఆవశ్యకతపై సమాజాన్ని చైతన్యపరిచేందుకు ప్రజాప్రతినిధుల సభ చేస్తున్న ప్రయత్నంగా 2026 కేలెండర్ను రూపొందించినట్లు స్పీకర్ తెలిపారఈ కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్, శాసన పరిషత్ పాల్గొన్నారు.



## సౌత్జోన్ యూత్ ఫెస్టివల్లో తిరుపతి ఎస్వీయూ ఫైన్ఆర్ట్స్విద్యార్థుల ప్రతిభ

**యూనివర్సిటీక్యాంపస్(తిరుపతి),ప్రభాతవార్త:** తమిళనాడు చెన్నైనగరంలో జరిగిన 39వ దక్షిణభారత యూత్ఫెస్టివల్-2025లో తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్స్ అందుకున్నారు. హిందుస్థాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ నిర్వహించిన యూత్ఫెస్టివల్లో ఎస్వీయూ ఫైన్ఆర్ట్స్ కేటగిరిలో విద్యార్థులు ప్రతిభను చూపారు. ర్యాలీలో నాల్గవస్థానం, క్లాసికల్ ఫెర్క్యూషన్లో తృతీయబహుమతి ప్రతీప్.కె, ఫోల్క్/ట్రైబల్డ్యాన్స్ లో నాల్గవ స్థానం, వాద్వివాద్(హిందీ డిబేట్లో)నాల్గవ స్థానం, క్లేమోడలింగ్లో కె.తేజ మొదటిస్థానం, రంగోలిలో ఎం.వీరాంజనేయులు మొదటి స్థానంలో నిలిచారు. ఈ అంశాల్లో తిరుపతి ఎస్వీయూ విద్యార్థులు ప్రతిభచూపారని ఎస్వీయూనివర్సిటీ డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్ కల్చరల్ అఫైర్స్ కల్చరల్ కో ఆర్డినేటర్ డాక్టర్ వివేక్ పత్తిపాటి తెలిపారు.

# పాతకేసు తిరగేస్తున్నారు!

- గోవిందరాజస్వామి ఆలయంలో భారీగా బంగారం స్వాహాపై దర్యాప్తు

**తిరుమల,డిసెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానం పరిధిలోని తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో మూడేళ్ళక్రిందట ఆలయ విమానగోపురం బంగారుతాపడం పనుల్లో భారీగా 50కిలోల వరకు బంగారం మాయమైన ఉదంతంపై తాజాగా టిటిడి విజిలెన్స్అధికారులు దర్యాప్తు మొదలుపెట్టారు. 2020లోనే తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో ఉత్సవమూర్తుల కిరీటం దొంగతనం జరగడం, ఆ ఉదంతంలో మహారాష్ట్ర భక్తుడు పట్టుబడటం తెలిసిందే. అప్పట్లోనే ఈ వరుస ఆరోపణలతో బంగారు మాయమైందనే ఘటన వెలుగుచూసింది. ఆ తరువాత రెండేళ్ళకు ఆలయంలో బంగారుతాపడం పనులు చేపట్టినా అప్పటికే బంగారుమాయంపై అప్పట్లో టిటిడి పాలకమండలి పెద్దలు, టిటిడి అధికారులు ఈ ఘటనపై నామమాత్రంగా విచారణ చేపట్టి మిన్నకుండిపోయారు. గతంలోనే ఈ ఆరోపణల్ని అప్పటి టిటిడి అధికారులు కొట్టివేశారు. దీంతో ఆలయంలో బంగారుమాయంపై ఉద్యోగసంఘాలు అనుమానం వ్యక్తం చేసినా ఎవరికివారే సైలెంట్అయ్యారు. ఇప్పుడు తాజాగా టిటిడిలో గత అవినీతి అక్రమాలపై టిటిడి పాలకమండలి దర్యాప్తు జరిపిస్తున్న సమయంలో గోవిందరాజస్వామి ఆలయంలో బంగారూమాయంపై వాస్తవాలు ఎంతవరకు ఉన్నాయనే నిగ్గుతేల్చేందుకు టిటిడి పాలకమండలి విజిలెన్స్విచారణకు ఆదేశించింది. 2022-2023 మధ్యకాలంలో గోవిందరాజస్వామి ఆలయ విమానగోపురానికి బంగారుతాపడం పనులు చేసేందుకు టిటిడి వందకిలోల బంగారం కేటాయించింది. తొలుత ఈ బంగారాన్ని ఆలయానికి వెనుకవైపు ఉన్న పాత హుజూర్ఆఫీస్ బంగారుఖజానా(ట్రెజరీ)లో భద్రపరిచారు. అక్కడ పొరలుగా(లేయర్లుగా )బంగారు తాపడం చేయాల్సి ఉంది. ఇందుకు తొమ్మిదిపొరాలుతో తాపడం పనులు చేపట్టాలి. అయితే అప్పట్లోనే ఈ కాంట్రాక్టర్, కార్మికులు రెండు పొరలతో బంగారుతాపడం చేసేసి చేతులు దులుపేసుకున్నారు.దీనిపై దాదాపు సగం బంగారం మాయమైందని అప్పట్లోనే బలమైన ఆరోపణలు ఉద్యోగులు వ్యక్తం చేశారు.కానీ విచారణ మాత్రం జరగలేదు. సబ్లీజుకు పనులు చేపట్టేలా అప్పటి ఆలయ అధికారులు చూశారనేది టిటిడి విజిలెన్స్తిరుపతి విభాగం విచారణ చేపట్టేందుకు సిద్ధమైంది. ఇప్పుడు ఉద్యోగుల నుండి అందిన ఫిర్యాదులపై దృష్టి పెట్టింది.





ఏలేటి రాజు, ఏలేటి అంజిబాబు(ఫైల్ఫొటో)

# అదుపు తప్పిన వేగం

పొలమూరు ప్రమాదంలో ముగ్గురు మృతి

**పెనుమంట్ర ప్రభాతవార్త** మితిమీరిన వేగంతో వాహనాన్ని నడిపి ప్రమాదంలో ముగ్గురునిమృత్యువు కబాలించింది. విలాసాల కొరకు అత్యంత వేగంగా నడిపే వాహనాలు పిల్లలకు కొనివ్వడంతో ప్రమాదనికి కారణమని స్థానికులు భావిస్తున్నారు. చేతికి అందిన కొడుకు ప్రమాదంలో దుర్మరణం కావడంతో ఆ కుటుంబాల్లో విషాదం నెలకొంది. పెనుమంట్ర పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెనుమంట్ర మండలం పొలమూరు లోని సోమవారం అర్ధరాత్రి మితిమీరిన వేగంతో వాహనం నడుపుతూ సిమెంట్ గోడను ఢీకొని ముగ్గురు యువకులు దుర్మరణం పాలయ్యారు. పొలమూరు లూథరన్ చర్చి వద్ద నిర్వహించిన యూత్ క్రిస్మస్ కు వచ్చిన స్నేహితుని ఇంటి వద్ద దించేందుకు జూక్ బైక్ పై వెళుతుండగా మార్గ మధ్యలో అదుపుతప్పి బస్టాండ్ సమీపంలో కూరగాయల దుకాణం నుండి దూసుకుని వెళ్లి గోడను ఢీకొని సంఘటనలో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో ఏలేటి రాజు(19), ఏలేటి అంజిబాబు(22), కోళ్ల సత్యనారాయణ(21) మృతి చెందారు.ఈ సంఘటనపై పెనుగొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాయుడు విజయ్ కుమార్ సంఘటన స్థలానికి పరిశీలించి ,కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వేగంగా బైక్ నడు పుతూ గోడను ఢీకొన్న ప్రమాదంలో పొలమూరు కి చెందిన ఏలేటి అంజి బాబు, ఏలేటి రాజు, కోళ్ల సత్యనారాయణ మృతి చెందడంతో పొలమూరులో విషాదఛాయి దాలనుకున్నాయి. ఏలేటి అంజి బాబుకు భార్య,కుమార్తె ఉన్నారు. భార్య గర్భవతి కావడంతో ఆ కుటుంబంలో మరణించాడనే వార్త తెలియడంతో కుటుంబ సభ్యులు తన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఏలేటి రాజు పొలమూరు లోని పెట్రోల్ బంక్ లో పనిచేస్తున్నాడు. ఏలేటి భాస్కర్ రావుకు ఒక్కడే కుమారుడు కావడంతో గంపెడు ఆశలు పెట్టుకున్న కొడుకు ప్రాణాలు గాల్లో కలిసి పోయాయని రోధించడంతో కన్నీరు పర్యంతమయ్యారు.



సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్2026 పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు.

# సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్ 2026 పోస్టర్ ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు

- సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో రాకెట్ తయారీ పోటీలు

**విజయవాడ, డిసెంబర్ 23,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యార్థులు, కాలేజీ యువతలో రాకెట్ల తయారీ నైపుణ్యాలను వెలికి తీసేలా సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్ పోటీలను రాష్ట్రప్రభుత్వం నిర్వహించనుంది. దీనికి సంబంధించి సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్ 2026 పోస్టర్ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో జనవరి 22వ తేదీ నుంచి 24వ తేదీ వరకు మూడు రోజుల పాటు గుంటూరు విజ్ఞాన్ యూనివర్సిటీలో ఫైనల్స్ జరగనున్నాయి. దీనికి సంబంధించిన పోస్టర్ను సచివాలయంలో సీఎం ఆవిష్కరించారు. సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అమరావతి ఆధ్వర్యంలో మొట్టమొదటి సారి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, రవాణా, పెట్టుబడులు మౌలిక సదుపాయాల కల్పనా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు సీఎంకు వివరించారు. కాలేజీ స్థాయిలో కెమికల్ రాకెట్రీ, పాఠశాల స్థాయిలో హైడ్రో రాకెట్రీ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కెమికల్ రాకెట్రీ విభాగంలో 16 ఏళ్లకు పైబడిన వారు, హైడ్రో రాకెట్రీ విభాగంలో 6 నుంచి 12 ఏళ్ల మధ్య వయసున్న వారు పాల్గొననున్నారని తెలిపారు.

# టెన్త్ విద్యార్థుల్లో పరీక్షల ఒత్తిడి తగ్గించాలని నిర్ణయం

విద్యారులకు కౌన్సెలింగ్ కోసం మార్గదర్శకాలు విడుదల చేసిన ప్రభుత్వం

**విజయవాడ,డిసెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** పదో తరగతి విద్యార్థుల్లో పరీక్షల ఒత్తిడి, ఆందోళనను తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకుగానూ పాఠశాల విద్యాశాఖ మార్గదర్శకాలు విడుదల చేసింది. విద్యార్థుల్లో పరీక్షల ఒత్తిడి, ఆందోళనను తగ్గించేందుకు ఉదయం, మధ్యాహ్నం మొదటి పీరియడ్లలో తొలి 10 నిమిషాల పాటు యోగా, ధ్యానం చేయించాలని ఉపాధ్యాయులకు సూచించింది. విశ్రాంతి పద్ధతులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతిరోజూ చివరి పీరియడ్లో పోటీ లేని ఆటలు ఆడించాలని పేర్కొంది. ప్రధానోపాధ్యాయులు, తరగతి ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు చేయవల్సిన పనులను విడివిడిగా వివరించింది. ప్రతిరోజూ ఉదయం అసెంబ్లీలో అకడమిక్ ఒత్తిడి, పరీక్షల ఆందోళన తగ్గించి, వారిలో స్ఫూర్తి నింపేలా ప్రసంగాలు చేయించనున్నారు. పాఠశాల ప్రాంగణంలోని ముఖ్య ప్రదేశాల్లో ఒత్తిడి నిర్వహణ, ఎదుర్కొనే విధానంపై పోస్టర్లు ప్రదర్శన నిర్వహించ నున్నారు. పరీక్షల్లో ఫెయిల్ అవుతామనే భయం, సహచరులతో పోలిక, ఆందోళన, డిప్రెషన్ ఎదుర్కొనేలా విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇవ్వాలని పాఠశాల విద్యాశాఖ మార్గదర్శకాలు విడుదల చేసింది. విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను ఉపాధ్యాయులతో చర్చించే అవకాశం కల్పించడంతో పాటు, సహాయ బాక్సులు కూడా పెట్టనున్నారు. కొందరు నెమ్మదిగా నేర్చుకుంటారు. అలాంటి పిల్లలకు క్రమశిక్షణా బెదిరింపులు ఉండకూడదు. ఉపాధ్యాయులు వారి విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. వారితో స్నేహభావంతో మెలగాలి. అతిథి ఉపన్యాసకులు, జిల్లా స్థాయి అధికారులతో ఒత్తిడి నిర్వహణ, జీవన నైపుణ్యాలపై సెషన్లు కూడా నిర్వహించాలి. పాఠశాల ప్రాంగణంలో నడక, తోట పనులు చేపట్టి, పిల్లల్లో ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందించే విధంగా విద్యార్థులను ప్రోత్సహించాలి. విద్యార్థులు తమ బలబలాలు అర్థం చేసుకునేలా చూడాలి. వారి తల్లి దండ్రులకు వాస్తవ పరిస్థితులను వివరించాలి. పరీక్షలకు సిద్ధం అయ్యే వేళ స్క్రీన్ టైం నియంత్రించాలి.

# తిరుమల సమాచారం

## వైకుంఠ ఏకాదశికి శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనంకు సుగంధద్రవ్యాలు తీసుకెళుతున్న అధికారులు

**తిరుమల,డిసెంబర్ 23ప్రభాత వార్తప్రతి నిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు కలి యుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆల యంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం ముందు ముందు మంగళవారం ఉద యం కోయిల్ ఆళ్వార్ తిరు మంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు మహాయజ్ఞంలా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆలయం అంతటా సుగంధపరిమళ ద్రవ్యంతో శుద్ధి చేశారు. ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు సాగిన ఈ మహాయజ్ఞంలో రాష్ట్రమంత్రులు అనగాని సత్యప్రసాద్, ఆనంరామనారాయణరెడ్డి, టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు, టిటిడి ఇఒ అనిల్కుమార్సింఘాల్, బోర్డు సభ్యులు భానుప్రకాశ్రెడ్డి, నరేష్కుమార్, శాంతారాం,సదాశివరావు, టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ అర్చకులు, ఉద్యోగులు పాల్గొని ఆలయంలోపల బంగారువాకిలి నుండి ఉప ఆలయాలు, మహద్వారం వరకు నీటితో శుభ్రంగా కడిగారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం,గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా సంప్రోక్షణ చేశారు. ఉదయం 10గంటలకు ప్రోటోకాల్ విఐపిలకు బ్రేక్ దర్శనం చేయించి నంతరం 11గంటలకు సర్వదర్శనం భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈసందర్భంగా ఆలయంలో జరగాల్సిన అష్టదళపాదపద్మారాధన సేవ రద్దయ్యింది. ఏడాదిలో వైకుంఠ ఏకాదశి,ఉగాది ఆస్థానం, ,ఆణివార ఆస్థానం,వార్షిక బ్రహ్మోత్సవాలు ముందువచ్చే మంగళవారాల్లో నాలుగుసార్లు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టడం ఆనవాయితీ.

## శ్రీవారి సేవలో సుప్రీంకోర్టు జడ్జిలు



**తిరుమల,డిసెంబర్ 23పభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని మంగళవారం ఉదయం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ప్రశాంత్కుమార్మిశ్రా, జస్టిస్ అరవింద్కుమార్ దర్శించుకున్నారు.ఉదయం నైవేద్యవిరామ సమయంలో ఆలయంలోనికి చేరుకుని న్యాయమూర్తులు శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## భగవంతుని ఆశీస్సులతో రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందాలి

- వైకుంఠ ద్వార దర్శనాలకు పూర్తి ఏర్పాట్లు



**తిరుమల,డిసెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటే శ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్రం అన్ని విధాలా మరింతగా అభివృద్ధిచెందాలని వేడుకున్నట్లు రాష్ట్ర మంత్రుల కమిటీ ఆకాంక్షించింది. సిఎం చంద్రబాబు నాయుడుకు మరింత శక్తిసామర్థ్యాలు ప్రసాదించాలని కోరామన్నారు. రాష్ట్రప్రజలను భగవంతుడు చల్లగా చూడాలని ఆకాంక్షించారు.రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్యభక్తులకు టిటిడి ప్రాధాన్యత కల్పించి, సకల ఏర్పాట్లు చేపట్టిందన్నారు. పూర్తిగా ప్రశాంతంగా భక్తులు వైకుంఠ దర్శనాలు చేసుకోవాలని కోరారు. రాష్ట్రమంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, తెలంగాణ మంత్రి దామోదర రాజనర్సింహా, టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు,టిటిడి సివిఎస్ఒ మురళీకృష్ణతో కలసి మంత్రులు మంగళవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శుభలేఖ పంపితే నవవధూవరులకు శ్రీవారి ఆశీర్వాదం అక్షింతలు



**తిరుమల,డిసెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి నిత్యకల్యాణచక్రవర్తిగా విరాజిల్లు తున్నాడు. అలాగే తనను నమ్మిన భక్తకుటుం బంలో నూతనంగా పెళ్ళిచేసుకునే పెళ్ళి కుమార్తె, పెళ్ళికుమారుడికి శ్రీవారి దీవెనలతో అక్షింతలు, కుంకుమ, కంకణం, శ్రీవేంకటేశ్వర స్వామి, పద్మావతి అమ్మవారి ఫోటోలతో కూడిన ఆశీర్వచనం పత్రిక "కల్యాణ సంస్కృతి"పుస్తకం టిటిడి అందిస్తోంది. ప్రతి ఏడాది శుభలేఖ పంపిన లక్షకుపైగా వధూవరులకు శ్రీవారి దీవెనలతో కల్యాణం జరుగుతోంది. నూతన వధూవరులు కోటి ఆశలతో కొత్తజీవితాన్ని ప్రారంభిస్తారు. శ్రీవారి దివ్యఆశీస్సులకు పూర్తిచిరునామాతో శుభలేఖను టిటిడికి పంపాలి. వధూవరుల కల్యాణంలో మొదటి ఘట్టంగా కంకణధారణచేస్తారు. ఉపద్రవాల నుండి రక్షించే రక్షాబంధనమైన కంకణాలను వరుడి కుడిచేతికి, వధువు ఎడమచేతికి ధరింపజేస్తారు. ఇందుకోసం పద్మావతిఅమ్మవారి ఆశీస్సులతో సకల శుభాలు కోరుతూ కుంకుమ, కంకణధారణకు కంకణం పంపుతారు.వివాహంలో భాగంగా చివరగా తలంబ్రాలు పోసే ఆచారం. నవదంపతులకు సకల మంగళాలు కలగాలిన, సత్కర్మలు పెంపొందాలని దాంపత్యం ఫలప్రదం కావాలని,బార్యాభర్తలు పరస్పరం ప్రీతిపాత్రులు కావాలని, సిరిసంపదలు కలగాలని టిటిడి కోరుతూ శ్రీవారి ఆశీస్సులతో తలంబ్రాలు పంపుతుంది. తిరుపతిలోని టిటిడి పరిపాలనాభవనంలో శుద్ధప్రతివిభాగం(తపాల విభాగం)సిబ్బంది నిరంతరం శ్రమిస్తూ ప్రతి సంవత్సరం లక్షకుపైగా నూతన జంటలకు శ్రీవారి ఆశీస్సులందిస్తున్నారు.

**- శ్రీవారి ఆశీస్సులు పొందే విధానం:** శ్రీవారి ఆశీస్సులు పొందదలచిన నూతన వధూవరులు తమ పూర్తి చిరునామాతో "కార్యనిర్వహణాధికారి,టిటిడి పరిపాలన భవనం,కెటిరోడ్డు, తిరుపతి-517501"పేరున వివాహపత్రికను పంపాలి, మరిన్ని వివరాలకు టిటిడి కాల్సెంటర్ 155257 నంబర్కు సంప్రదించాలి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
సంక్షిప్త టెండర్ ప్రకటన
CT No.1/TO/DB/EE R&B/VSP@AKP/2025-26 తేది: 16.12.2025
అనకాపల్లి జిల్లా (R&B) డివిజన్లో 01 పనికి రూ.0.99 లక్షల యొక్క మొత్తం కొరకు ఆఫ్లైన్ టెండర్లు కోరబడుతున్నవి. టెండర్ షెడ్యూల్స్ కొరకు అవసరమైన తేది: 23.12.2025 మ.3.00గం. నుండి 30.12.2025 మ.3.30గం. వరకు. తదుపరి వివరాలు దిగువ సంతకందారుని నుండి పొందవచ్చును. ఫోన్ నం: 08912558365.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, (R&B) అనకాపల్లి.
DIPR.NO. 18503/CL/ADVT/1/1/2022-23 తేది: 23.12.2025

VMRDA విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ
పత్రికా ప్రకటన
Eoffice No.11021/111/2025/L8 (c-3077096), Dt: 22-12-2025
ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా M/s.Subhashraya Infra Developers rep. by its Managing Directors శ్రీ గొంతు శరత్ మరియు ఇతరులు విజయనగరం జిల్లా, డెంకాద మండలం, అక్కివరం గ్రామం నందలి సర్వే సంఖ్యలు 244/11 & 246/9Pలో ఎకరములు 3.1675 సెంట్లు గల భూమిని లేఅవుట్ అనుమతి నిమిత్తము దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆన్లైన్ నెం.1167/0074/LP/VMRDA/2025 నందు పరిశీలన నిమిత్తమైయున్నది.
కావున పైన తెలిపిన లేఅవుట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగి యున్న యెడల ఈ ప్రకటన జారీ చేసిన తేది నుండి 7 రోజులలోపు వి.యం.ఆర్.డి.ఎ. కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియచేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి, సదరు దరఖాస్తు పై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.
సం/- మెట్రో పాలిటిన్ కమీషనర్, VMRDA

24-12 pg4.qxd:24-12 pg4.qxd 1/1/02 6:34 AM Page 1



వార్త


మిక్కిలి ధనవంతుడై, గొప్ప విద్య కాని, గొప్పఅధికారం కాని పొందినప్పటికీ గర్వంలేక ఏ వ్యక్తి ప్రవర్తిస్తాడో అతడే పండితుడు.

-అరిస్టాటిల్

# ఆదాయ వనరుగా ఇ-వ్యర్థాలు

ఇ-వ్యర్థాలతో అనర్థాలు ఉన్నట్లు ఈ మధ్య కాలంలో కొంత సమాచారాన్నిచ్చి ప్రభుత్వమే హెచ్చరిస్తోంది. కాగా ఇవేవ్యర్థాలు వేలం వేస్తే ప్రభుత్వానికి బోలెడంత రాబడి వచ్చింది. దీంతో సృష్టిలో వ్యర్థమైనవేవీ ఉండవని తేలిపోయింది. పనికి రానివని బయట వదిలేసిన ఈవ్యర్థాలు వల్ల అనర్థాలతో పాటు, వాటిని అమ్మేస్తే కొనుక్కునే వాళ్ళుకూడాఉంటారని తేటతెల్లమవుతోంది. ఈ వేలంలో వ్యర్థాల విక్రయంతో కేంద్రనికి రూ.2200కోట్ల రాబడులు వచ్చాయి. ప్రభుత్వ విభాగాల్లో తొలగించిన ఈవేస్ట్, ఇతర వ్యర్థాలను తొలగించడం లేదా వేలం ద్వారా మొత్తం రూ.2200 కోట్ల రూపాయలు రాబట్టగలిగింది. గత ఏడాది కూడా మంచి ఆదాయమే వచ్చింది. 2021 డిసెంబరు నుంచి ఈ ఏడాది నవంబరు నెలాఖరు వరకూ నిర్వహించిన బిడ్డింగ్ ప్రక్రియలో ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, వివిధ ప్రభుత్వ శాఖల్లో వ్యర్థాలన్నింటినీ ఈవేలం వేయడంతో రూ.220 కోట్లు సమకూరింది. ప్రభుత్వ ఈ మార్కెట్స్ (జిఇఎం) ఈ ప్రక్రియ నిర్వహించగా, మొత్తం 13 వేలకు పైగా వేలాలు నిర్వహిస్తే సుమారు 23వేలమంది కన్నా ఎక్కువ సంఖ్యలో రిజిస్టరు బిడ్డర్లు పాల్గొన్నారు. అలాగే 17 వేల మంది వేలం పాటదారులు కూడా ఈ నాలుగేళ్ల వ్యవధిలో ప్రభుత్వ స్క్రాప్‌ను కొనుగోలు చేసారని అంచనా. లక్నోలో అలిగంజ్లో 100కు పైగా ఈడబ్ల్యుఎస్ ప్లాట్లను ఎస్బిఐ వేలం వేస్తే సుమారు రూ.3453 కోట్లు రాబడులు వచ్చాయి. అలాగే నేషనల్ జూలాజికల్ పార్క్ లో కూడా అత్యధిక బిడ్ వచ్చింది. జిప్సమ్ వేలంలో 3.35 కోట్లు ఆరావళి జిప్సమ్ మినరల్స్ ఇండియా కంపెనీ 216 కాలం చెల్లిన వాహనాలు జమ్ము డివిజన్లోను, బోర్డర్ రోడ్స్ సంస్థలో సాల్వేజ్ ఉత్పత్తులు, గుల్మర్ డార్మిటరీని ఐదేళ్లకాలానికి లీజు వంటివి ఈ వేలంలోనే జరిగాయి. ఇలా ప్రభుత్వ శాఖల్లో వృధాఅయిన వ్యర్థాలు, గవర్నమెంట్ ఈ మార్కెట్స్ వేలం ద్వారా విక్రయిస్తోంది. మొత్తం ఈ వ్యవస్థను ఇకపై జిఇఎం పర్యవేక్షి ఒచడంవల్ల పారదర్శకతతో పాటు రికవరీ రాబడులు కూడా అత్యధి కంగానే ఉంటున్నాయి. భారతదేశంలో విసర్జన వ్యర్థాల నుంచి కేంద్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయం స్పష్టంగా ఒకే సంఖ్యలో ఇవ్వడం కష్టం, ఎందుకంటే ఇది పలు వివిధ కారకాలు, విధానాలు, వ్యర్థాల నిర్వహణ విధా నాలపై ఆధారపడి ఉంటుంది. అయితే, ఆ ఆదాయం భారతదేశంలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణకు సంబంధించి, ప్రభుత్వం ఎక్స్టెండెడ్ ప్రొడ్యూసర్ రస్పాన్సిబిలిటీవిధానం ప్రారంభించింది. ఈ విధానం ప్రకారం, ప్లాస్టిక్ ఉత్పత్తి చేసేవారు వాటి సేకరణ, పునర్వినియోగానికి బాధ్యులవు తారు. ఈ విధానం ద్వారా, ఉత్పత్తి చేసే వారికి చెల్లిం చాల్సిన ఫీజులు, క్రీడా పథకాలు, పునర్వినియోగ కేంద్రాల స్థాపన వల ప్రభుత్వానికి ఆదాయంఅందిస్తాయి. భారతదేశంలో వ్యర్థాల నుంచి శక్తిని ఉత్పత్తి చేసే పథకాలు పెరిగిపోతున్నాయి. కొన్ని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు ఈ ప్రాజెక్టుల ద్వారా ఆదాయం పొందుతాయి. వాటి ద్వారా పన్నులు కూడా ప్రభుత్వానికి వస్తాయి. శహరీ వ్యర్థాల నిర్వహణ నగరాల్లోని వ్యర్థాల నిర్వహణకు సంబంధించి, మునిసిపల్ సంస్థలు వసూలు చేసే ఫీజులు కేంద్ర ప్రభుత్వానికి వేర్వేరు పన్నులు, ఫైనాన్స్ అండ్ గ్రాంట్స్ రూపంలో ఆదాయం అందిస్తాయి. రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా భాగస్వామ్యం ఉంటుంది. ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ కోసం ,ప్లాస్టిక్ ఉత్పత్తులపై ఉన్న పన్నులు, నూతన పథకాల ద్వారా వచ్చిన ఆదాయం ఇలాంటి మార్గాలలో కేంద్ర ప్రభుత్వం ఆదాయం పొందుతుంది. దేశంలో విసర్జన వ్యర్థాల నుంచి ప్రత్యక్షంగా ఎలాంటి ఒక అంచనా ఇవ్వడం కష్టం. అయితే, ప్రభుత్వానికి వచ్చే ఆదాయం ప్రధానంగా పన్నులు, ఫీజులు, పెట్టుబడులు, శక్తిఉత్పత్తి ప్రాజెక్టుల ద్వారావస్తుంది. విసర్జన వ్యర్థాల నిర్వహణ ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రత్యక్షంగా ఆదాయం పొందుతుంది. అవి స్థానికప్రభుత్వాలు, ప్రైవేట్ రంగసంస్థలు, పునర్వినియోగ ప్రక్రియలు, వ్యర్థాల నిర్వహణ విధానాలపై ఆధారపడి ఉంటాయి. ప్లాస్టిక్ ఉత్పత్తి చేసే కంపెనీలు వాటి సేకరణ, రీసైక్లింగ్ బాధ్యతను తీసుకోవాలి. ఈ ప్రక్రియ ద్వారా ప్రభుత్వం పలు ఫీజులు, పన్నులు వసూలు చేస్తుంది. ప్రస్తుతం, దేశంలో 2.5మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరిస్తే, ఈ వ్యర్థాల నిర్వహణకు అవసరమైన వనరుల కోసం 10వేల కోట్ల రూపాయల వరకు ఆదాయం వచ్చిందని అంచనా. దేశంలో ప్రతి యేటా 50మిలియన్ టన్నుల మునిసిపల్ వ్యర్థాలు ఉత్పత్తి అవుతాయి. వ్యర్థాల నిర్వహణ పథకాలు ద్వారా 8వేల కోట్లు పైగా ఆదాయం దేశవ్యాప్తంగా ప్రణాళిక, నిర్వహణ ద్వారా సమీకరించబడుతుంది. నగరాల నుండి సేకరించే వ్యర్థాల నిర్వహణసేవలు, రీసైక్లింగ్, పునర్వినియోగం ద్వారా మునిసిపాలిటీలు స్థానిక ప్రభుత్వాలు ఆదాయం సేకరిస్తాయి. నగరాల నుండి శహరీ వ్యర్థాల నిర్వహణ కోసం సేకరిం చబడే ఫీజులు కూడా కేంద్రానికి వస్తాయి. ప్రతి నగరంలో పర్యావరణ పరిరక్షణ కోసం నగర సంస్థలు, మునిసిపాలిటీలు వ్యర్థాల సేకరణ, రీసైక్లింగ్ కోసం ఫీజులు వసూలు చేస్తాయి. ప్రభుత్వం ప్లాస్టిక్ ఉత్పత్తులపై పన్నులను విధించింది. ప్లాస్టిక్ వాడకం తగ్గించ డానికి తీసుకున్న చర్యలు ద్వారా పన్నులు, ఫీజులు, గ్లోబల్ గ్రీన్ బాండ్లు, తదితర మార్గాలలో ఆదాయం సేకరించబడుతుంది. ఈ పన్నులు, ఫీజులు వెయ్యి కోట్ల రూపాయల వరకు వసూలు అవుతాయి. 20వేల కోట్ల రూపాయల వరకు

మాట్లాడానికి ముందు శ్రద్ధగా వినాలి. రాయడానికి ముందు బాగా ఆలోచించాలి.



ప్లిని

అందరికీ ఆశలు ఉంటాయి.కాని కొందరు మాత్రమే ఆలోచిస్తారు.చాలా కొందరు మాత్రమే ఆచరిస్తారు.



బెంజిమెన్ ఫ్రాంక్లిన్

# భారత్ దౌత్యవిధానానికి మెరుగులద్దిన '25'

**భారత్ విషయానికి వస్తే 2025 సంవత్సరం ఒక విధంగా జయప్రదంగానే నడిచిందని చెప్పవచ్చు. పహల్గాం లాంటి సంఘటనల నేపథ్యంలో మరొక్కసారి భారత్ విదేశాంగ విధానాన్ని జాగ్రత్తగా మల్చుకొని చైనా, రష్యా స్నేహాలను బలోపేతం చేసుకోగలిగింది. బంగ్లాదేశ్ వైఖరిలో మార్పు లేకపోయినా, నేపాల్ శ్రీలంక లాంటి దేశాలు క్రమక్రమంగా భారతదేశమే నమ్మదగ్గ దేశంగా భావించే స్థితికి చేరుకుంటున్నాయి. ఆర్థిక పురోభివృద్ధి ఇండియాను ప్రపంచ దేశాల్లో పైమెట్టు మీద 2025 సంవత్సరం ఉంచగలిగింది. జనాభాలో ప్రథమ స్థానంలో ఉండటంతో మానవ వనరులు కలిగిన బలమైనదేశంగా గుర్తించ బడటం ఒక విధంగా లాభదాయకంగా మారింది. ప్రధాని మోడీ అంతర్జాతీయస్థాయిలో ప్రధాన నాయకులలో ఒకరిగా గుర్తించబడే ఎత్తుకు ఎదగటం విశేషం. విదేశీ పర్యటనలు ఎన్నో చేసి భారత్ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేయడానికి ప్రధాని చేస్తున్న కృషి అభినందించాలి. ఇలాంటి పరిస్థితులలో ఎప్పుడు ఉండే అంతర్గత వ్యవహారాల ప్రస్తావన పార్టీల విద్వేషాలు ఈవిశ్లేషణలో వేలెత్తిచూపటం తగదేమో!**



రావులపాటి సీతారాం రావు

రెండువేల ఇరవైఐదు డిసెంబరు నెల చివరకు వచ్చే సరికి ఈ యేడాది జరిగిన సంఘటనలు జ్ఞాపకం రాక తప్పదు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ జనవరి నెలలో రెండవసారి అధ్యక్షుడిగా పదవి స్వీకరించిన తర్వాత గ్లోబల్ వ్యవస్థను దాదాపు చిన్నాభిన్నం చేసినంత పని చేశారు. మొదటి టర్మ్‌లో 45వ అధ్యక్షుడిగా (2017-2021) ఉన్నప్పుడు తెగింపు నిర్ణయాలూ, చర్యలూ పరిమితంగానే ఉండేవి. 47వ అధ్యక్షుడిగా రెండవసారి రిపబ్లిక్ పార్టీ నుంచి ఎన్నికయిన తర్వాతనే డోనాల్డ్ ట్రంప్ చరిత్ర గతినే మార్చేస్తానని అనేక దేశాల పరిస్థితులలో, రకరకాల ప్రయోగాలు చేసి వణుకు పుట్టించిన మాటవాస్తవం. టారిఫ్ విధానాలతో భారత్‌ను ఆర్థికంగా దెబ్బతీశాడు.ప్రధానితో స్నేహాన్ని బలహీనపర్చుకున్నారు. మొదటిసారి ట్రంప్ ఎన్నికయినప్పుడు బిజినెస్ మాన్‌గా వ్యవహరించలేదు. రెండవసారి పక్కా బిజినెస్ మాన్‌గానే కాకుండా పక్కా లోకల్‌గా వ్యవహరించారు. బిజినెస్ మాన్‌గా చమురు గనుల మీద దృష్టిసారించారు. రష్యా, ఉక్రెయిన్ దేశాల గొడవలలో పెద్ద మనిషిగా వ్యవహరిస్తానని నమ్మబలికి రెండు దేశాల నాయకుల మధ్యఉన్న అసలు గొడవ చమురు గనులే అని, అందులో లాభసాటి వ్యాపారం చేయాలని భావించడం వల్లనే సమస్యను తెగకుండా, పుతిన్, జెలెన్స్కీలతో ఆటఆడుకొని, సమస్యను యధాతథంగా ఉంచగలిగాడు. రష్యా, ఇదివరకటిలా బలమైన దేశం కాకపోవడంవల్ల ట్రంప్ ఆటలు హెచ్చుగా సాగాయి. పుతిన్ దేశాధ్యక్షుడిగా 2036 సంవత్సరం వరకూ ఉండేవిధంగా 2020 సంవత్సరంలో రాజ్యాంగం సవరించి ఆ వెసులుబాటును కల్పించుకున్నా పదవిని కాపాడుకోవటం కోసం ఎప్పుడు ఏది అవసరమో అది చేయడంలోనే నిమగ్నుడై ఉండటం పుతిన్ ప్రత్యేకత. భారత్ ప్రధానిమోడీతో మాత్రం స్నేహాన్ని రష్యా అధ్యక్షుడు పుతిన్ కొనసాగిస్తూనే ఉండటం విశేషం. ఇజ్రాయిల్, పాలస్తీనల మధ్యగొడవులు కొనసాగుతూనే ఉన్నాయి. హమాస్, గాజా పేర్లు ఆ గొడవలు తెలిసిన వారికి చిరపరిచితమే. 2025లో సంఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. డోనాల్డ్ ట్రంప్ ఈదేశాల వ్యవహారాల్లో యధావిధిగా శల్య సారధ్యం చేయటం మానుకోలేదు. బంగ్లాదేశ్ పరిస్థితి షేక్‌హసీనా దేశం నుంచి నిష్క్రమించటంతో మరింత దిగజారింది. ఆర్మీ చేతుల్లోకి వెళ్లిన తర్వాత అక్కడ దేశాన్ని పాలిస్తున్న నాయకులు ఆటబొమ్మలుగా వ్యవహరిస్తున్నారు. భారత్‌కు కొత్త తలనొప్పి బంగ్లాదేశ్ అనిశ్చిత పరిస్థితివల్ల ఏర్పడింది. (2025లో) ఈ సమస్యకు అనుబంధంగా అఫ్ఘనిస్థాన్ వ్యవహారం కూడా చెప్పుకోవచ్చు. గుడ్డిలో మెల్లలా తాలిబన్ల పాలనలోకి వచ్చిన తర్వాత భారత్‌తోనే స్నేహ సంబంధాలు నెలకొల్పుకొనే పనిలో ఈ సంవత్సరం చివరిలో చేయసా



గారు. పాకిస్థాన్‌తో అనూహ్యంగా గొడవల్లోపడ్డారు. పాకిస్థాన్ చేతుల్లోంచి ఒకప్పటి తాలిబన్ ఉగ్రవాదులు జారిపోవటం 2025లో భారత్‌కు కలిసి వచ్చిన అంతర్జాతీయ వ్యవహారంగా చెప్పుకోవచ్చు. నేపాల్, శ్రీలంకలతో భారత్ విదేశాంగ విధానంలో మార్పులు అంతగా ప్రస్ఫుటంగా లేవు. కానీ ఇప్పటికీ సరిహద్దుల్లో ఉన్న ఈ దేశాలు భారత్‌తో పూర్తిగా ఇదివరకటి మాదిరి స్నేహాన్ని అవలంబించకపోవటం ఇబ్బందిగా విదేశాంగ విధానంలో కొనసాగుతూనే ఉన్నది. స్థూలంగా విశ్లేషిస్తే భారత్ పొరుగు దేశాలు నిరంతరం శాంతిని కోరుకొనే భారత్‌తో ఇబ్బందికరంగా స్నేహాన్ని కొనసాగించడానికి కారణం ఒక విధంగా పాకిస్థాన్, చైనా దేశాలే. రావణ కాష్ఠంలా కాశ్మీర్ సమస్య భారత్ పాకిస్థాన్‌ల మధ్య రలుగుతూనే ఉన్నది. 2025సంవత్సరంలో పాకిస్థాన్ ఉగ్రవాదులు కాశ్మీర్‌లోని పహల్గాం వద్ద పర్యాటకులను కాల్చివేయడంతో మరొకసారి సమస్య పరా కాష్ఠకు చేరుకుంది. భారత్ ప్రధాని మోడీ నేతృత్వంలో ఆ విషాన్ని, విషాదాన్ని దిగమింగుతూనే నిశ్శబ్దంగా ఆపరేషన్ సిందూర్ రూపంలో ఇండియా ఆర్మీ పాకిస్థాన్ ఉగ్రవాదంపై కోలుకోలేని విధంగా గట్టి దెబ్బతీసింది. దానితో అంతర్జాతీయస్థాయిలో భారత్ యుద్ధ చతురతతోపాటు, బలమైన నైపుణ్యంగల ఆర్మీగా పేరు తెచ్చుకుంది. పాకిస్థాన్‌కు సహాయపడాలని ప్రయత్నించిన చైనాకు తీవ్ర ఆశాభంగం కలిగింది. చైనా ఆయుధాలు, యుద్ధ విమానాలు కేవలం వాటి పనితనాన్ని 'రిహార్సల్స్'గా ఒక ప్రయోగం లాగానే ఉపయో గపడ్డాయి కానీ పాకిస్థాన్ గౌరవ ప్రతిష్టలు యుద్ధభూమిలో ఏమాత్రం కాపాడలేకపోయాయి. చైనా వాస్తవ పరిస్థితులను గమనించి, భారత్‌తో స్నేహసంబంధాలను మెరుగుపర్చుకొనే ప్రయత్నాలను2025 చివరి నెలలో మొదలుపెట్టి కొంతవరకు సానుకూలవైఖరితోనే భారత్‌తో వ్యవహరించటం ఒక శుభపరిణామంగా భావించక తప్పదు. రష్యా ఎప్పటిమాదిరే భారత్‌కు అనుకూలంగా తను వ్యక్తపరచ టంతో భారత్, చైనా, రష్యా, చైనాలో సమ్మిట్లు ఏర్పాటు చేసుకొని కలయికను దాదాపు ప్రకటించాయి. ఇది అంతర్జాతీయంగా ప్రస్తుతానికి ఒక నూతన పరిణామంగానే భావిం చవచ్చు. ఎంతవరకు ఈ సేహ్నాబంధం కొనసాగుతుందో తెలియదు. కానీ ప్రస్తుతానికి పాకిస్థాన్ తెంపరితనానికి ముకుతాడు వేసినట్లుగానే భావించాలి. ముఖ్యంగా 2025చివర్లో ఈ పరిణామంతో భారత్ ఆసియాలో ఒక బలమైన దేశంగా పరిగణనలోకి వచ్చింది. భారత్ విషయానికి వస్తే 2025సంవత్సరం ఒక విధంగా జయప్రదంగానే నడిచిందని చెప్పవచ్చు. పహల్గాం లాంటి సంఘటనల నేపథ్యంలో మరొక్కసారి భారత్ విదేశాంగ విధానాన్ని జాగ్రత్తగా మల్చుకొని చైనా, రష్యా స్నేహాలను బలోపేతం చేసుకోగలిగింది. బంగ్లాదేశ్ వైఖరిలో మార్పు లేకపోయినా, నేపాల్ శ్రీలంక లాంటి దేశాలు క్రమక్రమంగా భారతదేశమే నమ్మదగ్గ దేశంగా భావించే స్థితికి చేరుకుంటున్నాయి. ఆర్థిక పురోభివృద్ధి ఇండియాను ప్రపంచ దేశాల్లో పైమెట్టు మీద 2025 సంవత్సరం ఉంచగలిగింది. జనాభాలో ప్రథమ స్థానంలో ఉండటంతో మానవ వనరులు కలిగిన బలమైన దేశంగా గుర్తించ బడటం ఒక విధంగా లాభదాయకంగా మారింది. ప్రధాని మోడీ అంతర్జాతీయస్థాయిలో ప్రధాన నాయకులలో ఒకరిగా గుర్తించబడే ఎత్తుకుఎదగటం విశేషం. విదేశీ పర్యటనలెన్నో చేసి భారత్ కీర్తిప్రతిష్టలను ఇనుమడింప చేయడానికిప్రధాని చేస్తున్న కృషి అభినందించాలి. ఇలాంటి పరిస్థితులలో ఎప్పు డు ఉండే అంతర్గత వ్యవహారాల ప్రస్తావన పార్టీల విద్వేషాలు ఈ విశ్లేషణలో వేలెత్తిచూపటం తగదేమో!

# వినియోగదారుల చట్టాల పట్ల అవగాహన అనివార్యం!

ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రపంచంలో నేడే జన్మించిన శిశువు నుంచి పండుముసలి వరకు ప్రతి ఒక్కరు వినియోగదారుడే. వినియోగదారుడే వ్యాపారానికి కేంద్ర బిందువు. నేటి డిజిటల్ యుగంలో ఈ వ్యాపారాలు పెరుగుతున్న వేళ వినియోగదారులు అప్రమత్తంగా ఉండవల్సిన అగత్యం ఏర్పడింది. ఒక వస్తువును కొన్నప్పుడు లేదా అమ్మినప్పుడు సరైన న్యాయం పొందడం కనీస అవసరం. 1960ల నుంచే వినియోగదారుల చైతన్య ఉద్యమాలు ప్రారంభం కావడం, దినదినం తీవ్ర రూపం దాల్చడం, వినియోగదారుల మండలి/ఫోరంలు ఏర్పడడం, వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాలు రావడం గమనిస్తున్నాం. వినియోగదారులకు చట్టం కొన్ని నిర్దిష్టమైన హక్కులను కల్పించింది. సంరక్షణ హక్కు (రైట్ టు సేఫ్టీ), సమాచార హక్కు (రైట్ టు ఇన్ఫర్మేషన్), ఎంపిక హక్కు (రైట్ ఛూజ్), వివరణ పొందే హక్కు(రైట్ టు బి హార్డ్), ఫిర్యాదుల పరిష్కార హక్కు(రైట్ టు సీక్ రిడ్రెస్సల్), వినియోగదారుల విద్యాహక్కు(రైట్ టు కన్జ్యూమర్ ఎడ్యుకేషన్) అనబడే ఆరు హక్కులను భారత వినియోగదారుల పరిరక్షణ చట్టం, 1986 కల్పించడం హర్షదాయకం. వినియోగదారులకు సంబంధించిన అతి ముఖ్యమైన ఈ చట్టం 24 డిసెంబర్ 1986న పార్లమెంట్ ద్వారా చేయబడిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా 24 డిసెంబర్‌న దేశవ్యాప్తంగా జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం (నేషనల్ కన్జ్యూమర్ రైట్స్ డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం 2025 ఇతివృత్తంగా సుస్థిర జీవనశైలి వైపు అడుగులు (ఏ జెస్ట్ ట్రాన్సిషన్ టు సస్టేనబుల్ లైఫ్ స్టైల్స్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతోంది. వినియోగదారుల దోపిడీ, స్వార్థపరమైన వ్యాపారుల అనైతిక విక్రయ పద్ధతులు, వినియోగదారుల అభిరుచులను తమకు అనుకూలంగా మార్చుకోవడం, మోసపోయిన వినియోగదారులకు తిరిగి న్యాయం అందించడం, జరిగిన నష్టానికి/ అసౌకర్యానికి పరిహారం పొందడం, అనారోగ్యకర వ్యాపార పద్ధతులను అరికట్టడం, అవసరమైనప్పుడు వినియోగదారుల ఫోరం/మండలిని ఆశ్రయించడం లాంటి వెసులుబాట్లను వినియోగదారులకు చట్టం కల్పించడం ముదావహం. జాతీయ వినియోగదారుల హక్కులదినం వేదికగా పలు ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు విద్యాలయాలు, పౌర సమాజంలో వినియోగదారుల హక్కుల పట్ల కార్యశాలలు /సెమినార్లు/ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. వినియోగదారుల హక్కులకు భంగం కలిగినప్పుడు మూడు అంచెల వ్యవస్థ కలిగిన పరిహార మార్గాలను చట్టం కల్పించింది. పరిహార విలువ ఒక కోటి రూపాయల లోపు ఉన్నప్పుడు జిల్లాస్థాయి వినియోగదారుల వివాదాల పరిహార కమీషన్‌కు ఫిర్యాదు చేయడం, రూ: 1 నుంచి రూ: 10 కోట్ల వరకు రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిహార కమీషన్‌కు, రూ: 10 కోట్లు దాటితే జాతీయ వినియోగదారుల వివాదాల పరిహార కమీషన్‌కు ఫిర్యాదులు చేసి ఉచితంగా న్యాయం పొందవచ్చు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం, 1986 తర్వాత కొన్ని సవరణలతో మరో వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం, 2019ని తీసుకురావడంతో వినియోగదారుడికి న్యాయం జరగడానికి చట్టమే ఒక పదునైన ఆయుధంగా అందించడం జరిగింది. ఐరాస కూడా ప్రతి ఏటా మార్చి నెలలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినం పాటించుట కొనసాగుతున్న విషయం మనకు తెలుసు. ప్రతి పౌరుడు ఒక వినియోగదారుడిగా తమ హక్కులను తెలుసుకొని, మోసపోకుండా, న్యాయబద్ధమైన సేవలను పొందడానికి అవసరమైన కనీస వినియోగదారుల అవగాహనను కలిగి ఉండాలి. మనల్ని మనమే చట్టం ద్వారా రక్షణ పొందుతూ అనైతిక వ్యాపార పోకడలకు అడ్డుకట్ట వేయాలి. వినియోగదారుల చైతన్య ఉద్యమాల ద్వారా సామాన్య జనాలకు వినియోగదారుల హక్కుల గూర్చి అవగాహన కల్పించాలి. వినియోగదారుడిని మన చట్టాలు శక్తివంతం చేసాయని, వాటి నీడన సురక్షి తంగా జీవనయానం సాగించాలని కోరుకుందాం. అడుగ డుగున అప్రమత్తతతో ఉందాం. నైతికత గీత దాటిన వ్యాపారవేత్తలకు లేదా కంపెనీలకు లేదా సేవలకు చట్ట తీవ్రతను పరిచయం చేద్దాం.



# ప్రజావాక్కు

## కల్పిత సమాచారం

యుట్యూబ్, గూగుల్ ఓపెన్‌చేయగానే అనేకకల్పిత సమాచారం వస్తోంది. సినిమాలు హిట్టా ఫట్టా, ఏనటిప నటుడు లేక మరెవరితో ఇక్కడ రాయలేని విధంగా చనువుగా ఉంటున్నది. ముఖ్యంగా రిటైరైన ఉద్యోగులకు ప్రభుత్వం ఎంత ఫించను పెంచింది. మరీ ముఖ్యంగా ఇ.పి.ఎస్ 95 రిటైరీలకు దశాబ్దంపైగా ఎదుగు బొదుకు లేని వెయ్యి రూపాయలఫించన్ను 7500, 9000కుపెంచిందని ప్రధాని, ఆర్థిక మంత్రి ఫోటోలతో ఈ సోషల్ మీడియాలు ప్రతిరోజు ప్రసారం చేయడంవలన 7080 ఏళ్లు పైబడిన ప్రభుత్వ దృష్టిలో ఈ పనికిరాని ఓట్లవిషయంలో మెజారిటీ లేని కొన్ని లక్షల మంది ఐ.పి.ఎస్95 రిటైరీలు మీడియా రిపోర్టులు చూసి మురిసిపోయి ఆ తరువాత మోసపోయా మని చింతిస్తున్నారు. ప్రభుత్వానికి ఈ మోసపూరిత సమాచారం తెలుసున్నా ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని తెలుస్తున్నది

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## ప్రభుత్వం చొరవ చూపాలి

ఆంధ్రప్రదేశ్‌లోని ఎపిపియస్సి పోటీ పరీక్షల అభ్యర్థుల జీవితం అగమ్యగోచరంగా ఉంది. నోటిఫికేషన్లు వచ్చి రెండేళ్లు గడుస్తున్నా గ్రూప్1, గ్రూప్ 2పరిపాలన, న్యాయపరమైన కారణాల వల్ల నోటిఫికేషన్లు ఆటకెక్కాయి. ప్రభుత్వం చిత్తశుద్ధితో చిక్కుముడులు విప్పి ప్రక్రియ పూర్తి అయ్యేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలి.

- జి.వి.సాయికుమార్ గుంత, పెనుగొలను

## వికలాంగులను నియమించాలి

ఇటీవలకాలంలో తెలంగాణ రాష్ట్రంలో12,700 గ్రామాలకు గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తిఅయినాయి. త్వరలో ఎంపీటీసీ. జెడ్పిటిసి ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతిగ్రామపంచాయతీలో ఒక వికలాంగుడిని నామినేటెడ్ చేయాలి. వికలాంగుల సమస్యలు. హక్కులు చట్టాలు. 2016 వికలాంగుల హక్కుల చట్టం వారిపై వివక్షత గురించి గ్రామ పంచాయతీల ద్వారా ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధులకు ప్రభుత్వానికి తెలియజేయడంకోసంవికలాంగులకు సామాజిక న్యాయంలో భాగంగాప్రతిపంచాయతీలో ఒక వికలాంగుడిని నామినే టెడ్ చేసి ఎక్స్ అఫీషియల్ సభ్యుడిగా నియమించాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

## గ్రామీణ ఉపాధికి కొత్త దిశ

దేశ గ్రామీణ ఆర్థికవ్యవస్థకు కీలకమైన ఉపాధి హామీ కార్యక్రమంలో ఒక ముఖ్యమైన మలుపు చోటు చేసుకుంది. (వికసిత్ భారత్ – గ్రామీణ ఉపాధి, ఆజీవికా మిషన్) బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించడంతో ఇది చట్టబద్ధ రూపం దాల్చింది. ఈ కొత్తచట్టం ద్వారా గ్రామీణ కుటుంబాలకు సంవత్సరానికి 125 రోజుల ఉపాధిహామీ కల్పించనున్నట్లుప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటివరకు అమలులో ఉన్న పథకాలతో పోలిస్తే ఇది ఒక కీలక మార్పుగా భావించవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కొరత, వలసలు, ఆదాయ అసమానతలు వంటి సమస్యలు ఎన్నాళ్లుగానో కొనసాగుతున్నాయి. ఈనేపథ్యంలో ఉపాధి హామీ రోజులను పెంచడం ద్వారా గ్రామీణ ప్రజలకు కొంత ఆర్థిక భరోసా కల్పించాలన్నదే ఈచట్టం ప్రధాన ఉద్దేశ్యం. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, నిరుద్యోగ యువతకు ఇది ఉపశమనంగా మారే అవకాశం ఉంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## డిజిటల్ ఆరోగ్య రికార్డులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన పౌరులందరికీ డిజిటల్ ఆరోగ్య రికార్డులను రూపొందించాలని తీసుకున్న నిర్ణయందేశం మొత్తానికి ఒక ఆదర్శప్రాయమైన నమూనాగా నిలుస్తుంది. ప్రస్తుత ఆరోగ్య రంగంలో చికిత్స అందించడంపైనే ఎక్కువ దృష్టి సారిస్తున్నాము, అయితే ఇలాంటి వ్యవస్థలద్వారా వ్యాధులు రాకుండా ముందుగానే అరికట్టే నివారణా ఆరోగ్య చక్రం వైపు మనం అడుగులు వేయవచ్చు. ఒకవేళ దేశంలోని అన్నిరాష్ట్రాలు కూడా ఆంధ్రప్రదేశ్ అనుసరిస్తున్న ఇటువంటి డిజిటల్ విధానాలను అవలంబిస్తే, భారతదేశ ఆరోగ్యరంగం ఒకసమగ్రమైన మార్పును చవిచూస్తుంది. ఈ జాతీయ స్థాయి ఆరోగ్య రికార్డుల వల్ల వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం సాధ్యమవుతుంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## బస్సు చార్జీలు తగ్గించాలి


జంట నగరాలైన హైదరాబాద్, సికింద్రాబాద్‌లో బస్సు చార్జీలు రెండు మూడు స్టాపులకు ఐదునుండి పదిరూపాయల చొప్పున పెంచింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దీంతో పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భారం అవుతుంది. నెలకు అదనంగా ఐదు వందల రూపాయల పై చిలుకుపడే అవకాశం ఉంది. ఇప్పుడు ఉన్న చార్జీలలో యాభై శాతం పెంచారు. కావునా వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని పెంచిన చార్జీలు తగ్గించాలి.

- ఎం. సురేష్, నాగర్‌కర్నూల్

# యువతలో నైపుణ్యం పెరిగితేనే 'వికసిత భారతం'

గోరంట్ల శివరామకృష్ణ

ఏ దేశానికైనా నైపుణ్యాలతో కూడిన యువత ప్రధాన బలం. ప్రపంచంలో అత్యధిక యువజనాభా గల దేశం మనదే. ప్రపంచ యువజనాభా 180కోట్లుగా ఉంటే..అందులో 28 శాతం వాటా మనదే. మరి మన యువతలో ఉండాల్సినంత ఉత్తేజం, ఉత్సాహం ఉన్నాయా? అంటే వెంటనే జవాబు వచ్చే పరిస్థితి లేదు. అటు ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలన్నింటిలోనూ ఇదే దుస్థితి. మరోవైపు, 21వ శతాబ్దపు ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రపంచ యువతను ఉమ్మడి లక్ష్యాల వైపు నడిపించగలిగితేనే ప్రపంచాభివృద్ధి సాధ్యమవుతుందని ఆర్థికవేత్తలు స్పష్టం చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రతిదేశంలోనూ అక్కడి పరిస్థితులు, అవకాశాలు, పరిమితుల ప్రాతిపదికగా యువత కోసం ఒక నైపుణ్యాభివృద్ధి ప్రణాళికను ఆయా ప్రభుత్వాలు రూపొందించుకోవాలని వారు సలహాఇస్తున్నారు. దేశీయ అవసరాలు తీర్చుకుంటూనే, ప్రపంచ అవసరాలకు తమ మానవవనరులను సిద్ధం చేసే రీతిలో ప్రభుత్వాలు ఈప్రణాళికను సిద్ధం చేయగలిగితే ఈ గ్లోబల్ యుగంలో ఉపాధి కొరతను అధిగమించటమేగాక ప్రపంచ అవసరాలు తీరుతాయనేది వారు సూత్రీకరిస్తున్నారు. ఇక మనదేశం విషయానికి వస్తే ఇనుప కండరాలు, ఉక్కునరాలు, వజ్ర సంకల్పమున్న యువతకు సరైన మార్గ నిర్దేశకత్వం లభిస్తే అద్భుతాలు సృష్టించొచ్చని నాటి వివేకానందుడి మొదలు నేటి వరకు పలువురు చెబుతునూ ఉన్నారు. ప్రశ్నను ఆయుధంగా మలచుకుని, తర్కంతో వినూత్న ఆవిష్కరణలు చేయగల సామర్థ్యం యువభారతానికి ఉందని నేటి భారత విజయాలు చెబుతున్నప్పటికీ.. కొన్ని అనివార్యతలు ఈ సానుకూల పరిణామానికి అడ్డుగోడలుగా నిలుస్తున్నాయి. ప్రపంచపు అతిపెద్ద జనశక్తిగా ఉన్న భారతదేశంలో పేదరికం కారణంగా నేటికీ అందరికీ విద్య అనేది నినాదంగా మిగిలిపోయింది. దేశంలో ప్రాథమిక విద్య మొదలు అన్ని స్థాయిలలో మూసధోరణిలోసాగుతున్న విద్యా వ్యవస్థలను సంస్కరించటంతోబాటు యువత భవిష్యత్‌కు దారులు పరిచే మన విశ్వవిద్యాలయాల్లోని బోధన, పరిశోధనా పరమైన వసతులను మెరుగుపరచాలని రెండు దశాబ్దాలుగా విద్యావేత్తలు నెత్తీనోరూ మొత్తుకుంటున్నారు. గత పదేళ్లుగా ఈ దిశగా కొంత సానుకూల పరిణామాలు చోటు చేసుకుంటున్నా ఈ వ్యవస్థలు ఇంకా పూర్తిగా గాడిన పడలేదనేది కాదనలేని వాస్తవం. ప్రపంచ మార్కెట్లో బోలెడన్ని ఉపాధి అవకాశాలున్నప్పటికీ, వాటిని అందిపుచ్చుకోగల నైపుణ్యాలు మన యువతకు లేకపోవటంతో నేటికీ దేశంలో యువత ఉపాధి అనేది పెద్ద సమస్యగా మారింది. ఇంత పెద్ద దేశంలో కేవలం ఢిల్లీ, హర్యానాలలో మాత్రమే రాష్ట్ర స్థాయిలో స్కిల్ వర్సిటీలుండగా, ఇటీవలే తెలంగాణలోనూ అలాంటి ప్రయత్నం జరుగుతోంది. వాస్తవానికి ప్రతి రాష్ట్రానికి ఇలాంటి వర్సిటీ అవసరముందని విద్యావేత్తలు సూచిస్తున్నారు. భారత్‌లో 15-29ఏళ్ల మధ్య వయస్కులను యువతగా పరిగణిస్తుండగా, స్థూల దేశీయోత్పత్తిలో వీరి వాటా 34శాతంగా ఉంది. రాబోయే ఇరవయ్యేళ్ల కాలంలో యువ జనాభా విషయంలో మనదేశాన్ని మరే దేశమూ అందుకోలేదనే మాటలు ఒకవైపు సంతోషాన్ని, మరోవైపు



ఆందోళననూ కలిగిస్తున్నాయి. పనిచేయగల వయసులోఉన్న యువత పెద్ద సంఖ్యలో ఉండటం ఈసంతోషానికి కారణమైతే, వారికి ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన నైపుణ్య శిక్షణ అందటం లేదనే వాస్తవం ఆందోళనకు కారణమవుతోంది. దేశంలో డిగ్రీ చదివిన వారిలో 35.2శాతం, పీజీ పట్టా పుచ్చుకున్నవారిలో 36.2శాతం, సంప్రదాయ వృత్తి విద్యా కోర్సులను అభ్యసించినవారిలో 33 శాతం మంది నిరుద్యోగులుగా మిగిలిపోవటం లేదా తమ చదువుకు తగని చిన్నాచితకా కొలువులతో జీవితాలను నెట్టుకొస్తున్నారని జాతీయ గణాంకాలు చెబుతున్నాయి. ఇక పురుషులతో పోల్చితే యువతుల్లో నిరుద్యోగ సమస్య చాలా ఎక్కువగా ఉంది. దేశ జనాభాలో 48శాతం వాటా మహిళలదే అయినా కార్మిక శక్తిలో నేటికీ వారి భాగస్వామ్యం 20 శాతమే! మహిళలకు అనువైన ఉద్యోగాల కల్పనలోనూ మన ప్రభుత్వాల వైఫల్యం, పురుషాధిక్య భావజాలం, మెరుగైన పని వాతావరణం, ఇంటి నుంచి పని ప్రదేశాలకు తగిన రవాణా సదుపాయాలు లేకపోవటం, పిల్లలు, కుటుంబం బాధ్యతలు పూర్తిగా కుటుంబంలోని మహిళల మీదనే పడటం వంటి అనేక కారణాలు మనదేశంలో మహిళాశక్తికి సమానావకాశాలను దూరంచేస్తున్నాయి. ఏటా దాదాపు 1.1 కోట్ల దేశీయ యువత కొత్తగా ఉద్యోగాల వెతుకులాట మొదలు పెడుతుండగా, వారిలో సగం మంది తగిననైపుణ్యాలు లేవని జాతీయస్థాయి సర్వేలు చెబుతున్నాయి. మరోవైపు, తమ సంస్థలలో పనిచేయటానికి మెరుగైన మానవవనరులు దొరకటం లేదంటూ పలు ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ సంస్థలు వాపోతున్నాయి. తగిన నైపుణ్యాలను యువతకు అందిస్తూ ఈఅగాధాన్ని పూడ్చటమే ఇప్పుడు మనప్రభుత్వాల ముందున్న అతిపెద్ద సవాలు! మన దేశ కార్మికశక్తిలో 92 శాతానికిపైగా అసంఘటిత రంగంలో ఉండగా, 8శాతం మంది మాత్రమే సంఘటిత రంగంలో సేవలందిస్తున్నారు. ఈ రెండు వ్యవస్థల అవసరాలు పూర్తిగా భిన్నమైనవే అయినా, యువతకు నైపుణ్యాలను అందించి, వారిని నిలకడగలఉపాధి బాటపట్టించటం అవసరం. అలాగే దేశశ్రమశక్తిలో ప్రాంతాల వారీగానూ స్పష్టమైన అంతరాలు కనిపిస్తున్నాయి. మన దేశంలో బెంగాల్, కేరళ, కర్ణాటక, తమిళ నాడు, ఏపీలలో యువ జనాభా తగ్గుతుండగా, రాజస్థాన్, బీహార్, యూపీ, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో యువ జనాభా ఎక్కువగా ఉంది. అయితే ఉత్తరాది యువత సాంకేతిక విద్యలేక సంప్రదాయ వృత్తులకే పరిమితం అవుతుండగా, దక్షి ణాది యువత టెక్ నైపుణ్యాలను అందిపుచ్చుకుని విదేశీబాటపడుతున్నారు. ఈ లోపాన్ని సరిదిద్దితే కాస్త ఆలస్యంగానైనా ఈ అంతరాలను సరిచేయవచ్చు. దేశంలో 2022 నాటికి 40కోట్ల యువతకు నైపుణ్య శిక్షణనిచ్చి, భిన్నరంగాల్లో వారిని తిరుగులేని మానవ వనరులుగా మలచే లక్ష్యంతో2015లో మోడీసర్కారు తెచ్చి న నైపుణ్య భారత్ కార్యక్రమం కొన్నిరంగాలకే పరిమితం కావటం, తర్వాత వచ్చిన కొవిడ్ విపత్తుమూలంగాకొంతమేర మాత్రమే విజయవంతమైంది. ఈ కార్యక్రమాన్ని మరోసారి సంస్కరించి, మరింత సమగ్రంగా ఈకార్యక్రమాన్ని జాతీయ స్థాయిలో విద్యాసంస్థలను విధిగా భాగస్వాములను చేస్తూ అమల్లోకి తీసుకురావాల్సిన అవసరముందని విద్యా వేత్తలు గట్టిగా సూచిస్తున్నారు. అలాగే, 2016లో ప్రారంభ మైన స్టార్టప్ ఇండియా మూలంగా, అత్యధిక సంఖ్యలో అంకుర సంస్థలున్న మూడో దేశంగా భారత్‌ను మార్చినా స్టార్టప్‌లకు కావలసిన సదుపాయాలు, అనువైన వాతావరణం దేశంలో నేటికీ ఏర్పడలేదు. మనదేశంలో 94శాతానికిపైగా స్టార్టప్‌లు నిధులు, తగిన మార్కెట్ సదుపాయాలు, లాజిస్టిక్ కొరత మూలంగా ఆరంభమైన ఏడాదిలోపే మూతబడుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. మరోవైపు, విశేషప్రతిభ గల నిపుణులంతా మెరుగైన ఉపాధి, పరిశోధనపేరుతో దేశం విడిచి

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# వాయుకాలుష్యంతో ఢిల్లీ ఉక్కిరి బిక్కిరి

## ప్రమాదకర స్థాయికి చేరిన గాలి నాణ్యత, కాలుష్యానికి తోడు కమ్మేసిన పొగమంచు

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** ఒకవైపు చలి తీవ్రత, మరోవైపు తీవ్ర కాలుష్యంతో ఢిల్లీ ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నగరంలో గాలి నాణ్యత సూచిక మరోసారి ప్రమాదకరస్థాయిలో నమోదైంది. మంగళవారం ఉదయం 8:30 గంటల సమయంలో ఏక్యూఐ లెవెల్స్ 415గా నమోదయ్యాయి. కాలుష్యానికి తోడు నగరాన్ని దట్టమైన పొగమంచు కమ్మేసింది. దీంతో విజిబిలిటీ దారుణంగా పడిపోయింది. ఫలితంగా రోడ్డు, రైలు, విమాన సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు ప్రకారం ఢిల్లీలోని దాదాపు 30 ఎయిర్ మానిటరింగ్ స్టేషన్లలో గాలి నాణ్యత తీవ్ర స్థాయిలో నమోదైంది. కొన్ని ఏరియాల్లో ఏక్యూఐ 450ని దాటింది. అత్యధికంగా ఆనంద్ విహార్ ప్రాంతంలో ఏక్యూఐ లెవెల్స్ 466గా నమోదయ్యాయి. ఆ తర్వాత జహన్‌గిర్‌పురిలో 447, అశోక్ విహార్‌లో 444, ద్వారకా సెక్టార్ 8లో 440, ఐటీవోలో 436, ఛాందినీ చౌక్



ప్రాంతంలో 425, జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం వద్ద 417, అలీపూర్‌లో 408, బురారీ క్రాసింగ్ వద్ద 390, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు టెర్మినల్3 వద్ద 379, దిల్‌షద్ గార్డెన్‌లో 336, ఐఐటీ ఢిల్లీ ప్రాంతంలో 387, లోధి రోడ్డులో 368గా గాలి నాణ్యత సూచిక నమోదైంది. గురువారం వరకు ఢిల్లీలో గాలి నాణ్యత విషపూరితంగా ఉంటుందని, రాబోయే ఆరు రోజుల్లో చాలా పేలవమైన, తీవ్ర స్థాయిల్లో నమోదవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాలుష్యానికి తోడు నగరాన్ని దట్టమైన పొగకమ్మేసింది. దీంతో దృశ్యమానం దారుణంగా పడిపోయింది. ముందు వెళ్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి. పొగ మంచు విమాన రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. ఇవాళ ఉదయం ఢిల్లీకి రాకపోకలు సాగించే పది విమానాలు రద్దయ్యాయి. అందులో ఆరు అరైవల్స్ కాగా, నాలుగు డిపార్చర్స్ ఉన్నాయి. మరికొన్ని విమానాలు దారి మళ్లించగా, కొన్ని ఆలస్యంగా నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రయాణికులకు ఢిల్లీ ఎయిర్‌పోర్టు కీలక అడ్వైజరీ జారీ చేసింది. ప్రస్తుతం విమాన కార్యకలాపాలు సాధారణంగానే ఉన్నాయని తెలిపింది. అయితే, ప్రయాణికులు తమ ఫ్లైట్ స్టేటస్ కోసం విమానయాన సంస్థలను సంప్రదించాలని సూచించింది. పొగమంచు కారణంగా రైలు సేవలకు కూడా తీవ్ర అంతరాయం కలిగిస్తోంది. విజిబిలిటీ తగ్గిపో వడంతో పలు రైళ్లుఆలస్యంగా నడుస్తున్నాయి. మరికొన్ని రద్దయ్యాయి.

దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



# భారత్-పాక్ అణు యుద్ధం ఆపిందినేనే..

## మరోసారి ట్రంప్ నోట ఆపరేషన్ సిందూర్

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ మళ్లీ పాతపాటే పాడారు. ఇండియా, పాకిస్తాన్ మధ్య సంక్షోభాన్ని తానే పరిష్కరించినట్లు చెప్పారు. లక్షల సంఖ్యలో ప్రజల జీవితాలను కాపాడానని, పాక్ సర్కారు తనను మెచ్చుకున్నట్లు కూడా ఆయన తెలిపారు. భారత్, పాక్ మధ్య అణ్వాయుధ యుద్ధాన్ని నిలువరించామని, పాకిస్తాన్ అధినేత, ఫీల్డ్ మార్షల్‌తో పాటు ఆ దేశ ప్రధాని కూడా తన మధ్యవర్తిత్వాన్ని మెచ్చుకున్నట్లు చెప్పారు. ప్రెసిడెంట్ ట్రంప్ సుమారు కోటి మంది లేదా అంత కన్నా ఎక్కువ మంది ప్రాణాలు కాపాడినట్లు పాకిస్తాన్ ప్రకటించినట్లు ఆయన పేర్కొన్నారు. ఫ్లోరిడాలోని మార్‌ఎలాగో ఎస్టేట్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. డిఫెన్స్ సెక్రటరీ పీట్ హెగ్‌సెత్, నేవీ మంత్రి జాన్ ఫెలాన్, విదేశాంగ మంత్రి మార్కో రూబియోలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మీకు తెలుసు కదా 8 విమానాలను కూల్చేశారు, ఆ యుద్ధం మళ్లీ ఉగ్రంగా మారే సమయంలో, ప్రెసిడెంట్ ట్రంప్ కోటి మంది ప్రాణాలను కాపాడారని అన్నారని, అన్ని యుద్ధాలను పరిష్కరించామని, కానీ ఒకే ఒక్క యుద్ధం పరిష్కరించలేదని, ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని తాను ఆపలేకపోయినట్లు ట్రంప్ తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా మే 7వ తేదీన ఆపరేషన్ సిందూర్ చేపట్టగా, ఇండియా పాక్ మధ్య సంధి కుదిరినట్లు మే 10వ తేదీన ట్రంప్ ప్రకటించారు. వాషింగ్టన్‌లో రాత్రంతా జరిగిన చర్చల తర్వాత పూర్తి స్థాయిలో కాల్పుల విరమణ కుదిరినట్లు ట్రంప్ తన సోషల్ మీడియాలో వెల్లడించారు. అయితే ఆ నాటి నుంచి ఇప్పటి వరకు కనీసం 60 కన్నా ఎక్కువ సార్లు ఇండియా, పాక్ యుద్ధాన్ని ఆపినట్లు ఆయన చెబుతూనే ఉన్నారు. ఇండోపాక్ ఉద్రిక్తతలను తగ్గించినట్లు చెప్పారు. కానీ భారత ప్రభుత్వం మాత్రం మూడవ దేశ జోక్యాన్ని ఖండించింది. రెండు దేశాలు ఓ ఒప్పందం ప్రకారం సంయుక్తంగా మే 10వ తేదీన యుద్ధాన్ని ఆపేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది.



# విడియోగేమ్స్ సృష్టికర్త విన్స్ జంపెల్లా మృతి

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** కాల్ ఆఫ్ డ్యూటీ వీడియో గేమ్ సిరీస్ సృష్టికర్త విన్స్ జంపెల్లా మృతి చెందారు. వీడియో గేమ్ రంగంలో నిష్ణాతుడిగా ఆయనకు పేరుంది. ఆయన వయసు 55 ఏళ్లు. ఎలక్ట్రానిక్ ఆర్ట్స్ అనే వీడియో గేమ్ కంపెనీ ఆయన స్థాపించారు. ఏ కారణం చేత ఆయన మరణించారో చెప్పలేదు. కాలిఫోర్నియాలో జరిగిన కారు ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. 2010లో రెస్పాన్ ఎంటర్‌టైన్మెంట్ కంపెనీని జంపెల్లా స్థాపించారు. ఎలక్ట్రానిక్ ఆర్ట్స్ కంపెనీకి ఇది అనుసంధానమైంది. వీడియో గేమ్ డెవలపర్ కంపెనీ ఇన్ఫినిటీ వార్డు కంపెనీలోనూ ఆయన చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా చేశారు. కాల్ ఆఫ్ డ్యూటీ సిరీస్‌ను ఆ కంపెనీయే డెవలప్ చేసింది. వీడియో గేమ్ పరిశ్రమలో జంపెల్లా ప్రభావం చాలా గాఢమైందని ఎలక్ట్రానిక్ ఆర్ట్స్ ప్రతినిధి ఓ ప్రకటనలో చెప్పారు.

# 30 దేశాల దౌత్యవేత్తలకు ట్రంప్ రీకాల్

**వాషింగ్టన్, డిసెంబరు 23:** అమెరికా అధ్యక్షుడుగా రెండోసారి బాధ్యతలుచేపట్టిన డొనాల్డ్‌ట్రంప్ తన అమెరికా ఫస్ట్, అమెరికన్‌ఫస్ట్ నినాదాన్ని నలుదిశలా వ్యాపింపచేస్తున్నారు. ఇందులో భాగంగానే తనకు విదేయులైనవారిని నియమించుకునేందుకు విదేశాంగశాఖను సైతం ఇపుడుప్రక్షాళనచేస్తున్నారు. సుమారు 30 దేశాల్లోని అమెరికా రాయబారులు, సీనియర్ దౌత్యాధికారులను వెనక్కి పిలిపించారు. వీరిలో ఎక్కువ శాతం ఆఫ్రికాలోని 13దేశాలు, ఆసియాలోని ఆరుదేశాలు, యూరోప్ నాలుగు, మధ్యప్రాచ్యంలో రెండుదేశాలు, దక్షిణ, మధ్య ఆసియాలో రెండుదేశాలు, పశ్చిమహేంప్‌షైర్‌లోని రెండుదేశాల్లోని దౌత్య అధికారులు ఉన్నారు. ఆఫ్రికాలో నైజీరియా, రువాండా, ఉగాండా, ఐవరీకోస్ట్, సెనెగల్ వంటివి ఉంటే ఆసియాలో ఫిలిప్పీన్స్, వియత్నాం, ఫిజి, లావోస్, మార్షల్ ఐలాండ్స్, పపువాన్యూగునియాలున్నాయి. యూరోప్‌లో ఆర్మేనియా, స్లోవేకిఆ, మాంటెనెగ్రో, ఉత్తర మెసిడోనియాలున్నాయి. ట్రంప్ అనుసరిస్తున్న ఈ విధానాన్ని అమెరికా విదేశీ సేవల సంఘం తీవ్రంగా విమర్శించింది. ఈ విధానం అత్యంత లోపభూయిష్టమని, అధికారుల నైతికతను దెబ్బ తీస్తుందనికూడా వాదించింది. కొందరు ప్రజాప్రతినిధులు అయితే ఆందోళన కూడా వ్యక్తం చేసారు. కానీ ట్రంప్ మాత్రం విదేశాంగ విధానం, ఇతర ప్రపంచదేశాలసంబంధాలపరంగా తమ వారిని నియమించుకుంటేనే తనకు ప్రయోజనం అన్నట్లుగా తనదైన రీతిలో ముందుకు పోతున్నారు. కానీ విదేశాంగ నిపుణులు, మాజీ దౌత్యవేత్తలు మాత్రం అమెరికా దౌత్యవిధానాన్ని కూడా ట్రంప్ రాజకీయం చేస్తున్నారని, సంస్థాగత విద్రోహచర్యలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికీ 80మందికిపైగా విదేశాంగశాఖలో ఖాళీలున్నాయని, ఇపుడు తొలగింపులు, మార్పులతో మరికొన్ని ఖాళీలు రావచ్చని చెపుతున్నారు.

# వేతనం ఆధారంగా హెచ్1బి: వీసా ఎంపికలో కీలక మార్పులు

**వాషింగ్టన్, డిసెంబరు 23:** విదేశీ ఉద్యోగులకు ఇచ్చే హెచ్ 1 బి వీసా ఎంపిక ప్రక్రియలో కీలక మార్పులకు అమెరికా సిద్ధమైన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఇప్పటికే ప్రతిపాదనలు రూపొందించగా వాటిపై తుది సమీక్ష మొదలైంది. నైపుణ్యం, వేతనాల ఆధారిత లాటరీ వ్యవస్థ కోసం రూపొందించిన నిబంధనలను ఆఫీస్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ బడ్జెట్ సమీక్షిస్తోంది. ఈ మేరకు ఇమిగ్రేషన్ సంస్థ ఫ్రాగోమెన్ నివేదికను ఉటంకిస్తూ కథనాలు వెల్లడయ్యాయి. ఫెడరల్ నిబంధనల మార్పుల ప్రక్రియలో ఆఫీస్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ బడ్జెట్ సమీక్షను చివరిదశగా



పరిగణిస్తారు. ఇక్కడ ఆమోదం పొందిన తర్వాత నిబంధనలు ఖరారు చేసి వాటి కాపీని త్వరలోనే విడుదల చేయనున్నట్లు సమాచారం. వచ్చే ఏడాది నుంచే హెచ్1బి వీసాల జారీకి ఈ కొత్త నిబంధనలను అమలు చేయాలని అమెరికా సర్కార్ భావిస్తోంది. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన తేదీ వెలువడలేదు. నిపుణులైన కార్మికులు మాత్రమే దేశంలోకి వచ్చేలా, అమెరికన్లకు ప్రాధాన్యం కల్పించేలా అగ్రరాజ్యం ఈ కొత్త మార్పులు తీసుకురానుంది. ప్రస్తుతం హెచ్‌బి వీసాల జారీకి కంప్యూటరైజ్డ్ లాటరీ విధానాన్ని అనుసరిస్తుండగా ఇకపై వెయిటెడ్ సెలక్షన్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టనున్నారు. దీని ప్రకారం ఉద్యోగి వేతన స్థాయిని అనుసరించి రిజిస్ట్రేషన్‌లో ప్రాధాన్యం కల్పించడం, వేతన వర్గీకరణ ఆధారంగా దరఖాస్తులను విభజించడం వంటివి చేయనున్నారు. అంటే ఇకపై అధిక వేతనం కలిగి ఉద్యోగులకు హెచ్1 బి వీసాలు ఎక్కువగా దక్కే అవకాశం ఉంది.



# ఉత్తర కొరియాలో అమెజాన్‌కు నో ఎంట్రీ

**ప్యాంగ్యాంగ్ , డిసెంబరు 23:** తన సంస్థలో ఉద్యోగాల కోసం ఉత్తరకొరియా పౌరుల నుంచి వచ్చిన దరఖాస్తులను ప్రముఖ ఇ కామర్స్ సంస్థ అమెజాన్ బ్లాక్ చేసింది. ఈ విషయాన్ని లింక్డిన్ పోస్ట్ ద్వారా అమెజాన్ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ స్టీఫెన్ స్మిత్ వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా మరీ ముఖ్యంగా అమెరికాలో రిమోట్ ఐటి ఉద్యోగాలను పొందేందుకు నార్త్‌కొరియన్లు ప్రయత్నిస్తున్నారు. గత ఏడాది కాలంలో ఉత్తర కొరియా నుంచి తమ సంస్థకు వచ్చిన అప్లికేషన్లలో 30శాతం పెరుగుదల కనిపించిందని స్టీఫెన్ పేర్కొన్నారు. ఇలాంటివారు ల్యాప్‌టాప్ ఫార్మ్స్ పై ఆధారపడతారని స్మిత్ హెచ్చరించారు. దీనిలోఉద్యోగుల ఫోన్ నంబర్లు, విద్యార్హతలు వంటి వాస్తవ వివరాలు తెలుసుకోవడం కష్టమవుతుందన్నారు. ఈ సమస్య అమెజాన్ ఒక్కటే ఎదుర్కోవడం లేదు. ఇలాంటి మోసాలు కేవలం ఉద్యోగాలకే పరిమితం కావని, ఆర్థిక దోపిడీ, డేటా ఉల్లంఘనలకు దారి తీయొచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల ఆరిజోనాలో ల్యాప్‌టాప్ ఫార్మ్స్ నిర్వహిస్తూ ఉత్తరకొరియా ప్రభుత్వానికి 17 మిలియన్ డాలర్ల ఆదాయం సమకూరిందని అధికారులు దర్యాప్తులో గుర్తించారు. పేదరికంలో కొట్టుమిట్టాడుతోన్న కిమ్ జోంగ్ ఉన్ ప్రభుత్వం నిధుల కోసం తన పౌరులను ఇతర దేశాల్లో ఉద్యోగాల్లోకి చొప్పిస్తుంటుంది. వారి జీతం అణుకార్యక్రమాలకు మళ్లిస్తుం దన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రముఖ కంపెనీల్లో ఉత్తరకొరియా వాసులు, అమెరికా వారిలా నటిస్తూ ఉద్యోగాలు చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి.

వీరు దొంగిలించిన తప్పుడు ఐడిలతో ఉద్యోగాలు సంపాదించినట్లు గుర్తించారు. ఐక్యరాజ్యసమితి ప్రకారం ఉత్తరకొరియా ఐటి వర్కర్స్ స్కామ్ రూపంలో 2018 నుంచి ఏటా ఆ దేశానికి 250 నుంచి 600 మిలియన్ డాలర్ల వరకు చేరుతున్నట్లు తేలింది. ముఖ్యంగా ఎఐ వినియోగంలోకి వచ్చాక ఉత్తరకొరియా వాసుల స్కామ్‌లు పెరిగిపోయినట్లు పేర్కొంది.

# బంగ్లా హైకమిషన్ ఎదుట విహెచ్‌పి నిరసనలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** బంగ్లాదేశ్‌లో హిందూ యువకుడు దీపు చంద్ర దాస్ హత్యకు నిరసనగా న్యూఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్ ఎదుట నిరసనలు కొనసాగుతున్నాయి. గత వారం మైమెన్సింగ్ జిల్లాలో ఇస్లామిస్ట్ గుంపు దాడిలో దీపు దారుణంగా హత్యకు గురికావడం దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేపింది. ఈ ఘటనను ఖండిస్తూ విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ), బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు, దేవాలయాల ధ్వంసం తక్షణమే ఆపాలని వారు డిమాండ్ చేశారు. నిరసనల నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు హైకమిషన్ పరిసరాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. మూడు వరుసల బారికేడ్లు ఏర్పాటు చేసి, పోలీసు, పారా మిలిటరీ దళాలను మోహరించారు. అయినప్పటికీ కొంతమంది నిరసనకారులు బారికేడ్లను తోసుకుంటూ ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. దీపు దాస్‌కు న్యాయం చేయాలంటూ ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. ఈరోజు మనం గొంతెత్తకపోతే, రేపు ప్రతి ఒక్కరూ దీపాదాసే అవుతారు అంటూ ఒక నిరసనకారి చేసిన వ్యాఖ్య అక్కడి ఉద్రిక్తతను ప్రతిబింబించింది. ఈ నెల 19న బంగ్లాదేశ్ మైమెన్సింగ్‌లోని బలూకాలో 25 ఏళ్ల గార్మెంట్ ఫ్యాక్టరీ కార్మికుడు దీపు చంద్ర దాస్‌పై దైవదూషణ ఆరోపణలతో గుంపు దాడి చేసి, అతని మృతదేహాన్ని తగలబెట్టడం కలకలం రేపింది. ఈ ఘటనలో ఇప్పటివరకు కనీసం 12 మందిని పోలీసులు అరెస్టు చేశారు. భారత్‌లోని బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాలపై జరిగిన నిరసనలపై బంగ్లాదేశ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఢిల్లీలో భారత హైకమిషనర్‌ను పిలిపించి నిరసన తెలిపింది. దౌత్య కార్యాలయాలపై హింస, బెదిరింపులు అంతర్జాతీయ ప్రమాణాలకు విరుద్ధమని బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ నెల 20న ఢిల్లీలో నిరసన, 22న సిలిగురిలోని బంగ్లాదేశ్ వీసా కేంద్రంపై జరిగిన విధ్వంసాన్ని ప్రస్తావిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతంకాకుండా చర్యలు తీసుకోవాలని భారత్‌ను కోరింది.

## భారత్ హైకమిషన్‌తో ఢాకా అధికారుల భేటీ

**ఢాకా, డిసెంబరు 23:** భారత్‌లో ఉన్న బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాల భద్రతపై పెరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో బంగ్లాదేశ్ ప్రభుత్వం కీలక దౌత్య చర్యకు దిగింది.

మంగళవారం బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రిత్వ శాఖ భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మను పిలిపించుకుంది. ఈ విషయాన్ని బంగ్లాదేశ్ విదేశాంగ కార్యదర్శి ఆసద్ ఆలం సియాం ధృవీకరించారు. ఢిల్లీ, కోల్‌కతా సహా భారత్‌లోని పలు ప్రాంతాల్లో ఉన్న బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాల చుట్టూ ఇటీవల ఏర్పడిన పరిస్థితులే ఈ సమావేశానికి కారణమని దౌత్య వర్గాలు వెల్లడించాయి. భారత్‌లో చోటుచేసుకున్న నిరసనలు, ఆందోళనలు బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాల భద్రతపై ప్రభావం చూపవచ్చన్న భయం వ్యక్తమవుతోంది. ఈ భేటీలో బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాల భద్రతను కట్టుదిట్టంగా నిర్వహించాల్సిన అవసరాన్ని బంగ్లాదేశ్ ప్రభుత్వం భారత్‌కు స్పష్టం చేసినట్లు సమాచారం. దౌత్య సిబ్బంది రక్షణతో పాటు కార్యాలయాల భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలుస్తోంది.

# న్యాయం చేయాలంటూ మోడీని వేడుకొన్న ముంబయి అండర్‌వరల్డ్ డాన్ కుమార్తె



**ముంబయి, డిసెంబరు 23:** ముంబై అండర్ వరల్డ్ డాన్ హాజీ మస్తాన్ కుమార్తె హసీన్ మస్తాన్ మీర్జా తాను ఏళ్ల తరబడి లైంగిక హింసకు గురయ్యానని, తనకు న్యాయం చేయాలని ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. తన మాజీ భర్త, ఆయన కుటుంబంపై తాను చేస్తున్న న్యాయ పోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరారు. డబ్బు, రాజకీయ అండ లేకపోవడం వల్ల తనకు న్యాయం జరగడంలేదని, ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోక్యం చేసుకుంటేనే తనకు న్యాయం జరుగుతుందని అన్నారు. తన తండ్రి హాజీ మస్తాన్ ఎంతోమందికి సాయం చేశాడని, ఆయన చనిపోయాకే తనకు కష్టాలు మొదలయ్యాయని హసీన్ తెలిపారు. 12 ఏళ్ల వయసులోనే తనకు బలవంతంగా పెళ్లి చేశారని, 14 ఏళ్ల వయసులో తనకు అబార్షన్ అయిందని ఆమె చెప్పారు. తన తండ్రి చనిపోయాక ఆయన ఆస్తుల కోసం తనను వేధింపులకు గురిచేశారని మాజీ భర్త కుటుంబంపై ఆరోపణలు చేశారు. ఏళ్ల తరబడి లైంగిక హింసకు గురయ్యానని ఆవేదన వ్యక్తం చేశారు. హాజీ మస్తాన్ ఆస్తులన్నీ తమకే దక్కుతాయని తన మాజీ భర్త కుటుంబం ఆశించిందని చెప్పారు. అందుకోసమే తనపై అత్యాచారం చేశానని తన మాజీ భర్త చెప్పాడన్నారు. ఆస్తులు దక్కకపోవడంతో విడాకులు ఇచ్చి తనను నడిరోడ్డుపై వదిలేశారని, తన వద్ద డబ్బు ఏమీ లేదని హసీన్ వాపోయారు. మాజీ భర్త, ఆయన కుటుంబంపై 2013 నుంచి న్యాయపోరాటం చేస్తున్నానని హసీన్ చెప్పారు. డబ్బు లేకపోవడంతో తన కేసు ముందుకు సాగడం లేదన్నారు. పోలీసులుకూడా తనకు ఎలాంటి సాయం చేయలేదని విమర్శించారు. పోలీసులు ఈ కేసును పక్కన పడేయకుండా ఉండేందుకు, తనకు న్యాయం జరిగేందుకు ప్రధాని మోడీ సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రాజకీయాల్లో ఉన్ననేతలు చాలామంది తనకు తెలుసని, అయితే రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశం తనకు లేదని హసీన్ స్పష్టం చేశారు. ఉత్తరప్రదేశ్ లో యోగి ఆదిత్యనాథ్ బుల్డోజర్ జస్టిస్ పై హసీన్ పొగడ్తలు కురిపించారు. యోగి బుల్డోజర్లు ముంబైకి కూడా రావాలని ఆమె ఆకాంక్షించారు.

# భారత్ ఎన్నికల ప్రక్రియలో భారీ అవకతవకలు

## బెర్లిన్ సదస్సులో రాహుల్ గాంధీ



**బెర్లిన్, డిసెంబరు 23:** లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ జర్మనీ పర్యటనలో మాట్లాడుతూ భారతీయ ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నట్లు చెప్పారు. ఓటరు జాబితా అంశంలో తీవ్ర సమస్యలు ఉన్నాయని, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పాలిటిక్స్ ఈజ్ ద ఆర్ట్ ఆఫ్ లిజనింగ్ అన్న టాపిక్‌పై రాహుల్ గాంధీ ప్రసంగించారు. 2024లో హర్యానా, మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగినట్లు ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి సంబంధించిన ఆధారాలను సమర్పించినా, ఎన్నికల సంఘం నుంచి తమకు సంతృప్తికరమైన సమాధానాలు రాలేదన్నారు. తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో తమ పార్టీ ఎన్నికల్లో విజయం సాధించిందని, కానీ హర్యానా, మహారాష్ట్ర రాష్ట్రాల్లో ఎన్నికలు సజావుగా జరగలేదని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఓటరు లిస్టుల్లో డూప్లికేట్ ఎంట్రీలు ఉన్నట్లు పేర్కొన్నారు. హర్యానా ఓటరు జాబితాలో ఓ విదేశీ వ్యక్తి పేరు అనేక సార్లు రిపీట్ అయినట్లు చెప్పారు. భారతీయ వ్యవస్థీకృత ఫ్రేమ్‌వర్క్‌ను క్రమంగా నిర్వీర్యం చేస్తున్నట్లు రాహుల్ ఆరోపించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ లాంటి సంస్థలతో ప్రతిపక్ష నేతలను టార్గెట్ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రతిపక్షాలకు సపోర్టు ఇస్తున్న వ్యాపారవేత్తలను వత్తిడికి గురి చేస్తున్నారన్నారు. అధికారంలో ఉన్న బీజేపీకి అండగా ఉన్నవారికి రక్షణ కల్పిస్తున్నారన్నారు. దీంతో దేశంలో అసమతుల్య రాజకీయ పరిస్థితులు నెలకొన్నట్లు చెప్పారు. అయిదు రోజుల పర్యటన కోసం రాహుల్ గాంధీ జర్మనీ వెళ్లారు. తన పర్యటనలో రాహుల్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూనే ఉన్నారు.

# ప్రియుడి మోజులో భర్తను ముక్కలు చేసిన భార్య

## బాగోతం బయటపడి కటకటాల వెనక్కి

**చందౌసి,(యుపి) డిసెంబరు 23:** సంచలనం సృష్టించిన బ్లైండ్ మర్డర్ కేసు మిస్టరీని ఉత్తర ప్రదేశ్ పోలీసులు ఛేదించారు. ప్రియుడితో కలిసి భర్తను కిరాతకంగా హత్య చేసిన భార్య ఆట కట్టించి కటకటాల వెనక్కి పంపారు. ఈ నెల 15న చందౌసి ప్రాంతంలోని ఒక ఈద్గా వెనుక నల్లటి బ్యాగులో కుళ్లిన స్థితిలో ఒక మనిషి మొండెం లభ్యమైంది. తల లేకపోవడంతో ఆ వ్యక్తి ఎవరో గుర్తు పట్టడం పోలీసులకు సవాలుగా మారింది. అయితే, ఆ మొండెం చేతిపై రాహుల్ అనే పేరు టాటూగా ఉండటాన్ని పోలీసులు గమనించారు. అదే ఈ కేసులో కీలకంగా మారింది. రాహుల్ అనే పేరుతో ఉన్న మిస్సింగ్ కేసులను ఆరా తీయగా రూబీ అనే మహిళ తన భర్త రాహుల్ కనిపించడం లేదని నవంబర్ 24న ఫిర్యాదు చేసినట్టు తేలింది. పోలీసులు ఆమెను పిలిపించి ఆ మొండెం పక్కన ఉన్న బట్టలను చూపించారు. కానీ ఆ కిలాడీ భార్య ఏమాత్రం తడబడకుండా ఇవి నా భర్తవి కావు అని చెప్పింది. అయితే ఆమె ప్రవర్తనపై అనుమానం వచ్చిన పోలీసులు ఆమె మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని తనిఖీ చేశారు. పోలీసులు రూబీ ఫోన్ గ్యాలరీని వెతుకుతుండగా ఒక ఫోటో కనిపించింది. అందులో తన భర్త రాహుల్ వేసుకున్న టీషర్ట్, ఆ బ్యాగులో దొరికిన టీషర్ట్ ఒకటేనని పోలీసులు నిర్ధారించుకున్నారు. ఆ ఫోటోను చూపించి గట్టిగా నిలదీయడంతో రూబీ అసలు



విషయాన్ని ఒప్పుకుంది. రూబీకి గౌరవ్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఉంది. నవంబర్ 17 అర్ధరాత్రి రూబీ తన ప్రియుడిని ఇంటికి పిలిపించుకుంది. అదే సమయంలో హఠాత్తుగా భర్త రాహుల్ రావడంతో వారిద్దరినీ అభ్యంతరకర స్థితిలో చూశాడు. గొడవ మొదలవడంతో రూబీ, గౌరవ్ కలిసి రాహుల్ తలపై బలంగా కొట్టి అక్కడికక్కడే చంపేశారు. నేరం బయటపడకుండా ఉండేందుకు మరుసటి రోజు కట్టర్ మెషీన్‌ను తెప్పించి రాహుల్ శరీరాన్ని ముక్కలుగా కోశారు. వాటిని ఒక బ్యాగులో పెట్టి 50 కిలోమీటర్ల దూరంలోని గంగా నదిలో పడేశారు. మొండాన్ని మరో బ్యాగులో పెట్టి ఊరి బయట పడేశారు. ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు వారం రోజుల తర్వాత స్వయంగా పోలీసుల వద్దకు వెళ్లి భర్త కనిపించడం లేదని ఫిర్యాదు చేసింది. పోలీసులు తాజాగా ఆ కట్టర్ మెషీన్‌ను స్వాధీనం చేసుకున్నారు. రూబీ, ఆమె ప్రియుడు గౌరవ్‌ను అరెస్ట్ చేసి జైలుకు పంపారు. నదిలో పడేసిన మిగిలిన శరీర భాగాల కోసం గాలింపు కొనసాగుతోంది.

# సంక్షిప్తంగా..

## తమిళనాడు ప్రజలకు సంక్రాంతి ఆఫర్..



**చెన్నై, డిసెంబరు 23:** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ తమిళనాడు సర్కారు ప్రజలను ప్రసన్నం చేసుకోవడానికి సంక్రాంతి కానుక ప్రకటించింది. ఎన్నికల ముంగిట వస్తున్న పండుగ కావడంతో ఈసారి పొంగల్ కానుక భిన్నంగా ఉండనుంది. పొంగల్ సందర్భంగా తమిళనాడులోని రేషన్ కార్డుదారులకు నగదు, నిత్యావసరాలతో పాటు ఓ ధోతి, చీర కూడా ఇవ్వనున్నట్లు పేర్కొంది. తమిళనాడు పొంగల్ గిఫ్ట్ పథకం 2026 లో భాగంగా అర్హులైన ప్రతీ కుటుంబానికి రూ.3 వేల నగదుతో పాటు గిఫ్ట్ హ్యాంపర్‌ను అందించనున్నట్లు తెలిపింది. జనవరి రెండవ వారంలో సీఎం ఎంకే స్టాలిన్ ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు సమాచారం. పంపిణీ ప్రక్రియను సులభతరం చేయడానికి జనవరి మొదటి వారంలో రేషన్ షాపు సిబ్బంది ఇంటింటికీ తిరిగి టోకెన్లు పంపిణీ చేస్తారు.

## నితీష్ సర్కారుపై శశిథరూర్ ప్రశంసలు



**తిరువనంతపురం, డిసెంబరు 23:** బీహార్‌లో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంపై శశి థరూర్ ప్రశంసలు కురిపించారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాలపై నితీశ్ ప్రభుత్వం ఎక్కువగా దృష్టిపెట్టిందన్నారు. నేను ఇంతకు ముందు విన్న దానికంటే రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు చాలా మెరుగ్గా ఉన్నాయనడంలో ఎలాంటి సందేహంలేదు. రోడ్లు మెరుగుపడ్డాయి. ప్రజలు అర్ధరాత్రి కూడా వీధుల్లోకి వస్తున్నారు. గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదు. శాంతి, భద్రతలు మెరుగుపడ్డాయి. విద్యుత్, నీటి సదుపాయాలు కూడా సరిగ్గా ఉన్నాయ్ని అని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ థరూర్ వ్యాఖ్యానించారు. అదే సమయంలో నితీశ్ కుమార్ గురించి థరూర్‌ను ప్రశ్నించగా నన్ను ఇక్కడ రాజకీయాల్లోకి లాగొద్దు. ఇక్కడ జరిగిన అభివృద్ధి చూసి సంతోషంగా ఉంది అని సమాధానమిచ్చారు.

## దౌత్యం కాదు ఇపుడు శస్త్రచికిత్స అవసరం: అసోం సిఎం



**గువాహతి, డిసెంబరు 23:** బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న ఆందోళన, అశాంతిపై అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తీవ్రంగా స్పందించారు. ఆ దేశంతో దౌత్యానికి సమయం మించిపోయిందని, ఇక శస్త్రచికిత్స అవసరమని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఆందోళన అంతా వ్యూహాత్మకంగా కీలకమైన 'చికెన్స్ నెక్' గురించేనని ఆయన అన్నారు. దౌత్యం, ఇతర మార్గాల ద్వారా 20 నుంచి 22 కిలోమీటర్ల భూభాగాన్ని భారత్ కాపాడుకోవాల్సి ఉందని వ్యాఖ్యానించారు. మందులు పని చేయనప్పుడు ఆపరేషన్ అవసర మవుతుందని అన్నారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్ గతంలో చైనా పర్యటన సందర్భంగా చికెన్స్ నెక్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేశారు.

## మంగోలియా తీరంలో చైనా భారీగా క్షిపణుల మోహరింపు



**ఉలాన్ బాటర్(మంగోలియా), డిసెంబరు 23:** అంతర్జాతీయంగా తీవ్ర ఆందోళన కలిగించే స్థాయిలో చైనా తన అణ్వాయుధ సామర్థ్యాన్ని శరవేగంగా విస్తరిస్తోంది. మంగోలియా సరిహద్దుకు సమీపంలో కొత్తగా నిర్మించిన మూడు క్షిపణి క్షేత్రాలలో (సైలో ఫీల్డ్స్) 100కి పైగా ఘన ఇంధన ఆధారిత డీఎఫ్31 (డీనీ31) ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులను చైనా మోహరించినట్లు అమెరికా రక్షణశాఖ కార్యాలయం పెంటగాన్ రూపొందించిన ఒక ముసాయిదా నివేదిక వెల్లడించింది. గతంలో ఈ సైలో క్షేత్రాలనిర్మాణం గురించి పెంటగాన్ ప్రస్తావించినప్పటికీ, వాటిలో క్షిపణులను లోడ్ చేశారన్న విష యాన్ని బయటపెట్టడం ఇదే తొలిసారి. పెంటగాన్ నివేదిక ప్రకారం, చైనా తన అణు ఆయుధాగారాన్ని ఇతర అణ్వస్త్ర దేశాల కంటే వేగంగా విస్తరిస్తోంది, ఆధునీకరిస్తోంది. 2024 నాటికి చైనా వద్ద సుమారు 600 అణు వార్‌హెడ్‌లు ఉండగా, 2030 నాటికి ఆ సంఖ్య 1,000 దాటుతుందని అంచనా వేస్తున్నారు.

## ముంబయి-యుఎఇ మధ్య సముద్ర గర్భంలో హైస్పీడు రైలు



**ముంబయి, డిసెంబరు 23:** భారత్ యూఏఈ మధ్య ప్రయాణాన్ని సమూలంగా మార్చేసే ఒక భారీ ప్రాజెక్టుకు అడుగులు పడుతున్నాయి. ముంబై నుంచి దుబాయ్‌కి అరేబియా మహా సముద్రం అడుగున హైస్పీడ్ రైలును నడపాలనే ప్రతిపాదన ఇప్పుడు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ కలగనుక నిజమైతే గంటకు 600 నుంచి 1,000కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఈ డీప్ బ్లూఎక్స్‌ప్రెస్ విమానం కంటే వేగంగా గమ్యస్థానానికి చేరుస్తుంది. ఈ ప్రాజెక్టులో అత్యంత ఆకర్షణీయమైన అంశం ఏమిటంటే సముద్ర మట్టానికి 200 మీటర్ల లోతులో ఉండే ఈ టన్నెల్‌కు పనోరమిక్ కిటికీలను ఏర్పాటు చేయనున్నారు.

24-12Pg6exHMNWJQE.qxd:24-12Pg6exHMNWJQE.qxd 1/1/02 5:43 AM Page 1



# వినియోగంలోకి బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ విద్యుత్ సాంకేతికత!

## నిల్వ చేసే విద్యుత్ ద్వారా రూ.910 కోట్లు ఆదా!

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ విద్యుత్ సాంకేతికత వినియోగంలోకి రానున్నట్లు ఇంధనశాఖ వెల్లడించింది 2,000 మెగావాట్ అవర్ (1000 మెగావాట్ల సామర్థ్యం ఉన్న యూనిట్ల ద్వారా ఉదయం, సాయంత్రం రెండు గంటల చొప్పున విద్యుత్ నిల్వ) బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఇంధన శాఖ టెండర్లు ఖరారు చేసింది. మెగావాట్‌కు నెలకు సగటున రూ.1,58,575 చొప్పున అతి తక్కువ రేటును గుత్తేదారులు కోట్ చేశారు. రాష్ట్రంలో ఏడు ప్రాంతాల్లో వీటి ఏర్పాటుకు ఆ శాఖ ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టుల ద్వారా నిల్వ చేసిన విద్యుత్ 12 ఏళ్ల పాటు అందుబాటులో ఉంటుంది. దీనివల్ల పీక్ డిమాండ్ సమయంలో యూనిట్ విద్యుత్ రూ.4.38కే లభిస్తుంది. సుమారుగా ఏడాది కాలంలో ఇవి అందుబాటులోకి రావచ్చని అంచనా.! రాష్ట్రంలో ఏర్పాటు చేసే ప్రాజెక్టుల ద్వారా 12 ఏళ్ల పాటు సేవలు అందుతాయని సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. వీటి ద్వారా 95 శాతం విద్యుత్ నిల్వ సామర్థ్యం అందుబాటులో ఉంటుందని అంచనా వేస్తున్నారు. యూనిట్ విద్యుత్ నిల్వకు సగటున రూ. 1.68 చొప్పున ఖర్చు అవుతుందని అధికారులు లెక్కలు తేల్చారు. నేషనల్ హైడ్రో పవర్ కార్పొరేషన్ నిర్వహించే బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా యూనిట్ విద్యుత్ నిల్వకు రూ. 2.15 చొప్పున ఖర్చు అవుతోందని నిపుణులు వివరిస్తున్నారు. ఈ లెక్కన రాష్ట్రంలో ఏర్పాటు చేసే 1,000 మెగావాట్ల ప్రాజెక్టులో నిల్వ చేసే విద్యుత్ ద్వారా రూ.910 కోట్లు ఆదా అవుతుందని అధికారులు లెక్కలు వేశారు. పీక్ డిమాండ్ సమయంలో ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో రూ.10 చొప్పున డిస్కంలు కొంటున్నాయి. దీనివల్ల కొనుగోలు వ్యయం పెరిగి వినియోగదారులపై ట్రూఅప్ భారం పడుతోంది. బ్యాటరీ ప్రాజెక్టుల ఏర్పాటుతో విద్యుత్ కొనుగోలు వ్యయం భారీగా తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. ఉదయం పీక్ డిమాండ్ సమయంలో రెండు గంటలు, సాయంత్రం పీక్ డిమాండ్ వేళల్లో రెండు గంటల చొప్పున బ్యాటరీ స్టోరేజ్ విద్యుత్ వినియోగించుకోవాలని అధికారులు భావిస్తున్నారు. పీక్ డిమాండ్ సమయంలో యూనిట్ విద్యుత్ రూ.4.38 ధరకు అందుబాటులోకి వస్తుందని అధికారులు పేర్కొంటున్నారు. బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టులకు యూనిట్‌కు చెల్లించే స్థిర ఛార్జీలు రూ.1.68, యూనిట్ విద్యుత్ కొనుగోలుకు రూ.2.70 చొప్పున (మైలవరం సౌర ప్రాజెక్టు ద్వారా యూనిట్ రూ.2.70 చొప్పున అందుతుంది) డిస్కంలు చెల్లిస్తాయి. రాష్ట్ర విద్యుత్ రంగంలో కొత్త సాంకేతికత అందుబాటులోకి రానుంది. ఇప్పటివరకు సౌర, పవన, పంప్డ్ స్టోరేజి విద్యుత్ ప్రాజెక్టులు మాత్రమే ఉండగా ఇకపై బ్యాటరీ స్టోరేజి విద్యుత్ ప్రాజెక్టులూ ఏర్పాటు కానున్నాయి. ఏపీలో వెయ్యి మెగావాట్ల నిల్వ సామర్థ్యంతో వాటిని నెలకొల్పేందుకు కేంద్రం అనుమతించింది. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా నాలుగుచోట్ల ఆయా ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు.



ఐఅండ్‌పీఆర్ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో ప్రసంగిస్తున్న సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ ఎల్. స్వర్ణలత

## సమాచార శాఖ కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** స్థానిక ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ రెండవ అంతస్థులో గల సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని సెమీ క్రిస్మస్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ ఎల్. స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అడిషనల్ డైరెక్టర్ ఎల్. స్వర్ణలత మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని అన్నారు. క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ అనుసరణీయం తెలిపారు. ఉద్యోగులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వం వంటి విలువలను క్రిస్మస్ సందేశం ప్రతి ఒక్కరికీ గుర్తుచేస్తుందని పేర్కొన్నారు. ఉద్యోగుల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం మరింత బలపడేలా ఇటువంటి వేడుకలు దోహదపడతాయని తెలిపారు. జాయింట్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ క్రిస్మస్ అంటేనే శాంతి, సమాధానాలకు నిదర్శనం అని అన్నారు. ప్రపంచ ఐకమత్యానికి క్రీస్తు బోధనలు అనుసరణీయమన్నారు. క్రిస్మస్ పండుగ అంటేనే ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వం, మానవత్వానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో శాఖ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని క్రిస్మస్ సందేశాలు, శుభాకాంక్షలు పరస్పరం పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు బి. పూర్ణచంద్రరావు, పి. వెంకట్రాజు గౌడ్, డి. రమేష్, అసిస్టెంట్ డైరెక్టర్లు పి. రాజశేఖర్, ఏఎస్ వీరభద్రరావు, తిరుపాలయ్య, ఎస్ వీ మోహనరావు, ఏవో పి. సుదర్శనరావు, జేఈవో నాగరాజు, పీఆర్వోలు, సూపరిండెంట్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాజంపేట జిల్లా కేంద్రం కోసం జాతీయ రహదారి దిగ్బంధం

### ఉద్రిక్తంగా రాజంపేట, రైల్వే కోడూరులో జెఏసి సిద్ధం



రాజంపేట బంద్‌లో కడప రేణిగుంట జాతీయ రహదారిపై బైఠాయించిన జెఏసి నేతలు

**రాజంపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త** రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి కడప రాజంపేట, రైల్వే కోడూరు, నందలూరు లో జరిగిన బంద్ ఉధృతంగా మారింది. రాజంపేటలో జాతీయ రహదారిని జేఏసీ నేతలు దిగ్బంధం చేశారు. జాతీయ రహదారిపై బైఠాయించి రాకపోకలు అడ్డుకున్నారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఉద్యమకారులకు నచ్చ చెప్పారు. రెండు గంటల తర్వాత రహదారిపై రాకపోకలు సాధ్యమయ్యాయి. రైల్వే కోడూరులో కడప రేణిగుంట జాతీయ రహదారి పై ఉద్యమకారులు టైర్లు కాల్చివేసి ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం రాజంపేట, రైల్వే కోడూరు, నందలూరులో ప్రజలు బంద్ పాటించారు. ప్రజలు స్వచ్ఛతంగా సహకరించారు. వ్యాపారులు దుకాణాలు మూసివేసి ఉద్యమంలో పాల్గొన్నారు. తెల్లవారుజామున జేఏసీ నేతలు ఆర్టీసీ బస్టాండ్ వద్దకు వెళ్లి గేట్ ముందు బైఠాయించారు. బస్సులు బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారు. మరోవైపు రాజంపేట నియోజక వర్గ జనసేన నేత ఎల్లటూరి శ్రీనివాసరాజు, టిడిపి,బిజెపి, సిపిఐ ,సిపిఎం నేతలు బందులో పాల్గొన్నారు. ఆర్యవైశ్యులు బంద్ సందర్భంగా ర్యాలీ నిర్వహించి సబ్ కలెక్టర్ కార్యాలయంలో రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని వినతిపత్రం అందజేశారు. మహిళలు ఉద్యమంలో మేము సైతం అంటూ రాజంపేట పాత బస్టాండ్ లో గొబ్బియలు పాడుతూ రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేశారు. నిరాహార దీక్షలో మహిళలు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా జేఏసీనేతలు మాట్లాడుతూ ఇకనైనా కూటమి ప్రభుత్వం స్పందించి రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల మనోభావాలు గుర్తించి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజంపేట జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరారు. రాజంపేట బంద్ లో జెఏసి నేతలు టి లక్ష్మీ నారాయణ ,పూల భాస్కర్, ఎల్లటూరి శ్రీనివాసరాజు, పట్టుపోగుల ఆదినారాయణ, గీతాంజలి వెంకటరమణ, మహిళా నేతలు శ్రీలత ,వాణి వర్మ, రైల్వేకోడూరులో జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి తాతంశెట్టి శెట్టి నాగేంద్ర , హేమరాజు, రమేష్,పఠాన్ మోలా ,డాక్టర్ సయ్యద్, ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.

## చర్మవాధులతో ఇబ్బంది పడుతున్న వైసిపి నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** లిక్కర్ స్కాం కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చర్మ సంబంధిత వ్యాధితో ఇబ్బంది పడుతున్నారు .ప్రస్తుతం ఆయన విజయవాడ జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. జైల్లో ఉన్న ఆయన చర్మవాధిలతో పాటు పలు ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్నారు.ఇదే విషయాన్ని జైలు అధికారులకు ఆయన తెలియజేశారు. దీంతో, ఈ విషయాన్ని జైలు అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారి ఆదేశాల మేరకు చెవిరెడ్డిని జైలు సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆయనకు వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం మళ్లీ జైలుకు తరలించారు. ప్రస్తుతం చెవిరెడ్డి ఆరోగ్యం బాగుందని అధికారులు వెల్లడించారు. మరోవైపు, గత నెల కూడా వైద్య పరీక్షల నిమిత్తం చెవిరెడ్డిని ఆసుపత్రికి తీసకెళ్లారు. వెరికోస్ వెయిన్స్ తో బాధపడుతున్న ఆయనను ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు.

## భక్తులే భగవంతులు : వారి సేవతోనే మంచి పేరు

### ప్రిన్సిపల్ కార్యదర్శి హరిజవహర్‌లాల్

### ఆకస్మిక పరిశీలనలు: అధికారులతో సమావేశం



ఆలయంలో ఏర్పాటు చేస్తున్న కొత్త కౌంటర్లను తనిఖీ చేస్తున్న ప్రిన్సిపల్ కార్యదర్శి, వివరాలను అందిస్తున్న ఇఇ శ్రీనివాసులురెడ్డి

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 23 ప్రభాతవార్త** ఆలయాలకు వచ్చే భక్తులు భగవత్ స్వరూపులు.వారి సేవతోనే పని చేసే సిబ్బందికి పాలకులకు, ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని దేవాదాయశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి హరిజవహర్‌లాల్ అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని సందర్శించారు. ఇక్కడ అమలు జరుగుతున్న ఆన్‌లైన్ సేవలకు సంబంధించి వాకబు చేసారు. ఆలయంలో మొదటి విడత రూ.1.4కోట్లతో ఏర్పాటు చేస్తున్న కౌంటర్లను అలాగే ప్రస్తుతం నిర్వహిస్తున్న కౌంటర్లను పరిశీలించారు. ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఇక్కడ దర్శనాలకు సంబంధించి భక్తులతో మమేకమయ్యారు. అంతేకాక ప్రస్తుతం అన్ని సేవలు,పూజలు, అభిషేకాలకు సంబంధించి అన్‌లైన్ లో పొందు పరుస్తున్నాము కాబట్టి ఆ సమాచారాన్ని భక్తులకు అందు బాటులో ఉండేటట్లు చూడాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అలాగే ఒకటవ,రెండవ గోపురాల మధ్య ఏర్పాటు చేస్తున్న 8కౌంటర్లను అలాగే ఇక్కడే నిర్వహిస్తున్న సాంస్కృతిక వేదికను ఆకస్మికంగా తనిఖీ చేసి ఇన్‌చార్జి ఇఇ శ్రీనివాసులురెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధికారులతో సమీక్షా సమావేశం రాష్ట్రంలోని అన్ని దేవాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ వచ్చిన ప్రిన్సిపల్ కార్యదర్శి హరిజవహర్‌లాల్ ఆలయంలో పలు పరిశీలనలు జరిపిన ఆయన ఆలయంలోని అర్చకులు,అధికారులు, సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసారు. పది అంశాలకు సంబంధించి ఒక్కొక్కటిగా ఆయన సమీక్షించారు. ముఖ్యంగా భక్తుల సదుపాయాలపై ఆయన దృష్టి కేంద్రీకరించారు. ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య గతంలో ఎలా ఉంది? ప్రస్తుతం ఎలా? ఉంది. దీనికి తగ్గట్లు ఇక్కడ ఏర్పాట్లు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. రోజు రోజుకు ఆలయాలకు భక్తుల సంఖ్యవిపరీతంగా పెరుగుతుంది కాబట్టి అందుకు తగ్గట్లు ఏర్పాట్లు ఉండాలన్నారు. వచ్చిన భక్తులు మరీ మరీ రావాలని కోరుకోవాలి తప్ప ఎందుకొచ్చామా?అని బాధ పడకూడదన్నారు. ఇందుకు సిబ్బంది భక్తులను భగవంతులుగా భావించాలి సేవలందించాలి. వచ్చిన భక్తులు సత్వరంగా సుదర్శనం చేసుకోవాలి. సాధారణంగా ఆలయాల్లో దళారుల బాధ ఎక్కువ ఉన్నట్లు విమర్శలున్నాయి? ఈ విమర్శలనురాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులను గౌరవంగా స్వాగతించాలి వారితో అలాగే మెలగాలని ప్రిన్సిపల్ కార్యదర్శి సూచించారు. ఇక భక్తులకు అందించే నిత్యాన్న ప్రసాదం, అలాగే విక్రయించే ప్రసాదాలకు సంబంధించి తయారు చేసే భోజనాలు, ప్రసాదాలకు ఉపయోగించే సరకులు నాణ్యమైనవిగా ఉండాలని సూచించారు.

నాణ్యతలో రాజీ పడవద్దని ఆయన సూచించారు. ఇక భక్తులు క్యూలైన్లలో ఎక్కువ సమయం వేచి ఉండకుండా సత్వర దర్శనానికి అవకాశం కల్పించాలని సూచించారు. భక్తులకు ఇబ్బంది కల్గినపుడు అధికారులు వవెంటనే స్పందించాలని మరో సారి అలాంటి విమర్శలు,ఆరోపణలు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు బస సదుపాయాలకు సంబంధించి సమీక్షించారు.

## పరశురామేశ్వరాలయంలో ఆరుద్ర వస్త్ర సేవ

### చైర్మన్ బత్తల గిరినాయుడు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని గుడిమల్లంలో వెలసిన అనందవల్ల పరశురామేశ్వరాలయంలో కొత్త సేవకు శ్రీకారం చుట్టినట్లు ఆలయ చైర్మెన్ బత్తల గిరినాయుడు మంగళవారం తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ కొత్తగా ఏర్పడ్డ తమ కమిటి జనవరి 3న జరిగే 'ఆరుద్ర'సందర్భంగా 'వస్త్ర సేవను ప్రవేశ పెట్టినట్లు వివరించారు. ఈ సేవలో పాల్గొనే భక్తులు కుటుంబంతో పాల్గొనవచ్చునన్నారు.ఈ సేవలో పాల్గొనే భక్తులు స్వామి వారికి 9కి 5 పట్టు పంచెలు ఆరుఅడుగుల పూల మాల పూజా సామగ్రితోపాటు ఆలయానికి రూ.5వేలు రుసుము చెల్లించాల్సి ఉంటుందని వివరించారు.




## మమ్మల్ని నెల్లూరు జిల్లాలోనే ఉంచండి

### కలువాయి సేవ్ ఉద్యమకారులు

**కలువాయి (నెల్లూరు), డిసెంబర్ 23, ప్రభాతవార్త :** కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగించే దిశగా ప్రభుత్వ పెద్దలు ,అధికారులు, కలువాయి మండల వాసుల మొర ఆలకించాలని కలువాయి సేవ్ ఉద్యమకారులు వెల్లడించారు. ఆత్మకూరు డివిజన్‌లో ఉన్న కలువాయి మండలాన్ని తిరుపతి జిల్లా గూడూరు డివిజన్ పరిధిలోకి మార్చేందుకు ప్రభుత్వం నుండి విడుదలైన గెజిట్‌ను మండల ప్రజలు వ్యతిరేఖిస్తు 25 రోజుల నుండి నిరసనలు,నినాదాలతో హోరెత్తించారు. అదే విధంగా మంగళవారం 15 వ రోజుకు రిలే నిరాహార దీక్ష కొనసాగిస్తు ప్రజలు పాల్గొన్నారు. ప్రజా ప్రతినిదులను కలిసిన జెఏసి నేతలు జిల్లాలోని ప్రజా ప్రతినిదులను కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగే విధంగా ప్రభుత్వానికి తెలియజేయాలని కోరుతు మంగళవారం జెఏసి ఆధ్వర్యంలో కూటమి నాయకులతో కలిసి వారికి వినతి పత్రాలు అందజేశారు.

## భక్తులందరికీ సంతృప్తికర దర్శనం

- ఆన్‌లైన్ సేవలు విస్తృత పరచాలి - వైదిక కార్యక్రమాలు శాస్త్రసోక్తంగా నిర్వహించాలి
- దేవాదాయ, ధర్మాదాయశాఖ ముఖ్య కార్యదర్శి హరి జవహర్‌లాల్



సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్య కార్యదర్శి హరిజవహర్‌లాల్

**కాణిపాకం, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులందరికి సంతృప్తికర దర్శనం కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ ముఖ్య కార్యదర్శి హరి జవహర్‌లాల్ ఆలయ అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన కాణిపాకం దేవస్థానంలో పర్యటించారు. ఈసందర్భంగా స్థానిక ఈఓ కార్యాలయం సమావేశ మందిరంలో స్థానిక ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఆలయ చైర్మన్ మణినాయుడు, ఈఓ కె. పెంచల కిషోర్,ఆలయ అధికారులు, అర్చకులు, వేదపండితులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ నిర్వహణపై సుదీర్ఘంగా చర్చించారు. ఈమేరకు ఆలయ దర్శనార్థం వచ్చే భక్తులందరికి సంతృప్తికర దర్శనం కల్పించాలని సూచించారు. అలాగే భక్తుల పట్ల ఆలయ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు.అలాగే భక్తుల సౌకర్యార్థం అమలు చేస్తున్న ఆన్‌లైన్ సేవలను దేవస్థానంలో విస్తృత పరచాలని, పేపర్ లెస్ ఈఆఫీస్‌ను నిర్వహించాలని సూచించారు. అలాగే దేవస్థానంలో అర్హులైన అర్చకులకు ప్రమోషన్‌లు కల్పించాలని ఆలయ అధికారులను హరిజవహర్‌లాల్ ఆదేశించారు. ముఖ్యంగా ఆలయంలో ప్రతి రోజూ స్వామివారికి జరిగే నిత్య కైంకర్యాలు, వైదిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించాలని ఆలయ అర్చకులు, వేదపండితులకు సూచించారు. అలాగే దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధ కార్యక్రమాలపై ఆలయ ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. ఈసమావేశంలో ఆలయ ఈఈ వెంకట నారాయణ, డిప్యూటీ ఈఓ సాగర్‌బాబు, జిల్లా అసిస్టెంట్ కమీషనర్ చిట్టెమ్మ, ఏఈఓలు రవీంద్రబాబు, ప్రసాద్ ధనపాల్, ధనుంజయ, ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్, స్థానాచార్యులు పణిస్వామి, అర్చకులు, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు రోడ్ సేఫ్టీ మొబైల్ వాహనాలు, బ్రీత్ అనలైజర్ల పంపిణీ



**రేణిగుంట డిసెంబర్ 23 ప్రభాతవార్త.** రేణిగుంట విమానాశ్రయ ప్రాంగణంలో రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని ప్రసాద్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తిరుపతి జిల్లా పోలీసులకు మంగళవారం 25 రోడ్ సేఫ్టీ మొబైల్ వాహనాలు,36 అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం గల బ్రీత్ ఎనరైజర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదన్నారు. అందుకోసం వివిధ రకాల ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. గత ఏడాది జిల్లాలో అనేక రోడ్డు ప్రమాదాలు జరిగాయని తెలిపారు. 1300 మంది క్షతగాత్రులు అయ్యారని 500 మంది పైగా ప్రాణాలు కోల్పోయినట్టు వెల్లడించారు. ప్రమాదాలపై అధ్యయనం జరిగిందన్నారు. రాంగ్ రూట్లో ప్రయాణించడం, హెల్మెట్లు లేకుండా ద్విచక్ర వాహనాలు ,మద్యం సేవించి ,అత్యధికమైన వేగంతో వాహనాలు నడపడం, రాత్రి సమయంలో నిద్ర లేకుండా డ్రైవింగ్ చేయడం కారణాలుగా గుర్తించడం జరిగిందన్నారు. ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం పోలీసు, ట్రాన్స్పోర్ట్ శాఖ ద్వారా అనేక భద్రత ప్రమాణాలను అమలు పరుస్తున్నదన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ఎన్ని చర్యలు చేపట్టినప్పటికీ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పకుండా స్వీయ భద్రతను పాటించాలన్నారు.

## లోకేష్ గుప్పిట్లో బందీగా హోంశాఖ

### రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియాపై సిబిఐతో విచారణ జరిపించాలి : రామచంద్ర యాదవ్ డిమాండ్

**పుంగనూరు, డిసెంబర్ 23 ప్రభాతవార్త** రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, మహిళలు, చిన్నపిల్లలపై దాడులు, అరాచకాలు నిత్యకృత్యమయ్యాయని భారత చైతన్య యువజన పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం ఆయన చిత్తూరు జిల్లా పుంగనూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.గత ప్రభుత్వ హయాంలో లా అండ్ ఆర్డర్ వైఫల్యం వల్లే ప్రజలు మార్పు కోరుకున్నారని, అయితే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కూడా మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. గత 20 నెలలుగా రాష్ట్రంలో ప్రతిరోజూ మహిళలు, చిన్నారులపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని, తీసుకున్న చర్యలు శూన్యమని అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన పుంగనూరులో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎంతగా దిగజారాయో చెప్పడానికి తన కుటుంబానికి ఎదురైన ఘటనే ప్రత్యక్ష సాక్ష్యమని బోడె రామచంద్ర యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒక ప్రైవేట్ కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తున్న తన కుమార్తె, ఆమె స్నేహితురాళ్లు ప్రయాణిస్తున్న కారును ఒక ఆకతాయి సుమారు పది కిలోమీటర్లు వెంబడించి, పుంగనూరు సమీపంలో అడ్డగించి, అయ్యప్ప మాలలో ఉన్న డ్రైవర్‌ను దుర్భాషలాడుతూ ఆడపిల్లలను భయభ్రాంతులకు గురిచేశాడని తెలిపారు. దీనిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే, నిందితుడిపై చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు, అలా చేయకపోగా బాధితులైన తన సిబ్బందిని, డ్రైవర్‌ను రాత్రంతా పోలీస్ స్టేషన్‌లో అక్రమంగా నిర్బంధించి, మరుసటి రోజు కూడా డీఎస్పీ ఆఫీసులో గంటల తరబడి వేధించారని మండిపడ్డారు.

ఒక చిన్న ట్రాఫిక్ కానిస్టేబుల్ పరిష్కరించగల సమస్యను జిల్లా ఎస్పీ స్వయంగా పర్యవేక్షించడం వెనుక ఉన్న రాజకీయ కుట్ర ఏమిటని ప్రశ్నించారు.

## కొబ్బరి రైతుల ఆదాయాన్ని పెంచుతాం

### మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**సచివాలయం,డిసెంబరు 23,ప్రభాతవార్త :** కొబ్బరి ద్వారా విలువ ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మూడు ఎకరాల్లో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్,ఐదు ఎకరాల్లో ఇంక్యూబేషన్ సెంటర్‌తోపాటు రైతు ఉత్పత్తి సంస్థలను ప్రోత్సహించడం ద్వారా కొబ్బరి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని రాష్ట్ర సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన,ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు.మంగళవారం రాష్ట్ర సచివాలయంలోని మంత్రి కార్యాలయం నుంచి కొబ్బరి పరిశ్రమ అభివృద్ధిపై వివిధ శాఖల అధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొబ్బరి విలువ ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రతిపాదించిన రాజోలు నియోజకవర్గంలోని తూర్పుపాలెం,అమలాపురం నియోజకవర్గం మామిడికుదురు మండలం పెదపట్నం లంక ఉప్పలగుప్తంలో ఈ పారిశ్రామిక క్లస్టర్లను ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.రాజోలు నియోజకవర్గంలో కొబ్బరి సాగు విస్తీర్ణం 25వేల ఎకరాల్లో ఉందని,వార్షిక ఉత్పత్తి 30నుంచి 40కోట్ల కొబ్బరికాయలు ఉంటుందన్నారు.ప్రస్తుతం రైతులు కొబ్బరి కాయల తొక్కలు తీసి,ఎండుకొబ్బరి కాయలను తమిళనాడు,కేరళ,కర్ణాటక రాష్ట్రాల మార్కెట్లకు పంపుతున్నారని,అక్కడే ప్రాసెసింగ్ చేసే విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేస్తున్నారన్నారు.

## సంస్కృత వర్సిటీలో భారతీయ విజ్ఞాన సమ్మేళనం




**తిరుపతి విద్య,డిసెంబర్ 23 ప్రభాత వార్త :** సమగ్రవికాసానికి భారతీయ చింతన అనే భావనతో డిసెంబర్ 26 నుండి 29 వరకు నాలుగు రోజుల పాటు దేశంలోని 32 రాష్ట్రాలనుండి, కేంద్రపాలిత ప్రాంతాల నుండి వచ్చే 1250 మంది ప్రతినిధులతో భారతీయ విజ్ఞాన సమ్మేళనం వైభవంగా జరుగనుంది. డిసెంబర్ 26 వ తేదీన జరగనున్న భారతీయ విజ్ఞాన సమ్మేళనం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథి, ప్రధానవక్తగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, సర్ సంఘచాలక్ పరమ పూజనీయ మోహన్ భగవత్ జీ రానున్నారు. అలాగే ఈ కార్యక్రమానికి విశిష్ట, గౌరవ అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రి డా. జితేంద్ర సింగ్, ఎన్ఎస్ఎ బోర్డు సభ్యులు , డిఆర్‌డిఓ పూర్వ ఛైర్మన్ డా. సతీశ్ రెడ్డి, సిఎస్ఐఆర్ పూర్వ డైరక్టర్ జనరల్ డా. శేఖర్ మాండే , జాతీయ సంస్కృత వర్సిటీ ఉపకులపతి ఆచార్య జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి రానున్నారు.ఈ సమ్మేళనంలో 900 మంది ప్రతినిధులు శాస్త్రసాంకేతిక రంగాలలోని నూతన ఆవిష్కరణలు, భారతీయవిజ్ఞాన వైభవం గురించి తమ పరిశోధనాత్మకమైన , ఆలోచనాత్మకమైన పరిశోధనాపత్రాలను, పోస్టర్స్‌ను సమర్పించ నున్నారు. ఈ సమ్మేళనంలో వివిధ పరిశోధన సంస్థల డైరక్టర్లు, విశ్వవిద్యాలయాల ఉపకుల పతులు పాల్గొని వివిధ అంశాలపై ప్రసంగిం చనున్నారు.ఈ భారతీయ విజ్ఞాన సమ్మేళనం ఆధునిక సాంప్రదాయిక ల మధ్య ఒక వారధిగా నిలిచి అధ్యయన విషయాలని భారతీయ భాషల మాధ్యమంగా అందించనుంది. సాంకేతిక అధ్యయనానికి ఇంగ్లీషు మాత్రమే మాధ్యమం అనే భావనను తొలగించనుంది.విజ్ఞానం కేవలం ఆధునిక కాలంలో పాశ్చాత్యుల నుండే వచ్చింది అనే అభిప్రాయం సమాజంలో చాలామందిలో ఉంది, కానీ ఈ నాలుగు రోజుల సమ్మేళనం ద్వారా ప్రాచీనకాలంలోనే భారతదేశంలో ఖగోళ గణితవిజ్ఞానం, సిద్ధాంతవేదాంత జ్యోతిషం, పరిపూర్ణ ఆరోగ్యవిజ్ఞానం, వాస్తువిజ్ఞానం, భాషావిజ్ఞానం, వ్యవసాయం, పశుపాలన విజ్ఞానం, నిర్వహణవిజ్ఞానం, ధాతువిజ్ఞానం, శక్తి, వనరుల సంరక్షణ విజ్ఞానం, జీవవైవిధ్యం, పర్యావరణ పరిరక్షణ విజ్ఞానం, వాతావరణ సముద్ర విజ్ఞానం, భారతీయ కళావిజ్ఞానం, సాంప్రదాయిక , పారంపరిక విజ్ఞానం వంటి అనేక జ్ఞాన విజ్ఞాన సంప్రదాయాలు ఏ విధంగా ఉన్నాయో సమాజానికి తెలియచెప్పాలన్నారు.

## ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉంది: మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి

**సచివాలయం,డిసెంబరు 23,ప్రభాతవార్త :** దివ్యాంగుల సంక్షేమం,గౌరవానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని దివ్యాంగులు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు.మంగళవారం వెలగపూడి సచివాలయంలో మంత్రి డిఎస్ బివి స్వామిని దివ్యాంగులు కలసి...ఇటీవల దివ్యాంగులు 7వరాలు (ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,అమరావతిలో దివ్యాంగ్ భవన్,స్థానిక సంస్థల్లో ప్రాతినిద్యం,క్రీడలకు ప్రోత్సాహం ప్రత్యేక ఆర్థిక సబ్సిడీలు,బహుళ అంతస్తుల ప్రభుత్వ గృహ నిర్మాణ ప్రాజెక్టుల్లో దివ్యాంగులకు గ్రౌండ్‌ఫ్లోర్ కేటాయింపు,వైద్య సామాజిక భద్రత) ప్రకటించినందుకకు గాను సీఎం చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్,మంత్రి స్వామికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి డోలా మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం,గౌరవానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని,దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో దివ్యాంగులకు రూ.6ఫించన్లు ఇస్తున్నాం,దివ్యాంగులు ఉచితంగా త్వరలో త్రీ వీలర్స్ (రెట్రోఫిటెడ్ మోటారు వాహనాలు) అందిస్తాం.రూ.17.50కోట్ల వ్యయంతో నియోజకవర్గానికి 10మంది చొప్పున 1750మంది దివ్యాంగులకు త్రిచక్ర వాహనాలు అందిస్తాం,దివ్యాంగుల కోసం విశాఖలో రూ.200కోట్లతో పారా స్పోర్ట్స్ స్టేడియం నిర్మిస్తున్నాం,దివ్యాంగులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని విధాల అండగా ఉన్నారని మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలిపారు.

# ఆయుర్వేద వైద్యులకు శస్త్ర చికిత్సలు చేసే అవకాశం

### - 58 రకాల శస్త్ర చికిత్సలు చేయడానికి వీలు
### - హర్షం వ్యక్తంచేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్

**సచివాలయం,డిసెంబరు 23,ప్రభాతవార్త :** పురాతన భారతీయ వైద్య విధానాన్ని ఆధునిక చికిత్సా విధానంతో అనుసంధానం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తగు శిక్షణతో శస్త్ర చికిత్స ప్రక్రియకు సంబంధించి పోస్టు గ్రాడ్యుయేట్ పూర్తి చేసుకున్న ఆయుర్వేద వైద్యులు స్వతంత్రంగా ఆపరేషన్లు చేయడానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపారు. ఇండియన్ మెడిసిన్ సెంట్రల్ కౌన్సిల్ నియమావళి-2020 మరియు నేషనల్ కమిషన్ ఫర్ ఇండియన్ సిస్టమ్స్ ఆఫ్ మెడిసిన్ జారీ చేసిన మార్గదర్శకాల మేరకు ఆయుర్వేద వైద్యులు శస్త్ర చికిత్సలు చేసేలా తగు గుర్తింపుతో పాటు అనుమతినివ్వడానికి మంత్రి అంగీకరించారు. ఈ నిర్ణయంతో ఇప్పటికే శస్త్ర చికిత్సా విధానంలో పీజీ పట్టా పొందిన వైద్యులు శస్త్ర చికిత్సలు చేయడానికి అవకాశం లభిస్తుంది. ఈ తాజా ప్రభుత్వ నిర్ణయం మేరకు 39శల్యతంత్ర(జనరల్ సర్జరీ) చికిత్సలు, 19శలక్యతంత్ర(ఇఎన్‌టి మరియు ఆప్తామాలజీ) చికిత్సలను ఆయుర్వేద వైద్యులు చేయవచ్చు, వీటిలో కొన్ని అంటువ్యాధులకు సంబంధించిన శస్త్ర చికిత్సలు, ప్రమాదాల కారణంగా దెబ్బతిన్న జీవ కణాల తొలగింపు, గాయాలకు చికిత్స, కుట్లు వేయడం, మొలలు, మలద్వారంలో చీలికలకు చికిత్స, కణతులు, శుక్లాలు, గవదల తొలగింపు, కండరాల చికిత్స, చర్మ మార్పిడి చికిత్స(స్కిన్ గ్రాఫ్టింగ్). ఈ అంశంపై తదురపరి చేపట్టాల్సిన చర్యల్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆయుష్ విభాగ డైరెక్టర్ కె. దినేష్‌కుమార్, ఇతర అధికారులతో విస్తృతంగా చర్చించారు. రాష్ట్రంలో విజయవాడలోని డాక్టర్ ఎన్ఆర్ఎస్ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలతో పాటు మరో రెండు ప్రైవేట్ కళాశాలలున్నాయని, ఆయా కళాశాలల్లో పిజీ స్థాయిలో అందించబడుతున్న కోర్సుల గురించి అధికారులు మంత్రికి వివరించారు. విజయవాడ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలలో తక్షణమే శల్యతంత్ర, శకల్యతంత్ర పిజీ కోర్సులను ప్రవేశపెట్టాలని, నాణ్యమైన విద్యను అందించడానికి తగు చర్యల్ని చేపట్టాలని మంత్రి ఆదేశించారు. 2500సంవత్సరాల చరిత్ర కలిగిన శల్య మరియు శకల్య ఆయుర్వేద చికిత్స పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకునేందుకు ఆ విద్యనభ్యసించిన వారు శస్త్ర చికిత్సలు చేపట్టే అవకాశం కల్పించినందుకు చాలా సంతోషంగా ఉందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. భారతీయ వైద్య విధాన ప్రక్రియలను ఆధునిక ప్రక్రియలతో అనుసంధానం చేయడానికి ఈ నిర్ణయం చాలా ఉపయోగపడుతుందని మంత్రి అన్నారు.

ఇందుకు సంబంధిత విధివిధానాలను కేంద్రం 2000సంవత్సరంలోనే విడుదల చేసినా గత ప్రభుత్వం అనంతర చర్యలు చేపట్టలేదని, ఆయుష్ సేవల పట్ల వారి నిర్లక్ష్యానికి ఇది మరో తార్కాణమని మంత్రి అన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు : సిఎం చంద్రబాబు


ధాన్యం కొనుగోళ్లపై సిఎం చంద్రబాబు నాయుడు సమీక్ష

**అమరావతి, డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులకు ప్రయోజనం కలిగించేలా రబీ - ఖరీఫ్ రబీ పంటలకు సంబంధించిన క్యాలెండర్ రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ, ఉద్యానశాఖలను ఆదేశించారు. దీనికి అనుగుణంగానే పంటల హార్వెస్టింగ్, మార్కెటింగ్ జరిగేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో ధాన్యం సేకరణ, వివిధ పంట ఉత్పత్తుల మార్కెటింగ్ పై సమీక్ష నిర్వహించారు. వర్చువలుగా మంత్రులు కె.అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహార్ ఈ సమీక్షకు హాజరయ్యారు. రబీ ఖరీఫ్ రబీ సీజన్లలో ఎలాంటి పంటలు వేయాలి.. రైతులకు ఏది ప్రయోజనం అన్న అంశాలను రైతుల్లో అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు. పంట ఉత్పత్తుల నాణ్యత పెంచటంతో పాటు కోత సమయంలోనూ తగిన సూచనలు ఇవ్వాలని అన్నారు. కోల్డ్ చైన్ సహా దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు ఉత్పత్తులను తరలించటంతో పాటు ప్రాసెసింగ్ పై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. దేశవ్యాప్తంగా వివిధ మార్కెట్లకు పంట ఉత్పత్తులను తరలించేలా రైల్ కార్గో లాంటి లాజిస్టిక్స్ సౌకర్యాలను కల్పించాలని అన్నారు. వివిధ జిల్లాల్లో నిర్దేశిత గడువులోగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎదురవుతున్న బ్యాంకు గ్యారెంటీ సమస్యల్ని పరిష్కరించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ఈమేరకు సమీక్ష నుంచే రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కన్వీనర్ తో ముఖ్యమంత్రి మాట్లాడి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే తరహాలో బ్యాంక్ గ్యారెంటీలు ఇవ్వాలని సీఎం బ్యాంకర్లను ఆదేశించారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు విధానం మేరకు తక్షణమే చర్యలు ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రైతుల నుంచి చేసే కొనుగోళ్లలో మిల్లర్లు ఎక్కడా అక్రమాలకు పాల్పడకుండా చూడాలని సీఎం సూచనలు జారీ చేశారు. ఆర్థిక కష్టాలు ఉన్నా మామిడి రైతులను ఆదుకునేందుకు రాష్ట్రప్రభుత్వం రూ.184 కోట్లను రాయితీగా చెల్లింపులు చేసిందని.. ఏ రాష్ట్రంలోనూ లేనట్టుగా కేజీకి రూ.4 చొప్పున అదనపు ధర చెల్లిస్తున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. పల్ప్ ప్రాసెసింగ్ యూనిట్లు రైతుల పట్ల ఉదారంగా ఉండాలని సీఎం కోరారు. రైతులను కాపాడుకోవాలనే మామిడికి అదనంగా రూ.4 ధర చెల్లిస్తుంటే కొందరు ఉద్దేశపూర్వకంగా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్టుగా తన దృష్టికి వచ్చిందని... ఇలాంటి చర్యల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

# పిపిపి మోడల్ సరైనదే

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లపై 18 నెలల్లో రూ.50వేల కోట్ల ఖర్చు : మంత్రి పార్ధసారథి


మంత్రి కొలుసు పార్థసారథికి మీట్ ప్రెస్ కార్యక్రమంలో జ్ఞాపికను అందజేస్తున్న మీడియా అకాడమీ చైర్మన్ కొలుసు పార్థసారథి

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నంబర్ వన్ స్టేట్‌గా నిలబెట్టాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా పనిచేస్తోందని సమచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మంగళవారం సమచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, గత ప్రభుత్వ వైఫల్యాల గురించి మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ పీపీపీ అనేది కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టింది కాదని, ఇది ప్రపంచవ్యాప్తంగానే కాకుండా దేశంలోని అనేక రాష్ట్రాల్లో విజయవంతంగా కొనసాగుతున్న విధానంగా మంత్రి అన్నారు. మెడికల్ కాలేజీల విషయంలో పీపీపీ మోడల్‌ను విమర్శించడం సరికాదు. గత ప్రభుత్వం 17 కాలేజీలు తెచ్చామని గొప్పలు చెప్పుకుందని కానీ, కేవలం దాదాపు రూ. 600 కోట్లు ఖర్చు చేసి 8,500 కోట్ల ప్రాజెక్టును గాలికి వదిలేసిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం తీసుకు వచ్చిన పీపీపీ విధానం వల్ల 50 సీట్లు మెరిట్ ప్రాతిపదికన కేవలం రూ. 15,500 ఫీజుతో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకే దక్కుతాయన్నారు. గత ప్రభుత్వ విధానం వల్ల కేవలం 35 సీట్లు మాత్రమే మన విద్యార్థులకు అందేవని, ఈ మార్పు వల్ల కలిగే ప్రయోజనాన్ని విపక్షం జీర్ణించుకోలేకపోతుందన్నారు. పీపీపీ టెండర్లలో పాల్గొంటే జైలుకు పంపిస్తామనే విపక్షం బెదిరింపులు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మంత్రి వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రజలు వాస్తవాలను గమనించాలని కోరుతున్నారన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పూర్తిగా చిన్నాభిన్నం చేసి వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసిందన్నారు. మన రాష్ట్రం ఇతర రాష్ట్రాల కంటే 32 అదనంగా అప్పులు చేసిందని స్వయంగా కాగ్ నివేదికలో స్పష్టంగా పేర్కొందన్నారు. గత ప్రభుత్వం బడ్జెట్‌కు వెలుపల, కార్పొరేషన్ల పేరుతో విచక్షణారహితంగా అప్పులు చేసిందని అన్నారు.. అప్పు తెచ్చిన నిధులను మూలధన వ్యయం కోసం కాకుండా కేవలం ఇతర ఖర్చులకే వినియోగించారని తెలిపారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాలను నిరక్ష్యం చేసిందన్నారు. ఏ నాగరికత అభివృద్ధి అయినా రోడ్లపై కనిపిస్తుందని అంటారని, కానీ గత ప్రభుత్వం రోడ్ల మరమ్మత్తులను, కొత్త రోడ్ల నిర్మాణాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. డ్రైనేజీ కాలువలు, కాలువల నిర్వహణ కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని, దీనివల్ల వ్యవసాయ రంగం కుదేలైందని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. రాష్ట్రంలో గృహ నిర్మాణ పథకం అమలు తీరు, ఎదురవుతున్న సవాళ్లు మరియు భవిష్యత్ ప్రణాళికలపై మంత్రి వివరిస్తూ... గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలను శ్మశానాలు, కొండ వాలు ప్రాంతాలు, నదులు, కాలువల సమీపంలో కేటాయించడం వల్ల ప్రజలు అక్కడ నివసించడానికి ఇష్టపడటం లేదన్నారు. అనేక కాలనీలలో కనీస సౌకర్యాలు కల్పించకుండానే ఇళ్లను ప్రారంభించడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారన్నారు. 20142019 మధ్య కాలంలో దాదాపు 5 నుండి 6 లక్షల కుటుంబాలకు మంజూరైన గృహాలను గత ప్రభుత్వం రాజకీయ కారణాలతో రద్దు చేసి పేదలను ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ఇప్పటివరకు 18.5 లక్షల ఇళ్లు మంజూరు కాగా, గత ప్రభుత్వం కేవలం 6.5 లక్షల ఇళ్లను మాత్రమే పూర్తి చేసిందన్నారు.

# సంగీతం, సాహిత్యం, సంస్కృతి భారతీయ సంపదకు మూలాలు : సిఎం చంద్రబాబునాయుడు

### -అన్నమయ్య సంకీర్తనలను ప్రజలకు చేరువ చేసే శోభారాజు కార్యక్రమాలకు పూర్తి సహకారం



శోభారాజును భాష,సంస్కృతి,సృజనాత్మక శాఖ సంచాలకు రేగుళ్ళ మల్లిఖార్జునరావు చిత్రీకరించిన ఆమె చిత్రపటాన్ని సీఎం చంద్రబాబు అందజేస్తున్న దృశ్యం

**డిసెంబర్ 23,ప్రభాతవార్తప్రతినిధి:** సంగీతం, సాహిత్యం, సంస్కృతి భారతీయ సంపదకు మూలాలు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కళాకారుల ద్వారా అన్నమయ్య కీర్తలను ప్రజలకు చేరువు చేస్తున్న డాక్టర్ శోభారాజు కార్యక్రమాలకు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. అన్నమయ్య అంతర్జాతీయ సంకీర్తన పోటీలు తందనానా - 2025లో విజేతలైన ముగ్గురు గాయనీ గాయకులకు ముఖ్యమంత్రి బంగారు పతకాలను బహుకరించారు. మంగళవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయంలోని 5వ బ్లాకులో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. సబ్ జూనియర్ విభాగంలో భట్టిప్రోలు మేఘన, జూనియర్ విభాగంలో చిర్రపల్లి శ్రీమహాలక్ష్మి, సీనియర్ విభాగంలో సముద్రాల లక్ష్మీ హరిచందన సీఎం చేతుల మీదుగా బంగారు పతకాలను అందు కున్నారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ....."సంగీతం, సాహిత్యం, సంస్కృతులే విలువలు నేర్పే సాధనాలు...భారతీయ మూలాలు. భారతీయ సంగీతంతో భక్తి ఉద్యమానికి ప్రాణం పోసిన మహానుభావుడు తాళ్లపాక అన్నమాచార్యులు. 32 వేల సంకీర్తనలు రచించారు. సామాన్యులకు అర్థమయ్యే భాషలో అన్నమయ్య కీర్తనలు ఉంటాయి. అన్నమాచార్య కీర్తనలకు ప్రాచుర్యం కల్పించే ఉద్దేశ్యంతో ఉమ్మడి రాష్ట్రంలో హైటెక్స్ ప్రాంతంలో అన్నమయ్యపురం ఏర్పాటు చేశాం. అన్నమయ్య సంకీర్తనలను విశ్వవ్యాప్తం చేసేందుకు గత 42 ఏళ్లుగా కృషి చేస్తున్న అన్నమాచార్య భావనా వాహిని సంస్థను అభినందిస్తున్నా. తందనాన పేరుతో అన్నమాచార్య అంతర్జాతీయ సంకీర్తనా పోటీలను శోభారాజు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. భావితరాలకు అన్నమయ్య సంకీర్తనల మాధుర్యాన్ని అందించి... యువ కళాకారులను అత్యున్నత స్థాయిలో ప్రోత్సహిస్తున్నారు. 12 దేశాల్లో 700పైగా కచేరీలు నిర్వహించారు. అన్నమయ్య కీర్తనలను సామాన్య ప్రజానీకానికి అర్థమయ్యే భాషలో చెప్పారు. శోభారాజు అన్నమయ్య కీర్తనలకు ఒక బ్రాండ్‌గా నిలుస్తున్నారు. త్వరలోనే హైదరాబాద్‌లోని అన్నమయ్యపురంను సందర్శిస్తాను"అని ముఖ్యమంత్రి చెప్పారు.

# రోడ్డు ప్రమాదంలో పెద్దపులి మృతి



**మాచర్ల (పల్నాడుజిల్లా), డిసెంబరు 23, ప్రభాతవార్త:** మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం శిరిగిరిపాడు గ్రామ శివారులోని జాతీయ రహదారి ఎన్‌హెచ్-565పై తెల్లవారుజామున విషాదకర సంఘటన చోటు చేసుకుంది. గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఒక పెద్దపులి మృతి చెందింది. సమాచారం అందుకున్న వెంటనే అటవీశాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ సందర్భంగా విజయపురిసౌత్ ఫారెస్టు రేంజి ఆఫీసర్ సుజాత మాట్లాడుతూ విజయపురిసౌత్ రేంజ్ పరిధిలో మొత్తం నాలుగు పెద్దపులులు ఉన్నాయని, అందులో ఒక పులి తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృత్యువాత పడిందని తెలిపారు. పులి మృతితో అటవీశాఖలో కలకలం రేగింది. ఘటనపై కేసు నమోదు చేసి, పులిని ఢీకొన్న వాహనాన్ని గుర్తించే పనిలో అటవీశాఖ, పోలీసు అధికారులు సంయుక్తంగా దర్యాప్తు చేపట్టారు. అటవీ జంతువుల సంరక్షణ కోసం జాతీయ రహదారులపై వేగనియంత్రణ,

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పర్యావరణ వేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# యువతలో నైపుణ్యం పెంచేలా క్వాంటం టెక్నాలజీ కోర్సులు : ముఖ్యమంత్రి చంద్రబాబు



**విజయవాడ డిసెంబర్ 23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని యువతకు నూతన నైపుణ్యాల కోసం త్వరలో క్వాంటం టెక్నాలజీ కోర్సులను కూడా అందించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ మేరకు టెక్ విద్యార్థులు క్వాంటం, ఏఐ రంగాల్లో అవకాశాలు అందిపుచ్చుకునేలా వారికి శిక్షణ ఇప్పించడంతోపాటు... పాఠశాల స్థాయి నుంచే క్వాంటం టెక్నాలజీపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఐఐటీ మద్రాస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో డిజిటల్ పద్దతుల ద్వారా విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై అవగాహన కల్పించేలా రూపొందించిన ప్రతిపాదనలను ఐఐటీ ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. వచ్చే ఏడాది నుంచి రెండేళ్ల పాటు నాలుగు విడతల్లో విద్యార్థులకు ఏఐపై అవగాహన కల్పించేలా తయారు చేసిన యాక్షన్ ప్లాన్ ను ఐఐటీ మద్రాస్ ప్రతినిధులు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలను సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ఏపీలోని ప్రతి విద్యార్థికి క్వాంటం టెక్నాలజీపై అవగాహన ఉండాలి. రాష్ట్రాన్ని నాలెడ్జి హబ్ గా తీర్చిదిద్దుతున్న క్రమంలో ఇక్కడి అవకాశాలను అందిపుచ్చుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి. ప్రైవేట్ విద్యార్థులతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకూ క్వాంటం టెక్నాలజీ పట్ల అవగాహన ఉండాలి. 7,8,9 తరగతుల చదివే విద్యార్థులకు క్వాంటంపై అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలి. ఇందుకోసం పాఠశాలల్లో దశలవారీగా కంప్యూటర్ ల్యాబ్ ను ఏర్పాటు చేయండి. దీని కోసం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలి. 2026 జనవరి నెలాఖరులో స్టూడెంట్స్ పార్ట్నర్ షిప్ సమ్మిట్ నిర్వహిస్తాం. ఆ సమ్మిట్ లో విద్యార్థులు తమ ఇన్నోవేషన్స్ ప్రదర్శించేలా ఏర్పాట్లు చేద్దాం. పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలనే ఆలోచన కలిగించేందుకు ఇలాంటి సదస్సులు విద్యార్థులకు ఉపకరిస్తాయి. అలాగే క్వాంటంలో స్కిల్స్ అప్ గ్రేడ్ చేసుకోవడం కోసం కేంద్రం చేపడుతున్న నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్ హ్యాన్స్ డ్ లెర్నింగ్ వేదికను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉంది. 50 వేల మందికి పైగా టెక్ విద్యార్థులకు క్వాంటం నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి.

# రాష్ట్రవ్యాప్తంగా ఈ నెలాఖరు నుంచి సమగ్ర కుటుంబ సర్వే!

**విజయవాడ, డిసెంబరు 23,ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెలాఖరు నుంచి సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించాలని నిర్ణయించింది. సంక్షేమ పథకాలు, ప్రభుత్వం అందించే ప్రయోజనాల అమలు కోసం ఈ సర్వేను నిర్వహించనుంది. సర్వే నిర్వహణ, వివరాల నమోదుకు ప్రభుత్వం యునిఫైడ్ ఫ్యామిలీ సర్వే (యుఎఫ్ఎస్) పేరిట ప్రత్యేక యాప్ రూపొందించింది. వ్యక్తిగత, కుటుంబ సమాచారం ఇందులో నమోదు చేస్తారు. విద్యార్హత, ఉపాధి, ఆదాయం, ఆధార్, ఫోన్ నంబర్లు, ఆస్తులు, ఇళ్లు తదితర వివరాలు నిక్షిప్తం చేయనుండగా సర్వేలో గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు కీలక భూమిక పోషించనున్నారు. గతంలో కులం, సంక్షేమం ఇలా ఎన్నో రకాల సర్వేలు జరగ్గా భవిష్యత్తులో ఇక సర్వేల అవసరం లేకుండా ప్రజల సమగ్ర సమాచార సేకరణకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. తాజాగా చేపట్టిన ఏకీకృత కుటుంబ సర్వే ద్వారా ప్రతి ఒక్కరి సమాచారం సేకరించనుంది. కుటుంబాల వారీగా, అందులోని ప్రతి సభ్యుడి సమాచారాన్ని పక్కాగా సేకరించనుంది. తద్వారా సంక్షేమ పథకాలు, పౌర సేవలను మరింత సమర్థంగా, వేగంగా, పారదర్శకంగా అమలు చేసే అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది.

# మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు కొనసాగించాలి

### జిల్లా కాంగ్రెస్ నేతలు డిమాండ్ - బండ్లపల్లి లో వినూత్న నిరసన

**నార్పల, డిసెంబర్ 23, (ప్రభాతవార్త)** జాతీయ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పేరును కొనసాగించాలని మాజీ ఎమ్మెల్యే శ్రీ కె.సుధాకర్ ,ఏఐసీసీ సభ్యులు శ్రీ కేటీ శ్రీధర్ , వినయ్ కుమార్ , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి , కాంగ్రెస్ మైనార్టీ సెల్ నేత శాలి దాదా గాంధీ , రాష్ట్ర మైనారిటీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్ట్ కొరివి వినయ్ కుమార్ ఎస్సీ సెల్ ఏఐసీసీ సెక్రటరీ నాయకులు పేర్కొన్నారు. మంగళవార అనంతపురం జిల్లాలోని నార్పల మండలం బండ్లపల్లి గ్రామంలో అనంతపురం డిసిసి అధ్యక్షులు శ్రీ మధుసూదన్ రెడ్డి తో కలిసి గాంధీ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేశారు. అంతకు ముందు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉపాధి చట్టాన్ని రద్దు చేస్తే గ్రామాల్లో కూలీలకు పని ఉండదు. ఆ కూలీలు తక్కువ కూలికే కార్పొరేట్లకు లభిస్తారని కేంద్ర ప్రభుత్వం చేసే కుట్రలను అందరూ తిప్పి కొట్టాలని కోరారు. కేంద్రం బిక్షగా కాకుండా ఉపాధి హక్కుగా లభించే విధంగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని మన ఆత్మగౌరవహక్కుగా పోరాటం చేసి నిలుపుకోవాలని పిలుపునిచ్చారు. మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో స్థానికంగా పని కల్పించి వలసలు తగ్గించేందుకు, వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం జాతీయ ఉపాధి హామీ చట్టం తెచ్చారని ఆ పథకాని ఉన్న గాంధీ పేరు తీసేసి గాంధీని మరోసారి బిజెపి హత్య చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని తీసేసి మళ్ళీ వెట్టి చాకిరి విధానాన్ని తేవాలని బిజెపి ఆలో చిస్తోందని దుయ్యబట్టారు. ఉపాధి హామీ పథకంలో కేంద్రం ప్రతి సంవత్సరం పని దినాలను తగ్గిస్తూ వస్తోందని విమర్శించారు. సొంత ఊర్లో పని హక్కు లేకుండా బిజెపి చేస్తోందని ఆరోపించారు .అదానీ అంబానీ వంటి కార్పొరేట్ల మైనింగ్ తవ్వకాలకు కూలీలను సరఫరా చేసేందుకు ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేశారని గుర్తు చేశారు.

# కూటమి పాలనలో జూదాన్ని లీగల్ చేశారు : మాజీ మంత్రి తానేటి వనిత

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి పాలనలో జూదాన్ని లీగల్ చేశారని, పేకాట క్లబ్బులకు ప్రభుత్వం అండదండలు అందిస్తోందని మాజీ మంత్రి తానేటి వనిత ఆరోపించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఆగిరిపల్లిలో రిక్రియేషన్ క్లబ్ పేరిట పేకాట డెన్ నడుస్తోందని, మంత్రి పార్థసారథి నియోజకవర్గంలోనే ఇది సాగుతోందని ఆరోపించారు. అక్కడ జూదరుల కోసం అంబులెన్స్ కూడా ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయి, మద్యంతో రాష్ట్రంలో క్రైమ్‌రేటు పెరిగిందని, మహిళా హోంమంత్రి ఉన్నా మహిళలకు రక్షణ కరువైందని2 అన్నారు. చంద్రబాబు టూల్ పవన్‌కల్యాణ్‌పోతిన మహేష్‌చంద్రబాబు పొలిటికల్ టూల్‌గా పవన్‌కల్యాణ్ పనిచేస్తున్నారని వైసిపి నాయకులు పోతిన మహేష్ విమర్శించారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణతో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని పేర్కొన్నారు. దాన్ని డైవర్ట్ చేయడానికి బూతులు మాట్లాడిస్తున్నారని అన్నారు. బెదిరిస్తే.. బెదిరిపోం అంబకేసుల పేరుతో వైసిపి నాయకులను బెదిరించాలని చూస్తే బెదిరిపోబోమని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. తోచిన వారిపై తోచినట్లు కేసులు పెట్టుకుంటూ పోతున్నారని, ఇవేమీ నిలబడేవి కావని తెలిపారు. రెడ్‌బుక్‌లో మూడు పేజీలు అయ్యాయని బెదిరించడం వల్ల ప్రజలకు ఏమి చెప్పాలనుకుంటున్నారో చెప్పాలన్నారు. బెదిరింపు రాజకీయాలను ప్రజలు సహించరని అన్నారు. వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. మాజీ మంత్రులు తానేటి వనిత, అంబటి రాంబాబు, మాజీ ఎంపి నందిగం సురేష్, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదలను ఆదుకోవాలన్న జీసస్ సూక్తిని జగన్ నిజం చేసి చూపించారని అన్నారు.

# ఆర్బీఐ విడుదల చేసిన గణాంకాలు చంద్రబాబు ప్రభుత్వ డొల్లతనం బయట పెట్టాయి: జగన్

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతి**నిధి:ఆర్బీఐ విడుదల చేసిన గణాంకాలు చంద్రబాబు ప్రభుత్వ డొల్లతనం బయట పెట్టాయని మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. ఆయన కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తమ ఐదేళ్ల పాలనలో (201924) పారిశ్రామిక రంగంలో రాష్ట్ర పనితీరుపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) విడుదల చేసిన గణాంకాలతో, కూటమి నేతల అబద్ధాలు బట్టబయలయ్యాయని తెలిపారు. ఎక్స్‌వేదికగా జగన్, స్పందించారు. వైసీపీ ప్రభుత్వం ఖ్రాండ్ ఏపీఖిని నాశనం చేసిందని, పెట్టుబడిదారులను తరిమేసిందని టీడీపీ -జనసేన నిరంతరం ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ ఆరోపణల్లో కొంచెమైనా నిజం ఉండి ఉంటే పారిశ్రామిక రంగంలో ఏపీ పనితీరు దారుణంగా ఉండేదని, కానీ వాస్తవాలు భిన్నంగా ఉన్నాయని తెలిపారు. ఆర్బీఐ లెక్కల ప్రకారం 201924 మధ్య తయారీ రంగంలో స్థూల విలువ జోడింపు (జీవీఏ)లో ఆంధ్రప్రదేశ్ దక్షిణ భారతదేశంలో ప్రథమ స్థానంలో, దేశంలో ఐదో స్థానంలో నిలిచిందని గుర్తుచేశారు. అలాగే, పారిశ్రామిక వృద్ధిలో కూడా దక్షిణాన మొదటి స్థానంలో, దేశవ్యాప్తంగా 8వ స్థానంలో ఉందని పేర్కొన్నారు. "ఇది బ్రాండ్ ఏపీని నాశనం చేయడమా? లేక పరివర్తనాత్మక నాయకత్వంతో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమా?" అని జగన్ ప్రశ్నించారు.

# మంచు లక్ష్మి, మరో ఇద్దరు సిఐడి విచారణకు హాజరు

### బెట్టింగ్ యాప్‌ల గోల్‌మాల్ కేసు

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** అమాయకులను నిండా ముంచి కొందరి మరణానికి కారణమైన బెట్టింగ్ యాప్‌లపై సిఐడి విచారణ కొనసాగుతోంది. ఈ కేసులో ఇప్పటికే సినీ నటులు ప్రకాష్ రాజ్, విజయ్ దేవరకొండ, రానా, నిధి అగర్వాల్, యాంకర్లు క్షముఖి, అమృత చౌదరి సహా పలువురిని విచారించిన సిఐడి అధికారులు మంగళవారం నాడు మంచు లక్ష్మితో పాటు ఇన్ఫ్లూయెన్సర్లుగా వున్న రీతు చౌదరి, భయ్యా సన్నీ యాదవ్‌లను మూడు గంటలకు పైగా విచారించారు. లక్‌డికాపూల్‌లోని సిఐడి కార్యాలయంలో జరిగిన ఈ విచారణలో ముగ్గురుని సిఐడి అధికారులు బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన అనేక అంశాలపై వివరాలు తీసుకున్నారు. యాప్‌లకు సంబంధించి జరిగిన ప్రమోషన్ల కోసం తీసుకున్న నగదు, ఆ యా కంపెనీలతో జరిగిన ఒప్పందాల గురించి సిఐడి అధికారులు వివరాలు సేకరించారు. ఈ యాప్‌ల వల్ల అమాయకులు నష్టపోతున్న విషయం మీకు తెలుసా...? ఎంతో మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్న విషయం మీకు తెలుసా...? ఒకవేళ తెలిస్తే మీరు కావాలని వీటికి ప్రచారం చేశారా అని అన్నారు.

# డిసిఎం ఢీకొని హోంగార్డు మృతి

**హైదరాబాద్ (అత్తాపూర్) డిసెంబరు 23, ప్రభాతవార్త :** డిసిఎం ఢీకొని ఓ హోంగార్డు మృతి చెందిన ఘటన అత్తాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం...హాసన్‌నగర్‌కు చెందిన అబ్దుల్ సత్తార్ (48) టౌలిచౌకి పోలీసు స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం విధులు ముగించుకొని వెళ్తుండగా ఉప్పర్‌పల్లి పిల్లర్ నెంబర్ 191 స్కోడా షోరూం వద్దకు రాగానే వేగంగా వచ్చిన డిసిఎం అబ్దుల్ సత్తార్ మీదగా దూసుకెళ్లింది. తీవ్రగాయాలైన అతడు అక్కడికక్కడే మృతి చెందాగా మరో ఇద్దరికి గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని మృతి చెందిన హోంగార్డును ఉస్మానియాకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

भारतीय गुणवत्ता परिषद
QUALITY COUNCIL OF INDIA
QCI Creating an Ecosystem for Quality

Honouring the legacy of our beloved former Prime Minister, Bharat Ratna Late Shri Atal Bihari Vajpayee, aligned with the **Hon'ble Prime Minister Shri Narendra Modi**'s vision of Viksit Bharat 2047, and under the guidance of Shri Piyush Goyal, Hon'ble Minister of Commerce and Industry, on the eve of **Sushasan Divas**,

## Quality Council of India is Raising the Benchmark for Growth

# Introducing Next-Gen Reforms




QCI's Commitment

**In the last few years, QCI has been trying to transform India's quality ecosystem, making accreditation faster, smarter, and more accessible, with reforms that have delivered:**

**Clean Air Priority**
New accreditation scheme for calibration of air quality monitoring equipment

**Digital Ease**
NABL Portal revamp with **23,000+** test options and **2,500+** equipment types for smooth, hassle-free processing

**Rewarding Excellence with Ease**
Labs with **10+ years** of strong performance get simple desktop surveillance

**ZED Made Faster, Digital**
ZED Bronze Certification in **24 hours** and end-to-end online process for ZED Certification

**Fast Recognition**
**48-hour** recognition for Soil Health Card Labs and MELT Scheme Labs

**Longer Accreditation for Labs**
Labs now get **4-year** accreditation instead of **2 years**

*Our Humble Attempts: Listening to Stakeholders, Driving Change*

## QCI's Bold Reforms for Viksit Bharat

Building on the progress of our quality journey, we now accelerate the trajectory, driving the next wave of transformation.

*The Big Leap Forward*

### Powering the Quality Engine

**Unveiling the Q Mark - *Desh ka Haq***
Know your lab, hospital, and MSME through the QR-coded Mark of Quality. Full Disclosure, No Fake Certificates

**From Inspection to Trust**
Less paper. Less time. Fewer inspections. Higher trust. A low-friction ecosystem

**Expanding Assessor Pool across Boards and Divisions**
Lowering entry barriers to bring young experts to reach the last mile

**Quality Setu**
A secure ticket-based system for time-bound grievance and feedback resolution

**One-Stop Accreditation Platform**
Launching a single, paperless modular platform to replace multiple accreditation portals

### Industry & MSMEs

NDIE National Division for Industry Excellence

***Empowering India's Economic Backbone-Our 6 Crore+ MSMEs***

**QCI-Industry Partnership**
QCI to mentor & support Tier-2 & Tier-3 suppliers to achieve ZED and Lean certification

**Making Indian products ready for global standards**
**1,00,000 MSMEs** and **SHGs (ODOP)** to be trained in quality, packaging and branding in 2026

**Shop floor Best Practices Playbook for MSMEs**
Empowering every small business to get accustomed to global quality practices, strengthening everyday shop floor performance

**Reducing Fees for ZED and Lean Certification**
Ensuring access affordability, quality and recognition to India's last mile entrepreneur

### Industry & Labs

NABL National Accreditation Board for Testing and Calibration Laboratories

***Endeavouring to make India the Testing Capital of the World***

**Introducing Model Scope for Medical Testing Laboratories**
Ensuring uniformity in accredited scope of medical laboratories

**Technical Skilling for Laboratory Personnel**
**5,000** lab personnel to be trained in technical skills in 2026 to build a stronger, safer national testing ecosystem

**Self-declaration for Authorized Signatories**
Approval of proposed signatory for NABL assessor within **48 hours**

**Allowing 48-hour Scope Extension**
Removing long waits for laboratories to expand services-approval for similar product/method/test/analyte under existing scope

**Zero Additional Fee**
Eliminating additional fee for product-based accreditation when test parameters are already covered

### Healthcare

NABH National Accreditation Board for Hospitals and Healthcare Providers

***Driving Patient Safety First, in Every Hospital, Every Pincode***

**Direct, trusted guidance through NABH's MITRA programme-no middlemen**
Trained, verified mentors officially empanelled to guide hospitals, especially in smaller towns

**Relaxed Occupancy Norm**
Opening accreditation to hospitals at **20% occupancy**

**Graded Penalties**
Shifting from blanket bans to graded penalties with guidance and course correction

**Gunvatta Pathshala**
Role-based skilling for doctors, nurses, and technicians in patient safety and accreditation

**Desktop Surveillance for Consistent Performers**
AI-assisted form filling and desk-based monitoring to reduce on-site inspections for consistently performing hospitals

NABCB National Accreditation Board for Certification Bodies

***Ensuring Local Products Reach Global Markets***

**Introducing Accredited Certification for Indigenously Manufactured Products**
Ensuring seamless acceptance of Indian Products across Global Supply Chain

**Quality Passport for Indian Products & Services**
Globally aligned NABCB accredited Certifications for Faster Market Access

**Quality in New-Age Tech Areas**
Fast track accreditation of Certification Bodies for Drones and Cybersecurity Sectors

*As we soar towards our national vision, we remain firmly grounded in our purpose.*

*Scan to Know more*

QCI BOARDS: NABCB, NABH, NABL, NABET, NBQP

QCI DIVISIONS: PADD Project Analysis and Documentation Division; PPID Project Planning & Implementation Division; NDIE; Strategy & Policy Division

QCI INITIATIVES: गुणवत्ता गुरुकुल; गुणवत्ता संकल्प; SARPANCH SAMVAAD; Quality City Nashik; Quality Bharat; ONDC Founded & Supported by QCI

*This pictorial representation of map of India does not purport to be the political map of India and is not in conformity with the map of India as published by Survey of India


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
బుధవారం 24, డిసెంబర్ 2025




# గడువులోగా మాస్టర్ ప్లాన్ రోడ్లు సిద్ధం కావాలి

**వీఎంఆర్డీఏ అధికారులకు సూచించిన గంటా**

సింహాచలం, డిసెంబర్ 23, ప్రభాతవార్త

భోగాపురం ఎయిర్ పోర్టు సిద్ధమయ్యే వచ్చే ఏడాది జూన్ నాటికి మాస్టర్ ప్లాన్ రోడ్లు అందుబాటులోకి వచ్చేలా పనులు వేగవంతం చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్‌తో కలిసి పాత అడివివరం జంక్షన్ నుంచి గండిగుండం వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను ఆయన పరిశీలించారు. ఈ రోడ్డులో రెండు చోట్ల విస్తరణ పనులకు అంతరాయం కలుగుతోందని.. వాటిని పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నామని అధికారులు తెలియజేశారు. అడివివరం గండిగుండం రోడ్డుపై ప్రయాణించే 10వ పేజిలో

# అట్టహాసంగా ప్రారంభమైన పీసా మహోత్సవ్..

**ఉత్సాహంగా సాగిన ఖేలో ఇండియా కబడ్డీ, ఆర్చరీ క్రీడా పోటీలు .. గిరిజన ఉత్పత్తులు, ఆహార పదార్థాలతో కూడిన 68 స్టాళ్లు ఏర్పాటు.. భాగస్వామ్యమైన జాయింట్ సెక్రటరీ ముక్తా శేఖర్, ఏపీ కమిషనర్ కృష్ణతేజ, అర్జున అవార్డు గ్రహీత జ్యోతి సురేఖ**


10లో

# ఏసీబీ దూకుడు..!

అవినీతి నిర్మూలన విషయంలో ఏసీబీ దూకుడును పెంచింది. అందులో భాగంగా ఏపీలోని పలు సబ్ రిజిస్ట్రార్‌లు, కార్యాలయాల సిబ్బందికి సంబంధించిన అవినీతిపై ఫోకస్ పెట్టినట్లు కనిపిస్తోంది. మంగళవారం ఏకకాలంలో సబ్ రిజిస్ట్రార్‌లతో పాటు కార్యాలయ సిబ్బంది నివాసాల్లో తనిఖీలను నిర్వహించింది. సంబంధి అధికారులు, సిబ్బందికి చెందిన 14 నివాస ప్రాంతాల్లో సోదాలను చేపట్టింది.

**సబ్ రిజిస్ట్రార్ ఇళ్లల్లో సోదాలు క్రిమినల్ కేసులు, ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అనిశా అధికారుల విచారణ పలు కీలక పత్రాలు, బ్యాంకు పాసు పుస్తకాలు, ఆస్తుల దస్తావేజులు స్వాధీనం**


10లో

# వ్యతిరేక వార్త వస్తే మాస్టర్ ప్లాన్ రోడ్డు ఆపేస్తారా?

**సింహాచలం టీడీఆర్ జీఓ అమలులో జాప్యం పట్ల గంటా ఆగ్రహం**


10లో

# వీఎంఆర్డీఏలో క్రిస్మస్ వేడుకలు


10లో

# నిరుద్యోగ యువతకు ఉపాధి

**అవకాశాల కల్పనకు కృషి .. ఏపీ టీటీఐఓఏ అధ్యక్షులు కరణం కనకరావు**




గాజువాక,డిసెంబర్ 23,ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లాతో పాటు వివిధ ప్రాంతాల నుంచి శిక్షణకు వచ్చే నిరుద్యోగులకు ఉపాది అవకాశాలు కల్పించేందుకు అసోసియేషన్ కృషి చేస్తుందని ఏపీ టెక్నికల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కరణం కనకారావు తెలిపారు. ఈ మేరకు గాజువాక 10వ పేజిలో

# సాంకేతిక ప్రగతితో యువత నూతన అవకాశాలు

**గీతం ఛేంజ్ మేకర్స్ కార్యక్రమంలో కాగ్నిజెంట్ మాజీ చైర్మన్**





(ప్రభాతవార్త..విశాఖపట్నం)

సాంకేతిక రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను అర్థం చేసుకుని తదనుగుణంగా యువత తమ కెరీర్ ను మలచుకోవాలని తద్వారా నూతన అవకాశా లను చేజిక్కించుకోవచ్చునని ప్రముఖ ఐటి సంస్థ కాగ్నిజెంట్ మాజీ చెర్మన్ మేనేజింగ్ డెరక్టర్ రామ్ కుమార్ రామమూర్తి పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయంలో మంగళవారం జరిగిన ఛేంజ్ మేకర్స్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. కృత్రిమ మేధ, డేటా సైన్స్ వంటివి ప్రస్తుత డిజిటెల్ యుగంలో 10వ పేజిలో

# పోలవరం అర్హత పొందిన పిడిఎఫ్ జాబితాను విడుదల చేస్తాం..

**లిస్టులో పేరు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు : చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్**


10లో

# సామాన్యుడిలాగా ఆసుపత్రికి వచ్చిన వైద్య శాఖ ప్రిన్సిపల్ ముఖ్య కార్యదర్శి

**ఆశ్చర్యపోయిన వైద్య సిబ్బంది.. ఆసుపత్రి పనితీరుపై సంతృప్తి**





10లో

# పేదలకు నాణ్యమైన వైద్యం, వైద్య విద్య అందించాలన్నదే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యం


10లో

# డీజీపీ కమెండేషన్ డిస్క్ 2025 అవార్డుల ప్రకటన

**అభినందించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**


10లో

# ఉపమాక వెంకన్న ఆలయ అభివృద్ధి రూ.5.46 కోట్లు

**నిధులను మంజూరు చేసిన టీటీడీ ..కృషి చేసిన హోం మంత్రి అనితకు అభినందనలు**


10లో

# సీఎస్సార్ నిధుల చెక్కులను జిల్లా కలెక్టరుకు అందజేసిన ఎన్వీపీసీ


10లో

## సీఎస్సార్ నిధుల చెక్కులను జిల్లా కలెక్టరుకు అందజేసిన ఎన్టీపీసీ

అనకాపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త

ఎన్టీపీసీ సింహాద్రి తన సీఎస్సార్/సీఎస్ఆర్ చొరవ కింద మంజూరు చేసిన రూ.1,21,50,000.. రూ.50 లక్షల చెక్కులను జిల్లా కలెక్టరు విజయకృష్ణన్‌కు అందజేసారు.మంగళవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో కలెక్టరును ఎన్టిపిసి ప్రతినిధులు కలిసి చెక్కులను అందజేసారు. అనకాపల్లి జిల్లాలోని 6 పిహెచ్సిలు, 3 యుపిహెచ్సిలను సమకూర్చుకోవడానికి, అనకాపల్లి జిల్లా ఆసుపత్రిలోని క్రిటికల్ కేర్ యూనిట్లు కాంపౌండ్ వాల్ నిర్మాణంతో పాటు క్రిటికల్ కేర్ యూనిట్కు రోడ్డు నిర్మాణం కోసం ఎన్టిపిసి సింహాద్రి తన సిఎస్ఆర్‌సిడి చొరవ కింద రూ. 1,21,50,000 ఆర్థిక సహాయం మంజూరు చేసింది. డిసెంబర్ 25 మొదటి వారంలో ఇప్పటికే రూ.72.50 లక్షల మొదటి విడత మొత్తాన్ని విడుదల చేశారు. మొదటి విడత మొత్తాన్ని వినియోగించుకుని డిమాండ్ ఆధారంగా బ్యాలెన్స్ విడుదల చేసి బదులుతుంది. పోలీస్ శాఖకు మద్దతుగా కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మాణం కోసం ఎన్టిపిసి సిం హాద్రి తన సిఎస్ఆర్‌సిడి చొరవ కింద రూ.50.00 లక్షలను మంజూరు చేసింది. నిర్మాణ కార్యకలా పాలను ప్రారంభించడానికి ఇప్పటికే విడుదల చేసిన మొదటి విడత రూ.25.00 లక్షలు, బ్యాలెన్స్ మొత్తాన్ని డిమాండ్ అందిన తర్వాత ఎన్టిపిసి మొదటి విడత సిఎస్ఆర్ నిధుల వినియోగంతో విడుదల చేస్తుంది.

## సామాన్యుడిలాగా ఆసుపత్రికి వచ్చిన ..

(నక్కపల్లి, ప్రభాతవార్త)

ఒక సామాన్యుడిలాగా ఓపి విభాగంలో నిలబడి జ్వరంగా ఉందని ఓపి సిటీ తన పేరుపై తీసుకొని ఆ సమయంలో డ్యూటీలో ఉన్న ఆర్థో వైద్యులు రవి కిరణ్ వద్దకు వెళ్లి చూపించుకున్నారు. తన ఆరోగ్య పరిస్థితులు పరిశీలించిన వైద్యులు అవసరమైన మందులు రాసిచ్చారు. ఆ మందులు తీసుకునేందుకు ఓపి చీటీ పట్టుకొని మందుల విభాగం వద్దకు వెళ్లి క్యూలో నిలబడి తీసుకున్నారు. ఆ సమయంలో ఓపి విభాగంలో ఉన్న సిబ్బంది గమనించి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి సౌరబ్ గౌర్ ఒక్కసారిగా గుర్తించి కంగు తిన్నారు. ఈ విషయం తెలుసుకున్న ఆసుపత్రి వర్గాలు ఒకసారిగా అప్రమత్తమయ్యారు. ఆ సమయంలో వైద్య సిబ్బంది ఆయన వద్దకు వచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఆసుపత్రిలో పలు విభాగాలను ప్రిన్సిపల్ ముఖ్య కార్యదర్శి సౌరబ్ గౌర్ పరిశీలించారు. మరుగుదొడ్లతో పాటు పరిసరాలను చూశారు. ఆసుపత్రికి సంబంధించి హెటిరో సంస్థ దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తుందని, ఆసుపత్రికి అందించిన సేవలను ఆయనకు వివరించారు. వివరాలు తెలుసుకున్నాయన సంతృప్తి వ్యక్తం చేశారు. ముందుగా నవరం పరీక్షలు చేస్తున్న వైద్యులు రవి కిరణ్‌తో పలు విషయాలను మాట్లాడారు. రోగి కూర్చున్న చెక్క స్టూల్ పై కూర్చుని అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం ఇతర వైద్య సేవలు అడిగి తెలుసుకున్నాయన ఆసుపత్రి వర్గాలను సిబ్బందిని అభినందించారు. ఆసుపత్రి నిర్వహణ బాగుందని వైద్యులతో పాటు ఇతర విభాగాల సిబ్బందిని అభినందించారు. ఫార్మసీ విభాగాన్ని చూసిన ఆయన అక్కడున్న పరిస్థితులు పరిశీలించి ఫార్మసిస్ట్ ఇమామ్‌తో పాటు ఇతర సిబ్బందిని అభినందించారు. అనంతరం ఆయనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ స్థాయిలో వైద్య విధాన పరిషత్ పాటు పది జిల్లా ఆసుపత్రులు కలిసి 230 ఉన్నాయని, వీటి పరిధిలో 100 మంది వైద్యులు 150 మంది స్పెషలిస్టులు అవసరమైన ఉందని జనవరి నాటికి భర్తీ చేస్తామని చెప్పారు. ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు వైద్యులు అనూష, ఇసాక్, ఈశ్వర్‌ప్రసాద్, హెడ్ నర్స్ వరలక్ష్మి, ఫార్మసిస్ట్ ఇమామ్‌తో పాటు సిబ్బంది ఉన్నారు.

## పోలవరం అర్హత పొందిన పిడిఎఫ్ జాబితాను..

చింతూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త

పోలవరం నిర్వాసితుల్లో అర్హత పొందిన వారి పేర్లను పిడిఎఫ్ జాబితాలో చేర్చి రెండు రోజుల్లో వివరాలను విడుదల చేస్తామని చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శుభం నొఖ్వాల్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మంగళవారం సాయంత్రం చింతూరు ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిడిఎఫ్ లిస్టులో అర్హత పొందటానికి అన్ని డాక్యుమెంట్లను సమర్పించిన వారి పూర్తి వివరాలను సేకరించి పిడిఎఫ్ జాబితాను తయారు చేశామని, ఇప్పటివరకు 12,362 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 9664 మందిని పూర్తిస్థాయిలో డాక్యుమెంటేషన్ అందజేయడంతో వారిని పిడిఎఫ్ లిస్టు తయారు చేయడం జరిగిందని,ఇన్ ఎలిజిబుల్ లిస్టులో పేరు ఉన్నవారు,ఒకవేళ జాబితాలో పేరు లేకున్నా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తాము నియమించిన సర్వే బృందాలు గ్రామాల్లో తిరుగుతున్నాయని, వారికి తమ దరఖాస్తులను అందజేయవచ్చని లేదా తాసిల్దార్ కార్యాలయంలో వారి దరఖాస్తును అందజేయవచ్చని ప్రాజెక్టు అధికారి తెలిపారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తమ సర్వే సిబ్బందికి సహకరించి వారి యొక్క డాక్యుమెంట్లను పూర్తిగా వారికి సమర్పించాలని, ఏ ఒక్క నిర్వాసితుడికి అన్యాయం జరగకుండా నూటికి నూరు శాతం న్యాయం చేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు, చీఫ్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పోలవరం నిర్వాసితులకు పరిహారం సర్వేలను వేగవంతంగా పూర్తి చేస్తున్నామని, ప్రస్తుతం నడుస్తున్న సర్వే ఫేస్ వన్ బిలో 30 గ్రామాలలో 22 గ్రామాల్లో పూర్తిస్థాయిలో సర్వేలను పూర్తి చేశామని, ఎస్టీలకు భూమికి భూమి ఇవ్వటానికి కూడా పూర్తిస్థాయిలో భూమిని సర్దుబాటు చేశామని, ఎస్టీ నిర్వాసితులకు 66 మంది ప్రభుత్వం అందజేసే భూముల కోసం మొగ్గు చూపుతున్నారని, గిరిజనేతర్లు 51 మంది పోలవరం పరిహార స్థలాలకు అనుకూలంగా ఉన్నారని, వచ్చే శుక్రవారం నుంచి చింతూరు, విఆర్ పురం, కూనవరం మండలాల్లోని తాసిల్దార్ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయం, గ్రామసచివాలయ కార్యాలయంలో పిడిఎఫ్ జాబితా లిస్టును అందుబాటులో ఉండడం జరుగుతుందని, నిర్వాసితులు తమ పేర్లను ఆ లిస్టులో పరిశీలించుకోవచ్చని, పిడిఎఫ్ జాబితాలో పేరు లేకుంటే ఎటువంటి ఆందోళన చెంద వద్దని, తమ దరఖాస్తులను తాసిల్దార్ కార్యాలయం లేదా సర్వే సిబ్బందికి అందజేసి తమ పేర్లు పిడిఎఫ్‌లో రావటానికి అవసరమైన అన్ని డాక్యుమెంట్లను అందజేయాలని ఆయన కోరారు. అధికారులు సిబ్బంది పారదర్శకంగా పనిచేయటానికి సిద్ధంగా ఉన్నారని ప్రజలు కూడా సహకరించి తమ సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా అడుగులు వేయాలని ఆయన కోరారు. ఏదైనా పోలీసు వారి సహకారం అవసరమైన సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని ఇదే సమావేశంలో చింతూరు ఏ ఎస్ పి బొడ్డు హేమంత్ కోరారు. పోలవరం పరిహారాన్ని కాజేయడానికి చాపకింద నీరుల ప్రైవేటు సంస్థల ప్రయత్నాలు. పోలవరం నిర్వాసితులకు ప్రభుత్వం నష్టపరిహారం అందజేయడంతో నిర్వాసితులకు వచ్చిన సొమ్మును కాజేయటానికి కొన్ని ప్రైవేటు సంస్థలు చాప కింద నీరుల గ్రామాల్లో విస్తరించి అమాయకులను బురిడీ కొట్టించటానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నాయని, అత్యాశకు పోయి ప్రైవేటు వ్యక్తులను నమ్మి తమ డబ్బులను పోగొట్టుకోవద్దని ప్రభుత్వ బ్యాంకులో అవసరమైతే ఫిక్స్ డిపాజిట్లు చేసుకొని సురక్షితంగా తమ డబ్బులను భద్రంగా ఉంచుకోవాలని, ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రభుత్వం అందించిన పరిహారాన్ని భద్రపరచుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శుభం నొఖ్వాల్, చింతూరు ఏఎస్పి బొడ్డు హేమంత్ సూచించారు.

## ఉపమాక వెంకన్న ఆలయ అభివృద్ధి రూ.5.46 కోట్లు

(నక్కపల్లి, ప్రభాతవార్త)

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉప్మాక ఆలయ అభివృద్ధికి 5 కోట్ల 46 లక్షల రూపాయల నిధులు టిటిడి నిధులతో చేపట్టేందుకు ముందుకు రావడం పట్ల రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత టిటిడి చైర్మన్ నాయుడు లకు కృతజ్ఞతలు తెలిపారు. సందర్భంగా హోంమంత్రి అనితకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జిలు మాట్లాడుతూ ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు ముందడుగులు వేస్తున్న రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకొండపైకి వెళ్ళేన్న మెట్లు విస్తరణ చేసే తదనుపరం షెల్టర్ నిమిత్తం232 లక్షలు, వారికి కళ్యాణం నిమిత్తం రాజగోపురం ముందు షెడ్డు నిర్మాణం80 లక్షలు, ధ్వజస్తంభం మట్టు షెల్టర్ నిర్మాణం 34 లక్షలు, వాహన మండపం మరమ్మత్తుకు కోసం 10 లక్షలు, ఉప్పుడున్న సత్రం వద్ద గెస్ట్ డార్మెటరీ రూమ్స్ నిర్మాణ నిమిత్తం178 లక్షలు, భక్తులు త్రాగునీరు దేవుడు ప్రసాదాలు నిమిత్తం వాటర్ ట్యాంక్ నిర్మాణం12 లక్షలు, రూపాయలు టిటిడి నిధులు మంజూరు చేసి జీవో విడుదల చేశారని వారు చెప్పారు. ఇంత పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసినందుకుగాను భక్తులందరి తరఫున ఉన్న స్వామివారి భక్తులు పాయకరావుపేట నియోజకవర్గం ప్రజలు అందరి తరఫున రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకి, టిటిడి చైర్మన్ నాయుడుకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో శాసన సభ్యురాలుగా ఉన్న అనిత ఉపమాక వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని టిటిడిలో భాగస్వామ్యులను చేసే విషయంలో కృషి చేయబట్టి ఈరోజు అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని, ఆ ఘనత అనితకే దక్కుతుందని మాటిస్తే మాట తప్పకుండా పనిచేసే వ్యక్తిని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కురందాసు నూకరాజు, గింజల లక్ష్మణరావు, వైలోపిలు వెంకటరమణ, నానేపల్లి రాఘవులు, వెలగ శ్రీనివాసరావు, గోసల చిన్న తాతారావు, ప్రగడ వీరబాబు, కొప్పిశెట్టి జగదీష్, తోలేటి శ్రీను, అయినంపూడి అప్పలరాజు, పెదపూడి శంకర్రావు ఉన్నారు.

## డీజీపీ కమెండేషన్ డిస్క్ 2025 అవార్డుల ప్రకటన

అనకాపల్లి /నక్కపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త

జిల్లా పోలీస్ శాఖలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డీజీపీ) కమెండేషన్ డిస్క్2025కి అవార్డులు ప్రకటించారు. విధి నిర్వహణలో చూపిన అంకితభావం, సమర్థతకు గుర్తింపుగా జిల్లాకు మొత్తం 14 అవార్డులు దక్కాయి. ఇందులో 3 సిల్వర్ డిస్క్ 11 బ్రాంజ్ డిస్క్ అవార్డులు ఉన్నాయి.

**అవార్డు గ్రహీతల వివరాలు సిల్వర్ డిస్క్ గ్రహీతలు**

ఎల్.అప్పారావు, పిసి 2340 (సబ్బవరం పిఎస్), వై.నరసింహ మూర్తి, పిసి255 కేడీపేట.పిఎస్), కె.రమణ, పిసి418 (మునగపాక పిఎస్)

**బ్రాంజ్ డిస్క్ గ్రహీతలు**

వై.తారకేశ్వరరావు, ఎస్.ఐ కేడీ.పేట పిఎస్), బి.సురేష్‌బాబు, ఎస్.ఐ ఐటి కోర్, డిపిఓ), బి.అప్పారావు, ఏ.ఎస్.ఐ886 (కొత్త కోట పిఎస్)), హెచ్.సి1528 (సబ్బవరం పిఎస్), ఎం.హేమంత కుమార్ హెచ్.సి1544 డిసిఆర్ బి, హెచ్.సి.వరహాలబాబు హెచ్.సి1486 డీఎస్ బి, కె.చిరంజీవి, హెచ్.సి2003 కేడి.పేట పిఎస్, బి.సత్యనారాయణ, పి.సి2331 (పరవాడ పిఎస్), బి.గోవిందరావు, పి.సి462 ఐటి కోర్), పి.ఎస్.జె.పవన్ కుమార్, పి.సి409 పాయకరావుపేట పిఎస్, ఏ.ఎస్.కృష్ణమూర్తి, ఏ.ఆర్.పి.సి2573 డిఎఆర్).. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అవార్డు గ్రహీతలను ప్రత్యేకంగా అభినందించారు. ఆయన మాట్లాడుతూ నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మన సిబ్బందికి ఈ గౌరవం దక్కడం గర్వకారణం. ఇదే ఉత్సాహంతో పని చేస్తూ జిల్లా పోలీస్ శాఖకు మరింత పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ గౌరవం పొందిన అధికారుల

## సాంకేతిక ప్రగతితో యువత నూతన అవకాశాలు

9 ణ్ణాలీ ఋగ్గ్వీఖ్ణగిగి ..

కొత్త ఐటి ఆధారిత సంస్థల ఏర్పాటుకు అవకాశం కల్పిస్తూనే, నైపుణ్యం గల యువతకు విస్తృత కెరీర్ మార్గాలను సృష్టిస్తున్నాయని ఆయన తెలిపారు. నూతనంగా ఏర్పాటైన పలు ప్రపంచ శ్రేణి కంపెనీల మార్కెట్ విలువ కొన్ని దేశాల జిడిపితో సమానంగా ఉండటం గమనిస్తే అవకాశాలు ఎంత స్థాయిలో వృద్ధి చెందుతున్నాయో అర్థం అవుతుందన్నారు. కోవిడ్ సమయంలో వైద్య రంగంతో పాటు సాంకేతిక రంగం కొత్త పుంతలు కొక్కిందని భారతదేశానికి పలు నూతన అవకాశాలను సృష్టించిందవి ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలో 20 శాతం నూతన టెక్నాలజీల ఆవిర్భావానికి భారతదేశం కేంద్రాంగా మారిందన్నారు. ప్రపంచంలో ఏ దేశం ఆకర్షించనంతగా భారతదేశంలోకి పలు బహుళ జాతి కంపెనీలు తమ గ్లోబల్ కెపాసిటి సెంటర్ (జిసిసి)లను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. వేగంగా మారుతున్న ప్రస్తుత డిజిటల్ టెక్నాలజీలను అర్థం చేసుకుంటూ యువతరం అవకాశాలను అందుకోవాలని పిలుపునిచ్చారు. గీతం అధ్యక్షుడు, విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ కృత్రిమ మేధ ప్రభావం అన్ని రంగాలపైన ఉందని, యువత తాము ఎంచుకున్న కోర్సులతో పాటు ఇతర శాస్త్రాలలో వస్తున్న మార్పులను సహితం అర్థం చేసుకుంటూ ఎదగాలని సూచించారు. నూతన విద్యావిధానంలో భాగంగా విశ్వవిద్యాలయాలలో చేరే యువతకు మేజర్, మైనర్ సబ్జెక్టులుగా వివిధ అంశాలను అధ్యయనం చేసే అరుదైన అవకాశం లభిస్తోందని ఆయన తెలిపారు. ముఖ్యఅతిధిని గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎరోల్ డిసౌజా సన్మానించారు. గీతం ప్రో.వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, గీతం బిజినెస్ స్కూల్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు, గీతం టెక్నాలజి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి

9 ణ్ణాలీ ఋగ్గ్వీఖ్ణగిగి ..

సమీపం శ్రీనగర్‌లో సభ్యుల ఆత్మీయ కలయిక పేరిట ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కనకారావు మాట్లాడుతూ తమ పరిధిలోని అనేక వెల్డింగ్ ఇనిస్టిట్యూట్‌ల ద్వారా వేలాది మందికి ఉపాధి దొరుకుతుంది అన్నారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సహకారంతో సొంత అసోసియేషన్ సొంత భవనం నిర్మాణంతో పాటు ఏడాది పొడవునా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సంస్థలపై నమ్మకంతో అనేక మంది శిక్షణకు వస్తుంటారని వారి ఆలోచనలు, నైపుణ్యానికి తగ్గట్టుగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. బొండా అచ్చిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్యదర్శి చట్టి వెంకట రమణ, సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ఆయా సంస్థల ప్రతినిధుల సత్కారంలో భాగంగా అధ్యక్షులు కరణం కనకారావును ఘనంగా సత్కరించారు.

## వ్యతిరేక వార్త వస్తే మాస్టర్ ప్లాన్ రోడ్డు ఆపేస్తారా?

సింహాచలం, డిసెంబర్ 23, ప్రభాతవార్త

అబియన్స్‌లో ఉంచిన సింహాచలం బి.ఆర్.టి.ఎస్. రోడ్డు టీడీఆర్ లకు సేల్ ఆప్షన్ ఇవ్వాలని ప్రభుత్వం జీఓ జారీ చేసినా జీవీఎంసీ అధికారులు అమలు చేయకపోవడం పట్ల భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వ్యతిరేక వార్త వచ్చిందని ప్రభుత్వ ఉత్తర్వుల అమలును ఎలా నిలిపేస్తారని టౌన్ ప్లానింగ్ డీసీపీ హరిదాసును ఆయన ప్రశ్నించారు. ఒకవేళ వ్యతిరేక వార్త వస్తే మాస్టర్ ప్లాన్ రోడ్డు కూడా ఆపేస్తారా అని నిలదీశారు. మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి, దేవాదాయ శాఖ కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ వంటి ఉన్నతాధికారులు సభ్యులుగా ఉన్న కమిటీ ఇచ్చిన ఆదేశాలు అమలులో జాప్యం ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. లావాదేవీలు జరగకుండా టీడీఆర్‌లు హోల్డ్‌లో పెట్టడం వల్ల ఇబ్బందులు పడుతున్న బాధితులు మంగళవారం పాత అడవివరం జంక్షన్ వద్ద ఆయనను కలిశారు. సింహాచలం టీడీఆర్‌ల అంశాన్ని ప్రత్యేక కేసుగా పరిగణిస్తూ ప్రభుత్వం నుంచి అనుమతి తెచ్చిన గంటాకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సన్మానించారు. అయితే ఉత్తర్వులిచ్చి 10 రోజులు దాటుతున్నా అమలు చేయకుండా జాప్యం చేయడం పట్ల స్థానిక కార్పొరేటర్ పి.వి. నరసింహం నిరసన వ్యక్తం చేస్తూ గంటాకు ఫిర్యాదు చేశారు. జీఓ వచ్చిన విషయం తేలీదని కమిషనర్ కేతన్ గార్గ్ తనతో చెప్పారని, కమిటీ నియమించి టీడీఆర్‌లను పునఃపరిశీలన చేయాలని అదే కమిషనర్ ఆదేశించారని సీసీపీ ప్రభాకర్ చెబుతున్నారని కార్పొరేటర్ ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. టీడీఆర్ లను క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించాకే రిలీజ్ చేయాలని డీటీసీపీ ఆదేశించారని డీసీపీ హరిదాసు చెప్పడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ ఫిర్యాదుతో ప్రభుత్వ జీఓను అమలు చేయకుండా నిలిపి వేయడం అన్యాయమని.. అధికారులు బ్రోకర్‌కు అనుకూలంగా వ్యవహరించవద్దని బాధితులు నినాదాలు చేశారు. అఫిడవిట్‌లు తీసుకుని టీడీఆర్‌లకు క్లియరెన్స్ ఇవ్వాలని ఎమ్మెల్యే గంటా జీఓ తీసుకురావడంతో సమస్య తీరిపోయిందని భావించామని.. రెండేళ్ల క్రితం స్క్రూటినీ కమిటీ ఫైనలైజ్ చేసిన టీడీఆర్‌ల గురించి ఇప్పుడు అనుమానాలు వ్యక్తం చేయడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

## పేదలకు నాణ్యమైన వైద్యం, వైద్య విద్య అందించాలన్నదే..

విశాఖపట్నం, డిసెంబర్ 23 ప్రభాతవార్త

పేదలకు నాణ్యమైన వైద్యం, వైద్య విద్య అందించాలన్నదే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అందులో భాగంగా మెడికల్ కళాశాలను ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉంచాలన్నదే తమ పార్టీ విధానమని శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేటీకరణపేరుతో స్కాములకు తాము విరుద్ధమన్న ఆయన తమ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సైతం స్పష్టం చేశారని ఆయన తెలిపారు. బాధ్యతగల ప్రతిపక్షంగా ఇదే తమ పార్టీ విధానమని తాము అధికారంలో కి వచ్చిన తరువాత ప్రైవేటీకరణ రద్దు చేయడంతో పాటు స్కాములకు పాల్పడ్డ వారిపై చర్యలు ఖయమని స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పీకుడు భాష పై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన ఆయన కాగితంపులి మాటలు కట్టి పెట్టాలని సూచించారు. గోదావరి జిల్లాల్లో యథేచ్ఛగా పేకాట క్లబ్బులు నిర్వహిస్తున్న సీపోర్టులు ద్వారా లక్షల టన్నుల పీడీఎఫ్ బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నా ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కూటమి పాలనలో పేదల ఉపాధి గండం కలిగేలా ఉపాధి హామి చట్టం అబ్జెక్ట్ మార్పు చేస్తే ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. కూటమి పాలనలో ప్రతి స్థాయిలోనూ అవినీతి రాజ్యమేలుతుందని ఆయన తెలిపారు. యూరియా కొరతపై కుంటిసాకులు చెబుతున్నారని మండిపడ్డా బొత్స యుక్రెయిన్ యుద్ధం కారణమైతే ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో లేని కొరత ఏపీకే ఎందుకని నిలదీశారు. కేవలం ఏపీలో రైతుల్లో తరుపున అడిగేనాధుడు లేకపోవడమేనని ఆయన తేల్చి చెప్పారు. ప్రతిరోజూ పత్రికల్లో మహిళలపై అఘాయిత్యాలు, హత్యలతో పాటు సంక్షేమ హాస్టళ్లలోనూ కొరవడిన తాగునీరు , పౌష్టికాహార వార్తలే దర్శనమిస్తున్నాయని ప్రభుత్వ అసమర్థ పాలనకు ఇదే నిదర్శనమన్నారు. 18 నెలల్లో రూ 2.66 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసినా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలతో పాటు నెట్ వర్క్ ఆసుపత్రులకు ఆరోగ్య బిల్లులు కూడా చెల్లించలేని అసమర్థ ప్రభుత్వమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ , జిల్లా పార్టీ అధ్యక్షులు కేకే రాజు, శాసన మండలి సభ్యులు కుంభరవిబాబు, మాజీ శాసనసభ సభ్యులు చింతలపూడి వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## గడువులోగా మాస్టర్ ప్లాన్ రోడ్లు సిద్ధం కావాలి

9 ణ్ణాలీ ఋగ్గ్వీఖ్ణగిగి ..

వాహనాలన్నీ సర్వీస్ రోడ్డు మీదుగానే హైవేకు వెళ్లాల్సి రావడం వల్ల ట్రాఫిక్ రద్దీ పెరుగుతుందని, దానికి ప్రత్యామ్నాయం చూడాలని గంటా సూచించారు. రూ.175 కోట్ల వ్యయంతో భీమిలి నియోజకవర్గంలోని 26.72 కిలోమీటర్ల పొడవున 7 మాస్టర్ ప్లాన్ రోడ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. చిప్పాడ పోలిపల్లి, నేరెళ్లవలస తాళ్లవలస, బోయపాలెం కాపులుప్పాడ, గంభీరం గంభీరం హైవే, గంభీరం శివశక్తినగర్, గంభీరం పరదేశిపాలెం మాస్టర్ ప్లాన్ రోడ్లు కూడా గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని వివరించారు.రామవరం లే అవుట్ సందర్శవీఎంఆర్డీఏ అభివృద్ధి చేస్తున్న రామవరం లే అవుట్‌ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్ మంగళవారం సందర్శించారు. ల్యాండ్ పూలింగ్ కింద తీసుకున్న భూముల్లో లే అవుట్ పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఎంఐజీ హౌసింగ్ కోసం వీఎంఆర్డీఏ సేకరించిన 260 ఎకరాల్లో ముందుగా రైతుల కోసం 80 ఎకరాల్లో లే అవుట్ పనులు ప్రారంభించారు. 200 గజాల విస్తీర్ణంలో ప్లాటింగ్ చేసి రైతులందరికీ 80 అడుగుల రోడ్డు దగ్గర ఒకే చోట ప్లాట్లు ఇవ్వాలని రైతులు ఎమ్మెల్యే గంటాను కోరగా.. కమిషనర్ తేజ్ భరత్ అంగీకరించారు.ఆర్డీఓ సంగీత్ మాథుర్, వీఎంఆర్డీఏ చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్ప, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, జి.సుభాష్ చంద్రబోస్, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, కాకర్లపూడి శ్రీకాంత్ రాజు, గంట్రెడ్డి స్వామినాయుడు, రమేష్, ఎర్ర రాజు, పాండ్రంగి అప్పలరాజు, లొడగల వెంకట్రావు, సత్య వరప్రసాద్, బలిరెడ్డి మల్లికార్జునరావు, మహంతి శివాజీ తదితరులు పాల్గొన్నారు.చంద్రంపాలెం హైస్కూల్ ఆట స్థలం పనులు పరిశీలించిన గంటాచంద్రంపాలెం హైస్కూల్ ఆట స్థలం పనులను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం పరిశీలించారు. వర్షం పడితే మైదానంలో నీరు నిలిచిపోతున్న నేపథ్యంలో ఆ సమస్య పరిష్కరించే దిశగా ఆయన చర్యలు తీసుకున్న విషయం విదితమే. సీఎస్ఆర్ కింద రూ. కోటి కేటాయించేలా దివీస్ సంస్థను ఒప్పించి ఆట స్థలాన్ని ఆధునీకరించడానికి శ్రీకారం చుట్టారు. ఆ పనుల ప్రగతిని పరిశీలించి.. నీరు నిలిచిపోకుండా అవసరమైన డిజైన్ రూపకల్పన చేయాలని సూచించారు. హైస్కూల్‌లో అదనపు సౌకర్యాలు గురించి ఆరా తీశారు. కార్యక్రమంలో హెడ్ మాస్టర్ వెంకట్రావు, జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, కార్పొరేటర్ లొడగల అప్పారావు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గరే గుర్నాథ్, మన్యాల సోంబాబు, కె.అచ్యుతరావు, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ దూకుడు..!

9 ణ్ణాలీ ఋగ్గ్వీఖ్ణగిగి ..

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త) రాష్ట్రవ్యాప్తంగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు నిర్వహించింది. అందులో భాగంగా విశాఖలోనూ పలు చోట్ల ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు అమరావతిలోని ఏసీబీ ప్రధాన కార్యాలయం మంగళవారం ఒక ప్రకటన జారీ చేసింది. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సిబ్బందిపై గత నెల 5, 6వ తేదీల్లో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) తనిఖీలు చేపట్టి, నాలుగు కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఆకస్మిక తనిఖీలు చేపట్టగా లెక్కచూపని నగదును కూడా అప్పట్లో అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో కేసు తదుపరి దర్యాప్తు నిమిత్తం 14మంది అధికారుల ఇళ్లలో మంగళవారం అధికారులు మరోమారు సోదాలు చేపట్టారు. అలా విశాఖలోని జగదాంబ కూడలి వద్ద ఉన్న అధికారి సమక్షంలో రూ.10వేలు స్వాధీనం చేసుకున్నారు. విశాఖలోని జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఎస్. మోహన్‌రావు, మరో ఇద్దరు సిబ్బందితో పాటు భోగాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోనూ రూ.34,280 అనధికార నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాగే మధురవాడ సబ్ రిజిస్టార్ చక్రపాణి ఇళ్లల్లో కూడా తాజాగా సోదాలు జరిపారు. తదుపరి జాయింట్ సబ్ రిజిస్ట్రార్ పందిలపల్లి రామకృష్ణతో పాటు మరో ఐదుగురు సిబ్బంది ఇళ్లలోనూ సోదాలు జరిపారు.

## అట్టహాసంగా ప్రారంభమైన పీసా మహోత్సవ్..

విశాఖపట్నం, డిసెంబర్ 23, ప్రభాతవార్త:

విశాఖపట్నంలోని పోర్టు స్టేడియం వేదికగా ఏర్పాటు చేసిన పీసా రెండు రోజుల మహోత్సవ్ మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యింది. కేంద్ర పంచాయతీ రాజ్ జాయింట్ సెక్రటరీ ముక్తా శేఖర్, ఏపీ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ, ఆర్చరీ క్రీడాకారిణి, అర్జున అవార్డు గ్రహీత జ్యోతి సురేఖ పాల్గొని ఉత్సవ్‌ను ప్రారంభించారు. ముందుగా వివిధ రాష్ట్రాల నుంచి గిరిజనులు ఏర్పాటు చేసిన 68 స్టాళ్ల లాంఛనంగా ప్రారంభించి అక్కడ ప్రదర్శనలో ఉంచిన గిరిజన ఉత్పత్తులను, సాంప్రదాయ వంటకాలను పరిశీలించారు. 68 స్టాళ్లలో హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్గఢ్, జార్ఖండ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు చెందిన గిరిజన మహిళలు కొండ పల్లి, ఏటికొప్పాక బొమ్మలు, మంగళగిరి, వెంకటగిరి చీరలు, చేనేత ఉత్పత్తులు, సాంప్రదాయ ఆహార ఉత్పత్తులు, బాంబూ చికెన్ తదితర ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంచారు.ఆద్యంతం ఉత్కంఠగా సాగిన క్రీడా పోటీలుఇదిలా ఉండగా ఖేలో ఇండియా కబడ్డీలో 10 రాష్ట్రాల నుంచి 18 టీంలు భాగస్వామ్యమయ్యాయి. అందులో పురుష జట్లు 10, మహిళా జట్లు 8 పాల్గొన్నాయి. ఉదయం నుంచి రసవత్తరంగా సాగిన కబడ్డీ పోటీలను చూసేందుకు అందరూ ఆసక్తి కనబరిచారు. పురుషుల టీముల్లో మధ్యప్రదేశ్ విజేతగా నిలవగా, రన్నర్ జట్టుగా ఒడిశా టీం, మూడో స్థానంలో తెలంగాణ గుజరాత్ జట్లు నిలిచాయి. మహిళల విభాగంలో విజేత ఝార్ఖండ్‌గా జట్టు నిలవగా, రన్నర్‌గా మధ్యప్రదేశ్ జట్టు నిలిచింది. మూడో

## వీఎంఆర్డీఏలో క్రిస్మస్ వేడుకలు

విశాఖపట్నం, డిసెంబర్ 23, ప్రభాతవార్త

వీఎంఆర్డీఏలో మొదటసారి ఉత్సాహంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్ తేజ్ భరత్ కేక్ కట్ చేసి ఈ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరమాత సహనం చాలా ముఖ్యమన్నారు, భారతదేశం సెక్యులర్ దేశం కాబట్టి, ఇక్కడ అన్ని మతాలు ఒక్కటే అన్న భావనతో మనం జరుపుకునే ఈ వేడుకలు అందరికి ఒక మధుర జ్ఞాపకంగా మిగిలిపోవాలన్నారు. అందరి ఇంట సుఖసంతోషాలు, సిరి సంపదలు, ఆయురారోగ్యాలను నింపాలని ఆకాంక్షిస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రీ క్రిస్మస్ వేడుకలు అంటే దయామూర్తి అయిన ఏసుక్రీస్తు జన్మదిన వేడుకకు మనం దరం సంసిద్ధులమై ఉన్నామని సంకేతమన్నారు. ఆయన జననం ప్రపంచానికి శాంతి, ఆశ, ప్రేమ అనే సందేశాలను అందించిందని ఈరోజు మనం జరుపు కుంటున్న ఈ ప్రీక్రిస్మస్ వేడుక కేవలం వినోదం కోసం మాత్రమే కాదు అని, మనందరి మధ్య ప్రేమను, త్యాగాన్ని, ఐక్యతను పంచుకోవడానికి ఒక గొప్ప వేదిక అని అన్నారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ రమేష్, ప్రధాన గణాంకాధికారి హరిప్రసాద్, ఎస్టేట్ అధికారి దయానిధి, ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, పర్యవేక్షక ఇంజినీర్ మధుసూదనరావు, బేతనీ సిటీ చర్చి పాస్టర్ సామ్యూల్ ప్రసాద్, కార్యనిర్వాహక ఇంజనీర్లు, పరిపాలనాధికరులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేత్ర లోపాల పరిష్కారంలో ఆక్యులో ప్లాస్టి కీలకపాత్ర

**కంటి వైద్యులు డాక్టర్ సునీత గవర, లావణ్య మద్ది**



ఆరిలోవ, డిసెంబర్ 23, ప్రభాతవార్త

కంటి రెప్పలలో సంభవించు లోపాలు, కంటి నుంచి నీరు కారటం, కంటి రూపాన్ని సవరించడంలో ఆక్యులోప్లాస్టి చికిత్స కీలక పాత్ర పోషిస్తుందని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్యశాల వైద్య నిపుణులు డాక్టర్ గవర సునీత, డాక్టర్ లావణ్య మద్ది పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ కనురెప్పల లోపాలను, ప్టోసిస్, లాక్రిమల్, కంటి గాయాలు హ్యూమర్ వంటి వాటిని అక్యులోప్లాస్టి సర్జరీ ద్వారా నివారించవచ్చునని తెలిపారు. అంతేకాక వృద్ధాప్యం కారణంగా కంటి చుట్టూ ఏర్పడే వృద్ధాప్యపు చాయాలను కూడా లీనం బోటోలినమ్ టాక్సెస్ ఇంజక్షన్లు డెర్మల్ ఫిల్టర్ సహాయంతో పరిష్కరించవచ్చునని తెలిపారు.

## ఏపీ టిటిఐఓఎ అధ్యక్షులు కరణం కనకరావుకు ఘన సత్కారం



గాజువాక,డిసెంబర్ 23,ప్రభాతవార్త

ఏపీ టెక్నికల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కరణం కనకారావును ఆ సంస్థ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. మంగళవారం గాజువాక సమీపం శ్రీనగర్‌లో సభ్యుల ఆత్మీయ కలయిక పేరిట జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయనకు శాలువా కప్పి పుష్ప గుచ్ఛానిచ్చి ఘనంగా సత్కరించారు. సత్కారం అనంతరం సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లాతో పాటు వివిధ ప్రాంతాల నుంచి శిక్షణకు వచ్చే నిరుద్యోగులకు ఉపాది అవకాశాలు కల్పించేందుకు ఏపీ టెక్నికల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఓనర్స్ అసోసియేషన్ తరుపున అధ్యక్షుడు కరణం కనకారావు కృషి చేస్తున్నందుకు సత్కరించినట్లు తెలిపారు. అధ్యక్షులు కనకారావు మాట్లాడుతూ తమ పరిధిలోని అనేక వెల్డింగ్ ఇనిస్టిట్యూట్‌ల ద్వారా వేలాది మందికి ఉపాధి దొరుకుతుంది అన్నారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సహకారంతో సొంత అసోసియేషన్ సొంత భవనం నిర్మాణంతో పాటు ఏడాది పొడవునా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సంస్థలపై నమ్మకంతో అనేక మంది శిక్షణకు వస్తుంటారని వారి ఆలోచనలు, నైపుణ్యానికి తగ్గట్టుగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. తనకు సత్కారం చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. బొండా అచ్చిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్యదర్శి చట్టి వెంకట రమణ,సభ్యులు పాల్గొన్నారు.

## పూర్ణామార్కెట్‌లో 11 దుకాణాలు దగ్ధం

**రూ.50లక్షల ఆస్తినష్టం.. లబోదిబోమంటున్న వ్యాపారులు.. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణమంటున్న అధికారులు.. కారణాల్ని ఆరా తీసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ**

విశాఖపట్నం, డిసెంబర్ 23, ప్రభాతవార్త



పూర్ణామార్కెట్లో పసుపు, కుంకుమ విక్రయించే 11 దుకాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. సోమవారం రాత్రి దుకాణాలు కట్టేసి వ్యాపారులు ఇంటికి వెళ్లిపోయారు. మంగళవారం తెల్లవారు జామున తొలుత దట్టమైన పొగ, ఆ తర్వాత మంటలు కనిపించడంతో స్థానికులు అప్రమత్తమై వన్ టౌన్ పోలీసులు, అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారమందించారు. నాలుగు ఫైరింజిన్లు మంటల్ని అదుపులోకి తెచ్చాయి. అయితే విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లే ఇలా జరిగిందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. సుమారు రూ.50లక్షల మేర ఆస్తి నష్టం కలగడంతో చిరువ్యాపారులు లబోదిబోమంటున్నారు. పండగ సమీపిస్తుండడంతో కొంతమంది వ్యాపారులు హోలీ రంగులు విక్రయించేందుకు సిద్ధం చేశారని, అవన్నీ గంగలో కలిసిపోయా యని కన్నీరుమున్నీరవుతున్నారు. ఇదిలా ఉంటే సంఘటనా స్థలాన్ని వన్ టౌన్ సీఐ పి. వరప్రసాద్ పాటు స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, ఆ ప్రాంత కూటమి పార్టీల నేతలు పరిశీలించారు. బాధితుల్ని ఓదార్చారు. సంఘటనకు గల కారణాల్ని తహసీల్దార్ పాత్రుడు, జీవీఎంసీ జెడ్సీ మల్లయ్యనాయుడ్ని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరఫున అందాల్సిన సాయంపై ఎమ్మెల్యే సిఫారుసు చేశారు.

## పూర్ణామార్కెట్ అగ్ని ప్రమాద బాధితులకు జీవీఎంసీ కమిషనర్ భరోసా

విశాఖపట్నం, డిసెంబర్ 23, ప్రభాతవార్త



పూర్ణామార్కెట్‌లో జరిగిన అగ్ని ప్రమాద ప్రాంతాన్ని పరిశీలించి బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన సోమవారం అర్ధరాత్రి విశాఖపట్నం పూర్ణ మార్కెట్ లో జరిగిన అగ్ని ప్రమాద ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ పూర్ణ మార్కెట్లో అగ్ని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి, దుకాణాలు ఇంకా అక్కడక్కడ కాలుచుండడం గమనించి వెంటనే జిల్లా అగ్నిమాపక అధికారితో మాట్లాడి ఫైర్ ఇంజన్ తో మిగిలిన మంటలను ఆర్పే ఏర్పాట్లను చేశారు. అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతంలో పేరుకుపోయిన వ్యర్థాలను యుద్ధ ప్రాతిపాదికన తొలగించే ప్రక్రియ ప్రారంభించాలని జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు ను ఆదేశించారు. అనంతరం అగ్ని ప్రమాదంలో కాలిపోయిన 15 దుకాణాల బాధితులను ఓదారుస్తూ వారికి భరోసాను కల్పించారు. జిల్లా కలెక్టర్ తో మాట్లాడి అన్ని విధాల న్యాయం జరిగేలా తగిన చర్యలు చేపడతామని బాధితులకు భరోసాను కల్పించారు. ఈ పర్యటనలో జీవీఎంసీ కార్య నిర్వహక ఇంజనీరు వెంకటేశ్వరరావు, జీవీఎంసీ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, GUDARU JYOTHI W/O KAMBAM YOGABHISHEK, previously called KAMBAM JYOTHI R/O PLOT NO. 53, LAKSHMI NILAYAM, PRASHANTHI NAGAR, KOMMADI, MADHURAWADA, VIZAG now changed my name from KAMBAM JYOTHI to GUDARU JYOTHI. Henceforth I will be called as GUDARU JYOTHI for all purposes. (Ro.No.35782)

★ I, SAYYAD SAMEYUN FARZANA W/O SAYYED ANWAR BASHA, previously called SAMEYUN FARZANA R/O 14-27/A, SUNDRU PUTTU COLONY, PADERU, ALLURI SITARAMARAJU, now changed my name from SAMEYUN FARZANA to SAYYAD SAMEYUN FARZANA. Henceforth I will be called as SAYYAD SAMEYUN FARZANA for all purposes. (Ro.No.35774)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.




# క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, ఐక్యతకు ప్రతీక :జిల్లా ప్రజలకు క్రిస్ట్ మస్ శుభాకాంక్షలు

**- జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్**





**అనకాపల్లి, డిసెంబర్ 23,(ప్రభాతవార్త)**

జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ క్రిస్ట్ మస్ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. జిల్లాలోని ప్రజలంతా సుఖసంతోషాలతో అభివృద్ధి చెందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. క్రైస్తవ సోదరులు, అధికారులు, సిబ్బందికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, ఐక్యతకు ప్రతీక అని ఆమె పేర్కొన్నారు. అన్ని మతాల పండుగలను సమానంగా గౌరవిస్తూ ఐక్యతతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనంతరం కేక్ కటింగ్ నిర్వహించి, క్రిస్మస్ సందేశాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ శాఖ అధికారి సత్య పద్మ, ఎ.ఓ రాధా కృష్ణ, మేనేజర్ బాస్కర్, ఏపీ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ పీలా గోవింద్ సత్యనారాయణ, గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, డిఎస్పి ఎం.శ్రావణి, జిల్లా స్థాయి అధికారులు, కార్యాలయ సిబ్బంది, పాస్టర్లు జాన్ పాల్, జపనీస్ శాస్త్రి, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పాల్గొని క్రిస్మస్ ఉత్సవ వాతావరణాన్ని సృష్టించారు.

## ఏకపక్షంగా జరిగిన సర్వసభ్య సమావేశం

**మాకవరపాలెం డిసెంబర్ 23 (ప్రభాతవార్త**



మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి వైసీపీకి చెందిన ఎంపీటీసీలు మాత్రమే హాజరై ప్రతిపక్ష టిడిపి ఎంపీటీసీలు గైర్హాజరయ్యారు. ఈ మేరకు మంగళవారం మాకవరపాలెం మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఎంపీపీ రుత్తల సర్వం అధ్యక్షతన జరిగింది. సమావేశానికి నర్సీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ హాజరుకాగా మండలంలోని టిడిపి ఎంపీటీసీలు సమావేశానికి గైర్హాజరు చర్చానీయాంశం అయ్యింది. ఉపాధి హామీ పథకం, ఐసిడిఎస్(అంగన్వాడి),రెవిన్యూ అధికారులు నివేదిక ఇస్తున్న సమయంలో బూరుగుపాలెం సర్పంచ్ వబ్బిరెడ్డి వెంకటరమణ పలు సమస్యలపై అధికారులను నిలదీశారు. అధికారుల నుంచి వచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేకపోవడంతో సభలో సర్పంచ్ ఒక దశలో గట్టిగా ప్రశ్నించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.వెంకటరమణ మాట్లాడుతూ మాకవరపాలెం మండలంలో పారిశ్రామిక అభివృద్ధికి సానుకూల పరిస్థితులు ఉన్నాయన్నారు. దీనిలో భాగంగానే ఎరకన్నపాలెం పెద్దపల్లి మధ్యలో వాక రోడ్డు నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగు తుంద న్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి2 మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సిడిపిఓ రమణి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశంలో బాల్యవివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కావాలంటూ ప్రతిజ్ఞ చేశారు. జెడ్పిటిసి సభ్యులు పెట్ల సత్యవేణి వైస్ ఎంపీపీలు రాజారావు, రుత్తల లక్ష్మీ, ఆర్డబ్ల్యూఎస్ జేఈ శివకుమార్ నీటిపారుదల శాఖ ఇంజనీర్ పాత్రుడు, మండల ఇంజనీర్ సోమశేఖర్, పిహెచ్సి వైద్యులు శ్రీనివాసరావు, శరత్, వెలుగు ఏపిఎం మంగ, విద్యుత్ శాఖ అధికారులు సర్పంచులు పాల్గొన్నారు.

## భోజనాల బాగోకపోతే తెలియజేయండి

**:కోర్టు ప్యానెల్ లాయర్ టి. నూకరాజు**

**ఎస్ రాయవరం, ప్రభాతవార్త**



యలమంచిలి ఏ ఎల్ ఎస్ ఏ, చైర్మన్ మరియు సీనియర్ సివిల్ జడ్జి టి విజయ ఆదేశాల మేరకు ఈ రోజు మంగళవారం యలమంచిలి కోర్ట్ ప్యానెల్ లాయర్ టి. నూకరాజు, కోర్టు పి ఎల్ వి లు చిరంజీవి, కుమారి, సియ్యాదుల నాగేశ్వరావు, సురేష్ లతో కలిసి యస్ రాయవరం మండల కేంద్రమైన, యస్ రాయవరం,ఉప్పరాపల్లి గ్రామం లల్లో కార్యక్రమం నిర్వహించారు. మౌలిక సదుపాయాలు భోజన పథకాలు హైస్కూల్ వివాహాలు గురించి. వివాహాలు యాక్ట్ గురించి అవగాహన కల్పించారు.ఆయా పంచాయతీ కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది అంగన్వాడీ టీచర్స్ ఆశా వర్కర్స్ హెల్త్ డిపార్ట్మెంట్ మరియు ఆయా సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## క్వారీ అనుమతులు రద్దు చేయాలని ఆందోళన

**రాంబిల్లి (ప్రభాతవార్త**



రాంబిల్లి మండలం, హరిపురం రెవెన్యూలో సర్వేనెంబర్156లో క్వారీకి ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని వెంకటాపురం గ్రామస్తులు మంగళవారం ఆందోళన చేపట్టారు, పంచాయతీ తీర్మానం గ్రామస్తులకు తెలియకుండా క్వారీకి అనుమతులు మంజూరు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు, గ్రామానికి ఆనుకొని ఉన్న కొండ ప్రాంతంలో క్వారీకి 12 ఎకరాలు అనుమతులు ఇచ్చారని వారు తెలిపారు, క్వారీ తవ్వకాలతో పర్యావరణానికి తీవ్రమైన నష్టం జరగడంతో పాటు భూగర్భ జలాలు కు ముప్పు ఉందని వాపోయారు, క్వారీకి ఇచ్చిన అనుమతులు తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు, రెండు రోజుల క్రితం ప్రారంభించిన క్వారీ తవ్వకాలను అడ్డుకుంటామని గ్రామస్తులు చెప్పారు, క్వారీ గురించి పంచాయతీ నుంచి ఎటువంటి తీర్మానం లేకుండా మంజూరు చేశారని సర్పంచ్ కిల్లాడ తాతబ్బాయి ఆవేదన వ్యక్తం చేశారు, తనకు నిబంధనల ప్రకారం ప్రభుత్వం క్వారీకి అనుమతులు ఇచ్చిందని క్వారీ తవ్వుతున్న వ్యక్తి గజపతిరాజు చెప్పారు, అలాగే ఈ విషయంపై మండల రెవెన్యూ అధికారికి మరియు రాంబిల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని ఆయన తెలిపారు.

## పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి: డీఈవో


**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా చదవాలని అందుకు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు సూచించారు మండలంలోని పెద్ద బోధిగలం ఉన్నత పాఠశాలను మంగళవారం ఏపీ విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ శైలజ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జయ శ్రీ తో మాట్లాడారు పాఠశాల పరిస్థితులను ఈ సందర్భంగా వారి దృష్టికి ఆమె తీసుకువెళ్లారు. 2010 నుంచి ఉన్న స్కూల్ ని హఠాత్తుగా మార్చడానికి వీలుకాదని తెలియజేస్తూ పిల్లలు 6,7 తరగతులు పెద్ద బోధిగల్లం, నక్కపల్లి వెళ్లి చదువుకోవడానికి చాలా ఇబ్బంది పడతారని ప్రధానంగా పోలవరం కెనాల్ దారిన చాలా ఇబ్బందులు ఉన్నాయని యూపీ స్కూల్ గ్రామంలోనే ఉండాలని గతంలో జిల్లా కలెక్టర్కి గ్రామ సర్పంచ్ నాగఅప్పల రాజు, ఎంపీటీసీ గొర్ల గోవిందరాజులు ,టిడిపి నాయకులు ఈగల గూడుపు, జనసేన పార్టీ నాయకులు ఓమ్మి మురళీకృష్ణ లు తెలియజేశారని వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయాన్ని తెలుసుకునేందుకు గ్రామానికి వచ్చిన డీఈవో, జేడీ, ఎంఈఓ లు పూర్తిస్థాయిలో పరిశీలించగా మా స్కూల్లో అన్ని సదుపాయాలు ఉన్నాయి పిల్లలకి ఎటువంటి ఇబ్బందులు లేవు ఇక్కడ ఆరు, ఏడు తరగతులు పిల్లల చదువుకోవడానికి రూమ్స్ కూడా ఉన్నాయి అన్ని విధాలుగా బాగున్నాయని చూపించారు. సంతృప్తి చెందిన జె.డి తోపాటు డీఈవో అప్పారావు నాయుడు ఇక్కడ పాఠశాల కొనసాగించేందుకు ఉన్నత స్థాయి అధికారులకు నివేదిక సమర్పిస్తామని వారిని కలిసిన గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, గొర్ల నాగప్పలరాజు, గొర్ల దుర్గ, గోవిందరాజులు, టిడిపి నాయకులు ఈగల గూడుపు , జనసేన పార్టీ నాయకులు ఓమ్మి మురళీకృష్ణ లకు తెలియజేశారు.

## లక్కవరంలో లేగ దూడల ప్రదర్శన

**చోడవరం, డిసెంబర్ 23, ప్రభాతవార్త**



జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సహకారంతో పశుసంవర్ధక శాఖ పర్యవేక్షణలో చోడవరం మండలం లక్కవరం లో మంగళవారం లేగ దూడల ప్రదర్శన నిర్వహించారు. గవరవరం పశువైద్యాధికారి డాక్టర్ అచ్యుతారామ్ పర్య వేక్షణలో స్థానిక బి ఎల్ ఓ గోవిందావర్మ, సచివాలయం అసిస్టెంట్ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమలో అనకాపల్లి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రామ్మోహన్రావు, పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణ అధికారి డాక్టర్ సజ్జా శ్రీనివాసరావు, సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీనివాసరావు, నోడల్ ఆఫీసర్ డాక్టర్ సౌజన్య, పెదగోగడ పశువైద్య అధికారి మని లక్ష్మణ్ తదితరులు పాల్గొనగా గ్రామ సర్పంచ్ వెంకటరమణ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎక్స్ సర్పంచ్ సూర్యనారాయణ కూడా పాల్గొన్నారు. సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అమలవుతున్న వివిధపథకాలను ఉపయోగించుకొని పాడి రైతులు లబ్ధి చేకూర్చుకోవాలని తెలిపారు. జిల్లా పశుసంవర్ధక అధికారి,ఈవో డిఎల్డిఏ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి మూడు ఉత్తమ దూడలు ఎంపిక చేసి బహుమతులు అందజేశారు.లేగ దూడల పెంపకం, యాజమాన్యంపై అవగాహన కల్పించారు.

## మహిళా ఉద్యోగుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం.

**అనకాపల్లి/ నక్కపల్లి/ ప్రభాతవార్త**



మహిళల భద్రత, రక్షణే లక్ష్యంగా అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు అచ్యుతాపురం బ్రాండ్స్ కంపెనీలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు భారీ అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ ఈ.శ్రీనివాసులు పర్యవేక్షణలో వన్ స్టాప్ సెంటర్ ఎస్పై పి.రాములమ్మ పాల్గొని మహిళలకు వారి హక్కులు, చట్టాలపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో మహిళలకు రక్షణ కవచంలా పనిచేసే ఖిశక్తిఖి యాప్ను ప్రతి మహిళా ఉద్యోగి తమ మొబైల్లో డౌన్లోడ్ చేసుకోవాలని, దాని ద్వారా పోలీసుల సహాయం నిమిషాల్లో అందుతుందని, మీ భద్రతే మా బాధ్యతని వివరించారు. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం, ఫోటోలు పంచుకోవద్దని సూచించారు. వేధింపులకు గురయ్యే మహిళల భద్రతకు టోల్ ఫ్రీ నెంబర్ 181వన్ స్టాప్ సెంటర్ ద్వారా అందించే ఉచిత న్యాయ, వైద్య, కౌన్సెలింగ్ సేవలను ఎస్పై రాములమ్మ వివరించారు. భయం వీడి ఫిర్యాదు చేయండి కార్యాలయంలో గానీ, బయట గానీ వేధింపులు ఎదురైతే భయపడకుండా పోలీసులను సంప్రదించాలని, ఫిర్యాదుదారుల వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. అనంతరం కంపెనీలోని మహిళా ఉద్యోగుల సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాండ్స్ కంపెనీ ప్రతినిధులు, అధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## 27న ఎస్వీఎస్ డిగ్రీ కాలేజీలో మెగా జాబ్మేళా.!

**ఎస్. రాయవరం ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా డిసెంబర్ 27 న శనివారం ఉదయం 9 గంటలకు ఎస్ వి ఎస్ డిగ్రీ కళాశాల, అడ్డురోడ్డు నందు సుమారు 15 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ చేతుల మీదు గా కాలేజీ లో మెగా జాబ్ మేళా గోడ పత్రికను కరస్పాండెంట్ రాము ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూఈ మెగా జాబ్ మేళాకు సుమారుగా 15 బహుళ జాతీయ కంపెనీలు 800 ఖాళిలతో హాజరావుతున్నై అని, ఈ ఇంటర్వ్యూలకు పదవ తరగతి, ఐ టి ఐ, డిప్లొమా, డిగ్రీ పి జి వరకు చదువుకొని 18 నుండి 35 సంవత్సరముల వయస్సు గల యువతీ, యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు. ఆసక్తి కలిగిని నిరుద్యోగ యువతీ, యువకులు తమ వివరములను [illegible] వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబర్ తో పాటుగా ఎక్కువ రెస్యూమేలు, ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు జెరాక్స్ లతో ఉదయం 9 గంటలకు జాబు మేళా జరుగు ప్రదేశానికి హాజరు కాగలరు. మరిన్ని వివరములకు 8247505171 ఫోన్ నంబర్లను సంప్రదించగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కాలేజీ ప్రిన్సిపాల్ రాపర్తి రాము, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి జిల్లా ప్లేసెమెంట్ అధికారి శ్రీనివాస్, అమలకంటి అబద్ధం, గుర్రం రామ కృష్ణ, వైభోయినా రమణ, వెలగ శ్రీనివాస్, కోన అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతిపై వెళ్లిన బాలదొరకు సత్కారం

**మాకవరపాలెం డిసెంబర్ 23 ప్రభాతవార్త**



మేజర్ పంచాయతీ మాకవరపాలెం కార్యదర్శిగా పనిచేస్తూ డిప్యూటీ ఎంపీడీఓ పదోన్నతిపై వెళ్లిన బాలదొర ను ఘనంగా సత్కరించారు.ఈ మేరకు మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మంది రంలో ఎంపీపీ రుత్తల సర్వేశ్వరరావు ఎంపీడీవో చాయి సుధా చేతులు మీదుగా సేవా బాలదొరకు ఘనసత్కారము నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సర్వం మాట్లాడుతూ మేజర్ పంచాయతీ మాకవరపాలెం కార్యదర్శిగా తామరం పంచాయతీ కార్యదర్శిగా విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేశారన్నారు. వృత్తి పట్ల క్రమశిక్షణతో పనిచేసిన ఉద్యోగికి ప్రజల సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తూ డిప్యూటీ ఎంపీడీవో గా పదోన్నతి పై వెళ్లిన బాలదొర మరింత అంకితభావంతో పనిచేసి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో చాయిసుధా మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శిగా పని చేసిన సేవ బాలదొర ఇతర పంచాయతీ కార్యదర్శులకు ఆదర్శంగా నిలుస్తారన్నారు. సన్మాన గ్రహీత సేవా బాలదొర మాట్లాడుతూ మాకవరపాలెం మండలంలో గ్రేట్2 పంచాయతీ నుంచి గ్రేడ్1కార్యదర్శి అప్ గ్రేడ్ అవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం పదోన్నతి పై డిప్యూటీ ఎంపీడీవోగా విజయనగరం జిల్లాకు బదిలీ అయినట్లు తెలిపారు. మాకవరపాలెం మండలంలో పంచాయతీ కార్యదర్శగా ఇన్చార్జ్ ఈవోపీఆర్డిగా పని చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చిటికెల వెంకటరమణ, మండల వైసీపీ సీనియర్ నాయకులు రుత్తల వాసు, ఈవోపీఆర్డి మేరీ జోష్, మండలంలోని అందరు పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణి

**ఎస్. రాయవరం, ప్రభాతవార్త**

మండలం ధర్మవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ కార్యక్రమం జరిగింది. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్దం చేతుల మీదుగా రూ. 55 లక్షల 61 వేల 600 చెక్కును ధర్మవరం అగ్రహారం గ్రామానికి చెందిన కందులు రాము దంపతులకు అందజేశారు. ఈ కార్యక్రమం ధర్మవరం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండి నాగేశ్వరావు సమక్షంలో జరిగింది. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సుంకర శ్రీనివాస్, నగిరెడ్డి అప్పారావు, కలిగట్ల రాజా, మాద రమణ, మొండి నాగేశ్వరావు, బత్తిని మాణిక్యం, కలిగట్ల బాబురావు, కర్రి భాను వెంకట్రావు తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందులు రాము దంపతులు ముఖ్యమంత్రి సహాయ నిధి అందించినందుకు ధర్మవరం గ్రామం తరఫున తెలుగుదేశం పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి జనసైనికులు అంకితభావంతో పనిచేయాలి

**నర్సీపట్నం,డిసెంబర్ 23,ప్రభాతవార్త**



ప్రజా సమస్యల పరిష్కారమే జనసేన పార్టీ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా ప్రతి జనసైనికుడు అంకిత భావంతో పనిచేయాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర అన్నారు. మంగళవారం నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి కొరత, రహదారుల దుస్థితి, పారిశుధ్య లోపాలు, విద్యుత్ సమస్యలు వంటి మౌలిక వసతుల అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, పార్టీ ప్రకటించే అభ్యర్థులను గెలిపించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, సీనియర్ నాయకులు నరసింహారావు, నాయకులు గుడివాడ కృష్ణ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రమణ, బొడ్డు ఎమ్ శేఖర్ పాల్గొన్నారు.

## ఏపిఎఫ్సిసిఐ ఎగ్జిక్యూటివ్ మెంబర్గా శ్రీనివాసరావు

**ఎలమంచిలి, డిసెంబర్ 23, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా పట్టణానికి చెందిన కిరాణా వర్తక సంఘ ప్రెసిడెంట్ లింగంపల్లి శ్రీనివాసరావు ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు ఉత్తరవులు జారీ చేశారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్గా ఎన్నికైన శ్రీనివాసరావు కు పలువురు వర్తక సంఘ సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎలమంచిలి వర్తక సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## స్వర్గీయ మాజీ ప్రధాని పివి నరసింహారావుకు ఘన నివాళులు

**ఎలమంచిలి, డిసెంబర్ 23, ప్రభాతవార్త**



స్వర్గీయ మాజీ ప్రధాని పివి నరసింహారావు 22వ వర్ధంతి సందర్భంగా మంగళవారం గాయత్రి సేవా ట్రస్ట్ సభ్యులు ఘన నివాళులు అర్పించారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో గల పీవీ కాంప్లెక్స్ నందు పివి నరసింహారావు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన గాయత్రి ట్రస్ట్ అధ్యక్షులు సిహెచ్ సోమేశ్వరరావు, కార్యదర్శి పెద్దింటి సూర్యనారాయణమూర్తి, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బోద్ధపు శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త బిజెపి నాయకులు పప్పు ఈశ్వరరావు, భాగవతుల సాయి. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణలతో ఆధునిక భారత నిర్మాణానికి బాటలు వేసిన నవభారత నిర్మాత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అని, స్వేచ్ఛాయుత ఆర్థిక విధానాలతో దేశాభివృద్ధికి బలమైన పునాదివేసిన వారి సేవలు సదా సంస్మరణీయం బహుభాషా వేత్తగా పండితుడిగా భారత మేధాస్సుకు ప్రత్యేకగా నిలిచిన పీవీ నరసింహారావు తెలుగు వారు కావడం మన అందరికీ గర్వకారణమని అన్నారు. పీవీ నరసింహారావు ఆలోచనలు ఆదర్శాలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేద పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదమరిస్తే అంతే... డిగ్రీ పట్టా దేవుడి దయ

**ఎలమంచిలి, డిసెంబర్ 23, ప్రభాతవార్త**



పట్టణంలోని గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆనుకుని డిగ్రీ కళాశాల సంబంధించిన క్రీడా మైదానం కూడా ఉన్నది. గత కొద్దిరోజులుగా క్రీడా మైదానంలో క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. డిగ్రీ కళాశాలకు వచ్చే విద్యార్థిని విద్యార్థులు కళాశాల మొదటి అంతస్తు చివరి నుండి క్రీడా పోటీలు తిలకించడం వల్ల ఒకవేళ జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు అనేది సందేహం వ్యక్తం అవుతుంది. విద్యార్థినీ విద్యార్థులు స్లాబ్ చివరిభాగం నుండి క్రికెట్ పోటీలను తిలకిస్తున్నారు. ఇప్పటికైనా డిగ్రీ కళాశాల సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మొదటి అంతస్తు వద్ద ఎత్తైన గోడనన్న నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

## మట్టిపై సుంకమా.. రైతుల్లో ఆందోళన మైన్స్ శాఖ పేరుతో ప్రైవేట్ దందా

**గొలుగొండ, డిసెంబర్ 23, ప్రభాతవార్త**



మట్టి తవ్వకాలపై ప్రభుత్వం సుంకం విధించిందంటూ మైన్ శాఖ ఆదేశాలతో వ్యక్తులు ట్రాక్టర్ల పై విరుచుకుపడుతున్నారు. ఏటి గైరంపేటలో ఇంటి అవసరాల కోసం, బర్రెల గ్రౌండ్ చేయడం కోసం మట్టిని తరలిస్తుండగా మైన్స్ శాఖకు సుంకం చెల్లించాలంటూ అడ్డగించారు. అడ్డగింపు పై స్థానిక ప్రజలు రైతులు ట్రాక్టర్ యజమానులు తీవ్రంగా ప్రతిఘటించారు. ఎవరు ఏమి చెప్పినా ట్రాక్టర్ కి 408 రూపాయలు ప్రతి ట్రిప్ కి చెల్లిస్తేనే తరలింపు జరుగుతుందని లేనిపక్షంలో మట్టి తరలించడానికి లేదంటూ బీస్మించారు. రైతులు గృహ నిర్మాణదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నాడు జగనన్న ప్రభుత్వంలో అనుక అమ్ముకుని ప్రజలను హింసించారని... నేడు కూటమి ప్రభుత్వం మట్టి అమ్మ మట్టి తవ్వకాలపై శంఖాలు విధించి పేదవాడి నడ్డి విరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వం వస్తే ఏంటి పెద్దవాడి బ్రతుకు చందరవందరైనని భయం గుప్పెట్లోనే బ్రతకాల్సిన పరిస్థితి ఎదురవుతుందన్నారు. మైన్స్ శాఖ ద్వారా లీజు పొందిన ప్రైవేట్ ఏఎంఆర్ కాంట్రాక్టర్స్ కు ప్రభుత్వం లీజికిచ్చింది. ఎంతైనా వసూలు చేసుకోండి ప్రభుత్వానికి మాత్రం చిల్లర పడేస్తే చాలు అన్న విధంగా ఇటువంటి అడ్డగోలు నిర్ణయాలు పేదవాడి నోటి లో మట్టి కొట్టడానికేనని దుయ్యబట్టారు. స్వయంగా ఆంధ్రప్రదేశ్ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నియోజకవర్గం లోనే అన్ని మండలాల్లో కూడా మట్టి సుంకం పేరుతో అడ్డగోలు వసూలు జరుగుతున్నాయి. ఒకపక్క స్పీకర్ తుంకం లేదు ఎవరైనా తరలించుకోవచ్చు అంటూ ప్రకటనలు చేస్తున్న... లీజు పొందిన ప్రైవేటు వ్యక్తులు మాకు ఎవరైనా ఒకటే అంటూ సమాధానం ఇస్తున్నారు.

## ఆర్ఎంపీ డాక్టర్ల సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రికి వినతి

**కసింకోట, డిసెంబర్ 23, ప్రభాతవార్త**




జిల్లాలోని ఆర్ఎంపీ డాక్టర్ల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఆర్ఎంపీ డాక్టర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఆడారి శ్రీనివాస్, అనకాపల్లి పట్టణ ఆర్ఎంపీ డాక్టర్ యూనియన్ అధ్యక్షులు నమ్మి నగేష్ యాదవ్ తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈనెల 20 తేదీన కసింకోట మండలం తాళ్లపాలెం బంగారయ్య పేటలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కలిసి రూరల్ హెల్త్ కేర్ ప్రొవైడ్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున తమ సమస్యలను పరిష్కరించాలని వినత పత్రం అందజేశారు. గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి నిన్న జరిగిన తాళ్లపాలెంలో స్వచ్ఛ రక్షణ కార్యక్రమంలో భాగంగా మన ఆర్ఎంపి పి.ఎం.పి సమస్యలపై రాష్ట్ర రూరల్ హెల్త్ కేర్ ప్రొవైడ్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఆర్ఎంపీ పి.ఎం.పి యొక్క ట్రైనింగు ఇతర సమస్యలపై ఆయనకి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించి హెల్త్ మినిస్టర్ దృష్టికి తీసుకువెళ్లి దీని మీద ఒక కార్యక్రమం చేపడతామని హామీ ఇచ్చినట్లు ఆడారి శ్రీనివాస్, నమ్మి నగేష్ యాదవ్ తెలిపారు.

## అరుణకు పుడమి పుత్ర అవార్డు

**కశింకోట, డిసెంబర్ 23, ప్రభాతవార్త**



ప్రకృతి వ్య వసాయంలో దిట్ట.. వివిధ రకాల పంటలను పండించి దిగుబడులను సాధించిన ఆదర్శ రైతు, ప్రకృతి వ్యవసాయ మహిళా రైతు కశింకోట మండలం సుందరయ్య పేట గ్రామానికి చెందిన కుంద్రపు అరుణకు పుడమి పుత్ర అవార్డు లభించింది.మంగళవారం రెండు తెలుగు రాష్ట్రాల గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ సౌజన్యంతో తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా నకిరేకల్ లో పుడమి పుత్ర 2024 అవార్డును గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ జ్ఞాన్ ప్రతిష్టన్ చైర్మన్ గున్నా రాజేంద్ర రెడ్డి,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, ట్రస్టు ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, ప్రోగ్రామ్ కన్వీనర్ పడమట పావని చేతుల మీదుగా అరుణకు అవార్డును అందజేశారు. కుంద్రపు అరుణను ఆదర్శంగా తీసుకుని యువ రైతులు ప్రకృతి సేద్యం చేయాలని సూచించారు.



# డాక్టరు కాక ముందే 'ఊరి చికిత్స'కు ఉత్సాహం

ఓ యువతి అనుకోకుండానే తన ఊరికి సేవ చేయాలన్న సంకల్పాన్ని నెరవేర్చుకుంది. ఊహించని స్థాయిలో వచ్చిన ఆదరణను అది పుచ్చుకుని. 2700 మంది ఓటర్లున్న వైశాఖ పురం

సర్పంచ్‌గా ప్రజాసేవకు అంకురార్పణ చేసింది కావలి నిఖిత.

ఆ గ్రామంలో 548ఓట్ల మెజారిటీతో విజేతగా నిలిచింది. ఆమె మూడో సంవత్సరం మెడిసిన్ చదువుతున్న నిఖిత రాష్ట్రంలో ఎన్నికైన సర్పంచులలో అతి పిన్న వయస్కురాలు కావడం విశేషం కూడా. పేరుకు తగ్గట్టుగానే పుట్టిన నేల సొంతూరు సేవకు దిగింది.

తల్లి టీచరు, తండ్రి డిప్యూటీ కలెక్టరు. పైగా ఆ గ్రామం బిసి (ఎ)కులానికి రిజర్వ్ కావడంతో ఆమెలో ఉత్సాహం ఉరకలు వేసింది . ఆమె అంతరాంతరాలలో ఉన్న సేవాభావం తట్టిలేపింది. నిఖితకు మహిళా ఓటర్ల నుంచే గట్టి మద్దతు లభించిందని నమ్ముతోంది.

తనది మారుమూల పల్లెటూరు, తన గ్రామానికి బస్సే రాదు. ఎందరు మహిళలున్నా బస్సు లేకుంటే మహాలక్ష్మ మెలా? అనుకుంటూనే ముందుకు సాగుతోంది.

ఊరికి బస్సు రప్పించడమే ధ్యేయంగా పెట్టుకుంది. తెలంగాణలోని వనపర్తి జిల్లాలోని పెబ్బేరుమండలం వైశాఖపురం గ్రామ సర్పంచ్‌గా గెలిచిన ఆమెకు గ్రామానికి ఏమి చేయాలో స్పష్టమైన అవగాహన కూడా ఉంది. తల్లితండ్రులిద్దరూ ప్రభుత్వ కొలువులో ఉన్నందున సేవా దృక్పథం దానంతటదే పాదుకొల్పింది. ప్రాథమిక, పౌర, మౌలిక సదుపాయాలను మెరుగు పరచకలిగితేనే తనకు సార్థకత ఉంటుందని అలా జరిగి నప్పుడే తనను అందలం ఎక్కించిన అతివల హితైషిలాషిగా మారుస్తుందని భావిస్తోంది. ఆ ఊరికి మరో సమస్య తాగు నీటి సమస్య. పైప్‌లైన్‌ల వంటి మౌలిక వనరులు కూడా మృగ్యమే. దానికి భగీరథ ప్రయత్నం చేయాల్సిందే. ఒక వైద్య విద్యార్థి గా తన గ్రామీణ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం తనకు తృప్తి కలిగించే అంశంగా నిఖిత 'చెలి' ప్రతినిధికి వివరించింది.

- నెలవెట్లు సతీష్ కుమార్ రెడ్డి

## అందానికి మెరుగులు



అందానికి మెరుగులు అందాన్ని అందరూ కోరుకుం టారు. అందుకోసం భారీగా ఖర్చు చేసేస్తుంటారు కూడా! అయితే, చిన్నచిన్న పొరపాట్ల వల్ల ఆ ఖర్చంతా బూడిదలో పోసిన పన్నీరుగా మారుతుంది. అందాన్ని అందరూ కోరుకుంటారు. అందుకోసం భారీగా ఖర్చు చేసేస్తుంటారు కూడా! అయితే, చిన్నచిన్న పొరపాట్ల వల్ల ఆ ఖర్చంతా బూడిదలో పోసిన పన్నీరుగా మారు తుంది. అలా కాకుండా ఉండాలంటే.. ఇలా చేయండి. సన్‌స్క్రీన్ లోషన్స్ బయటికి వెళ్లినప్పుడే రాసుకోవాలని చాలామంది అనుకుంటారు. కానీ, ఇంటిలోపల కూడా యూవీ కిరణాల ప్రభావం ఉంటుంది. అందువల్ల ఇంట్లో ఉన్నప్పుడు కూడా సన్‌స్క్రీన్ లోషన్స్ వాడటం మంచిది. అలాగే.. మేకప్ బ్రష్‌లను రెగ్యులర్‌గా శుభ్రం చేస్తుండాలి. లేకుంటే, అందులో బ్యాక్టీరియా చేరి, చర్మ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ఇక మరికొందరైతే రాత్రి పూట మేకప్ తీయ కుండానే పడుకుంటారు. ఇలా చేయడం వల్ల చర్మరంధ్రాలు మూసుకు పోయి.. మొటిమలు, డల్ స్కిన్‌కు దారితీస్తుంది. అందుకని పడుకునే ముందు మేకప్ తీయడం ఉత్తమం.

## తిరుప్పావై

### 9వ పాశురము



తూమణిమాడత్తుశుత్తుమ్
విళక్కెరియ
తూపమ్ కమళ త్తుయిలణై మేల్
కణ్ వళరుమ్ మామాన్‌మగళే!
మణిక్కదవమ్ తాళ్ తిఱవాయ్,
మామీర్! అవళై యెళుప్పీరో,
ఉన్నగళ్ దాన్,
ఊమైయో? అన్ఱి చ్చెవిడో,
అనన్దలో?
ఏమ ప్పెరున్దుయిల్
మన్దిరప్పట్టాళో?
మామాయన్ మాదవన్ వైగున్దన్
ఎన్ఱెన్ఱు
నామమ్ పులవుమ్ నవిన్ఱేలో
ఎమ్బావాయ్.

భవనము మంచి మణులతో నిర్మింపబడినది. ప్రకాశవంతమైన దీపములు, అగరుధూపముల పరిమళము, అన్ని సమయములలో నిదురించుటకు అనువైన పడక. దానిపై నిదురించుచున్నది. కృష్ణుని మేనమామకూతురైన ఓ గోపిక, ఆ గదితలుపులు మణులతో నిర్మించ బడినవి. వెలుపలి గోపికలు లోపలి గోపికను గొళ్ళెము తీయమని కోరుతున్నారు. ఆమెతల్లిని "నీకూతురు మూగదా? చెవిటిదా? రోగిష్టిదా? గాఢనిదుర వచ్చునట్లు మంత్రం వేశారా? అడుగుతున్నారు. మహామాయావి అయిన కృష్ణుణ్ణి ఓ వైకుంఠ వాసా, 'మాధవా' అని కీర్తించి, ఆ గోపికను లేపమని కోరుతున్నారు.

ఫలం: 'భక్తి కలుగుతుంది. '

## కెరియర్‌లో ఎదగాలా?

కష్టపడి పనిచేస్తారు... మంచి ఫలితాలు రాబడ తారు... అయినా కెరియర్‌లో ఎదిగే విషయానికి వచ్చేసరికి ఆడవాళ్ళు వెనకబడతారు. దీనికి వాళ్లను వాళ్ల మార్కెటింగ్ చేసుకోలేకపోవ డమే కారణం అంటారు. బెర్నాడెట్ జాయ్. క్రాష్ యువర్ మనీ గోల్స్ సంస్థ సీఈఓ ఈమె ఎదగడానికి ఏం వేయాలో కూడా చెబు తున్నారు....సెల్ఫ్ మేడ్ మిలియనీర్... బెర్నడెటికి ఉన్న పేరు/ కానీ ఈ ఏషియన్ అమెరికన్ ఒకప్పుడు ఓ సాధారణ ఉద్యోగం. హెచ్ఎర్ రిక్రూటర్గా పదేళ్ల పనిచేశారు. చాలామంది మహిళలు ఎంత బాగా పనిచేసినా... తమ నైపుణ్యాలను, సాధించిన విజయాలను చెప్పు కోవడంలో తడబడటం గమనిం చారు. బెర్నాడెట్. అదే వారిని వెనకపడేలా చేస్తున్నామని గ్రహించారు. తన విషయంలోనూ ఆత్మపరిశీలన చేసుకున్నాకే ఉద్యోగాన్ని వదిలి వ్యాపారబాట పట్టారు. ఆంత్రప్రెన్యూర్గా రాణిస్తున్నారు. తనకు సాయపడిన 3 సూత్రాలను ప్రపంచంతో పంచుకున్నారిలా...




**లింక్‌లో పంచుకోండి:** కెరియర్లో స్థిరపడాలి. ముందుకు సాగాలనుకునే వారికి సాయపడే వేదిక లింక్డిన్. అయితే దాన్ని రెజ్యూమెకి ప్రతిరూపంలా మార్చొద్దు. సంబంధిత మీ హెడ్లైన్, సమ్మరీ సెక్షన్లలో తాజా విజయాలకు చోటిస్తూ వెళ్లండి. మీ నైపుణ్యాలను పరిచయం చేసే విష యాలకే ఖాతాలో చోటివ్వండి.. మీ ప్రతిభను, ప్రారంభాన్ని చూపే మార్గమిది.

**ఫీడ్బ్యాక్ కోరండి:** ఏదైనా వస్తువును కొనేప్పుడు ఖీఫీడ్‌బ్యాక్ తెలుసుకుంటాం... అవునా? మీ పని, ఉత్పత్తి వంటి విషయాలలోనూ ఫీడ్‌బ్యాక్ తీసుకోవడం మర్చిపోవద్దు. దాని ప్రకారం మీ పనితీరులో మార్పులూ చేసుకోవాలి. లింక్‌లో అది రెకమెండేషన్‌గా కనిపిస్తుంది. మీరు పనిచేసిన వారి నుంచి రెకమెండేషన్ కోరొచ్చు. నా ఖాతాలో అవి చాలానే కనిపిస్తాయి. నా వ్యాపారాభివృద్ధికి అది చాలా ఉపయోగపడింది. నా బలాలివి అని చెప్పుకొంటే సరిపోదు. ఎదుటివారూ గుర్తించినప్పుడే మరింత ప్రయోజనం.

## 'దమ్ కీ రోటి'



విభిన్న రుచులకు హైదరాబాద్ నెలవు. ఆ వెరైటీలను ఆస్వాదించడంలో హైదరా బాదీలు ముందుంటారు. బేకరీ ఫుడ్‌లో ద బెస్ట్‌గా నిలుస్తుంది'దమ్ కీ రోట్'. ముఖ్యంగా ఇస్లామిక్ క్యాలెండర్‌లో మొదటి నెల ముహర్రమ్ మాసం పది రోజులు దమ్ కీ రోట్‌కు బాగా గిరాకీ ఉంటుంది. నిజాం కాలంలో ముహర్రమ్ సందర్భంగా బీదసాద లకు వీటిని పంచే సంప్రదాయం ఉండేది. టీ సాసర్ పరిమాణంలో ఉబ్బెత్తుగా ఉండే ఈ కుకీస్ రుచి పసందుగా ఉంటుంది. పోషకాల ఖజానాగానూ పేరుంది. గోధుమపిండి, సాబుదానా, తేనె, వెన్న, పాల ఉత్పత్తులు రంగరించి వెజిటబుల్ ఆయిల్‌లో వేయించి చేస్తారు. ఎగ్ ఫ్రీ కావడంతో శాకాహారులూ లాగించేయొచ్చు. సాధారణంగా ముహర్రమ్ మొదటి పదిరోజులూ వీటి విక్రయాలు సాగుతాయి. ఈ దఫా నెలంతా విక్రయించ డానికి బేకరీదారులు సిద్ధమ య్యారు. వీటి ధర రూ.400 నుంచి రూ. 750 వరకు పలుకు తున్నది. ఇంకెందుకు ఆలస్యం దమ్ కీ రోట్‌ను మీరూ ఆస్వాదించేయండి.



ఛీ.. ఏంటిదీ... వినడానికే చాలా ఇబ్బందిగా ఉంది కదూ! ఈమధ్య ఓ టీవీ షోలో హాలీవుడ్ అందాల నటికిమ్మ ర్దాషియాన్...నా చర్మ సౌందర్య రహస్యం

## స్పెర్మ్‌తో ఫేషియల్..

స్పెర్మ్ ఫేషియల్ అని చెప్పినప్పుడు అందరూ అలానే నోరెళ్లబెట్టారు. ఇంతకీ ఆ స్పెర్మ ఎక్కడినుంచి సేకరిస్తారో తెలుసా... ప్రత్యేకంగా పెంచిన సాల్మన్ చేపల నుంచి, వాటి వీర్యంతోనూ, అందులోంచి సేకరించిన ఎన్ఎతోనూ రకరకాల సౌందర్యోత్పత్తుల్నీ తయారు చేస్తున్నారు. చర్మాన్ని బిగుతుగానూ, యవ్వనంగానూ మార్చడానికి పలు రసాయనాలతో చేసే బొటాక్స్ ఇంజక్షన్లను వాడుతుంటారు చాలామంది. అయితే ఈ స్పెర్మ్ ఫేషియల్స్, ఫిల్లర్స్ ఇప్పుడు ఆ బొటాక్స్‌కు "ప్రత్యామ్నాయంగా మారాయట. మనదేశంలో కూడా అందుబాటులో ఉన్న ఈ ఫేషియల్ ధర యాభై వేలకు పైమాటే మరి.

## రంగవల్లి



19 చుక్కలు, 5 వరుసలు, ఇటు అటు వదిలి 5 వరకు



- పద్మ పుల్లమరాజు
సీతారాంబాగ్



### ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా: ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్ ట్యాంక్‌బండ్, డిబిఆర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80. Gmail: cheli@vaartha.com

కృత్రిమ మేధతో రూపొందించిన ముగ్గులు పంపవద్దు



## 'దండోరా' .. ప్రీ రిలీజ్ ఈవెంట్



వైవిధ్యమైన చిత్రం కలర్ ఫోటో, బ్లాక్‌బస్టర్ మూవీ 'బెదురులంక 2012' చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందించిన తాజా చిత్రం 'దండోరా' ఈ చిత్రంలో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మోనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరాజు తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఈ ఈవెంట్‌లో..అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. .. 'దండోరా' నిర్మాత బెన్నీ గారి చిత్రాలంటే నాకు చాలా ఇష్టం. ఆయనకు సినిమా మీద ఉండే అభిరుచి నాకు చాలా ఇష్టం. ఆయనెప్పుడూ టేస్ట్ ఉన్న చిత్రాల్నే నిర్మిస్తుంటారు. మళ్లీ డిసెంబర్ 25న ఈ'దండోర్ఠా'తో ఆయనకు విజయం దక్కాలి.' అని అన్నారు...శివాజీ మాట్లాడుతూ.. ..'నా సోదరుడు అనిల్ రావడంతో మా సినిమా మరింత మందికి రీచ్ అవుతుంది. డప్పు సౌండ్ వింటే నాకు పూనకం వస్తుంది. నిర్మాత బెనర్జీ ఎంతో అభిరుచి ఉన్న వ్యక్తి. మంచి కథల్ని సెలెక్ట్ చేసుకోవడం అంత సులభమైన పని కాదు. బెనర్జీ గారికి కథల మీద మంచి పట్టు ఉంది.'దండోర్ఠా తరువాత ఆయన్ను చూసే తీరు మారుతుంది.' అని అన్నారు...నవదీప్ మాట్లాడుతూ.. ..'దండోర్ఠాలో ఏదో ఒక కొత్త విషయం, మ్యాటర్ ఉందని మాత్రం జనాల వరకు రీచ్ అయింది. డిసెంబర్ 23 నుంచే మేం ప్రీమియర్లను వేస్తున్నాం. ర్మాత రవీంద్ర బెనర్జీ ముప్పానేని మాట్లాడుతూ.. ..మురళీ నాకు మూడేళ్ల క్రితం స్టోరీ చెప్పాడు. అప్పటి నుంచి మా ప్రయాణం కొనసాగుతూనే ఉంది.'దండోర్ఠా లాంటి చిత్రాన్ని సపోర్ట్ చేయాలంటే ఆర్టిస్టులు, టెక్నీషియన్ల సపోర్ట్ ఎంతో అవసరం.

## 'రౌడీ జనార్ధన' తో విజయ్ దేవరకొండ అందరినీ అలరిస్తాడు: దిల్‌రాజు



స్టార్ హీరో విజయ్ దేవరకొండ ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ లో నటిస్తున్న క్రేజీ మూవీ 'రౌడీ జనార్ధన' స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్‌రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. టాలెంటెడ్ యంగ్ డైరెక్టర్ రవి కిరణ్ కోలా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తు న్నారు. రూరల్ యాక్షన్ డ్రామా నేపథ్యంతో భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా 'రౌడీ జనార్ధన' సినిమా రూపొందుతోంది. ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ ను ఈ రోజు హైదరాబాద్‌లో విజయ్ దేవరకొండ అభిమానుల కేరింతల మధ్య గ్రాండ్ గా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలోప్రొడక్షన్ డిజైనర్ డినో శంకర్ మాట్లాడుతూ డైరెక్టర్ రవికిరణ్ ఈ సినిమా కోసం నన్ను అప్రోచ్ అయ్యాడు. ఆయనను మొదటిసారి కలిసినప్పుడే ఎంత పెద్ద విజన్ తో ఉన్నాడు డీవోపీ ఆనంద్ సి చంద్రన్ మాట్లాడుతూ రౌడీ ఫ్యామిలీ అందరికీ హాయ్. మీకు రౌడీ జనార్ధన టైటిల్ గ్లింప్స్ నచ్చిందని నమ్ముతున్నాను. డైరెక్టర్ రవికిరణ్ కోలా మాట్లా డుతూ మీ అందరి లాగే నేను కూడా విజయ్ దేవరకొండ అభిమానిని. నేను అభిమానించే కీర్తి సురేష్, రాజు గారు వంటి వారితో కలిసి ఈ సినిమా చేస్తున్నాను. రౌడీ జనార్ధన టైటిల్ మీకు నచ్చిందని అనుకుంటున్నా.. అన్నారు.ప్రొడ్యూసర్ దిల్ రాజు మాట్లాడుతూ రౌడీ జనార్ధన టైటిల్ గ్లింప్స్ మీకు చూపించేం దుకు రవి కిరణ్ కొద్ది రోజులుగా తన టీమ్‌తో వర్క్ చేస్తూ వచ్చాడు. మూడు రోజుల క్రితం ఈ సినిమాను ఎలా చూపించబోతున్నాం అనేది చిన్న స్టోరీ రివీల్ చేశాడు. విజయ్ దేవరకొండ డిఫరెంట్ డిఫరెంట్ మూవీస్ చేస్తూ వచ్చాడు కానీ తొలిసారిగా ఈ మూవీలో ఆంధ్రలోని ఈస్ట్ గోదావరి యాసలో మాట్లాడిస్తున్నాం. విజయ్ ఈస్ట్ గోదావరి యాసలో మాట్లాడటం ఈ స్టోరీ విన్నప్పుడు నాకు యూనిక్‌గా అనిపించింది.

## 'వృషభ' ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేస్తుంది



ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ బన్నీవాస్ మలయాళ స్టార్ హీరో మోహన్ లాల్ నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ 'వృషభ'. ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని ఈ నెల 25న గీతా ఫిలిం డిస్ట్రిబ్యూషన్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొ స్తోంది. 'వృషభ' ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేస్తుంది 'వృషభ' చిత్రాన్ని కన్నెక్ట్ మీడియా, బాలాజీ టెలిఫిల్మ్స్, అభిషేక్ ఎస్ వ్యాస్ స్టూడియోస్ బ్యానర్లపై శోభాకపూర్, ఏక్తా ఆర్ కపూర్, సి.కె. పద్మ కుమార్, వరుణ్ మాథుర్, సౌరభ్ మిశ్రా, అభిషేక్ ఎస్ వ్యాస్, ప్రవీర్ సింగ్, విశాల్ గుర్నాని, జూహిపరేఖ్ మెహతా నిర్మిస్తున్నారు. విమల్ లహోటి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న 'వృషభ' సినిమాను దర్శకుడు నందకిషోర్ మలయాళం, తెలుగులో రూపొందించారు. ఈ రోజు ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ కార్య క్రమంలోనటుడు బలగం సంజయ్ మాట్లాడుతూ ఏడాది కిందట 'వృషభ' సినిమా షూటింగ్ చేశాం. షూటింగ్ మొత్తం ముంబైలో జరిగింది. మోహన్ లాల్ గారితో కలిసి నటించడం మర్చిపోలేను. నటుడు అలీ మాట్లాడుతూ ఈ చిత్ర దర్శకుడు నందకిషోర్ కన్నడలో చేసిన ప్రతి సినిమా హిట్టే. పొగరు, కరెంట్ తీగ వంటి చిత్రాలు ఆయనవే. ఈ సినిమాను ఎంతో కష్టపడి నందకిషోర్ రూపొందించారు. హీరో సమర్జిత్ లంకేష్ మాట్లాడుతూ 'వృషభ' బిగ్గెస్ట్ యాక్షన్ ఫిలిం. అలాగే లవ్, ఫాదర్ సన్ మధ్య ఎమోషన్ కూడా చాలా ఉంటుంది. మోహన్ లాల్ గారితో నటించేప్పుడు మొదట భయం వేసింది. ఆయనే నన్ను ఎంకరేజ్ చేసి నటించేలా చేశారు.

## 'ఆర్‌కె దీక్ష' చిత్ర నూతన పోస్టర్ లాంచ్



ఆర్ కె ఫిలిమ్స్, సిగ్ధ క్రియేషన్స్ బ్యానర్‌లో డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ నిర్మాణ దర్శకత్వంలో బిఎస్ రెడ్డి సమర్పణలో ఢీ జోడి ఫేమ్ అక్స ఖాన్, అలేఖ్య రెడ్డి హీరోయిన్స్‌గా, కిరణ్ హీరోగా నటిస్తూ ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం శిరీ దీక్ష. తులసి, అనూష,కీర్తన, ప్రవల్లిక, రోహిత్ శర్మ కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రానికి రాజ్ కిరణ్ సంగీతం అందించగా మేఘన శ్రీను ఎడిటర్ గా పనిచేశారు. విడుదల దగ్గర పడుతున్న సందర్భంగా చిత్ర ప్రముఖుల చేతుల మీదగా ఈ చిత్ర నూతన పోస్టర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు చిత్ర నిర్మాత మండలి సెక్రటరీ తుమ్మల ప్రసన్నకుమార్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దర్శక నిర్మాత పితాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికి ధన్యవాదాలు సమర్పకులు డి.ఎస్.రెడ్డి మాట్లాడుతూ... ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ నమస్కారం. దీక్ష అనే చిత్రంలో నటీనటులు ఎంతో ఉత్సాహంగా నటించి సినిమాలో చేశారు.నటుడు కిరణ్ మాట్లాడుతూ... వేదికను అలంకరించిన అందరికీ నా నమస్కారం. దీక్ష చిత్రంలో హీరోగా నటించినందుకు గర్వంగా ఉంది. ఎన్నో విషయాలలో బిజీగా ఉండే రామకృష్ణ గారు అన్ని బాధ్యతలు నిర్వహిస్తూ ఈ సినిమా చేయడం గొప్ప విషయం. నటి అక్సా ఖాన్ మాట్లాడుతూ... అందరికి నమస్కారం. ఈరోజు మా దీక్ష చిత్ర పోస్టర్ లాంచ్ విడుదలకు వచ్చిన అందరికీ ధన్యవాదాలు.

## ఎక్స్‌పీరియన్ ఇచ్చే సినిమా 'ఈషా'



ఇటీవల లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి లాంటి సూపర్‌హిట్ కల్ట్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటి ద్వయం తాజాగా 'ఈషా' పేరుతో ఓహారర్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుక రాబోతున్నారు. శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ఈ నెల25న చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో అఖిల్‌రాజ్ విలేకరులతో మాట్లాడారు.ఆ విశేషాలివి.

**రాజు వెడ్స్ రాంబాయి సక్సెస్ తరువాత కొంత గ్యాప్ లోనే ఈషా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు?**

అనుకోకుండా ఈసినిమా విడుదల డేట్ కుదిరింది. రాజు వెడ్స్ రాంబాయి కంటే ముందు ఒప్పుకున్న సినిమా ఇది. అడిషన్ ఇచ్చి సెలెక్ట్ అయిన సినిమా ఇది. దర్శకుడు శ్రీనివాస్ మన్నె దర్శకుడు ఈషా' శ్రీనివాస్ రాగా గారు నన్నుఎంపిక చేసుకున్నారు. ప్రేక్షకులు ఈ సినిమా ను కూడా ఆదరిస్తారని నమ్మకం ఉంది.

**ఈషా కథ వినగానే మీకు ఎలా అనిపించింది?**

ఈ కథ చెప్పగానే ఎంతో షాకింగ్‌గా అనిపించింది. నేను ఎంతో ఎంగేజ్ అయ్యాను.

**కథ వినగానే మీరు ఉలిక్కిపడ్డారా?**

కథ చెప్పినప్పుడు నేను కూడా ఉలిక్కి పడ్డాను.

**ఈ సినిమాలో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

వినయ్ అనే పాత్రను చేస్తున్నాను. నలుగురు చిన్నప్పటి స్నేహితుల్లో నేను ఒకర్ని. త్రిగుణ్, సిరి, హెబ్బా పటేల్, మైమ్ మధు వంటి మంచి నటులతో తో కలిసి నటించడం సంతోషంగా ఉంది.

**దర్శకుడు శ్రీనివాస్ మన్నె గురించి?**

సినిమా పట్ల కన్విక్షన్, క్లారిటి ఉన్న దర్శకుడు. థ్రిలింగ్ ఎలిమెంట్స్ విషయంలో ఆయన చాలా స్ట్రాంగ్. ఇది తప్పకుండా విజయవంతం అవుతుందని అనుకుంటున్నాను.

## డైమండ్ డెకాయిట్ మూవీ టీజర్ రిలీజ్



హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్ లో సినీ ప్రముకుల సమక్షంలో విన్నుత్నం గా హీరో పార్ధ గోపాల్ మరియు హీరోయిన్ మేఘన టీజర్ ని ప్రేక్షకులు మరియు పాత్రికేయ మిత్రుల కరత్వాలా ధ్వనుల మధ్య మూవీ టీజర్ ని రిలీజ్ చేసారు ముందుగా హీరో పార్ధ గోపాల్ మాట్లాడుతూ నేను మా డైరెక్టర్ సూర్యజి యాదవ్ గారు గత మూడు సంవత్సరాలనుండి జర్నీ చేస్తూ చాలా ఒడి దుడుకులు ఎదుర్కొని ఇ చిత్రాన్ని తెర కేక్కించ్చినాము ఈరోజు మీ అందరి సమక్షంలో టీజర్ రిలీజ్ చేయటం చాలా ఆనందంగా వుంది, డైమండ్ డెకాయిట్ ఒక ఫ్యామిలీ ఎమోషనల్ రివంజ్ డ్రామా 2026 ఫిబ్రవరి లో ప్రేక్షకులు ముందుకు తీసుకువస్తున్నాం హీరోయిన్ మేఘన మాట్లాడుతూ ఇ సినిమాని చాలా కష్ట పడి పనిచేసాము ముఖ్యంగా మా డైరెక్టర్ గారు మరియు హీరో ప్రొడ్యూసర్ గా చేసిన పార్ధ గోపాల్ గారు అందరం కష్ట పడి పనిచేసాము మీ అందరి సపోర్ట్ కావాలి థాంక్ యు. మ్యూజిక్ డైరెక్టర్ పెద్దపల్లి రోహిత్ మాట్లాడుతూ ఇ మధ్య చిన్న సినిమాలు బాగా ఆడుతున్నాయి ఇ సినిమా కూడా అదే కోవలోకి వస్తుంది అని ఆశిస్తున్నాను డైరెక్టర్ సూర్య జి యాదవ్ గారు మాట్లాడుతూ ఇ సినిమా అంత కడప జిల్లాలో అరవై లొకేషన్స్ లో చాలా వ్యయ ప్రయాసలు పడి మా హీరో మరియు ప్రొడ్యూసర్ పార్ధ గోపాల్ గారు ఎక్కడ రాజి పడకుండా నిర్మించి నటించారు

## వంతెన ప్రతిపాదనలతో కొండలక్ష్మీపురం గ్రామస్థుల్లో కొనసాగుతున్న ఉత్కంఠ



గరివిడి, డిసెంబర్ 23, ప్రభాతవార్త
మండలంలోని కొండలక్ష్మీ ్మపురం గ్రామ రైల్వే క్రాసింగ్ వద్ద రైల్వే పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అనుమతులు మంజూరైన నేపథ్యం లో ఆ గ్రామ వాసుల్లో ఉత్కంఠ నెలకొంది. తమ పంట పొలాలు పోతాయని కొందరు, తమ ఇళ్ళు కోల్పోవలసి వస్తుం దని మరికొందరు. తమ జిరాయితీ భూమి నష్ట పోవాల్సి న పరిస్థితి ఉత్పన్నమవుతుందని ఇంకొందరు ఆందోళన చెందుతున్నారు. బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన నోటిఫికేషన్ ఏ విధంగా రైల్వే శాఖ నుండి వస్తుందోనని ఆ గ్రామ ప్రజానీకంలో ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం ఉన్న కొండ లక్ష్మీ ్మ పురం రైల్వే లెవెల్ క్రాసింగ్ వద్ద బ్రిడ్జి కడితే 17 ఇళ్ళు తొలగించాల్సి వస్తుందని అధికారులు అంచనా వేశారు. తమ పంట పొలాలకు నష్టం కలగ కుండా వంతెన నిర్మించా లని కొందరు రైతులు, తమ జిరాయితీ భూమి వద్ద వంతెన నిర్మించ వద్దని మరికొందరు విన్నవిస్తూ ఉన్నారు. ఒకే గ్రామం మూడు గ్రూపుల వారు వేర్వేరుగా చీపురుపల్లి శాసనసభ్యుడు కిమిడి కళా వెంకట రావు, గరివిడి తహశీల్దార్ చింత బంగార్రాజు తదితర అధికారులకి వినతి పత్రాలు అందిస్తూ ఉన్నారు. చివరిగా రైల్వే అధికారులు మూడు ప్రాంతాల్లో ఎక్కడ బ్రిడ్జి నిర్మిస్తారో నని గ్రామస్థుల్లో నెలకొన్న ఉత్కంఠ కు రైల్వే శాఖ నుండి వచ్చే నోటిఫికేషన్‌తో తెర పడే అవకాశం ఉంది.

## కొండపాలెం పంచాయతీలో చురుకుగా పారిశుధ్య పనులు నిర్వహణ



గరివిడి, డిసెంబర్ 23, ప్రభాతవార్త
కొండపాలెం(గరివిడి) మేజర్ పంచాయతీ పరిధిలో గల అన్ని కాలనీల్లో పంచాయతీ కార్యనిర్వహణాధికారి వేణుగోపాల్ ఆధ్వర్యంలో చురుకుగా పారిశుధ్య పనులు నిర్వహణ చేపట్టారు. స్పెషల్ డ్రైవ్‌గా నిర్వహించిన పనులతో పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.గత కొద్దిరోజులుగా నిలిచిన పనులు నిర్వహణతో పారిశుధ్యం కొంత మేరకు మెరుగైందని చెప్పవచ్చు. కాలువల్లో పేరుకు పోయిన మురుగు తొలగింపు, చెత్త నిర్మూలన చేపట్టి పంచాయతీ ప్రజానీకంకి కొంతమేరకు ఆహ్లాదకర వాతావరణం కల్పించడం పట్ల అధికారులకి కృతజ్ఞతలు తెలిపారు.

## మొయిద ఉన్నత పాఠశాలను సందర్శించిన డీఈవో మాణిక్యం నాయుడు



నెల్లిమర్ల, డిసెంబర్ 23, ప్రభాతవార్త
మండలంలోని మొయిద ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి యు.మాణిక్యం నాయుడు మంగళవారం ఆకస్మికంగా సంద ర్శించారు. ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థుల విద్యా ప్రమా ణ స్థాయిని పరీక్షి ంచారు. ప్రధానంగా పదవ తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రణాళికను ఎలా అమలు చేస్తున్నారనే విషయంపై ప్రత్యేక దృష్టి సారించారు.ప్రత్యేక తరగతుల నిర్వహణపై విద్యార్థులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. పదో తరగతి పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలని, అందుకు ఉపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు బేతా మహాలక్షి ్మ, సహోపాధ్యాయులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలకి దూరంగా ఉండాలి

గరివిడి డిసెంబర్ 23, ప్రభాతవార్త
బాల్య వివాహాలదూరంగా ఉండాలని,తల్లిదండ్రులు తమ పిల్లలకు వివాహ వయస్సు వచ్చిన తరువాతే పెళ్లికి సన్నద్ధం చేయాలని గరివిడి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఆరుద్ర అన్నారు. వంద రోజుల బాల్య వివాహాల ముక్తా భారత్ ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని బొండపల్లి ఉన్నత పాఠశాలలో బాల్య వివాహా లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు వలన శారీరక రుగ్మతలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఐసిడిఎస్ సూపర్ వైజర్ మల్లాజ్యోష్యుల జ్యోతి,పాఠశాల హెచ్ ఎం.హాలీ మునీషా అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



## జరజాపుపేట హైస్కూల్‌లో ఘనంగా గణిత దినోత్సవం

నెల్లిమర్ల, డిసెంబర్ 23, ప్రభాతవార్త
విద్యార్థుల గణిత ప్రదర్శనలకు 'గోల్డ్ మెడల్స్'తో సత్కారం నగర పంచాయతీ పరిధిలోని జర జాపుపేట ఉన్నత పాఠశాలలో గణిత మేధావి శ్రీనివాస రామాను జన్ జయంతిని పురస్కరించుకుని 138వ జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు కామేశ్వరి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయులు శివుకు బంగార య్య, రమణల ఆధ్వర్యంలో విద్యార్థులకు గణితంపై ఆసక్తిని పెంచేలా పలు పోటీలను నిర్వహించారు. తరగతుల వారీగా ఖిమ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌ఖి క్విజ్ పోటీలు నిర్వహించారు.పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు హెచ్.ఎం. కామేశ్వరి చేతుల మీదుగా గోల్డ్ మెడల్స్, ట్రైలు, ప్రశంసా పత్రాలు, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## అనాథ బాలికలకు వికె ట్రస్ట్ .. కోగ్న ఫైనాన్స్ సైకిల్స్ అందజేత

రామభద్రపురం, డిసెంబర్ 23, ప్రభాతవార్త
మంగళవారం స్థానిక రామభద్రపురం జడ్పీ పాఠశాలలో హెచ్ఎం గోపాలనాయుడు అధ్యక్షతన వికె ఫ్యామిలీ ఫౌండేషన్, రాజస్థాన్‌కు చెందిన కోగ్న ఫైనాన్స్ సహకారంతో విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలకు చెందిన అమ్మా నాన్న లేని బాలికలకు 35 సైకిల్స్ హెచ్ఎం గోపాలనాయుడు, ముఖ్య అతిథులు ఎంఈఓలు తిరుమల ప్రసాద్,పెంటయ్య,విశ్రాంత హెచ్ఎం డా.భాస్కరరావు చేతుల మీదుగా అందించడం జరిగింది.ఈ సందర్భంగా వికె ఫ్యామిలీ ఫౌండేషన్ ప్రతినిధి కొల్లి ఈశ్వరరావు మాట్లాడుతూ బాలికా విద్యను ప్రోత్సాహించడంలో భాగంగా అమెరికాలోని డల్లాస్ కు చెందిన రెల్లా శ్రీనివాస్ వికె ఫౌండేషన్ ద్వారా 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న అమ్మా నాన్న లేని అనాథ బాలికల విద్యకు ఆర్థికంగా తోడ్పడంతో పాటు ఉన్నత చదువులకు దూరం కాకూడదనే ఉద్దేశంతో సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి సిద్ధమైందని ఇంతవరకు ఈ రెండేళ్లలో శ్రీకాకుళం, విజయనగరం పార్వతీపురం మన్యం జిల్లాలో 850 సైకిళ్ళు అందించగా 150 మంది బాలికలకు నెలకు వేయి చొప్పున డిగ్రీ పూర్తి అయ్యేవరకు ఉపకారవేతనం అందించడం జరుగుతుందని 35 సైకిళ్ళ రాజస్థాన్‌కు చెందిన కోగ్న ఫైనాన్షియల్ వికె ఫౌండేషన్ సహకారంతో అందించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు కిలపర్తి దాలినాయుడు, శంకరరావు, శాంతి, కళావతి, రామారావు పిటిఐ సురేష్,2 జిల్లాల్లోని వివిధ పాఠశాలల లబ్ధిదారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సోషల్ స్టడీ మెటీరియల్ అందజేత.. సోషల్ టీచర్ "పైడితల్లి"ని ప్రశంసించిన డిప్యూటీ డీఈఓ



గజపతినగరం, డిసెంబర్ 23 (ప్రభాతవార్త)
స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న అద్దూరి పైడితల్లి తన సొంత ఖర్చులతో పదోతరగతి విద్యార్థినిల కోసం తయారుచేసిన స్టడీ మెటీరియల్ బొబ్బిలి డివిజన్ డిప్యూటీ డీఈఓ కె.మోహన్ రావు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. విద్యార్థినిలకు ఉపయోగ పడే విధంగా తయారుచేసిన ఈ స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయు క్తం కాగల దని డిప్యూటీ డీఈఓ కె.మోహన్ రావు అన్నారు. ఒక్కొక్క విద్యార్థికి బుక్లెట్ రూపంలో తయారుచేసి మెటీరియల్ అందజేసిన సోషల్ టీచర్ పైడితల్లిని ప్రశంసించారు. ఎంఈఓ2 బి. సాయిప్రకాష్, ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.రమేష్‌కుమార్, సోషల్ టీచర్లు అద్దూరి పైడితల్లి, మంగాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తాం..

కురుపాం డిసెంబర్ 23 ప్రభాతవార్త
ప్రజా సంక్షేమమే లక్ష ్యంగా సమన్వయంతో పనిచేస్తామని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అరకు పార్లమెంట్ అధ్యక్షురాలు ముఖోర తేజావతి అన్నారు. మంగళవారం ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా ఈ క్యాంప్ కార్యాలయంలో కలిసిన అరకుపార్లమెంట్ అధ్యక్షురాలు మోఖోర తేజోవతి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కురుపాం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, భవిష్యత్ కార్యాచరణ పై ఇరువురు నేతలు సానుకూలంగా చర్చించారు. ప్రజా సంక్షేమమే లక్ష ్యంగా సమన్వయంతో కలిసి పనిచేయాలన్న సంకల్పాన్ని వారు ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. ప్రాంత అభివృద్ధికి అవసరమైన అంశాలపై పరస్పర సహకారంతో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నారు. ఆమెతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పదిమందికి మెమోలు జారీ

బొండపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త
వాట్సాప్ ఈ గవర్నెన్స్ సర్వే వేయడంలో నిర్లక్ష ్యంగా వ్యవహరించిన పదిమందికి మెమోలు జారీ చేసినట్టు డిప్యూటీ ఎంపీడీవో జి జనార్దన్ రావు తెలిపారు. సర్వేను సమర్థవంతంగా నిర్వహించని వక్తులకు సదర్ ఉద్యోగులకు మెమోలు జారీచేసి ఉన్నతాధికారులకు నివేదించడం జరుగుతుందన్నారు.

## రైతే దేశానికి వెన్నెము .. డాక్టర్ జగన్ మోహన్

పార్వతీపురం, డిసెంబర్23, ప్రభాతవార్త:
జాతీయ రైతు దినోత్సవం సందర్భంగాగ్రామాలు, కొటు రైతులను జిల్లా ఎన్.సి.డి అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు మంగళవారం దుర్గాపురంలలో సత్కరించారు. పి.ఆర్.ఎన్ వలస గ్రామంలో రైతులను సత్కరించి వారితో మమేకమై ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన

## వైసీపీనుండి టీడీపీలోకి 20 కుటుంబాలు చేరుక



దత్తిరాజేరు డిసెంబర్ 23 ప్రభాత వార్త
మండలంలోని శికారుగంజి పంచాయతీలో వైసిపినుండి టీడీపీ పార్టీలోకి 20 కుటుంబాలు చేరారు గ్రామ టిడిపి నాయకుడు చెల్లూరి సత్యారావు సమక్షంలో పార్టీలోకి చేరామన్నారు చేరిన వారికి మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్ క్లస్టర్ ఇంచార్జ్ బోడ సింగి సత్తిబాబుపార్టీలో చేరిన 20 మందికి మంగళవారం కండువాలు వేసి ఆహ్వానించారు పార్టీలోకి చేరిన కుటుంబాలు అయినా పోతల శ్రీను పోతల రవి నేరేడుబిల్లీ శ్రీను నేరడబిల్లి పైడితల్లి అప్పికొండ సురేష్ బెజ్జపల్లి నాగరాజు శ్రీను ఈశ్వరరావు రాయల తిరపతి గంటా శ్రీను రాజు తదితరులు పార్టీలోకీ చేరారు అన్నారు వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వపాలన నచ్చక కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు పరిపాలన బాగుందని నమ్మకంతోరాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ యువకుడు విద్యావేత్త ప్రజలు కష్టసుఖాలు తెలిసిన వ్యక్తి కనుక అందరికీ న్యాయం జరుగుతుందని నమ్మకంతో పార్టీలో చేరడం జరిగిందన్నారు.

## అలుగోలులో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహణ



నెల్లిమర్ల, డిసెంబర్ 23 ప్రభాత వార్త
మండలంలోని అలుగోలులో మంగళవారం రైతులకు పూర్వ అభ్యాస గుర్తింపు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వనరుల కేంద్రం సమన్వయకర్త కే.భారతి జీవన ఎరువులు వాడకం, సేంద్రీయ వ్యవసాయం, బయో పెస్టిసైడ్, భూసారం పెంపుదల, ప్రభుత్వ లక్ష్యాలు గురించి వివరించారు. ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ డాక్టర్ కె. లక్ష ్మణరావు మొక్కజొన్న పంట లో కలుపు నివారణ, సమగ్ర పంటల సాగుకు సస్యరక్షణ, నానో యూరియా నానో డి ఎ పి ఆవశ్యకత గురించి వివరించారు. గాజులరేగ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ తేజేశ్వరరావు మహిళా సాధికారత, వ్యవస్నాయలో మహిళల భాగస్వామ్యం , మహిళల పాత్ర , మామిడి పంటలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు,సమీకృత వ్యవసాయ విధానాలు, పాడి పంట అవశ్యకత గురించి వివరించారు. వ్యవసాయ అధికారులు .నిర్మల,.పి.శ్రీలక్షి ్మ, ,గ్రామ వ్యవసాయ సహాయకులు ,,గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## మారక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి




కురుపాం,డిసెంబర్23ప్రభాతవార్త
మారకద్రవ్యాలు వినియోగించడం వలన అనేక అనర్ధాలు వస్తాయని ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ బి రాజశేఖర్ అన్నారు. మంగళవారం కురుప్నా ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరం సీతంపేటలో నిర్వహించారు .కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాల వినియోగము వలన వచ్చే అనర్థాలను గూర్చి ఎక్సైజ్ ఎస్సై బి రాజశేఖర్ వివరించారు. మాదక ద్రవ్యాలు వినియోగించడం వలన మానసికంగా శారీరకంగా, సామాజికంగా నష్టం కలుగుతుందని కావున యువత వాటికి దూరంగా ఉండాలని చదువుపై శ్రద్ధ పెట్టి బంగారు భవిష్యత్తుకు బాట వేయాలని కోరారు. ప్రిన్సిపాల్ ఎం కుమార్ స్వామి మాట్లాడుతూ నల్లమందు గంజాయి వంటి మాదకద్రవ్యలు తీసుకోవడం వలన కుంగుబాటు మానసిక అనారోగ్యం కుంగుబాటుకు గురవుతార న్నిన్నారు.అదేవిధంగా దౌర్జన్య స్వభావము ఉద్రేకత కలుగుతుందని విచక్షణ కోల్పోతారని కావున యువత మార్గ ద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు. అనంతరం గ్రామంలో డ్రగ్స్ వినియోగం వల్ల వచ్చే నష్టాలపై గ్రామస్తులకు చైతన్యం కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం రమేష్ కుమార్ కళాశాల సిబ్బంది,కురుపాం ఎక్సైజ్ సిబ్బంది, జాతీయ సేవా పథకం వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రత్యేక శ్రద్ధతోనే సతశాతం ఫలితాలు.. ఎంఈఓ విజయ్‌కుమార్



చీపురుపల్లి డిసెంబర్ 23 ప్రభాతవార్త
10వ తరగతి విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నప్పుడే శత శాతం ఫలితాలను సాధించగలమని చీపురు పల్లి మండల విద్యాశాఖ అధికారి 2 ఆర్ విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం చీపురుపల్లి మండలంలోని రామలింగా పురం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యాబోధనలతో పాటు ఇంటిదగ్గర తల్లిదండ్రులు కూడా 10వ తరగతి విద్యార్థుల పట్ల శ్రద్ధ కనబరచాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రుల లక్ష ్యం శత శాతం ఫలితాలు సాధనేనని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుకలు



పార్వతీపురం, డిసెంబర్23, ప్రభాతవార్త :
నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర క్రిస్మస్, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రెండు రోజులు ముందే సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ముందుగా క్రైస్తవ మత పెద్దలు వేదికపై ప్రత్యేక ప్రార్థనలు చేసి ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు, ప్రజలకు ఆశీర్వచనాలు అందజేశారు. భార్య కేకును కట్ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమినాయకులు, ప్రజలుతో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం మరిచిపోలేని అనుభూతి అన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు మేలు జరగాలని రాష్ట్రం అభివృద్ధి చెందాలని దైవజనులందరూ ప్రార్థన చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మహిళలకు ఎమ్మెల్యే సతీమణి బోనెల అనూష చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. అధికారులకు, కూటమి నాయకులకు, అభిమానుల కు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం భోజన కార్యక్రమం నిర్వహించారు.

## పెద్దవలసను పంచాయతీ చెయ్యాలి : గిరిజనులు డిమాండ్



సాలూరు డిశంబర్ 23 ప్రభాతవార్త
సాలూరు మండలంలో ఉన్న పెద్దవలసను పంచాయతీగా ఏర్పాటు చేయాలని గిరిజన సంఘం ఏపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద గిరిజనులు నిరసన చేపట్టి వినతిపత్రం అందించారు. నాయకులు మరి శ్రీను, చినబాబు మాట్లాడుతు నార్లవలస పంచాయతీ పరిధిలో ఉన్న పెద్దవలస, మూలవలస, భర్నికివలస బొడ్డపాడు పలు గ్రామాలను కలిపి పెద్దవలసను పంచాయతీగా చేయాలని కోరా రు.అలాగే ఆ గ్రామల గిరిజనులు కేంద్రానికి పనుల నిమిత్తం వెళ్లడానికి 10 కిలోమీటర్లు పైగా వెళ్లవలసి వస్తుందని స్పష్టం చేసారు. గతంలో పంచాయతీ ఏర్పాటుకు తీర్మానం చేసిన పెద్దవలస ఇంతవరకు పంచాయతీగా ఏర్పాటు కాలేదని ఆరోపించారు. ఇప్పటికైనా పంచాయతీ ఏర్పాటు వేగవంతం చేయాలని లేనియెడల ఆందోళన పోరాటం ఉదృతం చేస్తామని హెచ్చరించారు. అప్పలస్వామి, గాసి,ఇందు, రాము, బంగార్రాజు గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి చట్టానికి తూట్లు పొడవద్దు



బొండపల్లి, డిశంబర్ 23 ప్రభాతవార్త
పోరాడి సాధించుకున్న ఉపాధి చట్టానికి తూట్లు పొడ వద్దని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి పురం అప్పారావు డిమాండ్ చేశారు. మండలంలోని రై న్ద్రం గ్రామంలో ఉపాధి వేతదారుల వద్దకు వెళ్లి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడు తున్న ఉపాధి వ్యతిరేక చట్టాలను కూలీలకు వివరించారు. గాంధీజీ పేరును తొలగించి వికసిద్భారత్ జి రాంజీ పేరుతో పథకాన్ని కొనసాగించి ఉన్న జాబ్ కార్డులను తొలగించడంతో పాటు కొత్తవారికి పనులు చేసుకునే అవకాశం లేకుండా చేయాలనే ఉద్దేశంతో విధానాలను మార్చడం జరిగిందన్నారు. వేతన దారుల బకాయిలను తక్షణమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. చట్టాన్ని కాపాడుకోవాల్సి న బాధ్యత అందరి పైన ఉందన్నారు.

## ఈవిఎం గోదామును తనిఖీ చేసిన కలెక్టర్ రాంసుందర్ రెడ్డి

నెల్లిమర్ల, డిసెంబర్ 23 ప్రభాతవార్త
స్థానిక ఈవిఎం గోదామును జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. గోదాము షట్టర్లకు వేసిన సీళ్లను, తాళాలను తెరిపించి లోపలి గదులను, ఈవీఎం పెట్టెలను పరిశీలించారు. పోలీసు బందోబస్తుపై సమీక్షి ంచారు. సిసి కెమేరాల ద్వారా చుట్టుప్రక్కల పరిస్తితులను పరిశీలించారు. అంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులను, పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డిఆర్వో ఇ.మురళి, ఆర్‌డిఓ డి.కీర్తి, నెల్లిమర్ల తాహసీల్దార్ శ్రీకాంత్, కలెక్టరేట్ ఇంచార్జి ఎన్నికల సూపరింటిండెంట్ ప్రసాదరావు, ఇతర రెవెన్యూ అధికారులు, సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు పి.లక్షీ ్మవరప్రసాదరావు, సముద్రపు రామారావు, రేగాన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ విజయ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం



లక్క వరపు కోట డిసెంబర్ 23 (ప్రభాతవార్త)
మండలం లోని కొట్యాడ గ్రామం లో నూతనంగా నిర్మించిన శ్రీ విజయ వెంకటేశ్వర స్వామి ఆలయం లోడిసెంబర్ 30 మంగళవారం వైకుంఠ ఏకాదశి పార్వదినం సందర్భంగా ఉదయం 6:00 గంటల నుండి ఉత్తర ద్వారా దర్శనం మరియు లక్ష పువ్వులతో లక్ష తులసి దళాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేయబడును అని ఆలయ ధర్మ కర్త కొట్యాడ మహేష్ తెలిపారు. అదే రోజు మధ్యాహ్నం 12 గంటల నుండి ప్రసాద వితరణ (అన్న సమారాధన) కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ పూజ కార్యక్రమంకి పువ్వులను వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి సత్యన్నారాయణ అందజేస్తున్నారు అని ధర్మ కర్త మహేష్ సర్పంచ్ కొట్యాడ దేవిలు తెలిపారు

## సంక్రాంతికి ఎటువంటి అనుమతులు లేవు



భోగాపురం ప్రభాతవార్త

## బాల్య వివాహా రహిత ఆంధ్రప్రదేశ్

### బాల్య వివాహా నిర్మూలనకు 100 రోజుల జాతీయ ప్రచార కార్యక్రమం అంగన్వాడీలకు 5జి స్మార్ట్ ఫోన్‌ల పంపిణీ ..కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



లక్కవరపుకోట డిసెంబర్ 23 (ప్రభాతవార్త):
బాల్య వివాహాల రహిత సమాజ నిర్మాణం కోసం ప్రభు త్వం 100 రోజుల ప్రత్యేక ప్రచార కార్యక్రమం అమలు చేస్తుంది అని బాల్య వివాహం చేసి కన్న బిడ్డల ఆరోగ్యం తో చలగాటం ఆడొద్దు అని ఎమ్మెల్యే తల్లి దండ్రులకు హితవు పలికారు మంగళవారం వియ్యంపేట ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో పనిచేస్తున్న 236 మంది అంగన్వాడీ సిబ్బందికి ఎస్.కోట శాసన సభ్యురాలు కోళ్ల లలిత కుమారి 5జీ స్మార్ట్‌ఫోన్‌లు ఎల్ కోట ఎంపీడీఓ కార్యాలయం లో పంపిణీ చేశారు అలాగే మిని అంగన్వాడీ కార్యకర్త నుండీ మెయిన్ అంగన్వాడీ కార్యకర్తగా ఉన్నతీకరణ పొందిన ఎమ్మెల్యే నియామక పత్రాలు అందజేశారు కొత్తవలస, వేపాడ, ఎల్.కోట మండలాల్లో గల అంగన్వాడీ సిబ్బంది 236 మందికి స్మార్ట్‌ఫోన్‌లు అందజేశారు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, ఏఎంసీ ఛైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు,పీఏసీఎస్ చైర్మన్ కోళ్ల వెంకటరమణ (శ్రీను), ఎంపీపీ గేదెల శ్రీను,తహసీల్దార్ రమేష్, ఎంఈఓ కూర్మారావ్,సర్పంచ్ కెర్రు పార్వతి, సీడీపీఓ ఆర్.ఉమాదేవి,ఏసీడీపీఓ బీ. లక్షి ్మ బాయ్ మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిలకం గ్రామపంచాయతీ పునర్విభజనపై గ్రామసభ తీర్మానం

### కురుపాం ఎమ్మెల్యేకి వినతి పత్రం ఇచ్చిన చిలకాం గ్రామ ప్రజలు..




గరుగుబిల్లి డిసెంబర్ 23 ప్రభాతవార్త
పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండలం చిలకం గ్రామపంచాయతీ పరిధిలోని చిలకం, దత్తివలస, కారివలస గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు గ్రామపంచాయతీ పునర్వి భజన అంశంపై గ్రామసభ నిర్వహించబడింది. ప్రస్తుతం చిలకం గ్రామపంచాయతీ పరిధిలో చిలకం, దత్తివలస, కారివలస గ్రామాలు ఉండగా, గ్రామపంచాయతీ కార్యాల యానికి దత్తివలస, కారివలస గ్రామాలు సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉండటంతో ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నట్లు గ్రామసభలో పేర్కొన్నారు. దత్తివలస, కారివలస గ్రామాలు కలిపి సుమారు 260 ఇళ్లు ఉండగా, జనాభా సుమారు 1048 మంది ఉన్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం చిలకం గ్రామాన్ని విడిగా చిలకం గ్రామపంచాయతీగా, దత్తివలస, కారివలస గ్రామాలను కలిపి నూతనంగా దత్తివలస గ్రామపం చాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామసభలో తీర్మానం ప్రతిపాదించబడింది. గ్రామసభకు హాజరైన సభ్యులు ఈ ప్రతిపాదనకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ తీర్మానం మేరకు మంగళవారం నాడు కురుపాం నియోజకవర్గ శాసనసభ్యులు !! ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరిని కలిసి గ్రామపంచాయతీ పునర్విభజనకు సంబంధించిన వినతి పత్రాన్ని చిలకాం గ్రామ పంచాయతీ ప్రజలు అందజేశారు.

## పాత విధానంలోనే ఉపాధి హామీ పథకం కొనసాగించాలి



కొమరాడ డిసెంబర్ 23ప్రభాతవార్త:
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ను గతంలో వలె కొనసాగించాలని రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో కొమరాడలో మంగళ వారం ర్యాలీ నిర్వహిం చారు. రైతు కూలీ సంఘం నాయకులు శ్రీను నాయుడు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంను నీరుగాచేందుకు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కొత్త విధానాన్ని తీసుకువస్తుందన్నారు. దీని ద్వారా కూలీలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు .తక్షణమే కేంద్ర ప్రభుత్వం నూతన విధానానికి స్వస్తి పలికి వేతన దారులకు రక్షణగా ఉన్న పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో కు వినతి పత్రం అందించారు. భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## రబీ"కి ప్రణాళికయుతంగా సిద్ధంకండి : జిల్లా వ్యవసాయ అధికారి రామారావు



గజపతినగరం, డిసెంబర్ 23 (ప్రభాతవార్త)
రాబోయే రబీ సిజన్ కు వ్యవసాయ అధికారులు ప్రణాళికయుతంగా సిద్ధం కావాలని జిల్లా వ్యవసాయ అధికారి వి.టి రామారావు అన్నారు. మంగళవారం గజపతినగరం రైతు సేవ కేంద్రంలో జిల్లా వ్యవసాయ అధికారి రామారావు వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రబీలో ఎరువులు సరఫరా,ఈ...పంట నమోదు,వ్యవసాయ యంత్ర పరిక రాలు సర్వే, రబీ పంటల సాగు వివరాలు, తదితర అంశాలపై సమీక్ష చేపట్టారు.సహాయ వ్యవసాయ సంచాలకులు నిర్మల జ్యోతి , గజపతినగరం సబ్ డివిజన్లోని గజపతినగరం దత్తి రాజేరు, బొండపల్లి, మెంటాడ మండలాల వ్యవసాయ అధికారులు, ఉధ్యాన వన శాఖ సహాయకులు, పాల్గొన్నారు.

## ఆలయాల హుండిల దొంగ అరెస్టు : సిఐ అప్పలనాయుడు



వేపాడ డిసెంబర్ 23, ప్రభాతవార్త
దేవాలయాల్లోని హుండీలో నగదును చోరీ చేసిన దొంగను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్టు శృంగవరపుకోట సిఐ అప్పలనాయుడు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. వేపాడ మండలం బానాది గ్రామంలో ఈ నెల 13న వినాయక, శివాలయం, ఆంజనేయ స్వామి, పరదేశమ్మ, మరిడిమాంబ అనే ఐదు ఆలయాల్లోని హుండీలో నగదు చోరీ జరి గిన విషయం పాఠకులకు తెలిసిందే. ఆ మేరకు పోలీసులకు వచ్చిన సమాచారంపై కృష్ణా రాయు డుపేట జంక్షన్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వల్లంపూడి పోలీస్ స్టేషన్ ఎస్ఐ సుదర్శన్ ఆధ్వర్యంలో చేపట్టిన దర్యాప్తులో పెందుర్తి గ్రామానికి చెందిన పెందుర్తి నాగరాజు అనే వ్యక్తిని పట్టుకున్నట్లు తెలిపారు. అతని వద్ద నుంచి ఆలయాల్లో అపహరించిన రూ.42,130 నగదును స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు అప్రమత్తంగా ఉండాలని, ఆలయాల ప్రాంగణంలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. గ్రామస్తుల సహకారంతోనే నేరాలను పూర్తిగా నియంత్రించగలమని, అనుమానా స్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## నేడు నిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం



కొమరాడ డిసెంబర్ 23 ప్రభాతవార్త
మండలంలో మాద్నలగి గ్రామంలో అనసూయమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో నేడు (బుధవారం) నెల్లిమర్ల మహారాజా వైద్య విజ్ఞాన సంస్థ వైద్యులు ద్వారా మెగా వైద్య శిబిరం, రక్త దాన శిబిరం నిర్వహించ నున్నట్లు నిమ్స్ హాస్పిటల్ పూర్వ విద్యార్థి డాక్టర్ సీతారాం పాత్రుడు (వంశి) తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని కురుపాం శాసనసభ్యులు ,ప్రభుత్వ విప్ జగదీశ్వరి సందర్శి స్తారని తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని సమీప ప్రాంత ప్రజలు ఉపయోగించు కోవలసినదిగా ఆయన కోరారు.రక్త దానం చేయడానికి ఆసక్తి కలవారు ముందుకు వచ్చి రక్తదానాన్ని చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## నూతన చట్టాన్ని రద్దు చేయాలి



మక్కువ డిసెంబర్ 23 ప్రభాతవార్త
కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన వి బి జి రాంజీ నూతన గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దుచేసి పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని మంగళ వారం ఎంపీడీవో ఆఫీసు వద్ద రైతు పులి సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం ఏపీవో ఈశ్వరమ్మ, డిప్యూటీ ఎంపీడీవో సూర్యనారాయణకి మెమోరాండం అందించారు జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు కూలి సంఘం నాయకుల మర్రి బుగిలమ్మ, ఎం ప్రసాద్, బొండపల్లి వెంకటి, సీతయ్య, తౌడు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో ముగ్గురికి జైలు శిక్ష

గజపతినగరం, డిసెంబర్ 23 (ప్రభాతవార్త)
డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ ముగ్గురికి మేజిస్ట్రేట్ జైలు శిక్ష విధించినట్లు ఎస్సై కే కిరణ్ కుమార్ నాయుడు తెలిపారు. ఆయన అందించిన వివరాలు ప్రకారం,గత రెండు రోజులుగా హైవే పై పోలీసులు చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో ముగ్గురు వ్యక్తులు పట్టుబడగా, వారికి పరీక్షలు నిర్వహించి కేసులు నమోదు చేశారు. అనంతరం కోర్టులో హాజరు పరిచారు. మూడు కేసుల్లో ముద్దాయిలైన లారీ డ్రైవర్ వకీల్ యాదవ్ కు 14 రోజులు, మోటార్ సైకిల్ డ్రైవర్ వడ్డీపల్లి యువరాజు, మరో మోటార్ సైకిల్ డ్రైవర్ లండ రామారావులకు వారం రోజులు పాటు జైలు శిక్ష విధిస్తూ గజపతినగరం మెజిస్ట్రేట్ తీర్పు చెప్పినట్లు పేర్కొన్నారు.

## విచ్చలవిడిగా సంచరిస్తున్న గోవులను గోశాలకు తరలింపు



రాజాం, డిసెంబర్ 23 (ప్రభాతవార్త) రాజాం మున్సిపాలిటీలో రహదారుల వెంబడి, మార్కెట్లో విచ్చలవిడిగా సంచరిస్తున్న గోవులను సింహాచలం గోశాలకు తరలిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఆకురాతి రామచంద్రరావు తెలిపారు. గతంలో రహదారుల వెంబడి విచ్చలవిడిగా తిరుగుతూ దడంతో ప్రయాణికులు స్థానికులు చాలా ఇబ్బందులు పడవలసి వచ్చింది. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి, పశువుల యజ మానులకు హెచ్చరించారు. ఈ విధంగా హెచ్చరించిన పిదప కొందరు పశువుల యజమానులు స్పందించి తమ పశువులను సంచరించకుండా జాగ్రత్త పడ్డారు. మిగతా పశువుల యజమానులు నిర్లక్ష్యం వహిస్తూ పశువులను పట్టించుకోకుండా వదిలేయడంతో వదిలిన ఆవులు పట్టు పడడంతో వాటిని గోశాలకు తరలించారు. కమిషనర్ మాట్లాడుతూ ఇక నుంచైనా పశువుల యజమానులు తమ పశువులను సంచరించకుండా చూసుకోవాలని సూచించారు. కమిషనర్‌తో పాటు పట్టణ సీఐ అశోక్ కుమార్, మున్సిపల్ సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## పిల్లల నడవడికలు తల్లిదండ్రులు గమనించాలి



కోటబొమ్మాళి, డిసెంబర్ 23 (ప్రభాతవార్త): తమ పిల్లల నడవడికలు ఉపాధ్యాయులతో పాటు తల్లి దండ్రులు కూడా గమనించాలని మానసిక వైద్యనిపుణులు డాక్టర్ సురేష్ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశమందిరంలో ఉపాధ్యాయులు, అంగన్వాడీ, వైద్యఆరోగ్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చిన్నారులపై లైంగిక దాడులు జరుగుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. నూటికి 95శాతం ఆడపిల్లలపైనే భౌతికంగా సెక్స్‌వల్‌గా, మెంటల్‌గా ప్రభావం పడుతుందన్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో పరిచయాలు పెరిగి భవిష్యత్‌లో జీవితం నాశనం చేసుకొనే దశకు వస్తున్నారని అన్నారు. 14, 15, 16 వయస్సులో ఉన్న పిల్లలకు ఏదో ఒక ఆశ చూపి కుర్రాలు లోబర్చుకోవడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారని వాటిని ఉపాధ్యాయులు గమనించాలని, విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలలకు పిలిపించి విషయాలను తెలియజేయాలని ఆయన కోరారు. ఇలాంటివి జరిగే సమయంలో ముందుగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు. అయితే తప్పు చేసిన వారికి శిక్ష పడితేనే మరో వ్యక్తి తప్పు చేయడానికి ముందుకు రాదని ఆయన తెలిపారు. అలాగే పోక్సో చట్టంపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవో నారాయణరావు, కొత్తపల్లి, తిలారు, నిమ్మాడ వైద్యాధికారులు డాక్టర్ వరుణ్, డాక్టర్ అమృత, డాక్టర్ సురేష్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి కెరీర్ ఎక్స్‌పో పోటీలకు ఎంపిక



కోటబొమ్మాళి, డిసెంబర్ 23 (ప్రభాతవార్త): శ్రీకాకుళం బాలుర డిగ్రీ కాలేజ్‌లో జరిగిన జిల్లా స్థాయి కెరీర్ ఎక్స్‌పో ఎగ్జిబిషన్ 2025లో కెరీర్ వృత్తుల ప్రదర్శన పోటీలో మండలం కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని వంగ హారిక జిల్లా ప్రథమ స్థానంలో నిలిచి త్వరలో విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పాల్గొనబోతుంది. అలాగే 2వ, 3వ బహుమతులు జ్ఞానశ్రీ, ప్రియాంకల జంట, అక్షయలు పొందారు. శ్రీకాకుళం జిల్లా విద్యా శాఖాధికారి ఏ.రవిబాబు మరియు సర్వ శిక్ష అభియాన్ ఏపీసీ సుధాకర్‌లు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. పిల్లలను తీర్చిదిద్దిన షణ్ముఖ మాస్టర్‌ను అభినందించారు. పిల్లలకు పాఠశాల ఇంచార్జి హెచ్ఎం జే.గోవిందరావు, తదితర ఉపాధ్యాయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## వెంకటేశ్వర కాలనీలో ఉత్సాహంతో 'జాతీయ రైతు దినోత్సవం'



రణస్థలం, డిసెంబర్ 23 (ప్రభాతవార్త): నేలను నమ్ముకుని పలు రకాల ప్రతికూల పరిస్థితులను కూడా తట్టుకుని క్రమిస్తూ పంటలు పండించి దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించే రైతన్నల కృషిని ప్రతి ఒక్కరూ గుర్తించాల్సిన అవసరం ఉందని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సీనియర్ ఏరియా మేనేజర్ పి.తవిటినాయుడు అన్నారు. రణస్థలం మండలంలోని వెంకటేశ్వర కాలనీ గ్రామంలో మంగళవారం భారతదేశపు రైతుల నేతగా గుర్తింపు పొందిన మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జయంతి సందర్భంగా 'జాతీయ రైతు దినోత్సవం' ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చౌదరి చరణ్ సింగ్ చేసిన అనేక ఉద్యమాల వల్ల జమీందారీ చట్టం రద్దయ్యి కౌలుదారీ చట్టం అమలులోకి వచ్చింది. రైతులకు బ్యాంక్ ఋణాలు అందించే విధానాన్ని ప్రవేశ పెట్టటంతో రైతుల గురించి, వ్యవసాయరంగం గురించి అంతగా ఆలోచించి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన చరణ్ సింగ్ సేవలకు గుర్తుగా ప్రభుత్వం చరణ్ సింగ్ జన్మదినోత్సవాన్ని జాతీయ రైతు దినోత్సవంగా ప్రకటించింది. ప్రస్తుత తరుణంలో యువత ఉద్యోగాల వేటకు పల్లెలు వదిలి పట్టణాలకు తరలి పోతున్నారని, వ్యవసాయాన్ని కూడా ఒక వృత్తిగా స్వీకరించే దిశగా యువత ఆలోచన చేయాలని ఆకాంక్షించారు. అభివృద్ధి పేరిట, వ్యాపారం పేరిట పంట భూములను విలాసవంతమైన జనావాసాలుగా మార్చడం వలన పంటలు పండే భూమి విస్తీర్ణం తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం గ్రామానికి చెందిన రైతు (శ్రామికుల మధ్య మిత్ర అభ్యుదయ రైతు ఆర్.సన్యాసిఅప్పుడు, జి.అప్పల నాయుడు, రైతుల చేతుల మీదగా కేక్ కట్ చేసి ప్రతి రైతు వ్యవసాయ కల్లాల్లో ఒక మొక్క ఆయనకు గుర్తుగా నాటారు. డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సమన్వయ కర్తలు ఎస్వీ నారాయణరావు, డి సూర్యనారాయ,పి.రమణ, గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.

## సముద్రంలో వేట చేస్తూ మత్స్యకారుడు మృతి




కవిటి, డిసెంబర్ 23 (ప్రభాతవార్త) మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన కర్రి విశ్వనాథం (34) అనే మత్స్యకారుడు సముద్రంలో చేపల వేటకు వెళ్లి మృతి చెందాడు. మంగళవారం తెల్లవారు జామున విశ్వనాథంతో పాటు మరో పన్నెండు మంది మత్స్యకారులు చేపల వేటకు సముద్రంలోకి వెళ్లారు. వలవేస్తున్న సమయంలో కలువగా బోటు నుంచి సముద్రంలో పడిపోయిన విశ్వనాథం, బోటు వెనుక భాగంలో ఉన్న ఫ్యాన్‌కు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ఘటన విషయం తెలిసిన తోటి మత్స్యకారులు మృతదేహాన్ని సముద్రం నుంచి బయటకు తీసుకువచ్చారు. మృతునికి భార్య ఈశ్వరి, ఇద్దరు కుమారులు ఉన్నారు. విశ్వనాథం మృతితో కొత్తపాలెం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## నాణ్యత ప్రమాణాలతో రోడ్లు



ఆముదాలవలస, డిసెంబర్ 23 (ప్రభాతవార్త) నాణ్యతా ప్రమాణాలతో రోడ్లు నిర్మించడం జరుగుతుం దని ఆర్ అండ్ బి జేఈ ఆంజనేయ నాయక్ తెలిపారు. మంగళవారం పార్వతీశం పేట నుండి కొల్లివలస వరకు గల సీసీ రోడ్డును పరిశీలించారు. రోడ్డుకు అనుసరించి ఉన్న గుంతలను కాంట్రాక్టర్ ఏ.శ్రీనివాసరావు దగ్గరుండి పనులను చేపడుతున్న తీరును జేఈ ఆంజనేయ నాయక్ పరిశీలించారు. పార్వతీశం పేట నుండి బూర్జ మండలం కొల్లివలస జంక్షన్ వరకు పనులను చేపడుతున్న తీరును సిబ్బందితో జేఈ పరిశీలించారు. గత వైకాపా హయాంలో అభివృద్ధి కుంటు పడటంతో ఆర్ అండ్ బి రహదారులు అధ్వాన్నంగా తయారయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పలు ఆర్ అండ్ బి రహదారులకు మోక్షం కలిగింది. ఈ రహదారిలో ప్రయాణించే వాహనదారులు చాలా ఇబ్బందులు పడ్డారు. ప్రజా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే రవికుమార్ నిధులు వెచ్చించి ఈ సీసీ రహదారికి మోక్షం కలిగించారు. ఈ రహదారి 14 కిలోమీటర్లలో నాణ్యతా ప్రమాణాలతో ఎటువంటి రాజీ పడకుండా ఆర్ అండ్ బి అధికారులు దగ్గరుండి చేపడుతున్నారు. ఈ రహదారి నిర్మాణం పట్ల ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి జే ఈ ఆంజనేయ నాయక్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పలు ఆర్ అండ్ బి రహదారులకు మోక్షం కలిగిందని అన్నారు. ఎమ్మెల్యే రవికుమార్ నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుని వెళుతున్నారని అన్నారు. ఆర్ అండ్ బి రహదారులను అత్యంత నాణ్యతా ప్రమాణాలతో దగ్గరుండి పర్యవేక్షించి నిర్మాణాలు చేపడుతున్నట్లు జేఈ నాయక్ తెలిపారు.

## విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే అన్వేష సైన్స్ ఫెస్ట్...ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్



సీతంపేట, డిసెంబర్ 23 (ప్రభాతవార్త) శాస్త్ర, సాంకేతిక నైపుణ్యాలను వెలికి తీసేందుకే అన్వేష సైన్స్ ఫెస్ట్ ఏర్పాటు చేసినట్లు ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో అన్వేష సైన్స్ ఫెస్ట్ 2025ను ఆయన ప్రారంభించారు. సీతంపేట ఐటిడిఏ పరిధిలోని 53 పాఠశాలల నుంచి 300 పైగా వివిధ రకాల ప్రాజెక్టులను విద్యార్థులు రూపొందించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదగాలని, చదువుతో పాటు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించు చుకోవాలన్నారు. నిత్యజీవితంలో జరిగే ప్రతి అంశాన్ని ప్రశ్నించడం అలవాటు చేసుకున్నప్పుడే విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదుగుతారన్నారు. విద్యార్థులు ప్రాక్టికల్ పద్ధతిలో విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సమాజంలోని సమస్యలకు పరిష్కారాలు కనుగొనే దిశగా విద్యార్థులు ఆలోచించాలని, ఇందుకు తగ్గట్టుగానే గిరిజన ప్రాంతాల్లో నిత్యం ఎదుర్కొనే సమస్యలు వాటికి పరిష్కారాలు అనే అంశం ఎంచుకున్నామని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీఓ జీ.చినబాబు, డీడీ అన్నదొర, డిప్యూటీ డీఈవో రామ్మోహనరావు, టిడిపి ఇన్‌చార్జ్ పడాల భూదేవి, ఏటి డబ్ల్యూఓ మల్లికార్జున్, పి.సూర్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## 29న పాలకొండలో జాబ్ మేళా.. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సాయికృష్ణ చైతన్య

వీరఘట్టం, డిసెంబర్ 23 (ప్రభాతవార్త): ఈ నెల 29వ తేదీన పాలకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సాయికృష్ణ చైతన్య తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉపాధి కల్పనలో భాగంగా 19వ తరగతి, ఇంటర్, ఐటీఐ, ఏదైనా డిగ్రీ చదువుకుని 18 నుండి 28 సం.లు ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని అన్నారు. అర్హత గల నిరుద్యోగులు డిసెంబర్ 29వ తేదీ ఉదయం 9.00 గం.లకు పాలకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు హాజరు కావాలని అన్నారు. ఈ జాబ్ మేళాలో 10 కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై అర్హత కలిగిన అభ్యర్థులను వారి కంపెనీలో ఎంపిక చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. కావున ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులకు తమ వివరాలను నైపుణ్యం.ఏపీ.జీవి.ఇన్ వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబర్‌తో పాటు బయోడేటా, ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికెట్లు ఒరిజినల్, జెరాక్స్, 1 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో డ్రైవ్ జరుగు ప్రదేశంలో హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 6301275511, 7993795796 మొబైల్ నెంబర్లను సంప్రదించవచ్చని అన్నారు.

## జాడుపూడి సచివాలయంలో సేవలు కరువు -ప్రజలకు ఇబ్బందులు



కంచిలి, డిసెంబర్ 23 (ప్రభాతవార్త) జాడుపూడి సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ లేకపోవడం తో సేవలు కరువయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం కొన్ని నెలల క్రితం బదిలీలు చేపట్టడంతో ఇక్కడ సేవలు అందిస్తున్న డిఏ వేరే చోటికి బదిలీపై వెళ్లిపోవడంతో వేరే చోటు నుండి బదిలీపై వచ్చిన డిజిటల్ అసిస్టెంట్ ఒక రోజే వచ్చి జాయిన్ అయినట్లు రిజిస్టర్‌లో సంతకం పెట్టి వెళ్లిపోయి ఇంతవరకు డ్యూటీకి రాకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆమెకు ఇక్కడ పని చేయడానికి ఇష్టం లేదని లాంగ్ లీవ్ పెట్టి వెళ్లిపోయింది. ప్రతిరోజు సచివాలయంలో వివిధ పనులపై వస్తున్న ప్రజలకు అధికారి లేకపోవడంతో ఉసురుమంటూ తిరిగి వెళ్ళిపోతు న్నారు. నెలలు గడుస్తున్న అధికారి ఎందుకు రావడం లేదని ఎవరు కూడా పట్టించుకోవడం లేదు. ప్రజలు మాత్రం వేరే సచివాలయంలో పనులు కోసం వెళ్లడానికి చాలా ప్రయాసతో వెళ్లేందుకు డబ్బులు వందల రూపాయలు వెచ్చించాల్సి వస్తుంది. ముఖ్యంగా వ్యవసాయ రైతులు, వృద్ధులు తమ పనులు కోసం నిత్యం ఈ సచివాలయంకు వచ్చి డిజిటల్ అసిస్టెంట్ లేకపోవడంతో ఉసురుమంటూ తిరిగి వెళ్ళిపోతున్నారు. అధికారులు మాత్రం దీనిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం సర్వత్ర విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే డిజిటల్ దేసించి నియమించాలని కోరుతున్నారు.

## పార్లమెంట్ అధ్యక్షులు నాగార్జునని కలిసిన డైరెక్టర్ రాము



రణస్థలం, డిసెంబర్ 23 (ప్రభాతవార్త): రెండవసారి తెలుగుదేశం పార్టీ విజయనగరం జిల్లా అధ్యక్షులుగా నియమితులైన కిమిడి నాగార్జునను మంగళవారం విజయనగరం డిసిసిబి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర టీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము శుభాకాంక్షలు తెలుపుతూ దుశ్శాలువతో సత్కరించారు. తెదేపా బలోపేతానికి నాగార్జున ఎంతో కృషి చేస్తారని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రజక సాధికార కమిటీ సభ్యులు సోపేటి రామారావు చావార సింగ్ మహాలక్ష్మి ఉన్నారు.

## ధాన్యం కొనుగోలులో రైతులతో ఆట్లాడుకుంటున్నారు

### కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు 'కోత' ..బ్యాంక్ గ్యారెంటీలు లేక రైతు వద్ద పేరుకు పోతున్న ధాన్యం నిల్వలు



సంతబొమ్మాళి, డిసెంబర్ 23 (ప్రభాతవార్త) ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం, మిల్లర్లు కలిసి రైతులతో ఆట్లాడుకొంటున్నారని ఏపీ కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోత మధుసూదనరావు ఆరోపిస్తున్నారు. టెక్కలి నియో జకవర్గంలో మిల్లర్లు బ్యాంకు గ్యారంటీలు తీసుకోకపోవడం వల్ల ధాన్యం నిల్వలు రైతు వద్ద పేరుకుపోతున్నాయని అన్నారు. ఇప్పటికి రైతు సేవాకేంద్రం కన్నా మధ్య వ్యాపారుల నుండి పనులు వేగంగా జరుగుతున్నాయని. ఎవ్వో ఒకటే బ్యాంకు గ్యారంటీ ఉంటే జిల్లాలో ఎక్కడినుంచైనా మిల్లుకు పంపే వెసులుబాటు ఉన్నందున ఒక గంటలో బ్యాంకు గ్యారంటీ ఉన్న మిల్లు ఒక గంటలో ఆ టార్గెట్ అయిపోతుంది. పండగ దగ్గరకు వస్తుంది. రైతుకు డబ్బులు అవసరం. కనుక అధికారులు దృష్టి పెట్టాలని కోరారు. ఇంకా మంచిగా దిగుబడులు వస్తున్నాయని ఎంటియూ 1262 రకం (పొడుగు సాంబా)రకం మిల్లర్లు అంగీకరించడం లేదని, ఇది నన్నరకం కనుక ఎఫ్ఏక్యూ మిల్లింగ్‌కు మిగిలిన రకాలతో కలిపి మిల్లింగ్ చెయ్యడం మిల్లర్లకి ఇబ్బంది కనుక తక్కువ సరుకుకి మిల్లర్స్ ఇష్టపడడం లేదు. ఒకేసారి కనీసం ఐదు వందల బస్తాల్లైతే అంగీకరిస్తున్నారు. ఇది రైతులకు సాధ్యపడదు. అంత పెద్ద రైతులు లేకపోవడం వలన తక్కువ ధాన్యం అమ్మే సన్నకారు రైతులకు ఇబ్బందిగా ఉంది. దీనిపై అధికారులు ఒక సమాలోచన చేయవల్సిందిగా మధుసూదనరావు కోరుతున్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



ఇచ్ఛాపురం, డిసెంబర్ 23 (ప్రభాతవార్త): ప్రభుత్వ విప్, మరియు నియోజకవర్గ శాసనసభ్యులు బెందాళం అశోక్ పలు అభివృద్ధి పనులకు మున్సిపాలిటీలో శంకుస్థాపన చేశారు. ఏఎస్ పేటలో రూ.69.56 లక్షలతో ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మాణం, 11వ వార్డులో డ్రైన్ నిర్మాణం కోసం రూ.2 లక్షలతో శంకుస్థాపన, 4వ వార్డు స్వేచ్ఛానగర్, అయ్యప్ప నగర్ పైప్ లైన్ - రూ.4.50 లక్షలతో శంకుస్థాపన, 4వ వార్డు జి ఎ సి కాలనీలో రూ.2.91లక్షల తో డ్రైన్ నిర్మాణంకు శంకుస్థాపన చేశారు. 13వ వార్డు ఉమామహేశ్వర టెంపుల్ స్ట్రీట్‌లో రూ.1.00 లక్షలు, 8వ వార్డు మంగళవారం పేట రూ.5.00 లక్షలు, డబ్బూరి వీధి నుంచి కాళిక గుడి వద్ద రోడ్డు, కల్వర్టు రూ.2.50 లక్షలతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు. దండుగో యార్డు అంతర్గత రోడ్డు - రూ.32.00 లక్షలు 23వ వార్డు బెల్లుపడ కాలనీ రోడ్డు రూ.1.50 లక్షలు పనుల శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, కమిషనర్ రమేష్, పబ్లిక్ హెల్త్ డీఈ రామకృష్ణ, తహశీల్దార్ వెంకటరావు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు పత్తి తవిటయ్య, కౌన్సిలర్లు ఆశి లీలారాణి, కాళ్ల దిలీప్ యాదవ్, గేదల శేఖర్, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ కొండ శంకర్ రెడ్డి, కోటి, ధర్మరాజు, కృష్ణయ్య, జానీ, శ్రీను, వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో మాంసం విక్రయాలపై తనిఖీలు ఎక్కడ..?



రాజాం, డిసెంబర్ 23 (ప్రభాతవార్త) రాజాం మున్సిపాలిటీ పరిధిలో గొర్రెలు, మేకలు, ఇతరత్రా మాంసపు విక్రయాలపై తనిఖీలు చేపట్టడం లేదు. గతంలో మున్సిపాలిటీ అధికారులు పరిధిలో మాంసపు విక్రయదారులు తమ గొర్రెలు, మేకలు ఆరోగ్యంగా ఉన్నాయో లేదో చూసి వాటికి మాత్రమే తనిఖీ చేసి వాటిపై స్టాంప్ వేసి విక్రయానికి అనుమతించేవారు. ఈ తనిఖీ విధానానికి పాత కాంప్లెక్స్ దగ్గర ప్రత్యేకమైన ప్రదేశం ఉంది. ఆ ప్రదేశానికి విక్రయదారులు తమ జంతువులతో వచ్చి, తనిఖీ చేసిన అనంతరం విక్రయానికి అనుమతించేవారు. కానీ ప్రస్తుతం ఈ పద్ధతి అవలంబన కావడం లేదు. ఈ విధంగా అమలు కాకపోవడంతో మాంసపు విక్రయదారులు వారికి నచ్చిన విధంగా జబ్బు, చనిపోయిన వాటిని విక్రయానికి సిద్ధ పరిచి విచ్చలవిడిగా వ్యాపారాలు చేస్తున్నారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలో గల్లీ గల్లీకి మటన్ షాపులు, చికెన్ దుకాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. అదేవిధంగా మార్కెట్లో కిలో మటన్ ఖరీదు వెయ్యి రూపాయలు చేసి కొనుగోలుదారుల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. ఈ మాంసపు విక్రయాలు విషయంలో కొనుగోలుదారులు ఆ మాంసం నాణ్యతతో కూడినదా లేదో తెలియడం లేదని వాపోతున్నారు. ఇలాంటి విక్రయాలపై మున్సిపల్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. తక్షణమే మున్సిపల్ అధికారులు ఈ మాంసపు విక్రయాలపై చర్యలు జరిపి, నాణ్యత ప్రమాణాలతో కూడిన మాంసాన్ని అమ్మే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టారు : మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం, డిసెంబర్ 23 (ప్రభాతవార్త): రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టి రైతుల పాలిట శాపంలా మారిందని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయంపై ఎన్నికలకు ముందు ఒకలా, అధికారంలోకి వచ్చాక మరోలా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నేడు రైతులు అష్టకష్టాలు పడుతున్నారని, రాష్ట్రంలో ఒకవైపు పంటల కొనుగోలు లేక, మరోవైపు కనీస మద్దతు ధర దక్కక రైతాంగం పూర్తిగా కుదేలవుతోందన్నారు. అన్నదాతను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో వ్యవసాయం ఒక పండుగలా సాగిందని, విత్తనాల పంపిణీ నుంచి పంటల అమ్మకం వరకు ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు రైతులకు వెన్నుదన్నుగా నిలిచాయన్నారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వీటిని ఏర్పాటు చేశారన్న అక్కసుతోనే చంద్రబాబు ప్రభుత్వం ఇప్పుడు ఆర్బీకేలను నిర్వీర్యం చేసిందని ఎద్దేవా చేశారు. టీడీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు విత్తనాలు, యూరియా కోసం గంటల తరబడి క్యూ కట్టాల్సిన దుస్థితి నెలకొందని, రైతులు యూరియాను బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు కొనాల్సి వచ్చిందన్నారు. పండించిన పంటను అమ్ముకోవడానికి రైతులు నానా అవస్థలు పడుతున్నారని, ఏ ఒక్క పంటకూ గిట్టుబాటు ధర లభించడం లేదని, ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం చూపిస్తున్న నిర్లక్ష్యం వల్ల వ్యవసాయ రంగం తీవ్ర ఇబ్బందులకు గురవుతోందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి రైతులను ఆదుకోవాలని, ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి మద్దతు ధర కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.




శ్రీకాకుళం వార్త


## సీతంపేట ఏరియా ఆసుపత్రిలో హెల్పింగ్ హ్యాండ్స్



సీతంపేట, డిసెంబర్ 23 (ప్రభాతవార్త) సీతంపేట ఏరియా ఆసుపత్రిలో మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు హెల్పింగ్ హ్యాండ్స్ కార్యక్రమం మంగళవారం ఏర్పాటు చేశారు. ఆసుపత్రికి వచ్చే వికలాంగులు వృద్ధులు అనారోగ్య సమస్యతో నడవలేక ఉన్నవారికి సిబ్బంది సహాయంతో మెరుగైన వైద్యం అందించే వరకు హెల్పింగ్ హాండ్స్ వాలంటీర్లుగా సహాయం చేయడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. దీనికి సంబంధించి 30 మంది సహాయకులుగా తమ పేర్లు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు.

## జిల్లా మత్స్యకార సహకార సంఘం అధ్యక్షులుగా శ్రీరాములు



సంతబొమ్మాళి, డిసెంబర్ 23 (ప్రభాతవార్త) శ్రీకాకుళం జిల్లా మత్స్యకార సహకార సంఘం అధ్యక్షులుగా చీకటి శ్రీరాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీకాకుళం మత్స్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఈ ఎన్నికలు జరిగింది. అలాగే టెక్కలి నియోజకవర్గం సంబంధించి మరువాడ పంచాయతీ నుండి గుంట లోకేష్ జిల్లా మత్స్యకార సొసైటీ డైరెక్టర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన వారిని మరువాడ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి సూరాడ దానురాజు మత్స్యకార నాయకులు సూరాడ ధనరాజులు అభినందనలు తెలిపారు.

## చెక్‌పోస్టును పరిశీలించిన తహశీల్దార్



ఇచ్ఛాపురం, డిసెంబర్ 23 (ప్రభాతవార్త): పురుషోత్తపురం జాతీయ రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును తహశీల్దార్ ఎన్.వెంకటరావు పరిశీలించారు. ధాన్యం అక్రమ రవాణా జరగకుండా ఈ చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. ఒరిస్సా నుంచి అక్రమ ధాన్యం రాష్ట్రంలోకి రాకుండా రాష్ట్రం నుంచి ఒరిస్సాకు ధాన్యం తరలి వెళ్లకుండా చెక్‌పోస్టును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అక్కడ ఉన్న సిబ్బందికి సూచనలు చేశారు.

## ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దృష్టికి తీసుకువెళ్తాం



పాతపట్నం, డిసెంబర్ 23 (ప్రభాతవార్త) స్థానిక బ్రాహ్మణ వీధిలో పూర్తి స్థాయిలో శిథిలావస్థకు చేరుకున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని టీడీపీ పట్టణ అధ్యక్షుడు సైలాడ సతీష్, స్థానిక నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించారు. నిరుపయోగంగా ఉన్న ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని మళ్లీ ప్రజలకు ఉపయోగ పడేవిధంగా చెయ్యాలని స్థానికులు ఆయనకు తెలుపగా, సదరు విషయాన్ని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దృష్టికి తీసుకొని వెళ్లి ప్రజలకు ఉపయోగపడే విధంగా అందుబాటులోకి తెస్తామని సతీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా శ్రేణులు, స్థానికులు ఉన్నారు.

## మండల కేంద్రానికి చేరిన అభ్యుదయ సైకిల్ యాత్ర



మెళియాపుట్టి, డిసెంబర్ 23 (ప్రభాతవార్త): డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా చేపట్టిన అభ్యుదయ సైకిల్ యాత్ర మంగళవారం పాతపట్నం నియోజకవర్గ కేంద్రం నుండి మెళియాపుట్టి మండల కేంద్రానికి చేరిన సందర్భంగా మెళియాపుట్టి గ్రామంలో ఎస్సై పి.రమేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అనపాన రాజశేఖర్‌రెడ్డి, నలంద పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ జె.జె.ఎస్ ప్రతాప్ మాస్టర్ మరియు గ్రామ పెద్దలు, మెళియాపుట్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని 'సే నో టు డ్రగ్స్' అనే నినాదాన్ని పోలీసులు నిర్వహించిన ఈ అభ్యుదయ సైకిల్ యాత్ర ద్వారా డ్రగ్స్ లేని సమాజమే లక్ష్యమని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

ఇచ్ఛాపురం, డిసెంబర్ 23 (ప్రభాతవార్త) రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు వైద్య శిబిరం జరుగుతున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు మోహన్ వెంకటేష్, కాదా రామకోటేలు చెప్పారు. దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స కోసం ఫైర్ థెరపీ, నేచురల్ థెరపీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 4 వరకు శిబిరం ఉంటుందని రాజస్థాన్ డాక్టర్ మనోహర్ లోహియా ఆరోగ్య జీవన సంస్థ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహిస్తున్నారని 150 రూపాయల నామ మాత్రపు ఫీజుతో శిబిరం జరుగుతుందని చెప్పారు. ఈ నెల 26వరకు రోటరీహాల్‌లో ఈ శిబిరం ఉంటుందని తెలిపారు.

## వదిలింది అధ్యక్ష పదవి మాత్రమే.. పార్టీని కాదు, రాజకీయాలను కాదు!



కొత్తూరు, డిసెంబరు 23 (ప్రభాతవార్త): మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ మూర్తి తన రాజకీయ భవిష్యత్తుపై వస్తున్న వదంతులను ఖండించారు. 'నేను వదిలింది కేవలం పార్టీ అధ్యక్ష పదవినే, కానీ పార్టీని కాదు, రాజకీయాలను అసలే కాదు' అని ఆయన స్పష్టం చేశారు. కొత్తూరులోని మాతల క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, తాజాగా ఒక టెలివిజన్ ఛానల్‌లో ప్రసారమైన క్లిప్ తన అసలైన మాటలను వక్రీకరించిందని పేర్కొన్నారు. ఆ క్లిప్ కూడా గత ఎన్నికల సమయంలో జరిగిన రాజకీయ కుట్రల మాదిరిగానే మరో ప్రయత్నం కావొచ్చు అని వ్యాఖ్యానించారు. 'నేను తప్పుకున్నది అధ్యక్ష పదవి మాత్రమే అది కూడా పార్టీ అధిష్ఠానం నిర్ణయాన్ని గౌరవిస్తూ. కానీ పార్టీని వదిలి పెట్టాలని ఉద్దేశం ఎప్పుడూ లేదు, రాజకీయాలనుంచి తప్పుకోవాలని ఆలోచన కూడా లేదు', అని కలమట స్పష్టం చేశారు. పాతపట్నం నియోజకవర్గంలో తమ కుటుంబానికి గత ఆరు దశాబ్దాలుగా ప్రజలు ఇచ్చిన నమ్మకం, తమకు ఉన్న బలం అని చెప్పారు. ప్రజల కష్టసుఖాల్లో నేనుంటాను, నా కష్టసుఖాల్లో ప్రజలు ఉంటారు. ఇదే మా సంబంధం అని అన్నారు. గత ఎన్నికల్లో కొన్ని అనివార్య పరిస్థితుల వలన టికెట్ పొందలేకపోయాను, పార్టీ బలోపేతం కోసం భవిష్యత్తులో మరింత కృషి చేస్తానని కలమట తెలిపారు. "త్వరలోనే ప్రజల మధ్య మునుపటిలాగా మరుకుగా ఉంటాను. నా రాజకీయాలపై అనవసర అపోహలను పక్కన పెట్టాలని ఆయన కార్యకర్తలను, ప్రజలను కోరారు.

## గ్రామ కంఠం భూములకు స్వామిత్వ ఒక వరం : 'లోతుగెడ్డ'



కొత్తూరు, డిసెంబర్ 23 (ప్రభాతవార్త) గ్రామాల్లోని నివాస స్థలాలకు స్పష్టమైన యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వామిత్వ పథకం ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు అన్నారు. మంగళవారం కొత్తూరు మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామిత్వ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సదస్సుని ఉద్దేశించి తులసీ వరప్రసాదరావు మాట్లాడుతూ, ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ప్రజల చెంతకు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. గ్రామ కంఠం పరిధిలోని ఇళ్లకు, స్థలాలకు డ్రోన్ సర్వే ద్వారా కొలతలు తీసి, డిజిటల్ ప్రాపర్టీ కార్డులను అందజేయడం దీని ప్రధాన ఉద్దేశమని వివరించారు. ఇప్పటివరకు పూర్వీకుల నుంచి వస్తున్న ఇళ్లకు సరైన పత్రాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఈ స్వామిత్వ పథకం ద్వారా ఆ సమస్యలకు పూర్తిస్థాయిలో చట్టబద్ధమైన హక్కులు లభిస్తాయని. ఈ ప్రాపర్టీ కార్డుల ద్వారా బ్యాంకుల నుండి రుణాలు పొందే అవకాశం ఉంటుంది. సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పడాల కృష్ణవేణి, స్థానిక ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ అధికారులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరుతడి పంటలతో అధిక ఆదాయం : వ్యవసాయాధికారి అప్పారావు



సంతబొమ్మాళి, డిసెంబర్ 23, (ప్రభాతవార్త) రబీ సీజన్‌లో ఆరుతడి పంటలు వేసుకుంటే రైతులకు అధిక ఆదాయం మండల వ్యవసాయాధికారి రాజ్ఞపాటి అప్పారావు అన్నారు. మండలంలోని తోటాడ గ్రామంలో సర్పంచ్ సునీతా రామారావు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి గొండు శ్రీధర్, వి ఏ ఏ బడగల బాలచంద్రుడు, రైతులు పాల్గొన్నారు.

24-12pg8exM.qxd OK:24-12pg8exM.qxd 1/1/02 7:50 AM Page 1



# వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ ఫైనల్ రేస్ నుంచి భారత్ ఔట్

## 6వ స్థానానికి దిగజారిన టీమిండియా



**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసు నుండి టీమిండియా దాదాపు ఔటయినట్లే. తాజాగా పాయింట్ల పట్టికలో టీమిండియా 6వ స్థానానికి పడిపోయింది. టెస్ట్ ఛాంపియన్‌షిప్ సిరీస్‌ను న్యూజిలాండ్ శుభారంభం చేసింది. వెస్టిండీస్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను కివీస్ 2-0 తేడాతో గెలుచుకుంది. ఈ విజయం తర్వాత కొత్త ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలోకూడా మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. ఆసీస్ ఇప్పటివరకు 6 మ్యాచ్‌లు ఆడి అన్నింటిలోనూ విజయం సాధించింది. దీంతో 100 శాతం విజయ శాతంతో మొదటి స్థానాన్ని దక్కించుకుంది. ఇక వెస్టిండీస్‌పై సిరీస్ విజయంతో న్యూజిలాండ్ రెండవ స్థానానికి చేరుకుంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సిరీస్‌లో కివీస్ ఆడిన మూడు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు, ఒక డ్రాతో ఉంది. 77.780 విజయ శాతంతో జాగిది స్టాండింగ్స్‌లో రెండవ స్థానంలో నిలిచింది. ఇక టీం ఇండియాను 2-0 తేడాతో ఓడించిన దక్షిణాఫ్రికా మూడో స్థానంలో ఉంది. ఆఫ్రికన్ జట్టు ఇప్పటివరకు 4 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి ఈ నాలుగు మ్యాచ్‌ల్లో 3 గెలిచింది. దీంతో దక్షిణాఫ్రికా 75 విజయ శాతంతో మూడో స్థానాన్ని దక్కించుకుంది. అదేవిధంగా, నాల్గవ స్థానంలో ఉన్న శ్రీలంక జట్టు కూడా ఇప్పటివరకు 2 మ్యాచ్‌లు మాత్రమే ఆడింది. ఈ మ్యాచ్‌లలో ఒక విజయం, ఒక డ్రాతో 66.67 శాతం పాయింట్లు సంపాదించింది. ఈసారి పాకిస్తాన్ ఐదవ స్థానంలో ఉంది. ఆడిన రెండు మ్యాచ్‌లలో పాకిస్తాన్ జట్టు ఒక మ్యాచ్ గెలిచి, ఒక మ్యాచ్‌లో ఓడిపోయింది.

50 శాతం విజయశాతంతో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ సిరీస్ పాయింట్ల పట్టికలో ఐదవ స్థానానికి చేరుకుంది. అయితే ఇప్పటివరకు ఆడిన 9 మ్యాచ్‌ల్లో 4 గెలిచి, 1 డ్రాగా ముగించిన టీం ఇండియా మిగిలిన 4మ్యాచ్‌ల్లో కూడా దారుణమైన ఓటమిని చవిచూసింది. చి.369ఈ విజయాలు, ఓటములతో 48.150 శాతం సాధించిన భారత జట్టు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సిరీస్ పాయింట్ల పట్టికలో ఆరో స్థానానికి పడిపోయింది. కాగా యాషెస్ సిరీస్ కోల్పోయిన ఇంగ్లాండ్ 27.080 శాతంతో 7వ స్థానంలో, బంగ్లాదేశ్ 16.67 శాతంతో 8వ స్థానంలో ఉంది. ఏడు మ్యాచ్‌ల్లో ఏడు మ్యాచ్‌ల్లో ఓడిన వెస్టిండీస్ 4.170 శాతంతో 9వ స్థానంలో ఉంది.




## సబ్ జూనియర్ హాకీ ..
## పంజాబ్, సెల్యూట్ క్రీడా సంస్థలు గెలుపు

**న్యూఢిల్లీ:** హాకీ ఇండియా సబ్‌జూనియర్ మెన్ అకాడమీ ఛాంపియన్‌షిప్ 2025లో తొలి రోజు వివిధ జట్లు గెలుపొందాయి. జోన్ ఎ, బి మొదటి రోజున రౌండ్‌గ్లాస్ పంజాబ్ హాకీ క్లబ్, సెల్యూట్ హాకీ అకాడమీ, సెయిల్ హాకీ అకాడమీ, ఆర్మీ బాయ్స్ స్పోర్ట్స్ కంపెనీ, ఎస్‌జిపిసి హాకీ అకాడమీ విజయం సాధించాయి. పూల్ సి లో రౌండ్‌గ్లాస్ పంజాబ్ హాకీ క్లబ్ అకాడమీ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ గుజరాత్ హాకీ అకాడమీపై 11-1 తేడాతో విజయం సాధించింది. వరీందర్ సింగ్ (9వ నిముషం, 53, 54) మరియు కరణ్ కుమార్ (22, 29, 38) ఇద్దరూ హ్యాట్రిక్‌లు సాధించగా, అర్జన్‌దీప్ సింగ్ (7, 60), అర్ష్‌దీప్ సింగ్ (19, 34) తలా ఒక బ్రేస్ సాధించారు. విజేతల తరపున అంకిత్ (14) కూడా గోల్ చేయగా, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ గుజరాత్ హాకీ అకాడమీ తరపున అల్పేష్ రాజక్‌భాయ్ ముసాగర (50) ఏకైక గోల్ చేశాడు. అదే పూల్‌లో, సెల్యూట్ హాకీ అకాడమీ చీమా హాకీ అకాడమీపై 7-1 తేడాతో విజయం సాధించింది. సౌరభ్ కుమార్ (21, 39, 40) తన జట్టు తరపున హ్యాట్రిక్ సాధించాడు, సైబాజ్ సింగ్ (7) చీమా హాకీ అకాడమీ తరపున స్కోరింగ్ ప్రారంభించిన తర్వాత యోగేందర్ సైని (12), అరుణ్ (14), సన్నీ (49), పంకజ్ (56) కూడా స్కోర్‌షీట్‌లో ఉన్నారు. ఇక పూల్ బి లో, సెయిల్ హాకీ అకాడమీ హెచ్‌ఎఆర్ హాకీ అకాడమీపై 3-1 తేడాతో విజయం సాధించింది. విజేతల తరపున బికాష్ కేత (36), అరుణ్ లక్రా (40), కెప్టెన్ దినేష్ బార్లా (60) గోల్స్ సాధించారు. హెచ్‌ఎఆర్ హాకీ అకాడమీ తరపున జతిన్ (50) ఏకైక గోల్ చేశాడు.

## బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో తొలిసారి అగ్రస్థానానికి దీప్తి




**న్యూఢిల్లీ:** భారత ఆల్ రౌండర్ దీప్తి శర్మ తన కెరీర్‌లో తొలిసారిగా ఐసిసి మహిళల టి20 బౌలింగ్ ర్యాంకింగ్స్ లో అగ్రస్థానానికి చేరుకుంది. దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో తిరిగి నంబర్ 1 స్థానాన్ని కైవసం చేసుకుంది. గత నెలలో జరిగిన మహిళల వన్డే ప్రపంచ కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచిన దీప్తి, శ్రీలంకతో జరిగిన తొలి టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో ఒక వికెట్ తీసింది. 737 పాయింట్లతో ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ అన్నాబెల్ సదర్లాండ్‌ను అధిగమించడానికి ఆమెకు ఆ ఒక్క వికెట్ తోడ్పడింది. మరోవైపు, వోల్వార్ట్ ఐర్లాండ్‌తో జరిగిన దక్షిణాఫ్రికా స్వదేశీ సిరీస్‌లోని రెండు, మూడవ మ్యాచ్‌లలో వరుసగా 124, 100 నాటౌట్‌గా సెంచరీలు చేసి, భారత ఓపెనర్ స్మృతి మంధానపై తొమ్మిది పాయింట్ల ఆధిక్యాన్ని సాధించి కెరీర్‌లో అత్యుత్తమ 820 రేటింగ్ పాయింట్లను చేరుకుంది. విశాఖపట్నంలో భారత ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ జెమిమా రోడ్రిగ్స్ 44 బంతుల్లో 69 పరుగులు చేసి అజేయంగా నిలిచిన తర్వాత ఐదు స్థానాలు ఎగబాకి బ్యాటర్లలో తొమ్మిదో స్థానానికి చేరుకోగా, శ్రీలంక ఓపెనర్ విష్మి గుణరత్నే 39 పరుగులు చేసి ఆరు స్థానాలు ఎగబాకి 64వ స్థానానికి చేరుకుంది.



## సూపర్ కప్ ఛాంపియన్‌గా నాపోలి

**న్యూఢిల్లీ:** సౌదీ అరేబియాలో ఇటాలియన్ సూపర్ కప్-2025 ఛాంపియన్‌గా నాపోలి నిలిచింది. బోలోగ్నాను 2-0 తేడాతో ఓడించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. జెడ్డాలో జరిగిన ఫైనల్‌లో బోలోగ్నాపై ప్రస్తుత సీరీ ఎ ఛాంపియన్‌గా డేవిడ్ నీరెస్ రెండుసార్లు గోల్ చేయడంతో నాపోలి ఇటాలియన్ సూపర్ కప్‌ను దక్కించుకుంది. గత సీజన్‌లో ఇటాలియన్ కప్ విజేతగా నిలిచిన నెపోలితో జరిగిన మ్యాచ్‌లో బ్రెజిలియన్ వింగర్ నీర్స్ అద్భుతమైన షాట్ కొట్టి నాపోలికి ఆధిక్యాన్ని అందించాడు. రెండవ అర్ధభాగంలో బోలోగ్నా గోల్ కీపర్ ఫెడెరికో రావగ్లియా ఇచ్చిన పాస్‌ను అడ్డుకున్న తర్వాత అతను మళ్ళీ గోల్ చేశాడు. గత వారం తిది మిలన్‌పై 2-0 సెమీఫైనల్ విజయంలో గోల్ చేసిన తర్వాత నీర్స్ సూపర్ కప్‌లో మూడు గోల్స్ చేశాడు. 1990, 2014 తర్వాత నాపోలి ఈ పోటీని గెలవడం ఇది మూడోసారి.

# నేటి నుండి విజయ్ హజారే ట్రోఫీ
## రోహిత్, విరాట్ సహా 8 మంది స్టార్లు




**న్యూఢిల్లీ:** భారత దేశవాళీ క్రికెట్ వన్డే టోర్నమెంట్ అయిన విజయ్ హజారే ట్రోఫీ-2025-26లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతో సహా టీమ్ ఇండియాలోని 8 మంది స్టార్ ప్లేయర్లు ఆడుతున్నారు. ఈ నెల 24 నుండి ప్రారంభం కాబోతోన్న ఈ టోర్నమెంట్ ఫైనల్ జనవరి 18న జరుగుతుంది. అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడనప్పుడు టీమ్ ఇండియా క్రికెటర్లు దేశీయంగా ఆడటం తప్పనిసరి చేసిన నేపథ్యంలో పలువురు స్టార్ క్రికెటర్లు విజయ్ హజారేలో ఆడుతున్నారు. ముంబై జట్టులో భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ చోటు దక్కించుకున్నాడు. ఇక్కడ శార్దూల్ ఠాకూర్ కెప్టెన్‌గా ఉన్నాడు. రోహిత్ దాదాపు 7 ఏళ్ల తర్వాత ఈ ట్రోఫీలో ఆడుతున్నాడు. ఢిల్లీ జట్టులో విరాట్ కోహ్లీ చోటు దక్కించుకున్నాడు. బెంగళూరులో జరిగే 1, 2 మ్యాచ్‌లలో కోహ్లీ ఆడనున్నాడు. దాదాపు 15 సంవత్సరాల తర్వాత విజయ్ హజారేలో ఆడుతున్నాడు. టీం ఇండియా వెటరన్ వికెట్ కీపర్, బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ ఢిల్లీ కెప్టెన్‌గా ఉన్నాడు. అన్ని మ్యాచ్‌లలో అతను పాల్గొనడం ఖాయం. పేలవమైన ఫామ్ కారణంగా భారత్ టీ20 జట్టు నుంచి ఔట్ అయిన టెస్ట్, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఈ టోర్నీలో పంజాబ్ జట్టులో భాగమైయ్యాడు. తన ఫామ్‌ను తిరిగి పొందడానికి ఇది ఒక సువర్ణావకాశం. పంజాబ్ జట్టులో అభిషేక్ చోటు దక్కించుకున్నాడు. ఈ వన్డే టోర్నీలో బలమైన ప్రదర్శన ద్వారా అభిషేక్ టీమ్ ఇండియాకు టికెట్ బుక్ చేసుకునే అవకాశం ఉంది. శుభ్‌మన్ గిల్ స్థానంలో దక్షిణాఫ్రికా మ్యాచ్‌లో భారత్ కెప్టెన్‌గా ఉన్న కెఎల్ రాహుల్ ఈ టోర్నీలో కర్ణాటక జట్టు తరపున ఆడుతున్నాడు. హార్దిక్ పాండ్యా వడోదర జట్టులో చోటు సంపాదించాడు. డాషింగ్ ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ కూడా ఉన్నాడు.

వాణిజ్యం

# దేశంలో అతిపెద్ద సిమెంట్ కంపెనీగా 'అంబుజా సిమెంట్స్'

## అదానీ గ్రూప్‌లో కొత్త సిమెంట్ కంపెనీల విలీన ప్రక్రియ జోరు




**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** దేశంలోని దిగ్గజపారిశ్రామికగ్రూపుల్లో ఒకటిగా ఉన్న గౌతమ్ ఆదాని ఆధ్వర్యంలోని ఆదానిగ్రూప్‌లో కీలకపరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవలి కాలంలో సిమెంట్ కంపెనీల్ని కొనుగోలు చేసి ఈ ఇండస్ట్రీలో ప్రకంపనలు సృష్టించిన ఆదాని ఇప్పుడు వాటిని విలీనం చేయబోతున్నారు. ఇకపై అదానీ గ్రూప్‌లోని దిగ్గజ సిమెంట్ మేకర్ అంబుజా సిమెంట్స్ పెద్ద సంస్థగా అవతరించనుంది. అంబుజా సిమెంట్స్ అనుబంధ సంస్థలుగా ఉన్నటువంటి ఎసిసి, ఓరియెంటి సిమెంట్ ఇప్పుడు అంబుజాలో విలీనం కానున్నాయి. తాజాగా అంబుజా సిమెంట్స్ బోర్డు ఈ విలీన ప్రతిపాదనకు ఓకే చెప్పింది. ఇప్పుడు ఈ రెండు కంపెనీల విలీనంతో దేశంలోనే అతిపెద్ద సిమెంట్ తయారీ కంపెనీల్లో అంబుజా సిమెంట్స్‌ను ముందు స్థానంలో నిలపాలన్నదే లక్ష్యంగా ఉంది. విలీనం తర్వాత కూడా ఈ కంపెనీలు తమ కార్యకలాపాల ఉనికి ఉన్నటువంటి ప్రాంతాల్లో వాటి బ్రాండ్లపైనే విక్రయాలు నిర్వహిస్తాయని ఆదాని గ్రూపు వెల్లడించింది. ఎసిసి వంద ఈక్విటీషేర్లపై రూ.2 ముఖవిలువలున్న 328 అంబూజాషేర్లు కేటాయిస్తారు. ఓరియంట్ సిమెంట్ పరంగా వాటాదారులవద్ద ఉన్న ఒకరూపాయి ముఖవిలువతో ఉన్న 100 ఓరియంట్ షేర్లపై రూ.2 ముఖవిలువ కలిగిన 33 అంబూజి సిమెంట్స్ ఈక్విటీషేర్లు కేటాయిస్తారు. ఈ విభజనకు ఒక ఏడాది పట్టవచ్చని అంబూజా సిమెంట్స్ చెపుతోంది. అయితే గడువుతేదీలేవీ కంపెనీ ప్రకటించలేదు. విలీనం ప్రతిపాదనతో అంబూజా సిమెంట్స్ షేర్లు మంగళవారం ఇంట్రాడేలో ఐదు శాతానికి పెరిగాయి. చివరకు 1.26శాతం లాభంతో రూ.546.75 వద్ద స్థిరపడింది. ఓరియంట్ సిమెంట్‌ధర 4.51శాతం పెరిగి రూ.170.90వద్ద ముగిసింది. ఎసిసి షేర్లుమాత్రం 1.74శాతం నష్టంలో రూ.1751.50వద్ద ట్రేడింగ్ ముగించాయి.

# రెండురోజుల లాభాలకు సెన్సెక్స్ బ్రేక్

## నిఫ్టీ స్వల్పలాభాలకే పరిమితం




**ముంబయి, డిసెంబరు 23:** ఐటీ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలను కిందకు లాగడంతో సెన్సెక్స్,నిఫ్టీలు మంగళవారం మిశ్రమంగా ముగిసాయి. ఆర్థిక, ఎఫ్ఎంసిజి, మెటల్ రంగాల షేర్లలో కొనుగోళ్ల మద్దతు నష్టాలను పరిమితం చేసింది. ఫలితంగా, రెండు రోజుల లాభాలకు బ్రేక్ వేస్తూ సెన్సెక్స్ స్వల్పంగా నష్టపోగా, నిఫ్టీ వరుసగా మూడో రోజూ లాభాలను నమోదు చేసింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి, బిఎస్ఇ సెన్సెక్స్ 0.05 శాతం స్వల్పంగా తగ్గి 85,524.84 వద్ద స్థిరపడింది. మరోవైపు, ఎన్ఎస్ఇ నిఫ్టీ 4.75 పాయింట్లు లాభపడి 26,177.15 వద్ద ముగిసింది. నిఫ్టీ వీక్లీ డెరివేటివ్స్ ఎక్స్‌పైరీ కారణంగా కూడా ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. సెన్సెక్స్ సూచీలో ఐటిసి అల్ట్రాటెక్ సిమెంట్, టాటా స్టీల్ షేర్లు ప్రధాన లాభాల్లో నిలిచాయి. ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు నష్టపోయాయి. నిఫ్టీలో కోల్ ఇండియా, శ్రీరామ్ ఫైనాన్స్, ఐటీసీ టాప్ గెయినర్లుగా ఉండగా, ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్‌టెల్ నష్టాలను చవిచూశాయి. విస్తృత మార్కెట్లలో మిశ్రమ ధోరణి కనిపించింది. నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.37 శాతం పెరగ్గా, నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 దాదాపు యథాతథంగా ముగిసింది. రంగాలవారీగా చూస్తే, ఐటీ ఇండెక్స్ 0.80 శాతంతో అత్యధికంగా నష్టపోగా, మీడియా ఇండెక్స్ 0.84 శాతంతో టాప్ గెయినర్‌గా నిలిచింది. టెక్నికల్‌గా నిఫ్టీకి 26,000-26,100 స్థాయి కీలక మద్దతు జోన్‌గా ఉందని, ఈ స్థాయి పైన నిలదొక్కుకుంటే మార్కెట్ సానుకూలంగా ఉండొచ్చని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. మరోవైపు, ఏడాది ముగుస్తున్న సందర్భంలో సమన్వయం కారణంగా డాలర్‌తో రూపాయి మారకం విలువ వరుసగా రెండో రోజూ ఫ్లాట్‌గా ముగిసింది. మంగళవారం 89.65వద్ద ట్రేడింగ్ ముగిసింది. బిఎస్ఇలో 2292 కంపెనీల షేర్లు లాభాల్లో ముగిస్తే 1892 కంపెనీలు క్షీణించాయి. 198 కంపెనీల్లో ఎలాంటి మార్పులు కనిపించలేదు. బిఎస్ఇ మిడ్‌క్యాప్‌సూచీ 0.07శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.38శాతం పెరిగాయి. సానుకూలంగానే ఉన్నప్పటికీ ట్రేడింగ్ చివరిలో మిశ్రమంగా కనిపించింది. ఇక కమోడిటీ మార్కెట్‌లోబ్రెంట్‌ముడిచమురు ఫిబ్రవరినెల సెటిల్‌మెంట్లకుగాను మూడు సెంట్లు పెరిగి బ్యారెల్‌కు 62.10 డాలర్లుగా నడిచింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు ఫిబ్రవరి ఐదోతేదీనాటికి సెటిల్‌మెంట్ 1.06శాతంపెరిగి రూ.1,38,188లుగా కొనసాగింది.

# విద్యుత్ వాహనరంగంలో టాటా ఇవి రికార్డ్




**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** విద్యుత్ వాహనాల రంగంలో టాటా మోటార్స్ మరో రికార్డు నమోదు చేసింది. భారత రోడ్లపై 2.5 లక్షలకు పైగా టాటా ఎలక్ట్రిక్ కార్లు పరు గులు తీస్తున్నాయని టాటామోటార్స్ ప్రకటించింది. ఇది భారత ఎలక్ట్రిక్ ప్యాసింజర్ వాహన మార్కెట్లో టాటా మోటార్స్ ఆధిపత్యాన్ని తెలియజే స్తోంది. ఒకప్పుడు ఎలక్ట్రిక్‌వాహనాలు కేవలం ప్రయోగాత్మకంగా భావించ బడితే, ఇప్పుడు అవి సాధారణ వినియోగదారుల మొదటి ఎంపికగా మారుతున్నాయి. ఈ మార్పులో టాటా మోటార్స్ కీలకంగా నిలిచింది. 2020లో దేశంలోనే తొలి మాస్‌మార్కెట్ ఎలక్ట్రిక్‌కారుగా నెక్సాన్‌ను ప్రవేశపెట్టిన టాటా, ఆ తర్వాత ఎలక్ట్రిక్ విభాగంలో వేగంగా విస్తరించింది. నెక్సాన్ దేశంలో లక్షకుపైగా అమ్మకాలు సాధించిన తొలి ఎల క్ట్రిక్ కారుగా చరిత్ర సృష్టించింది. భారత్‌లో అమ్ముడయ్యే ఎలక్ట్రిక్ ప్యాసింజర్ వాహనాల్లో సుమారు 66 శాతం వాటా టాటా మోటార్స్‌దే. అంటే రోడ్లపై కనిపించే ప్రతి మూడు ఇవిల్లో రెండు టాటా వాహనాలే. టియాగో ఇవి పంచ్, నెక్సాన్, కర్వ్, హారియర్, వంటి విభిన్న మోడళ్లతో అన్ని ధరల శ్రేణుల్లో వినియోగదారులకు టాటా అందిస్తోంది. ట్రావెల్ ఏజెన్సీల కోసం కూడా అందుబాటులోకి తెచ్చింది. పభుత్వ విధానాలు, చార్జింగ్ మౌలిక వసతులు, వినియోగదారుల నమ్మకం కలిసి ఈ విజయంలో భాగమని తెలిపారు. చార్జింగ్ సౌకర్యాల పరంగా కూడా టాటా ముందంజలో ఉంది. దేశవ్యాప్తంగా 2 లక్షలకు పైగా చార్జింగ్ పాయింట్లకు టాటా యాక్సెస్ కల్పిస్తోంది. ఇప్పటికే ప్రధాన రహదారులు, నగరాల్లో 100 మెగా ఫాస్ట్ ఛార్జింగ్ హబ్‌లు పనిచేస్తున్నాయి.



# ఒక్కరోజులోనే 1% పెరిగిన పసిడి వెండి మార్కెట్

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు బంగారం, వెండి ధరలను కొత్త రికార్డు స్థాయిలకు తీసుకెళ్లాయి. ముఖ్యంగా అమెరికా-వెనిజులా మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు సేఫ్ హేవన్ డిమాండ్‌ను పెంచడంతో మంగళవారం బంగారం, వెండి ధరలు ఒక్కరోజులోనే 1 శాతం కంటే ఎక్కువ పెరగడం గమనార్హం. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసిఎక్స్)లో ఫిబ్రవరి గోల్డ్ ఫ్యూచర్స్ 1.2 శాతం పెరిగి 10 గ్రాములకు రూ.1,38,381 వద్ద ఆల్‌టైమ్ హైను తాకాయి. ఇవాళ ఉదయం 10.48 గంటల సమయానికి ఇవి 1.01 శాతం లాభంతో ట్రేడ్ అవుతున్నాయి. మరోవైపు వెండి ధరలు మరింత వేగంగా దూసుకెళ్లాయి. ఎంసీఎక్స్‌లో సిల్వర్ 1.7శాతం పెరిగి కిలోకు రూ.2,16,596 వద్ద కొత్త రికార్డు నెలకొల్పింది. ఇదే సమయానికి వెండి ధరలు 1.30 శాతం లాభంతోకొనసాగాయి. డాలర్ ఇండెక్స్ 0.20శాతం తగ్గడంతో అంతర్జాతీయ మార్కెట్లలో బంగారం ఇతర కరెన్సీల్లో చౌకగా మారింది. దీనికి తోడు అమెరికా కోస్ట్ గార్డ్ వెనిజులా చమురు తరలిస్తున్న సూపర్ ట్యాంకర్‌ను స్వాధీనం చేసుకోవడం, ఇతరనౌకలను అడ్డుకునే ప్రయత్నాలుచేయడం వంటి ఘటనలు మార్కెట్లలో ఆందోళనను పెంచాయి. అలాగే, ఒక బాంబు దాడిలో రష్యా ఆర్మీ జనరల్ హత్యకూడా భద్రతా భయాలను పెంచింది. నిపుణుల ప్రకారం అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందనే అంచనాలు, కేంద్రబ్యాంకుల భారీగాబంగారం కొనుగోళ్లు, ఇటిఎఫ్‌లలో బలమైన పెట్టుబడులుకూడా ధరల పెరుగుదలకు దోహదం చేస్తున్నాయి.

## కొత్త యేడాదిలో బ్యాంకు సెలవులు ఇవే: ఆర్బీఐ

**ముంబయి, డిసెంబరు 23:** కొత్త సంవత్సరం జనవరి 2026 నెలలో బ్యాంకులకు మొత్తం 15 రోజులు సెలవులు ఉన్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఇందులో జాతీయ, రాష్ట్ర పండుగలు, అలాగే వారాంతాలైన ఆదివారాలు, రెండు,నాల్గవ శనివారాలు ఉన్నాయి. ఈ సెలవులు అన్ని రాష్ట్రాల్లో ఒకే విధంగా వర్తించవని, రాష్ట్రాల వారీగా స్థానిక పండుగల ఆధారంగా మారుతాయని ఆర్బీఐ స్పష్టం చేసింది. బ్యాంక్ బ్రాంచ్‌లు మూసివున్నా, ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలు, యూపీఐ, నెఫ్ట్, ఐఎంపీఎస్, మొబైల్ బ్యాంకింగ్ ఎప్పటిలాగే అందుబాటులో ఉంటాయి. జనవరి 1వ తేదీ న్యూ ఇయర్ డే / గాన్‌న్గై (కొన్ని రాష్ట్రాలు)రెండోతేదీ న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ / మన్నం జయంతి12వ తేదీ స్వామి వివేకానంద జయంతి, 14వ తేదీ మకర సంక్రాంతి / మాఘ్ బిహు15వ తేదీ ఉత్తరాయణ పుణ్యకాలం/పొంగల్/ మాఘే సంక్రాంతి16వ తేదీ తిరువళ్లువర్ డే ప్రధానంగా తమిళనాడులో జరుపుకుంటారు. అలాగే 17వ తేదీ ఉజవర్ తిరునాళ్ 23వ తేదీ నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి / సరస్వతీ పూజ / బసంత పంచమి 26వ తేదీ యధావిధిగా గణతంత్ర దినోత్సవం సెలవులుంటాయి. వీకెండ్స్ బ్యాంక్ సెలవుల్లో వచ్చేనెల నాల్గవతేదీ ఆదివారం 10వ తేదీ రెండో శనివారం, 11వ తేదీ ఆదివారం18వ తేదీ ఆదివారం, 24వతేదీ నాలుగో శనివారం25వ తేదీ ఆదివారం యధావిధిగా బ్యాంకులు మూతపడతాయి. కచ్చితమైన బ్యాంక్ సెలవుల జాబితా కోసం సంబంధిత బ్యాంక్ బ్రాంచ్ లేదా ఆర్బీఐ అధికారిక వెబ్‌సైట్‌ను పరిశీలించాలని సూచించారు. బ్యాంక్ సెలవులను దృష్టిలో పెట్టుకుని చెక్ క్లియరెన్స్, లోన్ పేమెంట్స్ వంటి ఆర్థిక లావాదేవీలను ముందుగానే ప్లాన్ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ఈ యేడాదిలో ఐపిఒలదే హవా!
## 103 కంపెనీలు రూ.1.76 లక్షల కోట్ల సమీకరణ




**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** యేడాదిపూర్తి కావస్తున్న సందర్భంలో ఈ ఏడాది స్టార్ మార్కెట్లలో ఐపిఒల హవా కొనసాగిందనేచెప్పాలి. మొత్తం 103 కంపెనీలు ఐపిఒలకు రావడంద్వారా రూ.1.76 లక్షలకోట్లు నిధులు రాబట్టుకోగలిగాయి. మార్కెట్‌కు నగదు లభ్యత, ఇన్వెస్టర్లలో విశ్వాసం, దేశీయ స్థూల ఆర్థికపరిస్థితులపై ఇన్వెస్టర్లకు నమ్మకం పెరగడం, కంపెనీల ఆర్థికపరిపుష్టిని అనుసరించి పెట్టుబడులకు ముందుకువచ్చారు. తొలి నాళ్లలో అంత ఊపులేక పోయినా ఆగస్టునుంచి ఐపిఒలు దూకుడు పెరిగింది. గత ఏడాది 90 కంపెనీలు మొత్తంగా రూ.1.60 లక్షలకోట్లు నిధులు రాబడితే ఈ యేడాది 103 కంపెనీలు మొత్తం రూ.1.76 లక్షలకోట్లు సమీకరించాయి. 2023లో 57 కంపెనీలు రూ.49,436 కోట్లు మాత్రమే సేకరించుకోగలిగాయి. 18 స్టార్టప్ కంపెనీలు పబ్లిక్ ఇష్యూకు వచ్చాయి. వీటిలో లెన్స్‌కార్ట్, గ్రో, మీషో, ఫిజిక్స్‌వాలా వంటిసంస్థలు మొత్తంగా రూ.41 వేలకోట్లు మార్కెట్లనుంచి నిధులు సమీకరించాయి. 2024లో కంపెనీలు సేకరించిననిధులు మొత్తంగాచూస్తే రూ.29వేల కోట్లుమాత్రమే.

ఐపిఒకు వచ్చిన పెద్దకంపెనీల్లో ఆఫర్‌ఫర్‌సేల్‌దే ప్రధానవాటా. పబ్లిక్ ఇష్యూల సందర్భంగా ఒఎఫ్ఎస్‌లనుంచి సొమ్ముచేసుకున్నారు. మొత్తం నిధుల్లో 60శాతం ఒఎఫ్ఎస్‌రూపంలోనే వచ్చాయి. కేవలం 23 కంపెనీలుమాత్రమే పూర్తిస్థాయి షేర్లజారీద్వారా నిధులు వచ్చాయి. 15 కంపెనీలు ఆఫర్‌పర్‌సేల్‌రూపంలోనే జరిగాయి. ఇక ఎస్ఎంఇలోకూడా 252 కంపెనీలు ఐపిఒకు వచ్చాయి. రూ.11,400 కోట్లు సమీకరించాయి. 2023లో 222 కంపెనీలు ఐపిఒకు వస్తే ఆనాడు 9580 కోట్లు సమీకరించాయి. ఈ ఏడాది 103 కంపెనీల్లో 70 కంపెనీలు లిస్టింగ్ లాభాలు సాధించాయి. 32 కంపెనీలు డిస్కౌంట్‌ప్రైస్‌కే లిస్ట్ అయ్యాయి. ఇప్పటివరకూ ఎన్ఎస్ఇ నిఫ్టీ 50 పదిశాతంమేర పెరిగితే బిఎస్ఇసెన్సెక్స్ 9శాతం రిటర్నులు ఇన్వెస్టర్లకు చేరవేసాయి. రానునన ఏడాదిలోకూడా 75 కంపెనీలు సెబీనుంచి ఆమోదం పొందాయి. 100 కంపెనీలు సెబీవద్ద ఐపిఒకోసం డిఆర్‌హెచ్‌పి దాఖలుచేసాయి. టెక్నాలజీ, ఫైనాన్షియల్ ఇన్‌ఫ్రా, ఎనర్జీ, కన్స్యూమర్ సెక్టార్‌కు సంబంధించినవి ఉన్నాయి. జియో, ఎస్‌బిఐ మ్యూచువల్‌ఫండ్; ఓయో, ఫోన్‌పే వంటిసంస్థలు వచ్చే ఏడాదే ఐపిఒకు వస్తున్నాయి.




# ఏఓబిలో మావోయిస్టులకు ఎదురు దెబ్బ..?

- జన స్రవంతిలో మావోలు..లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాస కల్పిస్తాం: మల్కన్ గిరి జిల్లా డిజిపి యోగేష్ బహుదూర్ కురానియా..

**గూడెం కొత్తవీధి / సీలేరు డిసెంబర్ 23, ప్రభాతవార్త**

ఒడిస్సా లోని మల్కన్ గిరి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఒడిస్సా డిజిపి యోగేష్ బహదూర్ కురానియా ఎదుట లొంగిపోయిన 22 మంది మావోయిస్టులు మంగళవారం లొంగిపోయారు .లొంగిపోయిన వారిలో మావోయిస్టు డివిజనల్ కమిటీ మెంబర్ ఆరుగురు ఏరియా కమిటీ మెంబర్లు 15 మంది మావోయిస్టు సభ్యులు ఉన్నారు.లొంగిపోయిన మావోయిస్టుల పేరు మీద రెండు కోట్ల 18 లక్షల 25 వేల రూపాయలు రివార్డు ఉందని డిజిపి యోగేష్ బహుదూర్ కురానియా తెలిపారు.వారి వద్ద ఉన్న ఏకే 47 ఒకటి, ఇన్సాస్ రైఫిల్స్ రెండు, ఎస్ ఎల్ ఆర్ రైఫిల్ ఒకటి, 303 రైఫిల్స్ 3, సింగిల్ షాట్ రైఫిల్స్ రెండు ఇతర సామాగ్రిని డీజీపీకి అప్పగించారు.లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసం కల్పిస్తామని డిజిపి ప్రకటించారు.



## పీసా గ్రామసభలో కీలక తీర్మానాలు ఆమోదం

**పాడేరు,డిసెంబర్23, ప్రభాతవార్త**



పాడేరు మండలం లగిసపల్లి గ్రామపంచాయతీలో పీసా గ్రామసభ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో భూ సేకరణ మరియు భూ బదలాయింపు నివారణ అంశాలపై చర్చించి, వాటిని సమగ్రంగా అమలు పరచాలని తీసుకొచ్చిన అజెండాను గ్రామసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. అదే విధంగా, అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరు ఐ టి డి ఎ పరిధిలో గల 11 మండలాలను జోన్-1లో కలపాలని మరో ముఖ్యమైన తీర్మానం చేశారు. ఈ నిర్ణయం గిరిజనుల భూహక్కుల పరిరక్షణకు దోహదపడుతుందని మరియు పాడేరు ఏజెన్సీ ప్రాంతాల యువతి యువకులకు ఉద్యగ ఉపాధి అవకాశాలు మెరుగుపడుతుందని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, ఈశ్వరి,ఈ పీసా గ్రామ సభ నిర్వహణ తీరును అధ్యయనం మరియు పరిశీలన నిమిత్తం రాజస్థాన్ ,మధ్యప్రదేశ్,ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర, జార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల నుండి ప్రజా ప్రతినిధులు, తెలుగు రాష్ట్రాల నుండి ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

## శాంతి, సమాధానమే, భారతీయ వాదం, క్రైస్తత్వం

**కొయ్యూరు డిసెంబర్ 23 ప్రభాతవార్త**



శాంతి, సమాధానమే భారతీయత తొలి వాదమని దహించు అగ్ని మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. థామస్ అభిప్రాయపడ్డారు. మంగళవారం మండలంలోని రాజేంద్రపాలెంలో నిర్మించిన యునైటెడ్ చర్చి నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీపీ బడుగు రమేష్ బాబు, జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్, కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు పాల్గొనగా, చర్చి పాస్టర్ సీయోను కుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ క్రిస్మస్ వేడుకల్లో డా. థామస్ మాట్లాడుతూ ఎవరిది ఏ మతమైనా, అంతా భారతీయులమే అన్నారు. అయితే క్రైస్తవంలో ఆధ్యాత్మికతతో పాటు శాంతి, సమాధానం, అహింస, ధర్మం, న్యాయం దాగి ఉన్నాయన్నారు. ఎక్కడ క్రైస్తత్వం ఉంటుందో, అక్కడ ప్రశాంతత, ఆధ్యాత్మికత ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగి ఉండాలని సూచించారు. నూతన చర్చి ప్రారంభం సందర్భంగా నిర్వహించిన ఈ క్రిస్మస్ వేడుకల్లో వందల సంఖ్యలో దైవజనులు పాల్గొని క్రీస్తు వాక్య విందుతోపాటు, ప్రేమ విందును స్వీకరించారు.

## అరకులోయ మండల పెసా కమిటీ అధ్యక్షులుగా సుంకరి

**అరకులోయ, డిసెంబర్ 23, ప్రభాతవార్త**



అరకులోయ ఎంపీడీవో సమావేశ మందిరంలో పెసా మండల కమిటీ ఎంపిక ప్రశాంతంగా జరిగింది. నూతన కమిటీ లో అధ్యక్షులుగా సుంకరి ఆనంద్ ఎంపికయ్యారు. అరకులోయ మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన ఈ సమావేశంలో మండలానికి చెందిన 14 పంచాయతీల పెసా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు పాల్గొని మండల కమిటీని ఎన్నుకున్నారు. కమిటీలో గౌరవ అధ్యక్షులుగా పొద్దు బాలదేవ్ ను ఎన్నుకోగా, ప్రధాన కార్యదర్శిగా కిల్లో జగన్నాథం, ఉపాధ్యక్షులుగా మొస్య రంజిత్ కుమార్, కోశాధికారిగా కిల్లో మహేష్ ఎన్నికయ్యారు. అదేవిధంగా జాయింట్ సెక్రటరీగా పాంగి రవికుమార్ ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గంలో సభ్యులుగా కొర్రా జగబంధు, పాంగి నాగేశ్వరరావు, తామల అప్పారావు, కొర్రబోడన్న,జె వినయ్, పి మిన్ను, ఎస్ సంతోషం, కె దేవదాస్, మల్లన్న, నర్సింగరావు, కె కామేష్, కె అర్జున్, తదితరులు ఎన్నికయ్యారు. ఈ కమిటీ ఎన్నికలలో మండలానికి చెందిన 112మంది పెసా కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## రూ. 1.28 కోట్ల వ్యయంతో 262 కుటుంబాలకు సోలార్ విద్యుత్ సౌకర్యం

**రాజవొమ్మంగి, డిసెంబరు 23, ప్రభాతవార్త**



రంపచోడవరం నియోజకవర్గం పరిధిలో గల 11 మండలాల్లో విద్యుత్ సౌకర్యం లేక చీకట్లో ఉంటూ పొలాల్లో నివసిస్తున్న 262 గిరిజన కుటుంబాలకు సోలార్ పథకం ద్వారా విద్యుత్ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని రంపచోడ వరం ఎగ్జ్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణ అన్నారు. మంగళవారం జడ్డంగి పంచాయితీ చిన్నయ్యపాలెం సమీప కొండప్రాంతంలో నివసిస్తున్న 8 గిరిజన కుటుంబాల్లో మూడు కుటుంబాలకు సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యాన్ని కల్పించారు. సోలార్ పనితీరును అయన స్వయంగా పరిశీలించారు. లబ్ధిదారులు వంతల శంకర్రావు, గమ్మెల పెంటయ్య, సింగన్న లను కలిసి సోలార్ పై అడగడం జరిగింది. చాలా సంవత్సరాలుగా చీకట్లో బయపడుతూ ఉండేవారిమన్నారు. నేడు సమస్య తీరి ఆనందంగా ఉంటున్నామ్మన్నారు. ఈకార్యక్రమంలో ఇఇ వెంకటరమణ, ఇన్ ఛార్జి ఏ. ఇ. కొంగర అబ్బాయిదొర, సోలార్ సీనియర్ ఇంజనీర్స్ శ్రీనివాస్, మనేంద్ర, లైన్ ఇన్ స్పెక్టర్ రమణ, లైన్ మెన్ రాజేష్, ఏ. ఎల్. యం అప్పన్నదొర, జె. ఎల్. యం. ప్రకాష్, శ్రీను, సత్తిబాబు, రాఘవరెడ్డి, పాల్గొన్నారు

## గిరిజన ఆచార సాంప్రదాయం పరిరక్షణకు పీసా లక్ష్యం

**రాజవొమ్మంగి, డిసెంబరు 23, ప్రభాతవార్త**



గిరిజన ఆచార, సాంప్రదాయ, సంస్కృతి పరిరక్షణకు పీసా కమిటీలు కృషి ఎంతైనా ఉందని వంచంగి పీసా ఉపాధ్యక్షులు కోసూరి చిన్నబ్బాయి అన్నారు. పీసా మహోత్సవం కార్యక్రమం వంచంగిలో మంగళవారం జరిగింది. ఈసందర్భంగా పంచాయితీ కార్యదర్శి శ్యామ్ కుమార్ పీసా చట్టంపై వివరించారు. సామాజిక వనరుల పరిరక్షణకు పీసా కమిటీ కీలకమన్నారు.కార్యక్రమంలో వంచంగి పీసా ఉపాధ్యక్షులు కోసూరి చిన్నబ్బాయి, సెక్రటరీ చదల మంగాదేవి, జి కొత్తపల్లి ఉపాధ్యక్షులు రామారావు, కొర్రాబు శ్రీనివాస్ రెడ్డి, కూటమి నాయకులు నందా రాంబాబు,జర్తా సత్తిబాబు స్థానికులు పాల్గొన్నారు.

## సారా.. గంజాయి అక్రమ కార్యకలాపాల్లో ఎవరైనా పాల్గొంటే చట్టపరంగా కఠిన చర్యలు. సి. ఐ. గౌరీశంకర్

**రాజవొమ్మంగి, డిసెంబరు 23, ప్రభాతవార్త**



సారా, గంజాయి వంటి అక్రమ కార్యకలాపాల్లో ఎవరైనా పాల్గొంటే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని రాజవొమ్మంగి సి.ఐ. గౌరీశంకర్ అన్నారు. మంగళవారం చిన్నయ్య పాలెం గ్రామంలో జడ్డంగి ఎస్. ఐ చినబాబు ఆధ్వర్యంలో పోలీసు జనమైత్రిని నిర్వహించారు. ఈ సందర్భంగా సి. ఐ మాట్లాడుతూ గంజాయి, సారా, అక్రమ మద్యం వినియోగం వల్ల కలిగే ద సమాజంపై పడే ప్రతికూల ప్రభావాలను వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. యువత క్రీడలవైపు దృష్టి సారించి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరుచుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి. సిబ్బంది పాల్గొన్నారు.

## 100 కుటుంబాలకు ఉచిత చలి దుప్పట్లు పంపిణీ

**డుంబ్రిగూడ: డిసెంబర్: 23: ప్రభాతవార్త**



మండలంలోని రంగిలిసింగి పంచాయతీ కింజేరి గ్రామంలో శారద ట్రస్టు, ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో 100 గిరిజన కుటుంబాలకు చలిదోప్పట్లు మంగళవారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరి జన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిలో సురేంద్ర మాట్లాడుతూ విశాఖ పట్నం కెజిహెచ్ పూర్వపు సూపర్డెంట్ డాక్టర్ మన్మధరావు జ్ఞాపకార్ధంగా గిరిజనులకు చలి దుప్పట్లు పంపిణీ చేయడం ఎంతో ఆనందదాయకమన్నారు. అదేవిధంగా మన్య ప్రాంతంలోని ప్రస్తుతం కనిష్ఠస్తాయిలో విస్తున్న చలిగాలులకు ఆదివాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే గిరి పుత్రులకు ఉచితంగా చలి దుప్పట్లు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన మండల అధ్యక్షుడు పి.సత్యనారాయణ మండల నాయకులు పి.మహేన్ దాస్, పాంగి శ్రీను, ఉప చర్పంచ్ కొర్ర దాస్ పాంగి డోంబు, పాంగి రామస్వామి, పీ.భగవాన్ పాల్గొన్నారు.

## కార్యకర్తను పరామర్శించిన రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి

**హుకుంపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త**



హైబీపీ కారణంగా పక్షవాతంతో విశాఖ పట్నంలోని కేజీహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టీడీపీ సీనియర్ కార్యకర్త, మాజీ కోఆపరేటివ్ వైస్ చైర్మన్, హుకుంపేట మండలం సంతారి పంచాయతీకి చెందిన టమికె నూకరాజును జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాధితుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, మెరుగైన వైద్య చికిత్స అందేలా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పార్టీ సీనియర్ కార్యకర్త త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన సహాయాన్ని తెలుగు దేశం పార్టీ తరఫున కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సాగర సుబ్బారావు కొట్నాపల్లి మాజీ సర్పంచ్ వాసుదేవరావు నాయకులు మల్లేష్ స్వామి డాక్టర్ షాలిని సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఉపాధి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

**డుంబ్రిగుడ: డిసెంబర్ 23: ప్రభాతవార్త**



ఉపాధిహామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఉపాధిహామీ కార్మికుల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు పోతురాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వామపక్ష పార్టీల ఉద్యమంతో ఈ చట్టం వచ్చిందన్నారు. పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఈ పథకం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం భూస్వాములు, పెత్తందారుల ఒత్తిళ్లకు తలొగ్గి చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర పన్నుతుందని ఆయన విమర్శించారు ఉపాధి కూలీల బకాయి వేతనాలు చెల్లించి, అర్హులైన పేదలందరికి 200 దినాలు పని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## కూటమి ప్రభుత్వం కొత్తగా చేసింది ఏమీలేదు: జెడ్పీ చైర్పర్సన్ సుభద్ర

**ముంచంగి పుట్టు డిసెంబర్ 23 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం ఏనుగు రాయి పంచాయతీ గాదెలబురుగు గ్రామంలో రూ. 5 లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర మంగళవారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆ గ్రామంలో పర్యటించారు. అంగన్వాడీ భవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను సుభద్ర కు విన్నవించారు. ఈ సందర్భంగా సుభద్ర మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు కొత్తగా చేసింది ఏమీ లేదని చెప్పారు. ప్రభుత్వం వచ్చి 18 నెలలు పూర్తవుతున్న కనీసం ఒక్క కొత్త పెన్షన్ కూడా మంజూరు చేయలేదని పేర్కొన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తీసుకొచ్చిన పెన్షన్లే ఈరోజు కూడా కూటమి ప్రభుత్వం అందిస్తుందని అందులోనూ కొన్ని తగ్గించారని ఆరోపించారు. కార్యక్రమంలో సర్పంచ్ సిరిగం నర్సింగరావు, ఎంపిటిసి మజ్జి సుబ్బలక్ష్మి, సుజన కోట సర్పంచ్ రమేష్, వార్డు మెంబర్ జమున, వైఎస్ఆర్సిపి నాయకులు జల్లిపల్లి మూర్తి, సన్యాసిరావు, తిరుపతిరావు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విధులు బహిష్కరించి 104 ఉద్యోగులు నిరసన

**పాడేరు,డిసెంబర్23, ప్రభాతవార్త**



104 ఉద్యోగులు న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని విధులు నుండి తొలగించిన యూనియన్ రాష్ట్ర కార్యదర్శి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం యూని యన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అల్లూరి జిల్లా పాడేరు కేంద్రం ఐటిడిఏ కార్యాలయం ఎదుట ఉద్యోగులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. యూనియన్ జిల్లా నాయకులు రామ్మూర్తి, సూర్యనారాయణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ 104 ఉద్యోగులు సమస్యలు తక్షణం పరిష్కరించాలని భవ్య యాజమాన్యం ఉద్యోగులపై వేధింపులు ఆపాలని వేతనాల పెంచాలని డిమాండ్ చేశారు. గత కొంతకాలంగా భవ్య యాజమాన్యానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని తెలిపారు అనేకమార్లు విన్నవించిన సమస్యలు పరిష్కారం కాలేదని అందుకే విధులు బహిష్కరించి రాష్ట్రవ్యాప్తంగా నిరసన దిగాల్సి వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నలుమూల నుండి 104 ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరయ్యారు సిఐటియు అల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి ఎల్ సుందర్రావు, పాడేరు సిఐటియు మండల కన్వీనర్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన రాష్ట్రస్తాయి చెకుముకి సంబరాలు

**రాజవొమ్మంగి, డిసెంబరు 23, ప్రభాతవార్త**



రాష్ట్రస్ధాయి చెకుముకి సంబ రాలు జె.ఎన్.టి.యు కాకినాడలో అంగ రంగ వైభవంగా మూడు రోజులుగా జరిగి మంగళ వారంతో ముగిసాయి. అల్లూరి జిల్లా నుండి రాజ వొమ్మంగి గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాల, అడ్డతీగల హోసన్న ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.పాల్గొన్న విద్యార్థులకు ఉభయగోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ బి గోపి మూర్తి, కాకినాడ జిల్లా డిఇఒ పి రమణ, జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు చేతుల మీదుగా మెమెంటోలు, సర్టిఫికెట్, జన విజ్ఞాన వేదిక ప్రసరణలు, రూ. 3వేలు విలువైన సైన్సు ప్రయోగాల సామాగ్రి పాఠశాలకు అందజేసారు. రాష్ట్రస్ధాయి సంబరాలలో పాల్గొన్న విద్యార్థులకు జనవిజ్ఞానవేదిక అల్లూరి జిల్లా తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శులు టి. బొజ్జియ్య, పి. కన్నారావు, కోశాధికారి నెరం వెంకటరమణ ఉపాధ్యాయులు జె.చిట్టిబాబు, వి. వరుణ్ పాల్గొన్నారు

## అల్లూరి జిల్లాలో మొబైల్ రికవరీ మేళా

- బాధితులకు రూ.5.45 లక్షల విలువైన 51 మొబైల్ ఫోన్లు అందజేత
- జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్

**పాడేరు,డిసెంబర్23, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా పోలీస్ శాఖ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ, ప్రజల ఆస్తుల రక్షణే ధ్యేయంగా పని చేస్తోందని అల్లూరి జిల్లా ఎస్ అమిత్ బర్దర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా మంగళవారం జిల్లా పోలీస్ హాల్ ఆవరణలో "మొబైల్ రికవరీ మేళా"ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ గత 3 నెలల కాలంలో రికవరీ చేసిన 51 మొబైల్ ఫోన్లను (విలువ సుమారు రూ. 5.45 లక్షలు) సంబంధిత బాధితులకు స్వయంగా అందజేశా మని ఎస్పీ తెలిపారు. రికవరీ వివరాలు మరియు గణాంకాలు: జిల్లాలో మొబైల్ రికవరీ కోసం నిరంతర కృషి చేస్తున్న ఎస్బి ఇన్స్పెక్టర్ బి.అప్పలనాయుడు, సిబ్బందిని కృషి నీ ఎస్పీ అమిత్ బర్దర్ కొనియాడారు.

సరిహద్దులు దాటిన గాలింపు: కేవలం అల్లూరి జిల్లాలోనే కాకుండా, పొరుగు జిల్లాలైన తూర్పు గోదావరి, విశాఖపట్నం, విజయనగరం, విజయవాడ, ఖమ్మం ఇతర జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాలైన ఒడిశా, తమిళనాడు, కర్ణాటక, వెస్ట్ బెంగాల్, తెలంగాణ ప్రాంతాల నుండి జిల్లా యంత్రాంగం ఈ ఫోన్లను రికవరీ చేసిందని ఎస్పీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వెబ్సైట్లో లాస్ట్ మొబైల్ఫి ఆప్షన్ ద్వారా ఐఎంఈఐ నెంబర్, ఫోన్ మోడల్ వివరాలు నమోదు చేయవచ్చు, ప్రజలు ఈ విధానాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్పి అమిత్ బర్దర్ కోరారు. ఈ కార్యక్రమంలో పాడేరు డీఎస్పీ సహబాజ్ అహ్మద్,ఎస్బి సిఐ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి భక్తులకు అన్న సమరాధన

**పాడేరు,డిసెంబర్23, ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర ఆరోగ్య దైవం మన్యం వెలవేల్పు కోరికల తీర్చే కల్పవల్లి పాడేరు శ్రీ శ్రీ మోదకొండమ్మ వారి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ మరియు పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు లోచలిపుట్టు వాస్తవ్యులు కుర్రబోయిన వెంకట సత్య శ్రావణ్ కుమార్ వారి కుటుంబ సభ్యులు హార్దిక సహాయంతో మంగళవారం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి సుదీర్ఘ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు మాజీ జెడ్పిటిసి రొబ్బా ఉషారాణి, రామకృష్ణ,లకే రత్నభాయి, పలాసి రమణమ్మ, మోద స్వరూప,సత్యవతి ఆలయ కమిటీ గుమస్తాలు గూడెపు సూర్య ప్రకాష్, ఏ. సత్యనారాయణ, రామారావు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికి సమిష్టి కృషి

**పాడేరు, డిసెంబర్23, ప్రభాతవార్త**





జిల్లాలో విద్య, ఆరోగ్యము, పౌష్టికాహారము, వాటర్, పారిశుధ్య మరియు పరిశుభ్రత వంటి అంశాలపై ఇంచార్జి జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అధ్యక్షతన యూనిసెఫ్ టీమ్ డా. జీతలేం, డా. ఖ్యతి తివారి, డా. మురళి కృష్ణ బృందం, మరియు జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా యూనిసెఫ్ వంటి అంతర్జాతీయ సంస్థలతో కలిసి లైన్ డిపార్ట్మెంట్లు సమన్వయంతో పనిచేయడం వల్ల గిరిజన ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధిసాధ్యమవుతుందని అన్నారు. ఆరోగ్యం మరియు పోషకాహారం న్యూట్రిషన్ ఆఫ్ ఫుడ్ గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు చిన్నారులలో రక్తహీనత తగ్గించేందుకు బలవర్ధకమైన ఆహారం అందించడం, అంగన్వాడీల ద్వారా బలోపేతం చేస్తుందని అన్నారు. ఈ సమావేశాం లో యూనిసెఫ్ బృందం స్టేట్ టీం చీఫ్ ఆఫీసర్ డాక్టర్ జీలాలేం తాఫస్సే, న్యూట్రిషన్ స్పెషలిస్ట్ డాక్టర్ ఖ్యతి తివారి, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి డాక్టర్ మురళీకృష్ణ పాల్గొని పైన తెలిపిన అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ హేమలత దేవి, అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ టి ప్రతాప్, సమగ్ర శిక్షణ అధికారి స్వామి నాయుడు, విద్యాశాఖ అధికారి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పీబీకే పరిమిల, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి, పి డి ఆర్ డి ఏ, ఆర్డబ్ల్యూఎస్, ఎస్సీ ట్రైబల్ వెల్ఫేర్, సిపిఓ, జిల్లా పంచాయతీ అధికారి, డి ఎల్ డి ఓ, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారుల దృష్టికి సంకాడ పంచాయతీ సమస్యలు: పొత్తూరి


**గూడెం కొత్తవీధి,డిసెంబర్ 23 ప్రభాతవార్త**



మండలంలోని సంకాడ పంచాయితీ పరిధిలోని వసువాడ,మెట్టవీధి బచ్చేలగొంది గ్రామల మీదుగా గోవాడ గ్రామం వరకు సుమారు నాలుగు కిలోమీటర్ల తారు రోడ్డు నిర్మాణాలు చేపట్టాలని ఆయాగ్రామాల ఆదివాసీ గిరిజన ప్రజలు కోరుతున్నారనీ ఆ గ్రామాలకు తారు రోడ్డు అత్యవసరమని,తారు రోడ్డు నిర్మాణం కొరకు అధికారులు చర్యలు చేపట్టాలని గూడెం కొత్తవీధి తెదేపా మండల అధ్యక్షులు పొత్తూరు కొండలరావు అధికారులను కోరారు.ఇదివరకు ఈ గ్రామాలలోని ప్రజలు డోలిమోతలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంఘటనలు ఉన్నాయని, కనుక ఆ గ్రామాలకు తారు రోడ్డు నిర్మాణం చేపట్టి మారుమూల ప్రజల కష్టాలు తీర్చాలని,ఇక్కడ నివసిస్తున్న ప్రజలకు సరైన ఇల్లులు లేవని గృహ నిర్మాణశాఖ అధికారులు గృహాల మంజూరు చేసేందుకు గ్రామాలలో పర్యటించి చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఆ గ్రామాల పర్యటనలో భాగంగా గ్రామాలలోని ప్రజల ఆవేదనని,అధికారుల దృష్టికి మరియు పాడేరు ఇంచార్జ్ దృష్టికి తీసుకు వెళ్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు.

## కొయ్యూరు ఎంపీటీసీని పరామర్శించిన జీ.కే వీధి వైసిపి నాయకులు

**గూడెంకొత్త వీధి డిసెంబర్ 23, ప్రభాతవార్త**



ఇటీవల బైక్ ప్రమాదంలో తీవ్రగాయాలతో కోలుకుంటున్నా కొయ్యురు వైసీపీ మండల అధ్యక్షులు, డౌనూరు ఎంపీటీసీ బిదిజాన అప్పారావుని తన నివాసంలో పరామర్శించిన జీ.కే వీధి వైసీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్ మరియు జీ.కే వీధి ఎంపీపీ మండల వైసీపీ బృందం. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని త్వరగా కోలుకొని ప్రజలకు, పార్టీకి తమ సేవలు అందించాలని గూడెం కొత్త వీధి వైకాపా మండల అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రీమల బాలకృష్ణ,మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, మండల ఎస్టి సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి వ్యసనంపై హెచ్చరిక.. చట్టాలపై అవగాహన కల్పించిన సీఐ నరసింహామూర్తి

**అడ్డతీగల డిసెంబర్ 23 ప్రభాతవార్త**



మంగళవారం అడ్డతీగల సీఐ బి. నరసింహామూర్తి దుచ్చర్తి గ్రామంలోని వైకే సెంటర్లో ప్రజలతో సమావేశమై పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ నిబంధనల పాటింపు ప్రాధాన్యతను వివరించారు. అలాగే గంజాయి అక్రమ రవాణా వల్ల సమాజానికి కలిగే దుష్పరిణామాలు, దీనిపై చట్టపరమైన చర్యలు ఏమిటో స్పష్టంగా తెలియజేశారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఆన్లైన్ మోసాల నుంచి ఎలా జాగ్రత్తపడాలనే అంశాలపై కూడా ప్రజలకు సూచనలు అందించారు. ప్రజలు పోలీసులతో సహకరిస్తేనే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.